

దేవిదేవతలు

శ్రీకృష్ణ

శ్రీకృష్ణ కర్ణామృతము





సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 5010010031838

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరస్తు.

శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః.



లీలాశుకవిరచిత

శ్రీకృష్ణకర్ణామృతము

ఆంధ్రపద్యటీకాతాత్పర్యసహితము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు వారిచే

ప్రకటితము.

1922.

శ్రీరస్తు.

శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః.

శ్రీకృష్ణకర్ణామృతము

ఆంధ్రపద్యటీకాతాత్పర్యసహితము.

ప్రథమాశ్వాసము.

క. హృద్యానవద్యకిన్నర, విద్యాధరవాద్యమానవీణాదృతికిన్
ఖద్యోతసమద్యుతిచక్రాద్యాయుధతతికి వేంకటాచలపతికిన్.

క. ఖండనముఖతాండవితా, ఖండితకోదండచండకాండోద్ధతికిన్
మండలితపిచండగతా, జాంఘావిష్కృతికి వేంకటాచలపతికిన్.

క. శుంభద్దోస్తంభగదా, స్తంభితమదజృంభమాణసౌంభకధృతికిన్
సంభృతకపిశాంబరతట, దంభోదాకృతికి వేంకటాచలపతికిన్.

ఉ. ఈమహనీయమూర్తికిఁ ద్రయీగృహవర్తికి శేషభూధర
స్వామికిఁ దార్క్ష్యగామికి భుజంగమశాయికి నిష్టదాయికిన్
ధామకవాఙ్మరందరసమాధురికి న్మది సొంపునింపుక
ర్ణామృత మాంధ్రవైఖరి సమర్పణ మే నొనరింతు వేడుకన్.

అవ. లీలాశుకుం డనుకవి తనగ్రంథము నిర్విఘ్నముగా ముగియుకొఱకు ఇష్ట
దేవతాస్తుతిరూపమంగళమును జేయుచున్నాఁడు.—

శ్లో. చిన్తామణి ర్జయతు సోమగిరి ర్గురు ర్మే
శిక్షాగురుశ్చ భగవా శ్శిఖిపిఞ్ఛమౌళిః,
యత్పాదకల్పతరుపల్లవశేఖరేషు
లీలాస్వయంవరరసం లభతే జయశ్రీః. 1

టీ. చిన్తామణిః = చిన్తామణి యనుయోగియు, ఒకవేశ్య, (ఈయన చింతామణియను సానియుపదేశమున సోమగిరి యనుగురువునుజేరి గోపాలమంత్రసిద్ధి నొందెనని జనశ్రుతి

యుండుగలదు.) జయతు=వెలయుఁగాత, మే=నాకు, గురుః=ఒజ్జయగు, సోమగిరిః=సోమగిరి, జయతు, శిక్షాగురుః=మంచినడవడి నలవడఁజేసిన, భగవాన్=షడ్గుణైశ్వర్యయుక్తుఁడగు, శిఖిపింఛమౌళిః = నెమలిపురి శిరమునఁగల శ్రీకృష్ణమూర్తి, జయతు, యత్పాద... రేఖా=ఎవరికల్పవృక్షపుఁజిగుళ్లవంటిపాదములను తలఁదాల్చువారియందు, జయశ్రీః=జయలక్ష్మి, లీలా...రసమ్ = ఒయ్యారముతోడి స్వయంవరాస్వాదమును, లభతే=పొందుచున్నదో.

శా. శ్రీచింతామణియోగి సోమగిరియున్ శ్రీకృష్ణదేవుండుఁ దా
రాచార్యస్థితిఁ జెంపఁ దచ్చరణకాల్పాంకూరముల్ మౌళిపైఁ
దాచం గల్గినవారిఁ జూచి తనయంతం దాన లీలన్ శుభ
శ్రీచాతుర్యముతో వరించు జయలక్ష్మీకన్య ప్రౌఢాకృతిన్. 1

తా. చింతామణియోగి వెలయుఁగాత. అటులనే నాగురువగు సోమగిరియు నాయిష్టదైవ మగు శ్రీకృష్ణపరమాత్మయు నన్నిటిలో మిన్నలయి యుందురు గాక.

అవ. వస్తునిర్దేశరూపమంగళముఁ జేయుచున్నాఁడు.—

శ్లో. అస్తి స్వస్తరుణీకరాగ్రవిలసత్కల్పప్రసూనాప్లుతం
వస్తు ప్రస్తుతవేణునాదలహరీ నిర్వాణనిర్వ్యాకులమ్,
స్రస్తస్రస్తనిరుద్ధనీవివిలసద్గోపీసహస్రావృతం
హస్తన్యస్తనతాపవర్గ మఖిలోదారం కిశోరాకృతి. 2

టీ. స్వస్తరుణీ...ప్లుతమ్=దేవతాస్త్రీల చేతులయందలి పుష్పములచే ముంచఁబడినదియు, ప్రస్తుత...కులమ్=మెప్పుగనిన పిల్లఁగ్రోవిమ్రోఁతయొక్క ప్రవాహమందలి సుఖముచేఁ గదలనిదియు, స్రస్త స్రస్త...వృతమ్=తేపతేపకు జాఱుచు సరిగింపఁబడుచున్న కోకలచే నందమైన వేనవేలుగోపికలచేఁ జుట్టుకోఁబడినదియు, హస్త...వర్గమ్=చేతనుంచుకోఁబడిన మ్రొక్కెడివారి మోక్షము గలదియు, అఖిలోదారమ్=ఎల్లదేవతలలోఁగొప్పదగు. కిశోరాకృతి=బాలరూపముఁగల, వస్తు=ఒకవస్తువు, అస్తి=కలదు.

శా. కోకల్ జాఱఁగఁ గేలఁ బూని గుబ్బలై గోపాంగనల్ గొల్వ నా
కౌకాన్తల్ దివినుండి కల్పసుమముల్ నిండార వర్షింపఁగా
జోకన్ వేణువినోదనాదలహరిం జొక్కించుచుం జొక్కుచున్
శ్రీకైశోరముఁ బూను దేవుని నతశ్రీముక్తిదుం గొల్చెదన్. 2

తా. అచ్చరలు గురిసిన పుష్పములలో మునిఁగినదియు ఇంపైన వేణుగానమువలన నైన సుఖపారవశ్యము గలదియు, జాఱిపోవుచున్న కోకలు చేతఁ బట్టుకొనియున్న గొల్లతలచేఁ జుట్టుకొనఁబడినదియు, తనభక్తుల కరుపెత వైకుంఠము నొసఁగునదియునగు బాలరూపముఁదాల్చిన యొకవస్తువుగలదు.

శ్లో. చాతుర్యైకనిధానసీమచపలాపాంగచ్ఛటామన్థరం
లావణ్యామృతవీచిలోలితదృశం లక్ష్మీకటాక్షాదృతమ్,
కాళిన్దీపులినాంగణప్రణయినం కామావతారాంకురం
బాలం నీల మమీ వయం మధురిమస్వారాజ్య మారాధ్నుమః. 2

టీ. అమీ=ఈ, వయమ్=మేము, చాతు...మన్థరమ్=నేరుపునకు నికిపట్టులగు కడలుకడకన్నులకాంతులచే నిండినవాఁడును, లావణ్యా...దృశమ్=నిగనిగలనెడి యమృత తరంగములచేఁ గొదలు నేత్రములుగలవాఁడును, లక్ష్మీ...దృతమ్=లక్ష్మీదేవి క్రేగన్నులచే గారవింపఁబడినవాఁడును, కాళిన్దీ...ప్రణయినమ్=యమునయొండలి యిసుకతిన్నెలను బ్రేమించువాఁడును, కామావతారాంకురమ్=మన్మథుని పుట్టువునకు మూలమైనవాఁడును, మధురిమస్వారాజ్యమ్=సౌందర్యనిధియైన, నీలమ్=నల్లనివాఁడగు, బాలమ్=బాలగోపాలకృష్ణుని, ఆరాధ్నుమః=పూజింతుము.

శా. బాలున్ మంజులతాలవాలచపలాపాంగోల్లసల్లీలునిం
గాళిందీపులినాంగణప్రణయిశృంగారైకఖేలుఁ శుభ
శ్రీలోలుం గరుణావలోకనసుధాశీలుఁ వినీలప్రభా
జాలుం గొల్చెద రామణీయకరసస్వారాజ్యపాలుఁ మదిన్. 3

తా. ఈ మేము నేర్పునకు నెలవులై చంచలములైన కడగన్నులకాంతులచే నందమైనవాఁడును, లావణ్యరసప్రవాహములఁ దేలుచున్న కన్నులుగలవాఁడును, లక్ష్మిచేత సాదరముగాఁ జూడఁబడినవాఁడును, యమునయొడ్డున విహరించువాఁడును, మన్మథుని బుట్టించినవాఁడును, సౌందర్యరాశియైనయా నల్లని గోపాలబాలుని సేవించెదము.

శ్లో. బర్హోత్తంసవిలాసికున్తలభరం మాధుర్యమగ్నాననం
ప్రోన్మీలన్నవయౌవనం ప్రవిలసద్వేణుప్రణాదామృతమ్,
ఆపీనస్తనకుట్మలాభి రభితో గోపీభి రారాధితం
జ్యోతి శ్చేతసి న శ్చకాస్తి జగతా మేకాభిరామాద్భుతమ్. 4

టీ. బర్హోత్తంస...భరమ్=నెమలిపురి యను శిరోభూషణముచేత మెఱయుచున్న జుట్టుగలదియు, మాధుర్య...ననమ్=చక్కదనమున మునిఁగిన మోముగలదియు, ప్రోన్మీల...నమ్=ఉదయించుచున్న కౌమారప్రాయముగలదియు, ప్రవిల...తమ్=ఒప్పిదమైన పిల్లఁగ్రోవి మ్రోఁతయను నమృతముగలదియు, ఆపీన...లాభిః=అంతట పొంగిన మొగ్గలవంటి కుచములుగల, గోపీభిః=గొల్లభామలచేత, అభితః=నలుప్రక్కలను, ఆరాధితమ్=కొలువఁబడినదియు, జగతామ్=లోకములకు, ఏకాభిరామాద్భుతమ్=ఈడులేక సొంపయి యాశ్చర్యమైనదియు నైన, జ్యోతిః=ఒకదివ్యతేజము, నః=మాయొక్క, చేతసి=చిత్తమందు, చకాస్తి=వెలుఁగుచున్నది.

ఉ. చొక్కనిముద్దునెమ్మిగొనుచుందనము నందమునొందహాసమున్
జొక్కపుజవ్వనంబు నిగుడ జుట్టినబర్హములు వేణుగానమున్
నెక్కొనఁ జొక్కు గోపికలు సేవలొసంగుచుఁ గుట్టులాలిచే
నొక్కుచు గౌరవింపనమనోహరతేజము వొల్చె నాయెదన్. 4

తా. నెమలిపురిని దాల్చినదియు, అందమైనమోముగలదియు, అంకురించిన నవయౌవనము గలదియు, చెలరేఁగుచున్న పిల్లఁగ్రోవిధ్వనియను నమృతముగలదియు, ఉబ్బిన స్తనములుగల గోపకాంతలచే నన్నివైపుల సేవింపఁబడునదియు, లోకములకు తులలేనియానందకరమై యాశ్చర్యకరమైన యొకానొకవెలుఁగు మామనములోఁ బొడమాపుచున్నది.

శ్లో. మధురిత: స్మితామృతవిముగ్ధముఖాంబురుహం
మదశిఖిపిఞ్ఛలాఞ్ఛితమనోజ్ఞకచప్రచయమ్,
విషయవిషామిషగ్రసనగృధ్నుని చేతసి మే
విపులవిలోచనం కిమపి ధామ చకాస్తి చిరమ్. 5

టీ. విషయ... గృధ్నుని=శబ్దాదివిషయములను విషము గలిసినమాంసమును గోరుచున్న, మే=నాయొక్క, చేతసి=చిత్తమందు, మధుర...మ్బురుహమ్=మిక్కిలి మనోహరమగుచిఱునగవనునమృతముచే నందమైన ముఖకమలముగలదియు, మదశిఖి...ప్రచయమ్=మదించిననెమలిపురిఁ జెరివినయందమైనకురులుగలదియు, విపులవిలోచనమ్=వెడదకన్నులుగల, కిమపి=చెప్పనలవికాని, ధామ=తేజము, చిరమ్=చాలకాలమునుండి, చకాస్తి=ప్రకాశించుచున్నది.

చ. వదలక నన్ను మావిషయవాంఛకు లోనయి సంచరించునా
మది శిఖిపింఛభూషణసమంచితకుంతలభవ్యవేషమున్
మృదుమధురస్మితామృతసమృద్ధముఖాబ్జము లోలదృష్టులిం
పొదవినదివ్యతేజము సమున్నతి నున్నది నిత్యసిద్ధమై. 5

తా. చిఱునగవుచేత నందమైన మొగముగలదియు, నెమలిపురిఁజుట్టిన సొంపైన కురులుగలదియు, విశాలములగు నేత్రములు గలదియునగు నొకతేజము విషయలోలమైనచిత్తమునఁ జాలకాలమునుండి వెలుఁగుచున్నది.

శ్లో. ముకులాయమాననయనామ్బుజం విభో
ర్మురళీనినాదమకరన్దనిర్భరమ్,
ముకురాయమాణమృదుగణ్డమణ్డలమ్
ముఖపఙ్కజం మనసి మే విజృమ్భతామ్. 6

టీ. ముకుళా...మ్బుజమ్=మొగ్గలవలెనున్న కన్నుదామరలు గలదియు, మురళీ ...రమ్=పిల్లఁగ్రోవిధ్వనియను తేనెచే నిండిన, ముకురా...మణ్డలమ్=అద్దములవలెనున్న నునుఁజెక్కులుగల, విభోః=ప్రభువగు శ్రీకృష్ణునియొక్క, ముఖపఙ్కజమ్=కమలమువంటిముఖము, మే = నాయొక్క, మనసి=చిత్తమున, విజృమ్భతామ్=ప్రకాశించుఁగాక.

మ. మురళీనాదమరందబిందులహరీమోదంబుచే లోచనాం
బురుహంబుల్ ముకుళింప నోష్ఠమణిసోపానంబుల్ మిగుల నాదర్శభా
సురగండస్థలి రొప్ప స్వస్తికురస్తోమంబు ఫాలంబుపై
మురువుల్ సూపఁ జెలంగుకృష్ణవదనాంభోజంబు భావించెదన్. 6

తా. సగముగా మూయఁబడిన కన్నులు కలిగి, వేణుగానామృతముతో నిండియున్న అద్దములవంటి చెక్కులుగల శ్రీకృష్ణదేవుని మోముదమ్మి నా మనమునందు నిలుచుఁగాక.

శ్లో. కమనీయకిశోరముగ్ధమూర్తేః కలవేణుక్వణితాదృతాననేన్దోః,
మమ వాచి విజృమ్భతాం మురారే ర్మధురిమ్ణః కణికాఽపి కాపికాపి.

టీ. కమ...మూర్తేః=కోరఁదగిన బాలసుందరరూపముగలవాఁడును, కలవేణు...నేన్దోః=అవ్యక్తమధురమైనపిల్లఁగ్రోవిధ్వనిచే నాదరింపఁబడిన చంద్రునంటిముఖముగలవాఁడగు, మురారేః=శ్రీకృష్ణునియొక్క, మధురిమ్ణః=సౌందర్యముయొక్క, కాపి కాపి=ఏదేని, కణికాపి=లేశమైనను, మమ=నాయొక్క, వాచి=వాక్కునందు, విజృమ్భతామ్=విస్తరిల్లుఁగాక.

మ. కలవేణుక్వణితాదృతాననము రాకాచంద్రసాంద్రద్యుతిఁ
దిలకింపం గమనీయముగ్ధశిశుమూర్తిస్ఫూర్తి వర్తిల్లు న
త్పలవత్ప్రోజ్జ్వలనీలవర్ణు గుణసంభావ్యమాధురీసాధురీ
తులలో నించుక యైన నావదనసందోహంబులం జెందెడున్. 7

తా. కోరఁదగిన బాలసుందరరూపముగలిగి మధురమైన వేణుగానరవముచే ముద్దులొలుకుచున్న శ్రీకృష్ణుని మాధుర్యలేశమైనను నానోట నొకింత గలుగుఁగాక.

శ్లో. మదశిఖణ్డిశిఖణ్డవిభూషణం మదనమన్థరముగ్ధముఖామ్బుజమ్,
వ్రజవధూనయనాఞ్చలవాఞ్ఛితం విజయతాం మమ వాఙ్మయజీవితమ్.

టీ. మద...షణమ్=మత్తిల్లిన నెమిలిపింఛమే సొమ్ముగాఁగలదియు, మదన...మ్బుజమ్=మన్మథునిచే నలసమైన సుందరమైన కమలమునంటి ముఖముగలదియు, వ్రజవధూ...ఞ్ఛితమ్=గోపవనితల నేత్రాంతములచే మోసగింపఁబడినదియు నైన, మమ=

నాయొక్క, వాఙ్మయజీవితమ్ = కవనమునకు జీవగఱ్ఱయగువస్తువు, విజయతామ్ = సర్వోత్కర్ష గలిగియుండును గాక.

ఉ. చక్కనిముద్దుమోము సుమసాయకు నెక్కుల ధిక్కరింపఁ గాఁ
జొక్కపునెమ్మిబోదెను నుసోగపసంబు శిరంబునందుఁ బెం
పెక్క వ్రజాంగనాజననిరీక్షణవాంఛిత మైననామన
స్సృక్కన్నతవాక్యజీవితము జాండకటాహము నిండి యుండెడిన్. 8

తా. నెమ్మిపించమును తలఁదాల్చినదియు, మన్మథవికారముచే నలసమై యొప్పి మీఱు మోముదమ్మి గలదియు, గోపకామినుల క్రేగన్నులచే బాగింపఁబడినదానయొక్క కవిత్వమునకు జీవన మైన తేజ మన్నిటికంటె మిన్నయై వెలయుఁగాక.

శ్లో. వల్లవారుణపాణిపఙ్కజసఙ్గివేణురవాకులం
ఫుల్లపాటలపాటలీపరివాదిపాదసరోరుహమ్,
ఉల్లసన్మధురాధరద్యుతిమఞ్జరీసరసాననం
వల్లవీకుచకుమ్భకుఙ్కుమపఙ్కిలం ప్రభుమాశ్రయే. 9

టీ. పల్లవా...కులమ్ = చిగురువలె నెఱ్ఱనైన పాణిపద్మమునం దమర్పఁబడినపిల్లఁగ్రోవిపాటయందుఁ దవిలి యున్నవాఁడును, ఫుల్ల...రుహమ్ = పూచిన కలిగొట్టుపూవులయొఱపును నిరసించుచున్న కమలములవంటి పాదములు గలవాఁడును, ఉల్లస...సానమ్ = ప్రకాశించుచున్న సొగసైన యధరోష్ఠముయొక్క కాంతుల గుత్తులచే మెఱుఁగు గల మొగము గలవాఁడును, వల్లవీ...పఙ్కిలమ్ = గొల్లగుబ్బెతల కడవలవంటి కుచములయందలికుంకుమబురద గలవాఁడునైన, ప్రభుమ్ = నిగ్రహింపను అనుగ్రహింపను జాలిన శ్రీకృష్ణదేవుని, ఆశ్రయే = ఆశ్రయించుచున్నాను.

ఉ. పల్లవకోమలం బయినపాణితలంబునఁ దేనిమోవి రం
జిల్లెడుమోముదమ్మిపయిఁ జేర్చినవేణువు మ్రోయఁ జొక్కుచు
న్వల్లవకామినీజనఘనస్తనకుంకుమపంకభాసియై
వేల్లితపాటలారుణనవీనపదాబ్జు విభుం దలంచెదన్. 9

తా. చిగురువలె నెఱ్ఱనైనచేతియందున్న పిల్లఁగ్రోవియందలి స్వరంధ్వనియందుఁ దవిలియున్నవాఁడును, పూచిన కలిగొట్టుపూవుల యొఱపును తిరస్కరించు పాదములుగలవాఁడును, ప్రకాశించుచందమైన యధరముయొక్క కాంతిపుంజముచే నొప్పిదమైన మొగముగలవాఁడును, గోపాంగనల కుచములయందలి కుంకుమబురదచే నిండినయొడలు గలవాఁడును, నిగ్రహింప ననుగ్రహింపఁ జాలు శ్రీకృష్ణమూర్తిని ఆశ్రయించెదను.

శ్లో. అపాఙ్గరేఖాభి రభఙ్గురాభి రనఙ్గలేఖారసరఞ్జితాభిః,
అనుక్షణం వల్లవసున్దరీభి రభ్యర్చ్యమానం విభుమాశ్రయామః. 10

టీ. వల్లవసుందరీభిః = గోపకామినులచేత, అనఙ్గ...తాభిః = మన్మథుని జాబులవలె సారస్యముచే మనోహరములుగాఁ జేయఁబడినవియు, అభఙ్గురాభిః = తెంపులేని, అపాఙ్గరేఖాభిః = కడగంటిచూపులచేత, అనుక్షణమ్ = ప్రతిక్షణమునను, అభ్యర్చ్యమానమ్ = పూజింపఁబడుచున్న, విభుమ్ = శ్రీకృష్ణస్వామిని, ఆశ్రయామః = ఆశ్రయించెదను.

ఉ. ఇంచుక యైనఁ జాలు నని యెంచక ప్రేతలమించుఁబోండ్లు క్రొ
మ్మించులమించు లీనెడునమేయమనోభవమాధురీరసో
దంచితచారుచంచలదృగంచలధారల సారె పూజ గా
వించఁగఁ జెల్వు మీఱువిభు వేణునినాదవినోదుఁ గొల్చెదన్. 10

తా. మదనలేఖలవలె నుద్దీపనశక్తి గలిగి దీర్ఘము లైనగొల్లపడుచుల కడగంటిచూడ్కులచే నెల్లవేళలయందును సేవింపఁబడుదేవుని సేవించెదను.

శ్లో. హృదయే మమ హృద్యవిభ్రమాణాం
హృదయం హర్షవిశాలలోలనేత్రమ్,
తరుణం వ్రజబాలసున్దరీణాం
తరళం కిఞ్చన ధామ సన్నిధత్తామ్. 11

టీ. హృద్యవిభ్రమాణామ్ = ఇంపైనసొబగులను, హృదయమ్ = మేలైనదియు, హర్ష...నేత్రమ్ = ఆనందముచే విరిసిన కదలు కన్నులుగలదియు, తరుణమ్ = పడుచుప్రాయముగలదియు, వ్రజ..రీణామ్ = గొల్లపడుచులయొక్క, తరళమ్ = చపలమైన, కించన = ఇట్టిదనరాని, ధామ = తేజము, మమ = నాయొక్క, హృదయే = హృదయమున, సన్నిధత్తామ్ = పొడమునుగాక.

ఉ. మంజువిలాసవిభ్రమసమాశ్రయమై వ్రజభామినీమనో
రంజకయౌవనాకరము రాజితహర్షవిలాసదృగ్విభా
పుంజము పింఛభూషణవిభూషితధామము నెమ్మి నామనః
కంజనివాస మై మనుచుఁ గావుత సత్కరుణాధురీణ మై. 11

తా. చక్కనిసొబగుల తావును, ఆనందముచే మఱింతపెద్ద వైనకన్నులుగలదియు, యౌవనమున నున్నదియు, గోపకాంతల సొమ్మైనదియు, ఇట్టిదని చెప్పరాని చపల మైనయొకతేజస్సు నాహృదయములో నిలుచుఁగాక.

శ్లో. నిఖిలభువనలక్ష్మీనిత్యలీలాస్పదాభ్యాం
కమలవిపినవీథీగర్వసర్వఙ్కషాభ్యామ్,
ప్రణమదభయదానప్రౌఢిగాఢోద్ధతాభ్యాం
కిమపి వహతు చేతః కృష్ణపాదామ్బుజాభ్యామ్. 12

టీ. నిఖిల...దాభ్యామ్=ఎల్లలోకములయందలి లక్ష్మికి నాటపట్టైనవియు, కమల...హాభ్యామ్ = తామరపాదల బారులపొగరడఁచునవియు, ప్రణమ...తాభ్యామ్= మ్రొక్కువారలకు నభయమిచ్చు గౌరవమున మిగుల చెన్నుమీఱినవియు నగు, కృష్ణపాదాంబుజాభ్యామ్= శ్రీకృష్ణుని పాదారవిందములచేత, చేతః=నామనస్సు, కిమపి= చెప్పనలవికాని ముదమును, వహతు= కాంచుఁగాక.

మ. లలితాశేషదిశాధినాథనగరీలక్ష్మీవిలాసాస్పదం
బులు నీరేరుహగర్వసర్వవిభవప్రోన్మూలనశ్రీపదం
బులు వందారుమనోరథార్థఘటనాపూర్ణానుకంపాస్పదం
బులు శ్రీకృష్ణపదంబు లూని మన సమ్మోదంబునం బొందెడిన్. 12

తా. సర్వలోకములయందలి లక్ష్మికి నెలవైనవియు, తామరతూఁటల బారుల యందమును మీఱినవియు, మ్రొక్కెడువారల కభయ మిచ్చుటయందు మిగులఁ బట్టుదలగలవియునైన శ్రీకృష్ణుని యడుగుఁదామరలు నాకుది కొకవింత యానందమును గలిగించుఁగాక.

శ్లో. ప్రణయపరిణతాభ్యాం ప్రాభవాలమ్బనాభ్యామ్
ప్రతిపదలలితాభ్యాం ప్రత్యహం నూతనాభ్యామ్,
ప్రతిముహు రధికాభ్యాం ప్రస్నువల్లోచనాభ్యామ్
ప్రభవతు హృదయే నః ప్రాణనాథః కిశోరః. 13

టీ. ప్రణయపరిణతాభ్యామ్ = స్నేహముచే నిండినవియు, ప్రాభవాలమ్బనాభ్యామ్=ప్రభుత్వమునకు పట్టైనవియు, ప్రతిపదలలితాభ్యామ్=అడుగడుగున సొబగు మీఱుచున్నవియు, ప్రత్యహమ్=అనుదినము, నూతనాభ్యామ్ = అభినవములైనవియు, ప్రతిముహుః= తేపతేపకు, అధికాభ్యామ్=విశేషించుచున్నవియు నగు, ప్రస్నువల్లోచనాభ్యామ్ = దయారసము గురియుచున్న కనులతోడ, ప్రాణనాథః = మాజీవనరక్షకుఁడైన, కిశోరః=కుఱ్ఱఁడు, నః=మాయొక్క, హృదయే = చిత్తమున, ప్రభవతు=కలుగుఁగాక.

చ. ప్రతిదినమున్ విలాసరసభాసుర మై నిరతంబుఁ జూచినన్
మఱిహిత మై ప్రభుత్వమహిమంబున కెల్లను బట్టుఁగొమ్మ యై
యతులదయాకళోదితము నై విలసిల్లెడుకన్నుదోయితో
సతతముఁ బ్రాణబంధుఁ డగుచక్కనిబాలుఁడు దోఁచుఁ గావుతన్. 13

తా. కరుణామయములును, దొరతనపుఠీవిని దెలుపుచున్నవియు, ప్రతిపదము అందమైనవియు, దినదినము క్రొత్తవైనవియు, తేపతేపకు పెద్దవగుచున్న దయారసము లొలుకుచూడ్కులతోఁ గూడిన మాజీవితదాతయగుకుఱ్ఱఁడు మాహృదయము నధివసించుఁగాక.

శ్లో. మాధుర్యవారిధిమదాన్ధతరఙ్గభఙ్గీ
శృఙ్గారసఙ్కలితశీతకిశోరవేషమ్,
ఆమన్దహాసలలితాననచన్ద్రబిమ్బ
మానన్దసంప్లవ మనుప్లవతాం మనో మే. 14

టీ. మాధుర్య...వేషమ్ = చక్కఁదన మనుసముద్రముయొక్క మదముచేఁ గన్నగానని తరంగరూపమయిన శృంగారరసముచే నొప్పిన కనులకింపైనబాలవేషము గలదియు, ఆమన్ద...బిమ్బమ్=సంతోషమువలనఁ గలిగిన పిన్ననవ్వుచే మధురమైన ముఖచంద్రుఁడుగల, ఆనన్దసంప్లవమ్ = ఆనందరసములోఁ దేలియాడుటను, మే = నాయొక్క, మనః=మనస్సు, అనుప్లవతామ్=అనుభవించుఁగాక.

ఉ. కందళితస్మితామృతవికాసముఖాబ్జము మాధురీవిని
ష్యందతరంగభంగి నవరాకనవిభ్రమగోపవేష మా
నందరసైకరూప మగునందకుమారసుధాబ్ధిలోన నా
డెందము దేలియాడఁగఁ గడిందియుఘుం బనువంక మంటునే. 14

తా. చక్కఁదనము మీఱి శృంగారమును జిలుకుచున్న ముద్దుగులుకు మోహనాకృతి గలదియు, సంతోషమువలన నైననగవుచే నందమైన మొగముగల సంతోష రసపూరము నామనస్సు అనుభవించుఁగాక.

శ్లో. అవ్యాజమఞ్జులముఖామ్బుజముగ్ధభావై
రాస్వాద్యమాననిజవేణువినోదనాదమ్,
ఆక్రీడతా మరుణపాదసరోరుహాభ్యా
మార్ద్రే మదీయహృదయే భువనార్ద్రమోజః. 15

టీ. అవ్యాజ ..భావైః=నైజముచేతనే సొంపైన మోముదమ్మియొక్క ముద్దుతనములచేత, ఆస్వాద్య...నాదమ్=అనుభవింపఁబడుచున్న తనపిల్లఁగ్రోవి మధురధ్వని గలదియు, భువనార్ద్రమ్=లోకములకుఁ జలువఁజేయు, ఓజః=ప్రకాశము, అరుణపాదసరోరుహాభ్యామ్=ఎఱ్ఱనిపాదకమలములతో, ఆర్ద్రే=భక్తిరసముచేఁ దడిసిన, మదీయహృదయే=నాచిత్తమున, ఆక్రీడతామ్=అంతటఁ గ్రీడించుఁగాక.

మ. హదనవ్యాజమనోహరాననముతో నాలోలదృక్పాళితో
ననకృల్లీఢనిరూఢవేణులతతో నాత్మప్రకమ్రాంఘ్రిసా
రసయుగ్మంబున నింపుసొంపులు దలిర్పం దాండవం బాడుచు
న్వసియించుఁ భువనార్ద్రితేజము మహానందంబునన్ నామదిన్. 15

తా. స్వాభావికమైనమోహమాధుర్యమునందముగులుగు వేణువు నూఁదుచున్న జగత్తులకు మేలొనర్చు చల్లని తేజము ఎఱ్ఱనిపాదములతో గంతులువైచుచు నామదిలోఁ గ్రీడించుఁగాక.

శ్లో. మణినూపురవాచాలం వన్దే తచ్చరణం విభోః,
లలితాని యదీయాని లక్ష్మాణి వ్రజవీథిషు. 16

టీ. మణినూపురవాచాలమ్=రతనపుటందియలచే మొరయుచున్న, విభోః=ప్రభువగు శ్రీకృష్ణునియొక్క, తత్=ఆ, చరణమ్=పాదమునుగూర్చి, వన్దే=మ్రొక్కుచున్నాను. యదీయాని=ఏపాదసంబంధములైన, లలితాని=సుందరములైన, లక్ష్మాణి=గుఱుతులు, వ్రజవీథిషు=వ్రేపల్లెవీధులయందు (వెలయుచున్నవో).

చ. హలకులిశాదిలక్షణసమాహితముద్రనచంచలస్థితిన్
వెలసి సిరిం జెలంగువ్రజవీథుల నూపురరత్నకింకిణీ
లలితఝళంఝళారవములన్ నలుదిక్కులుఁ బిక్కటిల్లఁగా
దలవరి నాఁ బ్రవర్తిలుపదద్వయి గల్గుహరిన్ భజించెదన్. 16

తా. గొల్లవాడలలో సెల్లెడలఁ గన్పట్టు సాకృష్ణునియందెలచప్పుడుచే మ్రోఁగుపాదములకు మ్రొక్కుదును.

శ్లో. మమ చేతసి స్ఫురతు వల్లవీవిభో
ర్మణినూపురప్రణయి మఞ్జుశిఞ్జితమ్,
కమలావనేచరకళిన్దకన్యకా
కలహంసకణ్ఠకలకూజితాదృతమ్. 17

టీ. కమలా...దృతమ్ = లక్ష్మీనివాసమైనతామరతోఁటలయందు సంచరించుయమునానదియందున్న రాజహంసల గొంతులయందలి మధురధ్వనిచే నాదరింపఁబడినదియు, వల్లవీవిభోః=గొల్లవనితలకుఁ బ్రియుఁడైన శ్రీకృష్ణునియొక్క, మణినూపురప్రణయి=రతనపుటందియలకుఁ జెలియైన, మఞ్జు=మనోహరమైన, శిఞ్జితమ్=మ్రోఁత, మమ=నాయొక్క, చేతసి=చిత్తమున, స్ఫురతు=ప్రకాశించుఁగాక.

మ. దినమున్ నాదుహృదంతరాళమున వర్తిల్లుం గళిందాత్మజా
వనజాళిన్ విహరించునంచకలరావంబున్ విడంబించున
వ్వనజాతేక్షణుపాదనూపురమణిధ్వానంబు గోపాంగనా
జనరాసోత్సవనృత్తగీతకలనాసావిష్క్రియాధారేయమై. 17

తా. యమునానదియందలి తామరతంపరలయందుండు హంసలధ్వనివలె మనోహరమగు శ్రీకృష్ణుని కాలియందెచప్పుడు నామనమునఁ దోఁచుఁగాక.

శ్లో. తరుణారుణకరుణామయవిపులాయతనయనం
కమలాకుచకలశీభరవిపులీకృతపులకమ్,
మురళీరవతరళీకృతమునిమానసనలినం
మమ ఖేలతి మదచేతసి మధురాధరమమృతమ్. 18

టీ. తరుణా...నయనమ్=కొంచెమెఱుపైన దయగలవై వెడల్పుగలిగి దీర్ఘములైనకన్నులు గలదియు, కమలా...పులకమ్=లక్ష్మీదేవియొక్క కలశములవంటి స్తనముల భారమందు మిక్కుటముగాఁ జేయఁబడిన రోమాంచములుగలదియు, మురళీ...నళినమ్=వేణునాదముచేఁ జపలములుగాఁ జేయఁబడిన మునిమనములనెడి పద్మములు గలదియు, మధురాధరమ్=కమ్మనిమోవిగల, అమృతమ్=అమృతరూపము (శ్రీకృష్ణపరమాత్మ), మమ = నాయొక్క, మదచేతసి=మత్తచిత్తమందు, ఖేలతి=క్రీడించుచున్నది.

మ. తరుణాబ్జారుణలోచనద్వయిఁ గృపాధారేయమై యొప్ప సా
గరకన్యాకుచకుంభపాళిఁ బులకల్ గన్పట్ట మౌనీంద్రహృ
త్సరసీజంబులు సంచలింప మురళీసంజాతగీతామృత
స్ఫురణన్ రాల్ గరఁగం జరించుమూర్తికై శౌరంబు భావించెదన్. 18

తా. కొంచెమెఱుపై విశాలములైన దయగలనేత్రములు గలదియు, లక్ష్మీదేవి స్తనభారమందు పులకములఁ గలిగించినదియు, పిల్లఁగ్రోవిమ్రోతచేఁ గరఁగింపఁబడిన మునిచిత్తములు గలదియు, కమ్మనిమోవిగలదియు నైనయమృతస్వరూపము శ్రీకృష్ణపరమాత్మ మత్తిల్లిననాచిత్తమునఁ బొడసూపుఁగాక.

శ్లో. అముగ్ధ ముగ్ధనయనాంబుజచుంబ్యమాన
హర్షాకులవ్రజవధూమధురాననేన్దోః,
ఆరబ్ధవేణురవ మాదికిశోరమూర్తే
రావిర్భవన్తి మమ చేతసి కేఽపి భావాః. 19

టీ. అర...నేన్దోః = అతిమోద్భినకనుదమ్ములచేఁ జుంబింపఁబడిన యాగొల్లకొమ్మల సుందరములగు ముఖములుగల, ఆదికిశోరమూర్తేః=పురాణుఁడగు బాలకృష్ణమూర్తియొక్క, కేఽపి=అనిర్వాచ్యములైన, భావాః = విలాసచేష్టలు, అముగ్ధమ్=అంతటసుందరముగా, ఆరబ్ధవేణురవమ్ = మొదలిడఁబడిన వేణునాదము గలుగునట్లుగాను, మమ=నాయొక్క, చేతసి=చిత్తమున, ఆవిర్భవన్తి=తోఁచుచున్నవి.

మ. మురళీగానసుధాపయోనిధి ముదిం బొంగం దరంగావళు
ల్దరికిన్ మీఱఁ జెనసం గటీతటదుకూలంబుల్ వడిన్ జాఱ న
బ్బురపుంగొల్లమిటారినీటు లతిమోదస్ఫూర్తిఁ గన్నులం గాంచు బి
త్తరపుముద్దులగోపబాలకువినోదప్రౌఢి భావించెదన్. 19

తా. వేణుగానమందలి మాధుర్యముచే మైమఱచియున్న గోపకామినుల మోము లవరగన్నుతో విలాసముగాఁ జూచుచు వేణుగానము సేయుచున్న బాలకృష్ణుని యనిర్వాచ్యము లగుశృంగారచేష్టలు సుందరముగా నామదిలో నగపడుచున్నవి.

శ్లో. కలక్వణితకఙ్కణం కరనిరుద్ధపీతామ్బరం
క్రమప్రసృతకున్తలం కలితబర్హభూషం విభోః,
పునఃప్రసృతిచాపలం ప్రణయినీభుజాయన్త్రితం
మమ స్ఫురతు మానసే మదనకేళిశయ్యోత్థితమ్. 20

టీ. కల...ణమ్ = అవ్యక్త మధురధ్వనిగలమురుగులు గలదియు, కర...మ్బరమ్=చేతఁ బట్టుకోఁబడిన పట్టుబట్ట గలదియు, క్రమ... న్తలమ్ = చక్కనొత్తఁబడిన తలవెండ్రుకలు గలదియు, కలితబర్హభూషమ్ = అమర్పఁబడిన నెమలిపురియను నలంకారము గలదియు, పునఃప్రసృతిచాపలమ్ = మరల పైకిలేవ నుంకించుచున్నదియు, ప్రణయినీభుజాయన్త్రితమ్=ప్రియురాలిబాహువులచేఁ బెనఁచఁబడిన, విభోః=శ్రీకృష్ణునియొక్క, మదనకేళిశయ్యోత్థితమ్ = ఏకాంతశయ్యనుండి లేచుట, మమ = నాయొక్క, మానసే=చిత్తమునను, స్ఫురతు=ప్రకాశించుఁగాక.

చ. అరవిరిజాఱుకుంతలము లట్టిటు వీడినవీలిదండయుం
గరవలయంబు ఘల్లు రనఁ గైకొనుపట్టుసువర్ణచేలముం
బరగఁగ నెజ్జ డిగ్గుతఱిఁ బద్మవిలోచన గౌఁగిలించుచోఁ
దిరుగ రమింపఁగాఁ దివురుదేవుని నామది నాశ్రయించెదన్. 20

తా. చేతిమురుగులు గల్లురనఁగా నిద్రలో జాఱిన పట్టుదోవతిని సవరించుకొని తలవెండ్రుకలను చక్కఁజేసికొని, నెమలిపురి సవరించుకొని, రతిశయ్యనుండి లేవఁబోఁగాఁ బ్రియురా లడ్డమయి కౌఁగిలింపఁ గొంతవడ పట్లనయుండి మరల మన్మథక్రతువున కుపక్రమించు కృష్ణుఁడు నామదిలోఁ దోఁచుఁగాక.

శ్లో. స్తోకస్తోకనిరుధ్యమానమృదులప్రస్యన్దిమన్దస్మితం
ప్రేమోద్భేదనిరర్గళప్రసృమరప్రవ్యక్తరోమోద్గమమ్,
శ్రోతృశ్రోత్రమనోహరవ్రజవధూలీలామిథోజల్పితం
మిథ్యాస్వాప ముపాస్మహే భగవతః [1] క్రీడానిమీలద్దృశః. 21

టీ. స్తోకస్తోక...స్మితమ్=కొంచెముకొంచెముగా నాపుకోఁబడినను మెల్లగాఁ బైకుబుకుచున్న చిఱునగవుగలదియు, ప్రేమోద్భేద ... ద్గమమ్ = రాగోదయముచే నడ్డులేక వ్యాపించిన స్ఫుటమైన గగుర్పాటుగలదియు, శ్రోతృ...జల్పితమ్ = వినువారల వీనుల కింపైన గొల్లగుబ్బెతల వేడుకమాటలుగల, క్రీడానిమీలద్దృశః = వేడుకకై

1 క్రీడానిమీలద్దృశో.

కనులుమూసికొనియున్న, భగవతః = శ్రీకృష్ణునియొక్క, మిథ్యాస్వాపమ్ = కల్లి నిద్దురను, ఉపాస్మహే = ధ్యానించెదము.

చ. వలపులు గుల్కుగోపికలవారలు నొండొరుతోడ నాడుమా
టలఁ జెవి కింపుగా వినఁ దొడంగి తనర్చినయందవాసనముం
బలుమఱు వ్రాఁగి మేను గరుపాఱఁగ నూరక కన్ను మోడ్చు న
జ్జలరుహపత్త్రనేత్రునియసత్యపునిద్దుర కేను మ్రొక్కెదన్. 21

తా. గోపకామినుల విలాసభాషితము వినఁగోరి యూరకయే వేడుకగాఁ గనులు మూసికొనియుండి, లోపలనుండివచ్చు నవ్వు వాఁపుకోలేక కొంచెముగా విడుచుచు, వారియందలి ప్రేమవలనఁగలిగిన గగుర్పాటుచే నొడలు నిండిన శ్రీకృష్ణుని కల్లనిద్దురను ధ్యానించెదను.

శ్లో. విచిత్రపత్త్రాఙ్కురశాలిబాలా స్తనాన్తరం మానసనోన్తరం వా,
అపాస్య బృన్దావనపాదపాస్య ముపాస్య మన్యన్న విలోకయామః.

టీ. విచిత్ర... న్తరం వా = సొగసైన మకరికాదిపత్త్రరచనలు గల లేఁ బ్రాయపు కన్నెల కుచమధ్యమును గాని, మానసనోన్తరం వా = మునుల మనస్సును గాని, బృన్దావన పాదపాస్యమ్ = బృందావనమందలివృక్షములయొక్క మొదలిపట్టును (లేక, తులసిచెట్ల పాదును) గాని, అపాస్య = విడిచి, ఉపాస్యమ్ = (కృష్ణునిబట్టుకొనుటకై) సేవింప దగినచోటును, అన్యత్ = మఱియొకదానిని, నవిలోకయామః = చూడము.

చ. లలితవిచిత్రపత్త్రమహిళాకుచపాళిఁ గళిందజావన
స్థలలవలీలతాగృహవితర్దికలం దమునిమానసాబ్జముల్
జలరుహపత్త్రనేత్రుని విలాసనివాసము లిందుఁ దక్క నే
నెలవుననైనఁ గన్గొనఁగ నేర్తుమె ధూర్తశిఖావతంసునిన్. 22

తా. మకరికాది పత్త్రాంకితమైన లేఁబ్రాయపుటంగనలయొక్క స్తనమధ్యమందుఁగాని, యోగిచిత్తములయందుఁ గాని, బృందావనతరువులచేరువను గాని, కృష్ణనిరూపము దొరకును గాని మఱియొకచో నెచ్చటను గానరాదు.

అవ. ఈశ్లోకము మొదలు నాలుగుశ్లోకములచే మనసునఁదోఁచిన శ్రీకృష్ణుని గన్నులఁ జూడఁగోరి ప్రార్థించుచున్నాఁడు.—

శ్లో. సార్ధం సమృద్ధైరమృతాయమానై రాధ్మాయమానై ర్మురళీనినాదైః,
మూర్ధాభిషిక్తం మధురాకృతీనాం బాలం కదా నామ విలోకయిష్యే.

టీ. ఆధ్మాయమానైః = ఊఁదఁబడుచున్న, సమృద్ధైః = పరిపూర్ణములైనవియును, అమృతాయమానైః = అమృతమువలె నాచరించుచున్నవియు నగు, మురళీనినాదై

స్వార్థమ్ = పిల్లఁగ్రోవి మ్రోఁతలతోఁగూడ, మధురాకృతీనామ్ = సుందరరూపముగల వారిలోపల, మూర్ధాభిషిక్తమ్ = పట్టాభిషిక్తుఁడైన, బాలమ్ = శ్రీకృష్ణుని, కదా నామ = ఎప్పుడు, విలోకయిష్యే = చూడఁగలను ?

ఉ. చక్కనివారినెల్ల నొకచక్కనము లాడెడుచక్కనయ్య యై
చొక్కఁగఁ జేసమానలయశోభితగానరసామృతంబు న
ల్దిక్కులఁ జిక్కఁటిల్ల మురళిం బలికించెడిబాలు నెన్నఁడో
గ్రక్కునఁ గాంచి యొత్తికొని కన్నుల నొక్కుదుఁ దత్పదాబ్జముల్.

తా. అమృతముఁ జిందుచున్న వేణుగానధ్వనులచే నెల్లర నానందింపఁ జేయుచుఁ జక్కనివారిలో నెల్ల మిక్కిలి చక్కనివాఁడగు బాలకృష్ణు నెప్పుడు చూచెదనో.

శ్లో. శిశిరీకురుతే కదా ను నః శిఖిపిఞ్ఛాభరణ శ్శిశు ర్దృశోః,
యుగళం విగళన్మధుద్రవస్మితముద్రామృదునా ముఖేన్దునా. 24

టీ. శిఖిపిఞ్ఛాభరణః = నెమ్మిపురిచే సొమ్ముగాఁగల, శిశుః = బాలుఁడు, విగళన్మధు...మృదునా = తేనెలొలుకు చిఱునగవుచే సంస్కృతి, ముఖేన్దునా = ముఖచంద్రునిచేత, నః = మాయొక్క, దృశోః = కనులయొక్క, యుగళమ్ = జంటను, కదా ను = ఎప్పుడు, శిశిరీకురుతే = చల్లఁబఱుచునో

మ. తళుకుంగన్నులచూపులోపుపుష్పఁ జిందఁగ మందహాసంబు వె
న్నెలలన్ గ్రుల్ల వెడఁజల్ల నెమ్మిపురివన్నెల్ భిన్నలై మీఱ ని
ర్మలవక్త్రేందుకళావిలాసమునఁ జేరఁగ వచ్చి కందోయి శీ
తలముం జేయఁగ నందనందనుని నాత్మం గాంచుటెన్నఁడో. 24

తా. నెమ్మిపింఛమును దాల్చినబాలుఁడు తేనెలొలుకు చిఱునగవుతోఁ గూడిన ముఖముతో నెప్పుడు మాకన్నులు చల్లఁబడునట్లు సాక్షాత్కరించునో !

శ్లో. కారుణ్యకర్బురకటాక్షనిరీక్షణేన
తారుణ్యసంవలితశైశవవైభవేన,
ఆపుష్ణతా భువన మద్భుతవిభ్రమేణ
శ్రీకృష్ణచన్ద్ర! శిశిరీకురు లోచనం మే. 25

టీ. హే శ్రీకృష్ణచంద్ర = చంద్రునిఁబోలునో కృష్ణా, కారుణ్య...ణేన = దయచే జిత్రవర్ణమైన క్రేగంటిచూపుగలదియు, అద్భుత విభ్రమేణ = ఆశ్చర్యములగు విలాసములుగలదియుఁ గనుక నే, భువనమ్ = జగత్తును, ఆపుష్ణతా = బాగుగ రక్షించుచున్నదియు, తారుణ్యసంవలితశైశవవైభవేన = యౌవనగంధముతోఁ గూడిన

బాల్యవైభవముచేత, మే=నాయొక్క, లోచనమ్=నేత్రమును, శిశిరీకురు=చల్లఁగాఁ జేయుమా.

శా. కూడిం గూడని ప్రాయపుం బొసఁగు సొంపుల్ నిక్కమై పెక్కుఁగా
నీడుం జోడును లేని వీక్షణసుధావృష్టిన్ జగత్పుష్టికిం
దోడున్ నీ డగు గోకులాంబునిధిచంద్రుం గాంతిసాంద్రుం దమిం
జూడం జూడఁగ దృక్చకోరికలు గాంచున్ సంతతానందమున్. 25

తా. ఓకృష్ణచంద్రా! దయారసము దొలుకాడు క్రేగంటిచూపులుంగలదియు, అద్భుతవిలాసములు గలదియు, లోకరక్షకమైన వియావినోదయముతోఁ గూడిన బాల్యరూపమును నా కగపడఁజేయుము.

శ్లో. కదా వా కాళిన్దీకువలయదళశ్యామలతరాః
కటాక్షా లక్ష్యన్తే కిమపి కరుణావీచినిచితాః,
కదా వా కన్దర్పప్రతిభటజటాచన్ద్రశిశిరాః
కిమ ప్యన్తస్తోషం దదతి మురళీకేళినినదాః. 26

టీ. కాళిన్ది...తరాః = యమునయందలి కలువఱేకులవలె మిగుల నల్లనైన, కిమపి=అనిర్వాచ్యముగా, కరుణావీచినిచితాః = దయయొక్క తరంగములచే మించఁబడిన, కటాక్షాః=కడగంటిచూపులు, కదావా=ఎప్పుడు, లక్ష్యంతే=కనఁబడగలవు? కందర్ప...శిశిరాః=శివుని జడలయందలి చంద్రునిచేఁ జల్లనైన, మురళీకేళినినదాః=పిల్లఁగ్రోవియాటయందలి మ్రోఁతలు, కదావా=ఎప్పుడు, కిమపి=చెప్పరాని, అన్తస్తోషమ్=హృదయానందమును, దదతి=ఇచ్చునో?

ఉ. ఎన్నఁడొ యామునోత్పలసితేతరలోలదయార్ద్రదృగ్విలా
సోన్నతి నాపయిన్ నిగిడియుండుట శంభుజటాటవీతటా
పన్నసుధాంశుశీతలలసన్మురళీనినదామృతంబుచే
వెన్నుఁడు నాదువీనులకు విం దొనరింపఁ దలంచు టెన్నఁడో. 26

తా. యమునయందలికలువఱేకులవలె నల్లనైన కృష్ణుని కడగంటిచూపు లెప్పుడు నాపైఁ బ్రసరించునో, శివునియౌదల నున్నచంద్రునివలెఁ జల్లనైనపిల్లఁగ్రోవిపాటలు నా కెప్పుడు మానసానందమును గలిగించునో?

శ్లో. అధీర మాలోకిత మార్ద్రజల్పితం గతంచ గమ్భీరవిలాసమన్థరమ్,
అమన్ద మాలిఙ్గిత మాకులోన్మదస్మితం చ తే నాథ వదన్తి గోపికాః.

టీ. హేనాథ=ఓదొరా, గోపికాః=గొల్లితలు, తే=నీయొక్క, అధీరమ్=కాతరమైన, ఆలోకితమ్=చూపును, ఆర్ద్రజల్పితమ్=తేనెలొలుకుముద్దుమాటలను, గమ్భీరమ్ = గరువంపువిలాసముచే మందమైన, గతంచ=నడకను, అమందమ్=గాఢమైన,

ఆలిఙ్గితమ్=కౌఁగిలింతను, అసులోన్మదస్మితంచ=వెల్లివిరియుచు మోహజనకమైన చిఱునవ్వును, వదన్తి=కీర్తించెదరు.

ఉ. అందము గుల్కు నీయలనయానము మాటలు తేనెసోనలం
జిందు మృదుస్మితంబు సుధఁ జిందుఁ గటాక్షము లౌర మించుకుం
విందులు గౌఁగిలింత కడువింత యటంచును గోపకాంత లా
నందముతోడఁ బల్కుదురు నాథ! భవన్మహిమానుభావముల్. 27

తా. కృష్ణా! గోపాంగనలు నీ బెదరుఁజూపులను తీయని పలుకులను గరువంపు టొయారము గలనడలను గాఢమైన కౌఁగిలింతలను వ్యాపకమై మోహజనకమైన చిఱునవ్వును పలుమాఱు వర్ణించి చెప్పుచుందురు.

శ్లో. అస్తోకస్మితభర మాయతాయతాక్షం
నిశ్శేష స్తనమృదితం వ్రజాఙ్గనాభిః
నిస్సీమ స్తబకితనీలకాన్తిధారం
దృశ్యాసం త్రిభువనసున్దరం మహస్తే. 28

టీ. అస్తోకస్మితభరమ్=పొంగుచున్న చిఱునగవుగలదియు, ఆయతాయతాక్షమ్=మిగుల వెడఁదకన్నులుగలదియు, వ్రజాఙ్గనాభిః=గొల్లకాంతలచేత, నిశ్శేషస్తనమృదితమ్=నిండుఁజనులచే నొక్కఁబడినదియు, నిస్సీమ...ధారమ్=మేరలేక పొంగు చేయఁబడిన నల్లని కాంతులుగలదియు, త్రిభువనసున్దరమ్=త్రిలోకములందు అందమైన, తే=నీయొక్క, మహః=తేజమును, దృశ్యాసమ్=చూడఁగలను.

ఉ. ఉబ్బుజిగిన్ నగం దగుసమంచితకోమలనీలదేహమున్
గుబ్బమిటారిచన్గవలకొద్దిని వ్రేతలు గౌఁగిలింపఁగా
నుబ్బుచు మందహాసరుచి యొప్పఁగ గొప్పగుకన్నుదోయిచే
నబ్బురమైనచక్కని సమాకరపుఁ దేజముఁ గాంచెదన్ మదిన్. 28

తా. కృష్ణా! చిఱునగవున దొప్పదోఁగుచున్నదియు, వెడఁదకన్నులు గలదియు, గొల్లపడుచుల కఠిన స్తనములచే మెదపఁబడినదియు, పొంగులువడుచున్న నల్లనికాంతులు గలదియగు త్రిలోకమోహనమైన నీ తేజమును చూడఁగోరెదను.

శ్లో. మయిప్రసాదం మధురైః కటాక్షై ర్వంశీనినాదానుచరై ర్విధేహి,
త్వయి ప్రసన్నే కిమిహాపరైర్న స్త్వయ్యప్రసన్నే కిమిహాపరైర్నః.

టీ. వంశీ...చరైః=పిల్లఁగ్రోవి మ్రోఁతకుఁ దోడునీడలైన, మధురైః=ప్రియములైన, కటాక్షైః=క్రీగంటిచూపులచేత, మయి=నాయందు, ప్రసాదమ్=అనుగ్రహమును, విధేహి=చేయుము. త్వయి=నీవు, ప్రసన్నే=దయగలవాఁడవేని, ఇహ=ఇక్కడ,

నః=మాకు, అపరైః = ఇతరులతో, కిమ్ = ఏమిపని, త్వయి=నీవు, అప్రసన్నే=దయ లేనివాఁడవేని, నః=మాకు, ఇహ=ఇచ్చట, అపరైః=ఇతరులతో, కిం=ఏమిలాభము?

ఉ. నీవు ప్రసన్నదృష్టిఁ గరుణించిన నాగుణ మెట్టిదేనియుం
బావన మౌను నీకృపకుఁ బాత్రము గాక చరించువేళ నే
గావఁగఁజాల రెవ్వరును గావున వేణురవానుసారిలీ
లావహ మౌ కటాక్షమున లాలనఁ జేయుము నందనందనా. 29

తా. కృష్ణా! పిల్లఁగ్రోవి మ్రోఁతతోడి నీకన్నుఁజూపులు నాపైఁ జిమ్ముము. నీప్రాపుగలదేని మాకితరులతో నేమి పని? నీయండలేనిచో మా కెవరిదయ యుండియు నేమిలాభము?

శ్లో. నిబద్ధమూర్ధాఞ్జలి రేష యాచే నీరన్ధ్రదైన్యోన్నతముక్తకణ్ఠమ్,
దయామ్బుధే దేవ భవత్కటాక్షదాక్షిణ్యలేశేన సకృన్నిషిఞ్చ. 30

టీ. దయామ్బుధే=కరుణకుఁ గడలివంటివాఁడవగు దేవా, ఏషః=ఈనేను, నిబద్ధ...ఞ్జలిః=కూర్పఁబడిన నెత్తి దోసిలిగలవాఁడనై, నీరన్ధ్ర..కణ్ఠమ్=దీనతనముచే బిగ్గఱగా నఱచుచు, యాచే=వేఁడెదను. భవ...లేశేన=నీకడగంటి చూపులయందలి కరుణయొక్క కొంచెముచేత, సకృత్=ఒకతూరి, నిషిఞ్చ=తడుపుము.

ఉ. వేమఱుఁ గేలు మోడ్చి నిను వేఁడెద నే నెలుఁగెత్తి యుత్తలీ
నామొఱ యాలకింపు కరుణానిధి! దీనశరణ్య! సంతతో
ద్దామభవత్కృపారససుధామధురాబ్ధితరంగపాళిలో
నేమికొలంత నాపయి నొకించుక చిల్కిన నందనందనా! 30

తా. దయాసముద్రుఁడగునో శ్రీకృష్ణా! నేను చేతులుజోడించి దీనతనముచేఁ గొంతు పైకెత్తి పెద్దగా నఱచి యడుగుచున్నాను. నీ కనుఁగొనలయందలి కరుణాలవముచే నొక్కతేప నన్ను దడుపుము.

శ్లో. పిఞ్ఛావతంసరచనోచితకేశపాశే
పీనస్తనీనయనపఙ్కజపూజనీయే,
చన్ద్రారవిన్దవిజయోద్యతవక్త్రబిమ్బే
చాపల్యమేతి నయనం తవ శైశవే నః. 31

టీ. పిఞ్ఛా...పాశే=నెమ్మిపురియను తలసొమ్ము నుంచఁదగిన కురులముడి గలదియు, పీన...నీయే=గబ్బిగుబ్బెతలయొక్క కన్నుదామరలచేఁ బూజింపఁదగినదియు, చన్ద్రా...బిమ్బే=చంద్రుని కలువలను గెలువఁబూనిన ముఖమండలము గలదియునగు, తవ=నీయొక్క, శైశవే=చిన్నతనమందు, నః=మాయొక్క, నయనమ్ = నేత్రము, చాపల్యమ్=చాపల్యమును, ఏతి=పొందుచున్నది.

మ. పొగరున్నిబ్బెపుగుబ్బ లుబ్బఁగఁ దమిం బూఁబోండ్లు గందోయిద
మ్మిగమిం బూజ లొనర్ప నెమ్మిపురి క్రొమ్మించుల్ సిగన్ దట్టమై
నిగుడం జందురుఁ జౌక సేయుముఖకాంతిన్ వింతదై యొప్పు నీ
సొగసుం బ్రాయముఁ జూచి నానయనముల్ సొంపొందఁగాఁ గోరెడిన్.

తా. ఓకృష్ణా! నెమ్మిపురిదాల్చుట కనువైన కేశకలాపము గలదియు, యౌవనవతుల కన్నులచే సాదరముగాఁ జూడఁదగినదియు, చంద్రునితామరలను గెల్చుట యందు పూనికగల యందంపు నెమ్మోముగలదియు నగు నీ చిఱుతప్రాయము మానేత్రముల నాకర్షించుచున్నది.

శ్లో. త్వచ్ఛైశవం త్రిభువనాద్భుత మిత్యవైమి
యచ్చాపలం చ మమ వాగవివాదగమ్యమ్,
తత్కిం కరోమి విరణన్మురళీవిలాస
ముగ్ధం ముఖామ్బుజ ముదీక్షితు మీక్షణాభ్యామ్. 32

టీ. త్వచ్ఛైశవమ్=నీచిన్నతనము, త్రిభువనాద్భుతమ్=ముల్లోకములలో మిన్నయైనది, ఇతి=అని, అవైమి=ఎఱుఁగుదును. యత్=ఎందువలన, మమ=నాయొక్క, చాపలంచ=చిత్తచలనమును, వాగవివాదగమ్యమ్=వాగ్వాదమునకు గోచరముకాదో, తత్=అందువలన, కింకరోమి=ఏమిచేయుదును? విరణ...ముగ్ధమ్=మ్రోయుచున్న పిల్లఁగ్రోవివిలాసములచేనందమగు, ముఖామ్బుజమ్=నీమోముదమ్మిని, ఈక్షణాభ్యామ్=నేత్రములతో, ఉదీక్షితుమ్=చూచుటకొఱకు(ఇచ్ఛామి=కోరుచున్నాను.)

మ. పరమాశ్చర్యము నీదుశైశవము చెప్పన్ రాదు లోకంబునన్
వరుసన్ నాచపలత్వ మట్టిద యనిర్వాచ్యంబు చర్చింపుమా
మురళీనాదసుధామనోహరముఖాంభోజాత మీఁకన్నులం
బరిశీలింపఁగఁ గోరినాఁడ సులభంబో తారతమ్యజ్ఞతల్. 32

తా. నీబాల్యము ముల్లోకములయందును విచిత్రమైనది. నామనస్సు చంచలమైనది. నేనేమిచేయుదును? పిల్లఁగ్రోవి నూఁదుచు మనోహరమైన నీమోమునుజూచుట యెట్లోయని చింతించుచున్నాను.

శ్లో. పర్యాచితామృతరసాని పదార్థభఙ్గీ
వల్గూని వల్గితవిశాలవిలోచనాని,
బాల్యాధికాని మదవల్లవభావితాని
భావే లుఠన్తి సుదృశాం తవ జల్పితాని. 33

టీ. పర్యా...సాని=అంతట తేనెలొలుకుచున్నవియు, పదార్థ...ల్గూని=శబ్దార్థముల సందర్భములచే మనోహరములైనవియు, వల్గిత...నాని=త్రిప్పఁబడిన పెద్ద

కన్నులుగలవియు, బాల్యాధికాని=బాల్యమునకు మీఱినవియు, మదవల్లవభావితాని= మత్తులగుగోపకులచే దలఁపఁబడునవియు నగు, తవ=నీయొక్క, జల్పితాని = పలుకులు, మదృశామ్ = నీప్రియురాండ్రైన గొల్లకాంతలయొక్క, భావే=చిత్తమున, లుఠన్తి=పొరలుచున్నవి.

ఉ. కమ్మని తేనియల్ గులుకఁగా వెల దీఱనిమానికమ్ములం
జిమ్ముచు బెళ్కుఁజూపు నిలసిల్లఁగ వల్లవభావితమ్మునై
యిమ్మగుబాల్యరీతి కెనయింపఁగ రానినిజోక్తి బాలికల్
నెమ్మది నెంచి యెంచి తమి నెక్కొనఁ జేర్చినశౌరిఁ గాంచెదన్. 33

తా. ఎల్లరుఁడల సల్లుకొనుచున్న యమృతప్రవాహముగలవియు, శబ్దార్థముల కలయికచే నందములైనవియు, త్రిప్పఁబడిన వెడఁదకన్నులు గలవియు, బాల్యమును దాఁటినవియు (అనఁగా: ప్రౌఢోక్తులనుట) కొమరుఁబ్రాయముగల గొల్లలచే భావింపఁబడుచున్న నీమాటలు గోపకామినుల మనస్సులలో మెలఁగుచున్నవి.

శ్లో. పురః ప్రసన్నేన ముఖేన్దుతేజసా
పురోఽవతీర్ణస్య కృపామహామ్బుధేః,
తదేవ లీలామురళీరవామృతం
సమాధివిఘ్నాయ కదాను మే భవేత్? 34

టీ. ప్రసన్నేన=అనుగ్రహముతోఁగూడిన, ముఖేన్దుతేజసా=చంద్రునివంటి ముఖముయొక్క కాంతిచేత, పురః = ఎదుట, అవతీర్ణస్య = పొడసూపినవాఁడును, కృపామహామ్బుధేః=దయాసముద్రుఁడైన కృష్ణునియొక్క, తదేవ=ఆ, లీలామురళీరవామృతమ్=ఒయారముతోఁగూడిన పిల్లఁగ్రోవి మ్రోఁతయనునమృతము, మే=నాయొక్క, సమాధివిఘ్నాయ=తపోనియమమును భంగపఱుచుటకొఱకు, పునః=మరల, కదాను=ఎప్పుడు, భవేత్=కలుగునో?

ఉ. అందెలు ఘల్లుఘల్లు రన నాడుచు వేణువునందు గీత మా
నందముతోడఁ బాడుచును నాఁటితెఱంగున గన్నుదోయికి
న్విందు ఘటిల్లఁ గట్టెదుట నిల్చి ప్రసన్నముఖాంబుజంబుతో
నందకుమారుఁ డెన్నఁటి కొనర్చునొ నాదుసమాధిభంగమున్. 34

తా. మొగమున దయ దళుకొత్త నెదుర నిలిచి పిల్లఁగ్రోవి నూఁదుచు నాసమాధికి భంగము గలిగించుచు వెనుకటివిధముగా మరల నాకెప్పుడు దర్శన మిచ్చునో?

శ్లో. భావేన ముగ్ధచపలేన విలోకనేన
మన్మానసే కిమపి చాపల ముద్వహన్తమ్,

లోలేన లోచనరసాయన మీక్షణేన
లీలాకిశోర ముపగూహితు ముత్సుకోఽస్మి. 35

టీ. భావేన=విలాసచేష్టచేతను, ముగ్ధచపలేన=సుందరమైన కదలుబడిచే, విలోకనేన=చూపుచేతను, మన్మానసే=నాచిత్తమున, కిమపి=చెప్పవలవిగాని, చాపలమ్=విభ్రమమును, ఉద్వహన్తమ్=వహించుచున్నవాడును, లోచనరసాయనమ్=నేత్రములకు అమృతగుళికయగు, లీలాకిశోరమ్=వేడుకకుఱ్ఱడైన శ్రీకృష్ణుని, లోలేన=ప్రీతిగల, ఈక్షణేన=నాచూపుచే, ఉపగూహితుమ్=ఆలింగనము చేసికొనుటకొఱకు, ఉత్సుకః=ఆదరాతిశయముగలవాఁడను, అస్మి=అగుచున్నాను.

ఉ. చక్కనిమోముతోఁ జెలిమి సల్పుచునున్న కొండిగంబుతోఁ
జొక్కపునవ్వుతో బెళుకుఁజూపులతోఁ దమిగొల్పుబాలకున్
గ్రిక్కున నక్కుఁ జేర్చుకొని కన్నులపండువుగా మనంబులో
నక్కఱదీరఁ గాంచెద నహర్నిశమున్ వసుదేవభాగ్యమున్. 35

తా. ముద్దుచేఁతలచేతను, సుందరము చంచలమునైన చూపుచేతను, నాచిత్తమునకు మేరలేని కలవరమును గలిగించుచుండెడునట్టి, కనులకు అమృతపు కణికయగు వింత పిల్లవానిని నాకన్నులారఁ గౌఁగిలించుకొనఁ గోరుచున్నాను.

శ్లో. అధీరబింబాధరవిభ్రమేణ హర్షార్ద్రవేణుస్వరసంపదా చ,
అనేన కేనాపి మనోహరేణ హా హన్త హా హన్త మనో ధినోతి. 36

టీ. అధీర...విభ్రమేణ=చపలమైన క్రిందిపెదవి సొగసుచేతను, హర్షా...దా చ=ఆనందపూర్ణమైన పిల్లఁగ్రోవి మ్రోఁత కలిమిచేతను, మనోహరేణ=హృదయానందకరమైన, కేనాపి=అనిర్వాచ్యమైన, అనేన=ఈకృష్ణవస్తువుచేత, మనః=నా మనసు, ధినోతి=కలఁగుచున్నది. హాహన్త! హాహన్త=ఔరౌరా!

మ. చలబింబాధరలీల క్రొమ్మెఱుఁగుగా శారీరకాంతిచ్ఛటల్
జలదానీకముగా రణన్మురళికర్జారీతిగా నెంచి ని
చ్చలు నాట్యంబు మనోమయూరి యొనరించన్ మెచ్చుకందోయికిన్
ఫల మీమోహనరూపము న్గనుదుసౌభాగ్యంబు చింతింపఁగన్. 36

తా. కదలుచున్న మోవిసొంపుచేతను, ఆనందపూర్ణమైన పిల్లఁగ్రోవి మ్రోఁత కలిమిచేతను, యెంతయు మనోహరమైనయొకవస్తువు నామనమును గలఁచుచున్నది. అహా! యేమిచిత్రము?

శ్లో. యావన్న మే నిఖిలమర్మదృఢాభిఘాత
నిస్సన్ధిబన్ధన ముదేతి సదోపతాపః,

తావ ద్విభో భవతు తావకవక్త్రచన్ద్ర
చన్ద్రాతపద్విగుణితా మమ చిత్తధారా. 37

టీ. హేవిభో = శ్రీకృష్ణా, మే = నాకు, నవోపశాపః = క్రొత్తదియైన మరణవేదన, నిఖిల...బన్ధనమ్ = ఎల్ల నెఱకలయందు బలమగు తాఁకుటచేత సంధిబంధములు వీడునట్లుగా, యావత్ = ఎంతవఱకు, నోదేతి = కలుగదో, తావత్ = ఆలోపల నే, మమ = నాయొక్క, చిత్తధారా = మనోధాటి, తావక...గుణితా = నీముఖచంద్రుని వెన్నెలచేత రెట్టింపఁజేయఁబడినది, భవతు = అగుఁగాక

మ. శతవర్షంబులమీఁద నొంటమదుపనష్టం జెంది లోఁ గుంది బా
ధిత మై యింద్రియగోళకములు మిగుల నంధీభూతములు గాకముం
దతి సుప్తాంగదుఁగాత్రిఁ దా సుధాధారాళ వేణుస్వనో
న్నతలావణ్యరసానినాననముఖచంద్రజ్యోత్స్న నాయందటన్. 37

తా. కృష్ణా! నన్ను మరణకాలములో విశేషముగాఁ గొట్టి యమదూతలు కారింపకమున్నే నా చిత్తమునకు నీ మోము చూపి యమృతసిక్తముగాఁ జేయుము.

శ్లో. యావన్న మే నరదశా దశమీ దృశోఽపి
రన్ధ్రాదుదేతి తిమిరీకృతసర్వభావా
లావణ్యకేళిభవనం తవ తావదేవ
లక్ష్మ్యాః సముత్క్వణితవేణు ముఖేన్దుబింబమ్. 38

టీ. దశమీ = పదియవ, నరదశా = మానవావస్థ (వార్ధక్యము), తిమిరీకృతసర్వభావా = చీఁకటిగాఁజేయఁబడిన యెల్లపదార్థములుగలదై, మే = నాయొక్క, దృశః = కంటియొక్క, రన్ధ్రాదపి = బెజ్జమువలనఁగూడ, యావత్ = ఎంతదనుక, నోదేతి = కలుగదో, తావత్ = ఆలోపలనే, లక్ష్మ్యాః = లక్ష్మియొక్క, లావణ్యకేళిభవనమ్ = శృంగారవిహారమందిరమును, సముత్క్వణితవేణు = మ్రోగింపఁబడిన పిల్లఁగ్రోవిగల, తవ = నీయొక్క, ముఖేన్దుబింబమ్ = ముఖచంద్రబింబము, ఏతు = (నాదృష్టిపథమును) పొందుఁగాక.

తా. కృష్ణా! నన్ను ముదిమిఁ జుట్టుకొనుటయే కాక పైఁగా కన్నులు గూడ పోయి ప్రపంచమంతయు అంధకారమయము కాకమునుపే లక్ష్మీవిహారస్థానమగు వేణుగానము సేయు నీ మోము నొక్కపరిఁ జూపుము.

శ్లో. ఆలోలలోచనవిలోకితకేళిధారా
నీరాజితాగ్రసరణేః కరుణామ్బురాశేః,
ఆర్ద్రాణి వేణునినదైః ప్రతినాదపూరై
రాకర్ణయామి మణినూపురశిఞ్జితాని. 39

టీ. ఆలోల...వరణోః=కదలుకన్నుచూపుల విలాసముల వరుసలచే నారతెత్తఁబడిన ముందుదారిగల, కరు...రాశేః=దయకు సముద్రమువంటివాఁడగు కృష్ణునియొక్క, ప్రతినాదపూరైః=ప్రతిధ్వనుల ప్రవాహములుగల, వేణునినదైః = పిల్లఁగ్రోవిమ్రోఁతలచేత, ఆర్ద్రాణి=తడిసిన, మణి...తాని=రతనపుటందియలమ్రోఁతలను, ఆకర్ణయామి=వినుచున్నాను.

మ. నను రక్షించుకృపాపయోధి యగుకృష్ణస్వామి లోలాపలో
కనధారారుచి శ్రోవ శారతు లోసంగం జూచుచుఁ వీకమైఁ
జను దేరం బ్రతినాదపూరమురళీసంగీతతాళానురం
జనమంజీరరవామృతంబు చెవినించుఁ విందు నిం పొందఁగన్. 39

తా. చూపులచేత ముందుదారికి కాంతిని గలిగించుచుఁ బోవుచు దిక్కులయందు ప్రతిధ్వనిని గలిగించుచున్న వేణుగానధ్వనులతోఁగూడిన శ్రీకృష్ణుని యందెమ్రోఁతల నెప్పుడును వినుచున్నాను.

శ్లో. హే దేవ హే దయిత హే జగదేకబన్ధో
హే కృష్ణ హే చపల హే కరుణైకసిన్ధో,
హే నాథ హే రమణ హే నయనాభిరామ
హా హా కదా ను భవితాసి పదం దృశోర్మే. 40

టీ. హే దేవ=క్రీడించువాఁడా, హే దయిత=ఓ ప్రియుఁడా, హే జగదేకబన్ధో=లోకములకు ముఖ్యబంధువైనవాఁడా, హే కృష్ణ=ఓనల్లనివాఁడా, హే చపల=ధ్యానమునకందక కదలిపోవువాఁడా, హే కరుణైకసిన్ధో=దయకు ముఖ్యమైన సముద్రమా, హే నాథ=ఓదొరా, హే రమణ = క్రీడించువాఁడా, హే నయనాభిరామ=ఓ కన్నులకింపైనవాఁడా, హాహా=అయ్యయ్యో, కదా ను=ఎప్పుడు, మే=నాయొక్క, దృశోః = కనులకు, పదమ్=గుఱియగువాఁడవు, భవితాసి=అగుదువో?

శా. ఓ దేవోత్తము యోరమేశ దయితా యోలోకరక్షామణీ
యోదామోదర కృష్ణ చంచల హరీ యోసత్కృపాంభోనిధీ
యోదీనావన నాథ యోరమణ నిన్నొప్పారుదివ్యాకృతిఁ
మోదం బొప్పఁగఁ జూతు నెన్నటికి నామోదంబు సంధిల్లఁగన్.

శ్లో. అమూన్యధన్యాని దినాన్తరాణి
హరే త్వదాలోకనమన్తరేణ,
అనాథబన్ధో కరుణైకసిన్ధో
హా హన్త హా హన్త కథం నయామి. 41

టీ. అనాథబన్ధో=దీనులకు దిక్కైనవాఁడా, కరుణైకసిన్ధో=దయకుసముద్రము వంటివాఁడా, హేహా రే=ఓకృష్ణా, త్వదాలోకనమ్=నీదర్శనము, అన్తరేణ=విడిచి, అధన్యాని=సార్థకములు గాని, అమూని=ఈ, దినాన్తరాణి=దినమధ్యములను, హాహాన్త హాహాన్త=అయ్యయ్యో, కథమ్=ఎట్లు, నయామి=గడపుచున్నాను?

శా. నిన్నుం గానక నీకథల్ వినక ని న్నేమాఱుఁ జిత్తంబులో
నెన్నం జాలక నిన్నుఁ జేరఁ్గనక ని న్నేవేళఁ బూజింప లే
కన్నా! యార్తనికేతనాంగణనిధీ! యయ్యో కృపావారిధీ!
ఎన్నేని న్దినముల్ గ్రమించితి వృథా యేమందు నాదుర్దశన్. 41

తా. దిక్కుమాలినవారికెల్ల దిక్కైనయోకృష్ణా! నీదర్శనములేమిచే వ్యర్థములైన యీదినములను, హరిహరీ! నేనెట్లు గడపుచుంటిని?

శ్లో. కిమివ శృణుమః కస్య బ్రూమః కథం కృత మాశయా
కథయత కథం ధన్యా మన్యామహో హృదయేశయమ్,
మధురమధురస్మేరాకారే మనోనయనోత్సవే
కృపణకృపణా కృష్ణే తృష్ణా చిరం బత లమ్బతే. 42

టీ. హేధన్యాః=ఓ కృతకృత్యులారా! కిమివ=దేనిని, శృణుమః=విందుము. కస్య=ఎవనికి, కథం=ఎట్లు, బ్రూమః=చెప్పుదుము, ఆశయా=ఆశచేత, కృతమ్=చాలును. హృదయేశయమ్=హృదయమందున్న శ్రీకృష్ణుని, కథమ్=ఎట్లు, మన్యామహే=తలఁపుదము. కథయత=చెప్పుఁడు. మధుర .. కారే=అత్యంతమధురమైన ప్రకాశించు రూపముగలవాఁడుగనుకనే, మనోనయనోత్సవే=మనస్సునకు నేత్రములకుఁగూడ ప్రీతి నిగొలుపుచున్న, కృష్ణే=కృష్ణునియందు, కృపణకృపణా=అతిదీనమైన, తృష్ణా=ఆశ, చిరమ్=చాలకాలముగా, లమ్బతే=తగులుకొనియున్నది. బత=అయ్యో!

శా. ఏశాస్త్రంబుల విందు నేగురునితో నే మందు నె ట్లానెక్కో
యాశన్ ధన్యులు దెల్పలేర కద ప్రత్యక్షంబుగా నద్దయా
రాశిన్ నేత్రమనోభిరాము స్మితవక్త్రప్రాభవుం గాంచవా
ధీశుం గోరి మదీయతృష్ణ యకటా దీనత్వముం జెందెడిన్. 42

తా. శ్రీకృష్ణునిదర్శనమందు వీలెఱిఁగినయో పెద్దలారా! మనోహరాకారము గలిగి మనమునకు కన్నులకుఁగూడ విందుసేయుచున్న శ్రీకృష్ణపరమాత్మయందు మిగుల దీనమైన నాయాశతగులుకొని మరల కున్నది. ఏయుపదేశముల విందును? ఎవరి నడుగుదును? ఈహృదయగతుఁడైనవానిఁ గనిపెట్టువిధమెట్లు? మీకుఁ దెలిసినచో దయతోఁ జెప్పుఁడు.

శ్లో. ఆభ్యాం విలోచనాభ్యా మమ్బుజదళలలితలోచనం బాలమ్,
ద్వాభ్యా మపి పరిరబ్ధుం దూరే మమ హన్త దైవసామగ్రీ. 43

టీ. అమ్బుజ...చనమ్=తామర రేకులవలె నందమైన కన్నులుగల, బాలమ్=కుఱ్ఱవానిని, ద్వాభ్యామపి=రెండైన, ఆభ్యామ్=ఈ, విలోచనాభ్యామ్=కనులచేత, పరిరబ్ధుమ్=కౌఁగిలించుటకొఱకు, మమ=నాకు, దైవసామగ్రీ=దేవుని సాహాయ్యము, దూరే=దూరమున నున్నది, హన్త=అయ్యో!

ఉ. ముద్దులు గుల్కు బాలుఁ డని ముచ్చటఁ గౌఁగిట గ్రుచ్చి యెత్తఁగా
నొద్దిక యై మెలంగెడుభుజోన్నతి కంబురుహాక్షుఁ డంచు నే
ప్రొద్దును వేడ్కఁ జూడఁ దలపోసినఁ జిక్కఁడు గన్నుదోయికిం
గొద్దికి మీఱ దైవ మనుకూలము గామికి నేమి సేయుదున్. 43

తా. తామర రేకులవలె నందమగు కన్నులు గల శ్రీకృష్ణు నా రెండు కన్నుల కరవుదీర నొక్కమాఱు సేవింతమని తలఁచిన నాకెన్నటికిని అదృష్టము రాలేదుగదా!

శ్లో. అశ్రాన్తస్మిత మరుణారుణాధరోష్ఠం
హర్షార్ద్రద్విగుణమనోజ్ఞవేణుగీతమ్,
విభ్రామ్యద్విపులవిలోచనార్ధముగ్ధం
వీక్షిష్యే తవ వదనామ్బుజం కదా ను. 44

టీ. అశ్రాన్తస్మితమ్=ఎడలేని నవ్వుగలదియు, అరుణారుణాధరోష్ఠమ్=మిగుల నెఱ్ఱని మోవిగలదియు, హర్షా...గీతమ్=ఆనందపరిప్లుతమగుటచే రెండింతలు మనోహరమైన వేణుగానముగలదియు, విభ్రామ్య...ముగ్ధమ్=తిరుగుచున్న వెడలుపైన యరగన్నులచే మద్దుగులుకుచున్న, తవ=నీయొక్క, వదనామ్బుజమ్=మోముదమ్మిని, కదా=ఎప్పుడు, వీక్షిష్యేను=చూడఁగలనో?

మ. మురళీగానసుధాధునీకలితసమ్మోదంబు నిండారఁగా
నరమోడ్పుంగనుదోయి బెళ్కు మురఁగా నాతామ్రబింబాధర
స్ఫురణన్ వెన్నెల తేటలేనగవులన్ సొంపొందునెమ్మోముఁ దా
మర సేవింపఁగఁ గల్గునుత్సవము సంభావింతు టెం కెన్నఁడో. 44

తా. కృష్ణా! ఎడతెగని నవ్వుగలదియు, మిగుల నెఱ్ఱని మోవి గలదియు, అందముచే నిస్తుమడించిన వేణుగానమాధుర్యముగలదియు, అరమోడ్పుచే ద్రిప్పఁబడు కన్నులచే మనోహరమైనదియు నగు నీ మోముఁదమ్మి నెప్పుడు చూడఁగలనో?

శ్లో. లీలాయతాభ్యాం రసశీతలాభ్యాం
నీలారుణాభ్యాం నయనామ్బుజాభ్యామ్,
ఆలోకయే దద్భుతవిభ్రమాభ్యామ్
బాలః కదా కారుణికః కిశోరః. 45

టీ. కారుణికః=దయగల, కిశోరః=బాలుఁడు, లీలాయతాభ్యామ్=విలాసము అందు వెడఁదలైనవియు, రసశీతలాభ్యామ్=అనురాగముచేఁ జల్లనైనవియు, నీలారుణాభ్యామ్=(కనుగ్రుడ్లలో) నల్లనై (కనుగొనల) ఎఱ్ఱనైనవియు, అద్భుతవిభ్రమాభ్యామ్=ఆశ్చర్యమైన సొబగు గలవియునగు, నయనామ్బుజాభ్యామ్ = కన్నుదామరలచేత, మామ్=నన్ను, కదా=ఎప్పుడు, ఆలోకయేత్=చూచునో?

ఉ. తిన్ననికల్వచెల్వు లోఁకటిక్కున నొక్కుడఁ గమ్మదమ్మిక్రొ
మ్మిన్నలఁ గుమ్మరించు నవమేచకశోణత మించు మించులీ
ల న్నిరసించు నైలవిలాసరసాయతశీతలంబు లౌ
కన్నుల నన్ను నెన్నటికిఁ గాంచునొ బాలకుఁ డాదరంబునన్. 45

తా. సొగసుగాఁ ద్రిప్పునపుడు వెడలుదయారసముచేఁ జల్లనై నల్లనై యెఱ్ఱనై ఆశ్చర్యకరమైనసొంపుగల కన్నులతో నాముద్దుచిన్ని గోపాలుఁ డెప్పుడు నన్నుఁ జూచునో?

శ్లో. బహుళచికురభారం బద్ధపిచ్ఛావతంసం
చపలచపలనేత్రం చారుబిమ్బాధరోష్ఠమ్,
మధురమృదులహాసం మన్థరోదారలీలం
మృగయతి నయనం మే ముగ్ధవేషం మురారేః. 46

టీ. మే=నాయొక్క, నయనమ్ = కన్ను, బహుళచికురభారమ్ = విరివియగు కేశసమూహము గలదియు, బద్ధపిచ్ఛావతంసమ్=కూర్చఁబడిన నెమలిపురి యనుశిరోభూషణము గలదియు, చపలచపలనేత్రమ్=చంచలములైనకన్నులు గలదియు, చారుబిమ్బాధరోష్ఠమ్=సొగసైనక్రిందిపెదవి గలదియు, మధురమృదులహాసమ్ = కమ్మని మందహాసముగలదియు, మన్థరోదారలీలమ్ = అలసమై గంభీరమైన యొయ్యారముగలదియు నగు, మురారేః=కృష్ణునియొక్క, ముగ్ధవేషమ్ = ముద్దురూపును, మృగయతి= వెదకుచున్నది.

చ. లలితపుఁగెంపుసొంపుకళలన్ విలసిల్లెడుమోవినవ్వుఁ దే
టలు నునుగొప్పకొప్పున బెడం గగుపింఛము బెళ్కుఁజూపులన్
నలలితమందరాద్రిధృతిసంపదయుం జెలువారుశౌరిమం
జులతరవేషమున్ వెదకి చూడఁగ నాకనుదోయి గోరెడిన్. 46

తా. పెద్దజుట్టు గలిగినదియు, నెమ్మిపురిని తలఁదాల్చినదియు, కదలుచున్నకన్నులుగలదియు, సొగసైన మోవి గలదియు, తీయనిచిఱునవ్వు గలదియు, అలసమై గంభీరమైన విలాసము గలదియు నగుకృష్ణుని ముద్దువేసమును నాదృష్టి వెదకుచున్నది.

శ్లో. బహుళజలదచ్ఛాయాచోరం విలాసభరాలసం
మదశిఖిశిఖాలీలోత్తంసం మనోజ్ఞముఖామ్బుజమ్,

కమపి కరుణాపాఙ్గోదగ్రప్రసన్నజగజ్జడం
మధురిమపరీపాకోద్రేకం వయం మృగయామహే. 47

టీ. బహుళ...చోరమ్ = మేఘపటలముయొక్క కాంతిని దొంగిలించునదియు, విలాసభరాలసమ్=సోయగపుబరువుచే మందమైనదియు, మద...త్తంసమ్=మదించిన నెమ్మిపురిని సొగసునకై తలఁదాల్చినదియు, మనోజ్ఞ...జమ్=సొంపైన మోముదామర గలదియు, కరుణా...జడమ్=దయతోఁడి వాలుఁజూపులచే మిగుల చైతన్యము నొందింపఁబడినలోకముయొక్క మూఢభావముగలదియు, కమపి=అనిర్వాచ్యమైన, మధు...ద్రేకమ్ = చక్కఁదనముయొక్క పరిణామముయొక్క విజృంభణమును, వయమ్=మేము, ఆరాధ్నుమః=సేవించెదము.

మ. తనకారుణ్యకటాక్షవీక్షణముచేఁ ద్రైలోక్యజాడ్యంబు లె
ల్ల నివర్తింప మనోహరాననముతో లావణ్యవేషంబుతో
ఘనధారాధరకాంతితో శిఖిశిఖాకర్ణావతంసంబుతో
నను వై యుండెడివాని నారయుచు నుద్యత్ప్రీతి సేవించెదన్. 47

తా. మేఘపటలమును మీఱునల్లనిరంగుగలదియు, మిక్కిలి యొయ్యారముచే మందమైనదియు, నెమ్మిపురిని తలఁదాల్చినదియు, సొంపైన మోముఁదామరగలదియు, దయతోఁడి క్రేగంటిచూపులచే లోకముల శోకమును బాపుచున్నదియునగు వర్ణింపరాని యొకవిలాసపరమావధిని మేము వెదకుచున్నారము.

శ్లో. పరామృశ్యం దూరే పరిషది మునీనాం వ్రజవధూ
దృశాం దృశ్యం శశ్వత్త్రిభువనమనోహారివపుషమ్,
అనామృశ్యం వాచా మనిదముదయానా మపి కదా
దరీదృశ్యే దేవం దరదళితనీలోత్పలనిభమ్. 48

టీ. మునీనామ్=ఋషులయొక్క, పరిషది=సమూహమునందు, దూరే=దూరమందు, పరామృశ్యమ్ = వెదకఁదగినవాఁడును, వ్రజవధూదృశామ్=గోపాంగనల చూడ్కులకు, దృశ్యమ్=(సుఖముగా) చూడఁదగినవాఁడును, శశ్వత్=ఎప్పుడును, త్రిభువనమనోహారివపుషమ్=ముల్లోకములకు నానందకరమైనదేహముగలవాఁడును, అనిదముదయానామ్=పుట్టుక తెలియరాని (అపౌరుషేయములయిన), వాచామపి=వేదవేదాన్తములకును, అనామృశ్యమ్ = కనఁగొనరాని, దర...నిభమ్=కొంచముగాఁ బూచిన నల్లకలువతో సాటియగు, దేవమ్=కృష్ణస్వామిని, కదా=ఎప్పుడు, దరీదృశ్యే=చూడఁగలనో?

మ. మదిలో నిల్పెద గోపికానయనపద్మశ్రేణి కెల్లప్పుడున్
విదితం బై మునినాయకాగ్రసభ కన్వేషింపఁగా దూరమై

యిద మిత్థం బని వేదపాళి కను వై యెంచఁ బఠించఁ మొదల్
తుద లేనట్టినవోత్పలాభ మగువస్తుఁ మోహనాకారమున్. 48

తా. ముని మనస్సులకు దూరమైన గొల్లకాంతలకుమాత్రము కన్నుల యెదుట నుండువాఁడును, ముల్లోకములను మోహింపఁజేయురూపముగలవాఁడును, వేదవేదాంతములకుఁగూడఁ జెప్పనలవిగాని విభవముగలవాఁడును, అఱవీడినకలువవలె నల్లనైన గోపాలకృష్ణు నెప్పుడు చూడఁ గలుగుదునో యని చిత్తము తొందరపడుచున్నది.

శ్లో. లీలాననామ్బుజ మధీర ముదీక్షమాణం
నర్మాణి వేణువివరేషు నివేశయన్తమ్,
డోలాయమాననయనం నయనాభిరామం
దేవం కదా ను దయితం వ్యతిలోకయిష్యే. 49

టీ. లీలాననామ్బుజమ్=విలాసయుక్తమైన మోముదమ్మిగలవాఁడును, అధీరమ్=బెదరినట్లు, ఉదీక్షమాణమ్=చూచుచున్నవాఁడును, వేణువివరేషు=పిల్లఁగ్రోవిరంధ్రములయందు, నర్మాణి=(గొల్లచెలువల) పరిహాసములను, లేక, కేళీరహస్యములను, నివేశయన్తమ్=చేయుచున్నవాఁడును, డోలాయమాననయనమ్=ఉయ్యాలవలెఁ గదలునేత్రములుగలవాఁడును, నయనాభిరామమ్=కనులకింపైన, దయితమ్=(అన్నిటికంటె) ప్రియుఁడైన, దేవమ్=శ్రీకృష్ణస్వామిని, కదా ను=ఎప్పుడు, వ్యతిలోకయిష్యే=చూడఁ గలనో?

ఉ. ఏతతిఁ జూచి మ్రొక్కఁ గల నేతతిఁ జూచు నటందు నర్మ సరో
జాతమృదుస్మితాననునిఁ జంచలలోచను వేణుగీతనం
కేతము చేత గోపికలఁ గేళికినై జతగూర్చు నేర్పరిన్
నూతనపంచసాయకమనోహరమూర్తినిఁ గంటి కింపుగన్. 49

తా. శృంగారముతోఁగూడిన ముఖముగలిగి చపలముగాఁ జూచుచు, పిల్లఁగ్రోవి నూఁదుటలో గోపికలను బరిహాసముచేయుచు కన్నులను రమణీయముగాఁ ద్రిప్పుచున్న యానందదాయకుఁడగు శ్రీకృష్ణస్వామిని నే నెప్పుడు చూతునో?

శ్లో. లగ్నం ముహుర్మనసి లమ్పటసమ్ప్రదాయి
లేఖావిలేఖనరసజ్ఞమనోజ్ఞవేషమ్,
లజ్జన్మృదుస్మితమధుస్నపితాధరాంశు
రాకేన్దులాలితముఖేన్దు ముకున్దబాల్యమ్. 50

టీ. లేఖా... వేషమ్=చిత్తరువు వ్రాయువారలకు మనోహరమైన వేషముగలదియు, లజ్జ...ంశు=బయలు వెడల జంకుచున్న పిన్ననవ్వనెడి తేనెచేఁ దడుపఁబడిన పెదవియొక్క కాంతిగలదియు, రాకేన్దులాలితముఖేన్దు=పూర్ణిమనాఁటి చంద్రునిచే నాడికము సేయఁబడిన ముఖచంద్రుఁడు గలదియునగు, ముకున్దబాల్యమ్=కృష్ణునిపసితనము, ము

హుః=మాటికి, అస్ఫుటసమృద్ధిదాయి=తగులమును గలిగించుచున్నదై, మనసి=నాచిత్తమున, లగ్నమ్=తగులుకొన్నది.

ఉ. సన్నపునవ్వు నిప్పటిలు సుందరకావి మెఱుంగు మోవియుం
బున్నమచందమామ నగుమోమును ముద్దుగుల్కు లీ
లన్నెలవైన మోహనవిలాసముఁ గాంచినగోపవేషసం
పన్నుని చిన్నప్రాయము మదిం బాయక వ్రాసినయట్లు లుండెడున్. 30

తా. చిత్రకారుల కనువైనదియు, లజ్జతోఁగూడిన చిఱునగువనెడి యమృతమును స్రవించు చక్కని మోవిగలదియు, పూర్ణచంద్రునిచే సేవింపఁదగిన ముఖముగలదియు నగు శ్రీకృష్ణుని శైశవము మరల గొలుపుచు నామనస్సును విడువకున్నది.

శ్లో. అహిమకరకరనికరమృదుముదితలక్ష్మీ
సరసతరసరసిరుహసదృశదృశి దేవే,
వ్రజయువతిరతికలహవిజయినిజలీలా
మదముదితవదనశశిమధురిమణి లీయే. 51

టీ. అహిమ...దృశి=సూర్యకాంతి పుంజములచేఁ బూచిన తామరతో సమానమైన నేత్రములు గలవాఁడును, వ్రజ...మణి=గోపాంగనల సురతమందలి ప్రణయకలహములలో గెలుపు నొందిన తనవిలాసముచే మదించి సంతోషించిన ముఖచంద్రుఁడుగలవాఁడునగు, దేవే=శ్రీకృష్ణదేవునియందు, లీయే=లీనమయ్యెదను.

చ. రతికలహమ్మునన్ సతులరాయిడిఁ జేసి జయించి మించును
ద్ధతి గనిపించులేనగవు నందము గుల్కెడు మోముఁదమ్మిచే
నతులవిభాతభానుకిరణాప్తివికస్వరభాస్వరాంబుజా
యతనయనద్వయిం జెలఁగు నామధురద్యుతి లీన మయ్యెదన్. 51

తా. రతికలహమున జయముఁ గాంచిన కీర్తిని దోఁపఁజేయుచిఱునగవుగలవాఁడును, ప్రభాతసూర్యుని కిరణములచే నరవిడిన తామరల సొంపు గలకన్నులు గల శ్రీకృష్ణస్వామియందు లీనుఁడ నయ్యెదను.

శ్లో. కరకమలదరదళితలలితతరవంశీ, కలనినదగళదమృతఘనసరసి దేవే
సహజరసభరభరితదరహసితవీథీ, సతతవహదధరమణిమధురిమణి లీయే.

టీ. కర...సరసి=కేలుదామరచేఁ గొంచెముగాఁ దెఱవఁబడిన మిగులసుందరమైన వేణువుయొక్క మనోహరధ్వనినుండి కాఱునమృతమునకు గొప్పబావియైనవాఁడును, సహజ...మణి=సాజమైన రుచియొక్క గొప్పతనముచే నిండినమందహాసపంక్తులను విడలేక తాల్చుచున్న కెంపువంటిమోవియొక్క తీయఁదనముగల, దేవే=శ్రీకృష్ణదేవునియందు, లీయే=లీనుఁడయ్యెదను.

చ. లలితకరాంగుళీదళదళన్మురళీమధురస్వరామృతో
జ్జ్వలసరసీ మనోజ్ఞసహజస్మితకంజకచంద్రచంద్రికా
వలదరుణాధరోష్ఠమధుమాసితచాతుర్యమాంబుజంబునం
దోలఁగక నాదుమానసమధువ్రత మియ్యెడ లీన మయ్యెడిన్. 52

తా. చేతివ్రేళ్లచేఁ గొంచెము గాఁగదలింపఁబడిన సొగసైనపిల్లఁగ్రోవి మధుర ధ్వనినుండి వచ్చినయమృతమునకు బావి యగువాఁడును, స్వాభావికముగానే మిగుల రుచిగలచిఱునవ్వులబాయల నెడలేక తాల్చికొనుప్రమోదమాధుర్యము గలశ్రీకృష్ణుని యందు లీనుఁడ నయ్యెదను.

శ్లో. కుసుమశరశరసమరకుపితమదగోపీ
కుచకలశఘుసృణరసలసదురసి దేవే,
మదలలితమృదుహసితముషితశశిశోభా
ముహురధికముఖకమలమధురిమణి లీనా. 53

టీ. కుసుమ...రసి=మన్మథయుద్ధమునందు కోపము బూని పైకొనిన గొల్ల తలచనుల యందలి కుంకుమపూఁతలచే మెఱయు ఱొమ్ముగలవాఁడును, మద...మణి= ఉద్రేకముచే వెలఁబు చిఱునగవుచేత జయింపఁబడిన చంద్రకాంతిచే మాటికి నెక్కు డగుచున్న మోముఁదామర కమ్మఁదనముగల, దేవే=కృష్ణునియందు, లీనా = లీనుఁడ నయ్యెదను.

ఉ. పువ్వుల రువ్వఁగా నలుకఁ బూనినవల్లవపల్లవాధరల్
గ్రొవ్వున ఱొమ్ము మీఁదఁ జనుగుత్తుల నొత్తినకుంకుమంబు పెంపెక్క
నివ్వటిల్లఁ శశాంకుజిగినీటుల తేటలఁ గొల్లలాడులే
నవ్వులగోముమోమునఁ గనం దగువెన్నునిమూర్తిఁ బొందెదన్. 53

తా. మదనక్రీడలయందు గోపికలు పైఁబడి ప్రమ్మఁగా నంటి కుంకుమను ఱొమ్మునఁ దాల్చినవాఁడును, యౌవనోద్రేకముచేఁ బుట్టి చంద్రకాంతి నధఃకరించు చిఱునవ్వుచే మఱింత యెక్కువైన యానందము గలముఖముచేఁ జూడ నొప్పుకృష్ణుని లోఁ గలయఁగోరెదను.

శ్లో. అనమ్రా మసితభ్రువో రుపచితా మక్షీణపక్ష్మాంకురే
ష్వాలోలా మనురాగిణో ర్నయనయో రార్ద్రాం మృదౌ జల్పితే,
ఆతామ్రా మధరామృతే మదకలా మమ్లానవంశీరవే
ష్వాశాస్తే మమ లోచనం వ్రజశిశో ర్మూర్తిం జగన్మోహినీమ్. 54

టీ. మమ=నాయొక్క, లోచనమ్=నేత్రము, అసితభ్రువోః=నల్లని కనుబొ మలయందు, అనమ్రామ్=కొంచెమువంగినదియు, అక్షీ...రేషు= మెండైన మొలకలఁ

బోలు ఱెప్పవెండ్రుకలయందు, ఉపచితామ్=వృద్ధి నొందినదియు, అనురాగిణోః=ప్రేమగల, నయనయోః=కనులయందు, ఆలోలామ్=అంతట చపలమైనది, మృదౌ=తిన్ననైన, జల్పితే=వాక్యమునందు, ఆర్ద్రామ్=సిక్తమైనదియు, అధరామృతే=మోవి తేనెయందు, ఆతామ్రామ్=అంతట ఎఱ్ఱనైనదియు, అమ్లానవంశీరవేషు=ప్రశస్తములైన వేణుగానములయందు, మదకలామ్=మదముచే నవ్యక్తమధురమైనదియు, జగన్మోహినీమ్=ముల్లోకములను మోహపెట్టుచున్న, వ్రజశిశోః=గోపాలబాలునియొక్క, మూర్తిమ్=దివ్యమంగళవిగ్రహమును, ఆశాస్తే=కోరుచున్నది.

ఉ. గాంచుట యెన్నఁ డీక్షణసుఖంబుగఁ దొంగలిఱెప్పలుం బనా
యించినవింటిపంటిబొమ లిం పగుమాటలు కెంపుమోవిఁ జొం
దించినపిల్లఁగ్రోవిఁ బలికించుహళాహళియుం దయోన్నతిన్
మించినవెల్గుఁజూపుఁ గలమిక్కిలిచక్కనిముద్దుబాలకున్. 54

తా. కనుబొమలయందు కొంచెము వంగినదియు, ఱెప్పలయందు బలిసినదియు, దయారస మొలుకు కన్నులలో చంచలమైనదియు, తిన్ననిమాటలయందు ఆర్ద్రమైనదియు, మోవితేనియయం దెఱ్ఱనైనదియు, ఫాలివోని వేణుగానమున గరువముతోఁ గూడినదియు, జగన్మోహనమైనయాగొల్లపిల్లనిరూపు నాకనులయెదుట కానఁబడుఁగాక.

శ్లో. తత్కైశోరం తచ్చవక్త్రారవిన్దం, తత్కారుణ్యం తే చ లీలాకటాక్షాః,
తత్సౌన్దర్యం సా చ మన్దస్మితశ్రీః, సత్యం సత్యం దుర్లభం దైవతేషు.

టీ. తత్=ఆ, కైశోరమ్=పిన్నతనమును, తత్=ఆ, వక్త్రారవిందంచ=మోముదమ్మియు, తత్=ఆ, కారుణ్యం=ప్రేమయు, తేచ=ఆ, లీలాకటాక్షాః=విలాసపుఁజూపులును, తత్=ఆ, సౌన్దర్యమ్=సొగసును, సా=ఆ, మన్దస్మిత శ్రీశ్చ=చిఱునగవు సంపదయు, దైవతేషు=ఇతరదైవములయందు, దుర్లభమ్ = దొరకునదిగాదు, సత్యమ్ సత్యమ్=నిజము నిజము.

శా. ఆ కారుణ్యకటాక్షవీక్షణము లాయందంపులేఁ బ్రాయ మా
యాకారద్యుతి యాదరస్మితము తీరా మోముచక్కందనం
బాకెంజాయపదంబు లానడలయొయ్యారంబు లేవేల్పులం
దేకాలంబున లేదు లే దనుచు నే నెందేనిఁ జాటించెదన్. 55

తా. ఆ బాల్యమును, ఆ ముఖవిలాసము, ఆప్రీతియు, ఆ సొగసుఁజూపులును, ఆయందము, ఆనగవుసొబగును, కృష్ణునియందుఁదక్క నన్యదేవతలయం దెందేని దొరకవు. నిజము.

శ్లో. విశ్వోపప్లవశమనైకబద్ధదీక్షం విశ్వాసస్తబకితచేతసాం జనానామ్,
పశ్యామః ప్రతినవకాన్తికన్దళార్ద్రం పశ్యామః పథిపథి శైశవం మురారేః.

టీ. విశ్వాస...సామ్=(కృష్ణుఁడే మోక్షప్రదుఁడు అను) నమ్మకముచేత గుత్తులుగలదిగాఁ జేయఁబడిన మనస్సుగల, జనానామ్=జనులయొక్క, విశ్వేం...దక్షమ్=ఎల్లసంకటములఁబాపుటయందు దీక్షఁబూనినదియు, ప్రతి...శార్ద్రిమ్=క్షణక్షణమునను క్రొత్తదిగా నగపడుచున్న ప్రభాంపరంపరచేఁ దడుపఁబడువదియు నగు, మురారేః=శ్రీకృష్ణుని, శైశవమ్=బాల్యము, పథిపథి=ప్రతిమార్గమందును, పశ్యామః=చూచెదము, పశ్యామః=చూచెదము.

మ. సుతధారాధరకాంతికందళము సున్నల్ వల్లెఁ జేయుచు నను
గ్రతరాతంకపరంపరాశమనదీక్షఁ దేహంబుల్ వజ్రకా
యత గాంచఁగ నెఱనమ్మినట్టి ప్రజకశ్రాంతంద మా దేవకీ
సుతునోయ్యారపు బాలలీలఁ గనవచ్చుఁగ నాదుదృగ్వీథులన్. 56

తా. భక్తివిశ్వాసములు గలవారికి సర్వోపద్రవములను వరింపఁజేసి మంగళము నిచ్చునదియు, ఎప్పటికప్పుడు క్రొత్తదిగా నగపడుకాంతిపూరము గలదియు నగు శ్రీకృష్ణునిబాల్యమును ప్రతివీథియందును నా కగపడుఁగాక.

శ్లో. * మౌళిశ్చన్ద్రకభూషణా మరకతస్తమ్భాభిరామం వపు
ర్వక్త్రం చిత్రవిముగ్ధహాసమధురం బాలే విలోలే దృశౌ,
వాచశ్శైశవశీతలా మదగజశ్లాఘ్యా విలాసస్థితి
ర్మన్దం మన్దమయే! క ఏష మధురావీథీమితో గాహతే. 57

టీ. మౌళిః=సిగ, చంద్రకభూషణా=నెమ్మిపురిసొమ్ముగాఁగలది, వపుః=ఒడలు, మరకతస్తమ్భాభిరామమ్=ఇంద్రనీలపుఁగంబమువలె సొగసైనది, వక్త్రమ్ = మోము, చిత్ర...మధురమ్=ఆశ్చర్యమై సుందరమైన నవ్వుచేఁ జూపదగినది, దృశౌ=చూపులు, విలోలే=చంచలములు, వాచః=మాటలు, శైశవశీతలాః=పసితనముచే ముగ్ధములయినవి, విలాసస్థితిః = శృంగారపురీతి, మదగజశ్లాఘ్యా = మదపుటేనుఁగులచేఁ గొనియాడఁదగినది, మన్దం మన్దమ్= మెల్లమెల్లఁగా, మధురావీథీమ్=మధురాపట్టణపుఁ దారిని, ఇతః=ఇటనుండి, గాహతే=ప్రవేశించుచున్నాఁడు. అయే బాలే = ఓపడుచా! ఏషః=ఈ సొగసుకాఁడు, కః=ఎవఁడు ?

ఉ. మౌళితటిఁ ఘటించినచంద్రికపింఛము సుందహాసముల్
లోలవిశాలలోచనములుం జిఱునవ్వును ముగ్ధమాటలున్
నీలపుడాలు నేఁబుమొయిగ్గులుఁ గలినబాలుఁ డెవ్వఁడో
వ్రాలెడు వీనిఁ జూడు మధురాపురవీథులఁ జూడు బాలికా 57

* ఇట్టు గుఱుతు చేయఁబడినది ప్రక్షిప్తమని తెలియవలెను.

తా. పిల్లా! తలయందు నెమ్మిపురి గలదు. ఇంద్రనీల స్తంభమువంటి శరీరము. సొగసుగా నవ్వుచున్నాఁడు. చూపులు చపలములు. మాటలు బాల్యముచే ముగ్ధములు. విలాసప్రరీతి సదప్రవేశముచే మెచ్చుకోఁదగినది. ఈశైశ్రవ మధురాకృతిలోఁ దూరుచున్నాఁడు. ఈ యందగాఁ డెవఁడే?

శ్లో. పాదౌ పాదవినిర్జితాంబుజవనౌ పద్మాలయాలఙ్కృతౌ
పాణీ వేణువినోదనప్రణయినౌ పర్యాప్తశిల్పశ్రియౌ,
బాహూ దోహదభాజనం మృగదృశాం మాధుర్యధారా గిరో
వక్త్రం వాగ్విభవాతిలఙ్ఘితశశి మహో! బాలం కిమేతన్మహః. 58

టీ. పాదౌ=పాదములు, పాద...వనౌ = పాదములచే నోడింపఁబడిన తామరతోఁటలు గలవి, పద్మా...కృతౌ=లక్ష్మిచే నలంకరింపఁబడినవి, పాణీ=చేతులు, వేణు...యినౌ=పిల్లఁగ్రోవిని మ్రోగించుటయందు మక్కువగలవి, పర్యాప్తశిల్పశ్రియౌ=పూర్ణమైనపనితనముగలవి, బాహూ=భుజములు, మృగదృశామ్ = స్త్రీలకు, దోహదభాజనమ్=అకాలమందె (బాల్యమందు) ప్రౌఢలనుజేయు విద్యకు నెలవైనవి, గిరః=మాటలు, మాధుర్యధారాః=తేనెతేఁగలు, వక్త్రమ్=మోము, వాగ్విభవాతిలఙ్ఘితమ్=మాటలచమత్కారముయొక్క అతిశయము గలది, అహో=ఔరా, బాలమ్=శిశుత్వమును వహించిన, ఏతత్=ఈ, మహః=వెలుఁగు, కిమ్=ఏమగునో?

చ. చెలువల కెల్ల దోహదము సేయుకరంబులు లచ్చి కాకరం
బులు జితపద్మముల్ చరణముల్ మురళీరచనాచమత్కృతియా
కలితము కేలుఁదమ్మి ముఖకాంతులు వింతలు తేనె లూరుమా
టలు గలయట్టిశైశవవిడంబన తేజ మి దేమి చిత్రమో. 58

తా. పాదములు తనయొక్క లేశముచేతనే తామరలను జయించి, లక్ష్మినివాసములైనవి. చేతులు వేణుగానము సేయుచుండును. చేతిపనులలోఁ గడనగలవి. భుజములు కామినీ దోహదప్రదములు. మాటలు తేనెలే. మొగము మాటలనేటుచే మిన్నందినది. అద్దిరా! శిశురూపమైనయీ తేజ మేమై పోవుదునో?

శ్లో. బర్హం నామ విభూషణం బహుమతం వేషాయ శేషైరలం
వక్త్రం ద్విత్రివిశేషకాన్తిలహరీవిన్యాసధన్యాధరమ్,
శీలైరల్పధియామగమ్యవిభవైః శృఙ్గారభఙ్గీమయం
చిత్రం చిత్ర మహో విచిత్ర మహహో చిత్రం విచిత్రం మహః.

టీ. వేషాయ=అలంకరించుకొనుటకు, బర్హం నామ=నెమిలిపురియను, విభూషణమ్=సొమ్ము, బహుమతమ్=మిక్కిలి ప్రియమైనది, శేషైః=ఇతరములైన సొమ్ములచేత, అలమ్=చాలును వక్త్రమ్=మొగము, ద్విత్రి...రమ్=రెండుమూఁడు చుక్క

బొట్టులయొక్క కాంతిప్రవాహముచే నొప్పియున్న మోవిగలది. అల్పధియామ్=మంద బుద్ధులకు, అగమ్యవిభవైః=తెలిసికొనదగని విలాసములుగల, శీలైః=స్వభావముల చేత, శృఙ్గారభఙ్గీమయమ్=శృంగారరీతులచే ప్రచురమైనది, చిత్రంచిత్రమ్=మిగుల నచ్చెరము, అహో=ఔరా, విచిత్రమ్=ఆశ్చర్యకరము, అహహో = అయారే, మహః=ఈ తేజము, చిత్రమ్=ఆశ్చర్యమయినది, విచిత్రం=మిగులనాశ్చర్యమైనది.

ఉ. సొమ్ములు మేని కందమవి చూడక పింఛము పూని మోముపైఁ
గమ్మని బొట్లు దొంతరలుగా విలసిల్లఁగఁ గావి మోవిచె
ల్వమ్ము రసోత్తరంగవిభవమ్ము నగమ్యము నై తనర్పఁ జి
త్రమ్మొక పాటివారికిఁ దరంబె నుతింప నొయారి తేజమున్. 59

తా. ఒక నెమ్మిపురియె చాలు. వేఱు సొమ్ములేల? ముఖమున, ఒకటివెంట నొకటి కందుమాఁడు చుక్కబొట్టులుగలిగి యెఱ్ఱనిమోవిచే నందమైనది. మంద బుద్ధుల కందరాని ప్రౌఢవిలాసములు గలయీ తేజము మిగులఁ జిత్రమై యున్నది.

శ్లో. అగ్రే సమగ్రయతి కామపి కేళిలక్ష్మీ
మన్యాసు దిక్ష్వపి విలోచన మేవ సాక్షి,
హాహన్త హస్త మథ దూర మహో కి మేత
దాసీ త్కిశోరమయ మమ్బ! జగత్త్రయం మే. 60

టీ. అగ్రే=ముందట, కామపి = చెప్పనలవికాని, కేళిలక్ష్మీమ్=ఆటసొబగును, సమగ్రయతి=నింపుచున్నది. అన్యాసు = ఇతరములైన, దిక్ష్వపి=దిక్కులయందును, విలోచనమేవ=నేత్రమే, సాక్షి=సాక్షి. హాహన్త = అయ్యయ్యో, అథ=చేజాఁపిన వెనుక, హస్తమ్=చేయి, దూరమ్=దూరమందున్నది. అహో=అబ్బో, ఏతత్=ఇది, కిమ్=ఏమో, అమ్బ=అమ్మా, మే=నాకు, జగత్త్రయమ్ = ముల్లోకములు, కిశోరమయమ్=గోపబాలమయములై కనిపించుచున్నవి.

శా. చూడం జూడ మనోహరాకృతి కడుం జోద్యంబుగా బాలకుం
డాడుఁ ముందటఁ గౌఁగిలింతు నని డాయం జిక్కఁ డారీతినే
క్రీడించుఁ దిశలందు సందులకు నక్షిద్వంద్వమే సాక్షి యీ
జాడఁ ముజ్జగ మంబ! బాలమయ మాశ్చర్యంబు నా కెంతయున్. 60

తా. ముందటఁ గానఁబడును; గాని చేతులు జాఁచిన దొరకఁడు. అట్టే ఎల్ల చోటులయందు నెక్కడఁజూచినను అగపడును. చేతికందఁడు అనుటకు నా నేత్రమే సాక్షి. అయ్యయ్యో! యిదియేమి వింత! ముల్లోకముల నెక్కడఁజూచినను గోపబాలుఁడే యగపడుచున్నాఁడు గదా!

శ్లో. చికురం బహుళం విరళం భ్రమరం
మృదులం వచనం విపులం నయనమ్,
అధరం మధురం వదనం లలితం
చపలం చరితం చ కదా ను భవే. 61

టీ. బహుళమ్=సాంద్రమైన, చికురమ్=జుట్టును, విరళమ్=పలచనైన, భ్రమరమ్=ముంగురులను, మృదులమ్=కోమలమైన, వచనమ్ = మాటను, విపులమ్=గొప్పదైన, నయనమ్=నేత్రమును, మధురమ్ = తీయనైన, అధరమ్ = మోవిని, లలితమ్=సొంపైన, వదనమ్=మోమును, చపలమ్ = (గోపికలయందు) లోలమైన, చరితమ్=నడవడిని, కదాను=ఎప్పుడు, అనుభవే=అనుభవింతునో?

ఉ. వెన్నెల గోపకాంతలకు వేడుకఁ గొల్పెడు చాపలంబుతోఁ
గన్నులవెల్గుతో నగుమొగంబున వ్రాలుచలోలకాళితోఁ
దిన్ననిపల్కుతో మడిమి దిద్దినగొప్పశిరోజపాళితో
నెన్నఁడు నాదు మ్రోలఁ జరియించునొ వెన్నుఁడు కావిమోవితోన్.

తా. శ్రీకృష్ణుని దట్టపుజుట్టును పలుచని జులుపాలను, మెత్తనిమాటలను, పెద్దకన్నులను, తీయనిమోవిని, అందమైన మొగమును, లోలమైన చరిత్రమును ఎప్పుడనుభవింతునో కదా!

శ్లో. పరిపాలయ నః కృపాలయే త్యసకృజ్జల్పిత మార్తబాన్ధవః,
మురళీమృదులస్వనాన్తరే విభు రాకర్ణయితా కదా ను నః. 62

టీ. ఆర్తబాంధవః=నాచుట్టమగు, విభుః=ఏలికయగు శ్రీకృష్ణస్వామి, హేకృపాలయ=దయకు నెలవైనవాఁడవయినస్వామీ, నః=మమ్ము, పరిపాలయ=రక్షింపుము. ఇతి=అని, అసకృత్=పలుమాఱు చేయఁబడిన, జల్పితమ్=మొఱను, మురళీమృదులస్వనాన్తరే=పిల్లఁగ్రోవియొక్క మెత్తనిధ్వనులనడుమ, కదాను = ఎప్పుడు, ఆకర్ణయితా=వినఁగలఁడో.

చ. నిరుపమవేణుగానరసవాహినియందు సుఖానుభవైకమగ్నతం
గరఁగి పరాకుఁ గైకొనినకంజదళాక్షుఁడు తృప్తచిత్తుఁడై
నిరతము నన్నుఁ గావు మని నీ హరి రా యని మాటిమాటికిన్
మొఱ యిడునట్టి నావచనముల్ దయతో నెపు డాలకించునో. 62

తా. వేణుగానపరవశుఁడైన శ్రీకృష్ణస్వామి, ఆర్తుఁడనై, 'తండ్రీ నన్నుగావు' మను నా మొఱ నెప్పు డాలకించునో!

శ్లో. కదా ను కస్యాం ను విపద్దశాయాం
కైశోరగన్ధిః కరుణామ్బుధి ర్నః,

విలోచనాభ్యాం విపులాయతాభ్యాం
వ్యాలోకయిష్యన్ విషయీకరోతి. 63

టీ. కదానః=ఎప్పుడు, కస్యామ్=ఏ, విపద్దశాయాంను=అపత్ సమయమందు, కైశోరగన్ధిః=బాల్యగంధముగల, కరుణాంబుధిః=దయాసముద్రుఁడు (శ్రీకృష్ణుఁడు), నః=మమ్ములను, విపులాయతాభ్యామ్=విస్తారములై దీర్ఘములైన, విలోచనాభ్యామ్=కనులతో, వ్యాలోకయిష్యన్=చూడఁగోరనవాఁడై, విషయీకరోతి=గోచరముగాఁ జేయునో?

చ. ఒకవలపంతఁ జింతిలుచు నుండెడినన్ను శిశుత్వగంధమా
త్రకలితయౌవనంబు దనరం గరుణాపరుణాలయుండు వా
యక శతపత్త్రపత్త్రవిపులారుణలోచనలీలఁ జూచుచూ
డ్కికిఁ దగు వీఁడటంచుఁ బరికించుట లెన్నఁడు గల్గనేర్చునో. 63

తా. దయామయుఁడగు బాలగోపాలుఁడు మమ్ములను విశాల దీర్ఘ నయనములతో నెప్పుడు కటాక్షింపఁదలఁచునో?

శ్లో. మధుర మధరబిమ్బే మఞ్జులం మన్దహాసే
శిశిర మమృతవాక్యే శీతలం దృష్టిపాతే,
విపుల మరుణనేత్రే విశ్రుతం వేణునాదే
మరకతమణినీలం బాల మాలోకయే ను. 64

టీ. అధరబిమ్బే=దొండపండును బోలు మోమున, మధురం=తీయనివాఁడును, మన్దహాసే=చిఱునవ్వునందు, మఞ్జులం=మనోజ్ఞమైనవాఁడును, అమృతవాక్యే=తేనె మాటలయందు, శిశిరం=మెల్లనివాఁడును, దృష్టిపాతే=చూపునందు, శీతలమ్=చల్లనివాఁడును, అరుణనేత్రే=ఎఱ్ఱనికంటియందు, విపులమ్=విస్తారమైనవాఁడును, వేణునాదే=పిల్లఁగ్రోవినూఁదుటలో, విశ్రుతమ్=పేరువడసినవాఁడును, మరక ... నీలమ్=మరకతమణివలెనల్లనైన, బాలమ్=పిల్లవానిని, ఆలోకయే ను=చూతునా?

ఉ. చల్లనిబెళ్కుఁజూపు సుధఁ జల్లెడుమాటలుఁ దియ్యమోవియుఁ
నల్లలితారుణద్యుతివిశాలవిలోచనముల్ మృదుస్మితో
త్ఫుల్లముఖాంబుజంబుఁ బరిపూరితవేణువినోదనాదముఁ
నల్లనిమేనిక్రొమ్మెఱుఁగునన్ విలసిల్లినబాలుఁ గాంచెదన్. 64

తా. పెదవియందు తీయనివాఁడును, నగవున సొంపైనవాఁడును, మాటలలో మెల్లనివాఁడును, చూపునఁ జల్లనివాఁడును, కనుల వెడఁదయై, పిల్లఁగ్రోవిపాటలో గడితేరినవాఁడును, మరకతపువన్నె గలవాఁడునగు బాలుని నెప్పుడైనఁ జూతునా?

శ్లో. మాధుర్యా దపి మధురం మన్మథతాతస్య కిమపి కైశోరమ్,
చాపల్యా దపి చపలం చేతో మమ హారతి హా న్త కిం కుర్మః? 65

టీ. మాధుర్యాదపి=అందముకంటెను, మధురం=తీయనిదగు, మన్మథతాతస్య=మదనుని యబ్బయగుకృష్ణునియొక్క, కిమపి=చెప్పనలవికాని, కైశోరమ్=బాల్యము, చాపల్యాదపి=చంచలత్వముకంటెను, చపలమ్=చంచలమైన, మమ=నాయొక్క, చేతః=చిత్తమును, హరతి=హరించుచున్నది, హన్త=అయ్యో, కింకుర్మః=ఏమిచెయుదును?

ఉ. గబ్బిమెఱుంగుఁబోండ్లు తటకాపడి లోలతఁ జూచునంతలో
నిబ్బర మైనతత్తరము నెక్కొన నందము కన్న నంద మై
యబ్బుర మైనబాల్యమున నద్దిర యంగజుఁ గన్నతండ్రి యా
గుబ్బున నామదిం గలఁగుగుట్టుఁ గలంచె నిఁకేమి సేయుదున్. 65

తా. సౌందర్యమున కంటె సుందర మైన మన్మథునితండ్రి యగు కృష్ణుని బాల్యము చాపల్యముకంటె నింకను జపలమయిన నామనస్సును లాగికొనిపోవుచున్నది. అయ్యో ! నేనేమి చేయుదును ?

శ్లో. వక్షఃస్థలే చ విపులం నయనోత్పలే చ
మన్దస్మితే చ మృదులం మదజల్పితే చ,
బిమ్బాధరే చ మధురం మురళీరవే చ
బాలం విలాసనిధి మాకలయే కదా ను. 66

టీ. వక్షఃస్థలే=ఱొమ్మునను, నయనోత్పలేచ=కన్నుఁదోగలయందును, విపులమ్=వెడలుపైనవాఁడును, మన్దస్మితేచ=చిఱునగవునందును, మదజల్పితేచ=మోహవాక్కులయందును, మృదులమ్=కోమలమయినవాఁడును, బిమ్బాధరేచ=దొండపండు వంటి మోవియందును, మురళీరవేచ=పిల్లఁగ్రోవిమ్రోఁతయందును, మధురమ్=కమ్మనివాఁడును, విలాసనిధిమ్=సొబగులతావగు, బాలమ్=కుఱ్ఱని, కదాను=ఎప్పుడు, ఆకలయే=చూతునో ?

మ. బళిరా కన్నులబెళ్కు ఱొమ్ముజిగి చెప్పఁ రాదు వేణుధ్వనుల్
దరమా యెంచఁగఁ గావిమోవిరుచి వింతల్ చేటలేనవ్వుని
గ్గులు మజ్జారె సుధామనోహరమృదూక్తుల్ మాయురే యిట్టియొ
ప్పులఁబొప్పం దిలకించుభాగ్యమహిమంబుల్ మాకు నిం కెన్నఁడో. 66

తా. ఱొమ్మునను కనులయందును వెడఁదయైనవాఁడును, చిఱునగవునందును మదవాక్కులందును సుకుమారుఁడును, మోవియందును పిల్లఁగ్రోవిమ్రోఁతయందును మధురమయినవాఁడును, చక్కఁదనపునిక్క యగుబాలుని నే నెప్పుడు చూతునో?

శ్లో. ఆర్ద్రావలోకితదయాపరిణద్ధనేత్ర
మావిష్కృతస్మితసుధామధురాధరోష్ఠం,

ఆద్యం పుమాంస మవతంసితబర్హిబర్హ
మాలోకయన్తి కృతినః కృతపుణ్యపుఞ్జాః. 67

టీ. ఆర్ద్రా...నేత్రమ్=చల్లనిచూపులుగలిగి కరుణచే విపులమయిన కన్నులు గలవాఁడును, ఆవి...కోత్తంసమ్=వెలిగ్రమ్మఁబడిన చిఱునవ్వుచేనెలచేత మనోహరమయిన మోవిగలవాఁడును, అవతంసితబర్హిబర్హమ్=శిరమున నలంకరింపఁబడిన నెమ్మిపురి గలవాఁడును, ఆద్యమ్=మొదటివాఁడగు, పుమాంసమ్=పురుషుని, కృతపుణ్యపుఞ్జాః=చేయఁబడినపుణ్యరాశిగల, కృతినః=నేరుపరులు, ఆలోకయన్తి=చూచుచున్నారు.

ఉ. అంచితము చిందు మోము నరకాసనసుధామధురాధరోష్ఠ మ
స్పందదయాళులోకనవిశాలవిలోచనముల్ శిరంబునం
బొంపుగ నెమ్మిపింఛమును బూనినయాద్యుని దేవదేవునిన్
సందనుమాటం గాంతురు సనాతనపుణ్యనిధుల్ బుధోత్తముల్. 67

తా. దయార్ద్రములగు విశాలమయినకన్నులతోఁ జూచువాఁడును, వెలికుబుకు చున్న నవ్వుచే నున్నటిలు పెదవులుగలవాఁడును, నెమ్మిపురినిఁ దలఁ దాల్చినవాఁడు నగు పరమపురుషుని అనేకజన్మార్జితపుణ్యసంచయము గలధీరులు చూచెదరు.

శ్లో. మారః స్వయం ను మధురద్యుతిమణ్డలం ను
మాధుర్యమేవ ను మనోనయనామృతం ను,
వాణీమృజా ను మమ జీవితవల్లభో ను
బాలోఽయ మభ్యుదయతే మమ లోచనాయ. 68

టీ. స్వయమ్=తానైవచ్చిన, మారో ను=మన్మథుఁడా, మధుర...అం ను=చంద్రబింబమా! మాధుర్యమేవ ను=సౌందర్యమా! మనోనయనామృతం ను = మనస్సునకు కన్నులకు తృప్తిని చేయునమృతమా వాణీమృజా ను=వాక్కులను బాగనగు సేయు వస్తువా మమ=నాయొక్క, జీవితవల్లభో ను=ప్రాణములకు రక్షకుఁడా! (ఎవఁడో కాని) అయమ్=ఈ, బాలః=పట్టిము, మమ=నాయొక్క, లోచనాయ=నేత్రముకొఱకు, అభ్యుదయతే=పొడకట్టుచున్నాఁడు.

ఉ. మారుఁడొ కాక యంబుధికుమారుఁడొ మానసలోచనామృతా
కారమొ మాధురీగుణవికారమొ మంజులవాక్పవిత్రియా
సారమొ నాదుజీవమణిసారమొ లేక ను తేమి చిత్రమో
యీతఁడు బాలభావమున మెచ్చులు గుల్కెడు నాదు చూడ్కికిన్. 68

తా. మన్మథుఁడో, చంద్రుఁడో, లేక, సౌందర్యమే రూపమును ధరించినదో, మనోనేత్రముల యమృతమో, వాక్కును పరిశుద్ధిచేయువస్తువో, నా ప్రాణనాథుఁడో ఎవఁడో కాని యీ బాలుఁడు అత్యంతమనోహరాకారుఁడై నా కగపడుచున్నాఁడు.

శ్లో. బాలోఽయ మాలోలవిలోచనేన వక్త్రేణ చిత్రీకృతదిఙ్ముఖేన,
వేషేణ ఘోషోచితభూషణేన ముగ్ధేన దుగ్ధే నయనోత్సవం నః 69

టీ. అయమ్=ఈబాగసను, బాలః=కుఱ్ఱఁడు, ఆలోలవిలోచనేన=తిరుగుచున్న కన్నులు గలదియు, చిత్రీకృతదిఙ్ముఖేన=చిత్రపటములుగాఁ జేయఁబడిన దిగ్భాగములు గల, వక్త్రేణ=మొఖముచేతను, ఘోషోచితభూషణేన=గొల్లపల్లెకుఁ దగినయలంకారముచేత, ముగ్ధేన=సొంపగు, వేషేణ = వేషముచేతను, నః=మాకు, నయనోత్సవం=కనులపండువును, దుగ్ధే=ఇచ్చుచున్నాఁడు.

ఉ. ఎల్లెడఁ జిత్రరూపము వహించిన చక్కనిమోముఁదమ్మితో
గొల్లవిలాసవేషమునకుం దగుసొమ్ములతోడఁ బల్పయో
జొల్లసదక్షిశీతలసమున్నతితో విలసిల్లుబాలకుం
డుల్లము పల్లవింప నయనోత్సవ మారఁ జరించు చున్నఁడో. 69

తా. ఈలీలాగోపబాలుఁడు త్రిప్పఁబడు వెడఁదకన్నులుగలిగి యెల్లదిశలను జిత్రింపఁబడినటుల వెలుఁగుముఖముచేతను, గొల్లపల్లెకుఁ దగినయలంకారములచేతను మా కనుల విందు చేయుచున్నాఁడు.

శ్లో. ఆన్దోళితాగ్రభుజమాకులనేత్రలీల
మార్ద్రస్మితార్ద్రవదనామ్బుజచన్ద్రబిమ్బమ్,
శిఞ్జానభూషణశతం శిఖిపిఞ్ఛమౌళిం
శీతం విలోచనరసాయన మభ్యుపైతి. 70

టీ. ఆన్దో..భుజం=కదలింపఁబడిన భుజాగ్రము గలదియు, ఆకులనేత్రలీలం=తిరుగుచున్న కనులసొంపుగలదియు, ఆర్ద్ర...మ్బమ్=మెఱుఁగునవ్వులచేఁ దడిసిన చంద్రునిబోలుమోముదమ్మి గలదియు, శిఞ్జా..శతం=మొరయుచున్న పలుసొమ్ములు గలదియు, శిఖ...మౌళిమ్=నెమ్మిపురినౌదలఁబాల్చినదియు, శీతం=చల్లనగు, విలో...యనం=నేత్రములకుతియ్యనైన శ్రీకృష్ణుఁడను పదార్థము, అభ్యుపైతి=నాకెదురగుచున్నది.

ఉ. అందెలు మువ్వలుం మొరయ హస్తము లూఁపఁగఁ గంకణధ్వను
ల్సందడి జేయ నాననవిలాసము చందురుగేలి సేయ నా
నందవిశాలలోలనయనమ్ములతో శిఖిపింఛమౌళితో
నందముఁ జెందులోచనరసాయన మల్లదె వచ్చెఁ జల్లఁగన్. 70

తా. భుజశిఖరములను నాదికించుచు, కనులఁ ద్రిప్పుచు, చిఱునవ్వు నవ్వుచు, ఒడలిసొమ్ములను మ్రోయించుచు, నెమ్మిపురిని దాల్చి చల్లనియొకపదార్థము (శ్రీకృష్ణుఁడు) నాకెదురై కనులపండువు సేయుచున్నది.

శ్లో. పశుపాలబాలపరిషద్విభూషణః
శిశు రేష శీతలవిలోలలోచనః,
మృదులస్మితార్ద్రవదనేన్దుసంపదా
మదయ న్మదీయహృదయం విగాహతే. 71

టీ. పశుపాల...షణః=గోపబాలురగుంపునకలంకారమైనవాఁడును, శీతల...చనః=చల్లనిచపలములైన కన్నులుగల, ఏషః=ఈ, శిశుః=బిడ్డఁడు, మృదులస్మితార్ద్రవదనేన్దుసంపదా = కోమలమగు చిఱునవ్వుచే సరసమైన ముఖచంద్రునిసమృద్ధిచే, మదీయహృదయమ్=నామనమును, మదయన్ = మోహింపఁజేయుచు, విగాహతే= చొచ్చుచున్నాఁడు.

చ. వికవిక నవ్వుచుం నుదుట వ్రేలుకురుల్ నునుపాలబుగ్గలుం
జికిలిమెఱుంగుచూపు రహిఁ జెందఁగ నాననశీతలద్యుతిం
బ్రకటితగోపబాలకసభానవభూషణ మై చెలంగుబా
లకుఁడు మదీయమానసతలంబున నిల్చెను సొంపు నించుచున్. 71

తా. గొల్లవారి సభల కలంకారభూతుఁడగు నీ బాలుఁడు చక్కని మందహాసముచేతను, చందురువంటి నెమ్మోముసంపదచేతను నామనస్సును మోహింపఁజేయుచు నందుఁ బ్రవేశించుచున్నాఁడు.

శ్లో. తదిద ముపనతం తమాలనీలం తరళవిలోచనతారకాభిరామమ్,
ముదితముదితవక్త్రచన్ద్రబిమ్బం ముఖరితవేణువిలాసజీవితమ్. 72

టీ. తమాలనీలం = చీఁకటికానుగువలెనల్లనిదియు, తరళ...రామం=చపలములైన కనుఁబాపలచేనందమైనదియు, ముదిత..బిమ్బం = మిక్కిలి సంతోషించుచంద్రునివంటిమోముగలదియు, ముఖరిత..వితం=మ్రోయింపఁబడిన పిల్లఁగ్రోవిసొంపునకుఁ బ్రాణప్రదమగు, తత్=ఆ, ఇదం=ఈతేజము, ఉపనతం=దొరకినది.

ఉ. నీలఘనాభ మయ్యు నతినిర్మలవేణునినాదజీవ మై
లోలతటిల్లతాలలితలోచనతారక మై ప్రసన్నతో
ద్వేలముఖేందుమండలనవీనవిలాసకలాకలాప మై
బాలునిలీల వచ్చి కనుపట్టె మహాద్భుతతేజ మియ్యెడన్. 72

తా. చీఁకటికానుగువలె నల్లనైనదియు, అందములై కదలు కనుఁబాపలచే రమ్యమైనదియు, నానందపూర్ణమైన చంద్రునివంటిముఖముగలదియు, మ్రోయుచున్న వేణుగానమునకుఁ బ్రాణతుల్యమైనదియు నాతేజము నాకన్నుల కగపడుచున్నది.

శ్లో. చాపల్యసీమ చపలానుభవైకసీమ
చాతుర్యసీమ చతురాననశిల్పసీమ,

సౌరభ్యసీమ సకలాద్భుతకేళిసీమ
సౌభాగ్యసీమ తదిదం వ్రజభాగ్యసీమ. 72

టీ. చాపల్యసీమ=చాంచల్యమునకుహాలిమేరయైనదియు, చపలా...సీమ=లక్ష్మీదేవి యనుభవమునకు ముఖ్యపునెలవైనదియు, చాతుర్యసీమ=నేరుపునకుఁ జోటైనదియు, చతురా...సీమ=బ్రహ్మయొక్క పనితనమునకు హద్దైనదియు, సౌరభ్యసీమ = పరిమళమునకు స్థానమైనదియు, సకలా...సీమ = ఎల్లచిత్రములకు క్రీడాస్థానమయినదియు, సౌభాగ్యసీమ=సౌందర్యనిధియు, వ్రజభాగ్యసీమ = గొల్లలయదృష్టఫలమునకుఁ బరమావధియగు, తత్=ఆతేజము (కృష్ణుఁడు), ఇదం=ఇదిగో. (అగపడుచున్నదనుట.

చ. కలిమినెలంతవేడుకలకందువచంటవిలోలవృత్తికిన్
నెలవు శుభాళి కాస్పదము నేర్పులపోఁడి వజశిల్పికల్పనా
ఫల మతిచిత్రలీలలకుఁ బాళెము తావుల కెల్లఁ దావు గో
కులజనభాగ్యసీమ యిదిగో కనుఁగొంటిని గంటి కింపుగన్. 73

తా. చపలమును, లక్ష్మీనివాసస్థానమును, జాణతనమునకు నెలవైనదియు, బ్రహ్మశిల్పమునకుఁ బరమావధియు, సొబగులపుట్టయు, ఆశ్చర్యముల యిక్కయు, అందములతావును, గొల్లలయదృష్టఫలములకు స్థానము నైనయాతేజ మిదిగో అగపడుచున్నది.

శ్లో. మాధుర్యేణ ద్విగుణశిశిరం వక్త్రచన్ద్రం వహన్తీ
వంశీవీథీవిగళదమృతస్రోతసా సేచయన్తీ,
మద్వాణీనాం విహరణపదం మత్తసౌభాగ్యభాజాం
మత్పుణ్యానాం పరిణతి రహో నేత్రయో స్సన్నిధత్తే. 74

టీ. మద్వాణీనాం=నావాక్కులకు, విహరణపదం=విహారస్థానమును, మాధుర్యేణ=సౌందర్యముచేత, ద్విగుణశిశిరం=మిగులఁజల్లనైన (అనఁగా: మిక్కిలి యాహ్లాదముగలిగించు), వక్త్రచంద్రం=ముఖచంద్రుని, వహన్తీ=తాల్చుచున్నదై, వంశీ...స్రోతసా = పిల్లఁగ్రోవియొక్క (రంధ్ర) మార్గమునుండి జాఱునమృతప్రవాహము చేత, సేచయన్తీ=తడపుచున్నదియు, మత్త...భాజాం = మదించిన సంపదనుపొందిన, మత్పుణ్యానాం=నాపుణ్యములయొక్క, పరిణతిః=పరిపాకము, నేత్రయోః=కన్నులకు, సన్నిధత్తే=సమీపించుచున్నది.

శా. లావణ్యాంబుధిచంద్రబింబముఖలీలం దాల్చి వంశీనినా
దావిర్భూతసుధాప్రవాహమున నోలాడం బ్రవర్తిల్లు నా
దైవాకారము నావచోవిహరణస్థానంబు నాపుణ్యస
ద్భావం బారఁ బ్రసన్న మయ్యెను యశోదాపుత్త్రరూపంబునన్. 74

తా. తాపాపనోదకమైన మధురగుణముచే మఱింత చల్లనైన మోముదాబిల్లి గలదియు, పిల్లఁగ్రోవినాదమువలన వెలువడు నమృతంపుజాలుచే ముల్లోకములను వెల్లిగొలుపుచున్నదియు, నామాటలకుఁ గ్రీడాస్థానమును, మదించిన సంపద్యుక్తమైన నాపుణ్యములకు పరిపాకరూపమగు వస్తువు కనుల కగపడుచున్నది. అద్దిరా!

శ్లో. తేజసేఽస్తు నమో ధేనుపాలినే లోకపాలినే,
రాధాపయోధరోత్సఙ్గశాయినే శేషశాయినే. 75

టీ. ధేనుపాలినే = ఆవులఁగాచునదియు, లోకపాలినే = లోకములఁబ్రోచునదియు, రాధా...శాయినే = రాధకుచములమిఁదను బండినదియు, శేషశాయినే = శేషుని మీఁదనఁ బండునట్టి, తేజసే = వెలుఁగులకొఱకు, నమః = మ్రొక్కు.

ఉ. పాయనిభక్తి మ్రొక్కెద నపారకృపారసధేనుపాలనం
ధాయికి లోకరక్షణవిధాయికి భాసురరాధికాకుచ
స్థాయికిఁ బన్నగాధిపవిశాలఫణామణిసౌధవీథికా
శాయికి గోపికానయనసారససారఫలప్రదాయికిన్. 75

తా. ఆవులఁ గాచునదియు, లోకములఁ బ్రోచునదియు, రాధచనులమిఁదను బండునదియు, శేషునిమీఁదఁ బండునదియు నగు దివ్యతేజమునకే మ్రొక్కెదను.

శ్లో. ధేనుపాలదయితాస్తనస్థలీధన్యకుఙ్కుమసనాథకాన్తయే,
వేణుగీతగతిమూలవేధసే తేజసే తదిదమోం నమో నమః. 76

టీ. ధేను...కాన్తయే = ఆలకాపరుల యిల్లాండ్రయొక్క చనుకట్టులయందలి కృతార్థములైన కుంకుమపూదులతోఁ గలసిన రంగుగలదియు, వేణు...ధసే = పిల్లఁగ్రోవి పాటలనిటునకు మూలబ్రహ్మమైనదియు నగు, తేజసే = వెలుతురుకొఱకు, తత్ = అ, ఇదం = ఈ, ఓంనమోనమః = ప్రణవపూర్వనమస్కారములు.

మ. పసిగాపుంజిగురాకుఁబోండ్లమెఱుఁగుంబాలిండ్లకాశ్మీరపు
న్రసముల్ జొబ్బిల నుబ్బి నిర్భరపరీరంభస్థితిం దేల్చ ను
ల్లసితంబై మురళీనినాదగతిమూలబ్రహ్మమై కంటి కిం
పొసఁగం జాలెడుమూర్తికిఁ మొగుడుఁగే లోంకారపూర్వంబుగన్.

తా. గొల్లకామినుల చనులపైకుంకుమచేఁ గలిసిన తననల్లనికాంతిగలదియు, వేణుగానరీతులకు ముఖ్యస్థానమును నగుతేజముకొఱ కివియే ప్రణవపూర్వకము లైన యనేకనమస్కారములు.

శ్లో. మృదుక్వణన్నూపురమన్థరేణ బాలేన పాదామ్బుజపల్లవేన,
అనుక్వణన్మఞ్జులవేణుగీతమాయాతి మే జీవితమాత్తకేళి. 77

టీ. ఆత్తకేళి = పొందఁబడినవిహారములుగల, మే = నాయొక్క, జీవితం = ప్రాణము (అయిన కృష్ణుఁడు), మృదు...స్వరేణ = మెల్లగామ్రోఁగునందెలచే మందమైనదియు, బాలేన = బాల్యదశయందున్న, పాదాంబుజపల్లవేన = చిగురుఁబాదముచేత, అనుక్వణ...గీతం = అనుసరించి మ్రోయుచున్న సొంపైన వేణుగానము గలుగునట్లుగా, ఆయాతి = వచ్చుచున్నది.

ఉ. చల్లని వేణుగీతి కనుసారిగఁ దాళగతుల్ సెలంగ గల్
గల్లు రటించు నందియలు గజ్జలు నొక్కటఁ బిక్కటిల్లఁగాఁ
బల్లవకోమలాంఘ్రులను బాలకుఁ డాడుచుఁ బాడుచుండ నా
వేల్లితవృత్తి వచ్చెఁ గనువిందుగ జీవము వచ్చు కైవడిన్. 77

తా. ఆడుకొనఁబోయి వచ్చుచున్న నా ప్రాణసమమైనకృష్ణతేజము గల్లురనియందెలను మ్రోయించుచు చిగురుఁబాదములచిందుల కనుకూలముగాఁ బిల్లఁగ్రోవినూఁదుకొనుచు నాదెసకు వచ్చుచున్నది.

శ్లో. సోఽయం విలాసమురళీనినదామృతేన
సిఞ్చన్నుదఞ్చితమిదం మమ కర్ణయుగ్మమ్,
ఆయాతి మే నయనబన్ధురనన్యబన్ధు
రానన్దకన్దలితకేళికటాక్షలక్షః. 78

టీ. ఆనన్ద...లక్షః = ఆనందముచే నంకురించిన విలాసపువాలుఁజూపుల లక్షలుగలవాఁడును, మే = నాకు, నయనబన్ధుః = కనులకుఁ జుట్టమైనవాఁడును, అనన్యబన్ధుః = ఎల్లరకుఁ గూర్చినచుట్టమగు, సః = ఆ, అయం = ఈ కృష్ణుఁడు, విలాస...తేన = క్రీడార్థము ధరించిన పిల్లంగ్రోవి మ్రోఁతలను నమృతముచేత, ఉదఞ్చితమ్ = అనన్యముగా నొగ్గియున్న, ఇదం = ఈ, మమ = నాయొక్క, కర్ణయుగ్మం = చెవులజంటను, సిఞ్చన్ = తడుపుచు, ఆయాతి = వచ్చుచున్నాఁడు.

ఉ. మాలిమిఁ జేసి గోపికలమానముఁ గాచినవాఁడు ఏఁడె కాఁ
బోలును నేఁడు వేణురవముం జెవి నింపుచు నాదుకంటికిన్
మేలలరం బ్రమోదరసనిర్భరకేళికటాక్షలక్షుఁడై
బాలుఁ డనన్యబంధుఁ డెడఁ బాయక యిట్లలయింప వచ్చెఁగా. 78

తా. సంతోషపారవశ్యముచేఁ బుట్టి పెరుఁగుచున్న లక్షలకొలఁది క్రీగంటిచూపులు గలవాఁడును, నాకనులకుఁ బ్రియుఁడును, ఎల్లరకు ముఖ్యబంధువు నగు నాయీ కృష్ణుఁడు సొంపైన పిల్లఁగ్రోవిపాటల నొగ్గియున్న యీనాచెవులఁ గ్రుష్టరించుచు నాదిక్కుమొగమై వచ్చుచున్నాఁడు.

శ్లో. దూరా ద్విలోకయతి వారణఖేలగామీ
ధారాకటాక్షభరితేన విలోచనేన,
ఆరా దుపైతి హృదయఙ్గమ వేణునాద
వేణీదుఘేన దశనావరణేన దేవః. 79

టీ. వారణఖేలగామీ=ఏనుఁగువలె విలాసముతో నడచుకృష్ణుఁడు, ధారా...తేన=బారులుదీరిన క్రేగంటి చూడ్కులచే నిండిన, విలోచనేన=కన్నుదోయిచేత, దూరాత్=దూరమునుండి, విలోకయతి=చూచుచున్నాఁడు. దేవః=శ్రీకృష్ణుఁడు, హృదయ...ఘేన=హృదయాహ్లాదకరమైన పిల్లంగ్రోవిమ్రోఁతలప్రవాహములను పిదుకుచున్న, దశనావరణేన=వాతెఱతోఁగూడ, ఆరాత్=దగ్గరగా, ఉపైతి=వచ్చెడిని.

మ. ఘనమత్తేభవిలాసయానము నెలంగన్ దవ్వులం జూచి చ
ల్లనిధారాళకటాక్షవీక్షణసముల్లాసంబుతోఁ జెంగటన్
జనువేళం దశనచ్ఛదంబు వెలయన్ నాస్వామి సమ్మోదమూ
హానవంశీనినదప్రవాహసుఖలీలావాప్తిఁ దెల్పుం దయన్. 79

తా. గజరాజగమనము గలశ్రీకృష్ణుఁడు కటాక్షపరంపరలచే దూరమునుండి చూచుచున్నాఁడు. మనోహరమైన వేణుగానప్రవాహముల గురియుచు నాదగ్గరకు వచ్చుచున్నాఁడు.

శ్లో. త్రిభువనసరసాభ్యాం దీప్తభూషాపదాభ్యామ్
దృశి దృశి శిశిరాభ్యాం దివ్యలీలాకులాభ్యామ్,
అశరణశరణాభ్యా మద్భుతాభ్యాం పదాభ్యా
మయమయ మనుకూజద్వేణు రాయాతి దేవః. 80

టీ. త్రిభు...సాభ్యాం=ముల్లోకములకు నానందమును గూర్చునవియు, దీప్త...దాభ్యాం=ప్రకాశించు నాభరణములకుఁ జోటైనవియు, దృశిదృశి=ప్రతిదృష్టియందును, శిశిరాభ్యాం=చల్లనైనవియు, దివ్యలీలాకులాభ్యాం=అమానుషవిలాసముచే నొప్పియున్నవియు, అశరణశరణాభ్యాం=దిక్కులేనివారలదిక్కైనవియు, అద్భుతాభ్యాం=ఆశ్చర్యకరములైన, పదాభ్యామ్=చరణములచేత, అనుకూజద్వేణుః=లయానుగుణముగా మ్రోఁగఁబడిన పిల్లంగ్రోవిగల, దేవః=కృష్ణస్వామి, అయంఅయం=ఇదుగో ఇదుగో, ఆయాతి=వచ్చుచున్నాఁడు.

శా. క్రీడాభూషణధారులై యశరణశ్రేయస్కరంబులై
చూడం జూడఁగఁ జల్లనై సొగసునై చోద్యంబులై దేవతా
చూడారత్నములైనపాదముల రాజిల్లం బొంది వేణుధ్వనుల్
జాడల్ దెల్పఁగ వీఁడె వీఁడె యను నాస్వామిన్ విలోకించెదన్. 80

తా. లోకత్రయానందకరములును, ప్రకాశమానములైనసొమ్ములకు స్థానమైనవియు, ప్రతిదృష్టియందును జల్లనివియు, అమానుషవిలాసములైనవియు, దిక్కులేనివారికి దిక్కైనవియు, ఆశ్చర్యములైనవియునగు పాదములచేత అల్లదిగో కృష్ణుఁడు వేణువు నూఁదుకొంచు వాడిక్కునకు వచ్చుచున్నాఁడు.

శ్లో. సోఽయం మునీన్ద్రజనమానసతాపహారీ
సోఽయం మదవ్రజవధూవసనాపహారీ,
సోఽయం తృతీయభువనేశ్వరదర్పహారీ
సోఽయం మదీయహృదయాంబురుహాపహారీ. 81

టీ. మునీన్ద్ర...హారీ=యోగుల మనస్సులయందలి తాపత్రయమును బోఁగొట్టువాఁడగు, సః=ఆదేవుఁడు, అయం=వీఁడే, వ ద...హారీ=మ త్తిల్లిన గోపికల కట్టుకోకలను దొంగిలించిన, సః=వాఁడు, అయం = వీఁడే, తృతీయ...హారీ=మూఁడవలోకమైన స్వర్గమునకుఁ బ్రభువగు నింద్రు గర్వమడంచిన, సః = వాఁడు, అయం=వీఁడే, మదీయ...హారీ=నామనఃపద్మమును దొంగిలించిన, సః=అశ్రీకృష్ణుఁడు, అయం=వీఁడే, దొరకినాఁ డనుట.

ఉ. చిక్కెర నాఁడు గోపికలచేలము లెత్తినదొంగ శైలముల్
చెక్కులు సేయువానిమదజృంభము నాఁచినదొంగ భక్తిచే
నెక్కొనుమానికోటిమది నిల్చినతాపముఁ బాపుదొంగ నా
చొక్కపుఁ జిత్తసారసముఁ జూఱలుఁగాఁ గొనుదొంగ నేఁటికిన్. 81

తా. యోగి మానసముల తాపమును బోఁగొట్టు పరమాత్మరూపుఁడును, మదించిన గొల్లగుబ్బెతలచీరలను దొంగిలించినవాఁడును, ఇంద్రుని గర్వభంగ మొనరించినవాఁడును, నాచిత్తమును వశముచేసికొని యందుఁ జేరియున్న యాకృష్ణుఁడు వీఁడే దొరకెను.

శ్లో. సర్వజ్ఞత్వేచ మౌగ్ధ్యేచ సార్వభౌమ మిదం మమ,
నిర్విశ న్నయనం తేజో నిర్వాణపద మశ్నుతే. 82

టీ. సర్వజ్ఞత్వేచ=అన్నియుఁ దెలియుటయందును, మౌగ్ధ్యేచ=సౌందర్యమందును, సార్వభౌమం=చక్రవర్తియైన, ఇదం=ఈ, తేజః=వెలుఁగును, నిర్విశత్=అనుభవించుచున్న, మమ = నాయొక్క, నయనం=నేత్రము, నిర్వాణపదం=మోక్షమును, అశ్నుతే=పొందుచున్నది.

మ. విను సర్వజ్ఞతయందు మౌగ్ధ్యమున నుర్విం సార్వభౌమంబు నాఁ
జనునీతేజముఁ జూచి నానయనముల్ సారూప్యముం జెందె వీఁ
డని యాలోకముఁ జేయఁగా భ్రమరకీటన్యాయముం గాంచెఁ గా
దన జ్ఞానేంద్రియరూఢి కన్నులకు నేలా కల్గు నూహింపఁగన్. 82

తా. సర్వజ్ఞత్వమందును, జగన్మోహనసౌందర్యమందును, సాటిలేనియీకృష్ణ రూపమును జూచి నాకన్నులానందకందళముగ మోక్షమును బొందుచున్నవి.

శ్లో. కృష్ణాన మేత త్పునరు క్తశోభ ముష్ణేతరాంశో రుదయం ముఖేన్దోః,
తృష్ణాంబురాశిం ద్విగుణీకరోతి కృష్ణాహ్వయం కించన జీవితం మే.

టీ. కృష్ణాహ్వయం=కృష్ణుఁడనుపేరుగల, కించన = చెప్పనలవిగాని, మే=నాయొక్క, జీవితం=ప్రాణమైన, ఏతత్=ఈవస్తువు, ముఖేన్దోః=తనమోముజాబిల్లివలన, ఉష్ణేతరాంశోః=చంద్రునియొక్క, ఉదయం=పుట్టుకను, పునరుక్తశోభం=ఇబ్బడియైన వికాసముగలదానిగా, కృష్ణానం=చేయుచున్నదై, తృష్ణాంబురాశిం = నాయాశాసముద్రమును, ద్విగుణీకరోతి=ఇబ్బడింపఁ జేయుచున్నది.

మ. కమలోల్లాసకమై నిరంతరకళల్ గన్పట్టు శీతాంశుబిం
బము కంటెన్ ద్విగుణాభిరూప్యమున రమ్యంబై వనన్మోముఁ బు
న్నమజాబిల్లి వెలుంగుతో వెలయుకృష్ణాభిఖ్య మానాదుజీ
వము దృష్ణాబ్ధితరంగలన్ ద్విగుణమై వర్ధిల్లఁ జేసెన్ మదిన్. 83

తా. నాకు జీవితమై చెప్పనలవిగానిరీతి యీయుండుఁగనఁబడు శ్రీకృష్ణుఁడను వస్తువు తనముఖచంద్రునిచేఁ బూర్ణిమయందుదయించుచంద్రునకు వన్నెపెట్టుచున్నదై నాయందాశాసముద్రమును మిక్కిలి పొంగిపొరలఁజేయుచున్నది.(అనఁగా చంద్రోదయముచే సముద్రము పొంగుట సహజమనుట.)

శ్లో. తదేత దాతామ్రవిలోచనశ్రీసమ్భావితాశేషవినమ్రవర్గమ్,
ముహుర్మురారేర్మధురాధరోష్ఠం ముఖాంబుజం చుంబతిమానసం మే.

టీ. ఆతామ్ర...వర్గం=కొంచెమెఱ్ఱనైన కంటిసొంపుచేత ననుగ్రహింపఁబడిన సమస్తభక్తలోకముగలిగినదియు, మధురాధరోష్ఠం=తీయనిపాతెఱగలదియు, తదేతత్=అయ్యా, మురారేః=కృష్ణునియొక్క, మధురాధరోష్ఠమ్=తీయనిమోవిగల, ముఖాంబుజం=మోముఁదామరను, మే=నాయొక్క, మానసమ్=చిత్తము, చుంబతి=ముద్దాడుచున్నది.

చ. కలశపయోధిశీకరనికాయముచే నునుఁగెంపుమీఱుక
న్నులనతపాళికిం బ్రియము నూల్కొనఁ జేయుచుఁ దత్సుధాకణం
బులు మధురాధరోష్ఠమునఁ బూసినయాదిమదేవుమోముగా
నలె నది గాక యున్నయెడఁ బల్కరు నా పది యానఁ గోరునే. 84

తా. కొంచెమెఱ్ఱనిదై యందములగు కన్నులచే భక్తులను సానుగ్రహముగాఁ జూచుచు తీయనిమోవిగల శ్రీకృష్ణునిముఖకమలమును తనివారఁ జూచుచున్నది.

శ్లో. కరాశరదుదఞ్చితామ్బుజవిలాసశిక్షాగురూ
పదా విబుధపాదపప్రథమపల్లవోల్లఙ్ఘినౌ,

దృశౌ దళితదుర్మదత్రిభువనోపమానశ్రియౌ
విలోకయ విలోచనామృత మహో మహాశైశవమ్. 85

టీ. కరౌ=చేతులు, శర...గురూ=శరదృతువునందుఁబూచిన కమలములయొక్క విలాసములను గఱపుటయందు నొజ్జలైనవి, పదౌ = పాదములు, విబుధ...ల్లఙ్ఘినౌ=కల్పవృక్షముయొక్క మొదటిచిగురును మీఱుచున్నవి, దృశౌ=చూడ్కులు, దళిత...శ్రియౌ=పోఁగొట్టఁబడిన పొగరుగల ముల్లోకములయందలి యుపమానవస్తువుల కాంతిగలవి. అహో=ఔరా, విలోచనామృతమ్=కనులపండువు సేయుచున్న, మహత్ శైశవం=గొప్పబాల్యమును, విలోకయ=చూడుము. (లేక, హేవిలోచన=ఓనేత్రమా! అమృతమహః=అమృతముయొక్క తేజమువంటి తేజముగల, మహాశైశవం, విలోకయ, అని కొందఱు అన్వయింతురు.)

ఉ. పాదము లంటెమూ విబుధపాదపనూతనపల్లవావళిం
గా దనుఁ గన్నుదోయి సరికాంతివిశేషము ముజ్జగంబులన్
లే దను శారదాబ్జనవలీలలఁ గేల్గవ గేరు లోచనా
హ్లాద మయారె శైశవవిలాసము గంటెమి నందసూతికిన్. 85

తా. హస్తములు శరత్కాలమందలి కమలములకుఁ బాఠము నేర్పఁగలవి. పాదములు కల్పవృక్షమునకు ముందుఁ బుట్టిన చిగుళ్లను మీఱుచున్నవి. చూపులు ముల్లోకములయందలి యుపమానవస్తువులను రూపుమాపినవి. అద్దిరా! కన్నుల కమృతమువంటి దగు నీ తుల లేని బాల్యమును గనుఁగొంటిని గదా!

శ్లో. ఆచిన్వాన మహన్యహన్యహని సాకారాన్ విహారక్రమా
నారున్ధాన మరున్ధతీహృదయ మప్యార్ద్రస్మితాస్యశ్రియా,
ఆతన్వాన మనన్యజన్మనయనశ్లాఘ్యా మనర్ఘ్యాం దశా
మామన్దం వ్రజసున్దరీస్తనతటీసామ్రాజ్య ముజ్జృమ్భతే. 86

టీ. అహన్యహన్యహని = ప్రతిదినమందును, సాకారాన్ = (క్రొత్తక్రొత్త) రూపములతోఁగూడిన, విహారక్రమాన్=ఆటలరీతులను, ఆచిన్వానం=సంపాదించుచున్నదియు, ఆర్ద్రస్మితాస్యశ్రియా=మెఱుఁగు నవ్వులుగల మోముతళుకుచేత, అరున్ధతీహృదయమపి=అరున్ధతిచిత్తమునుగూడ, ఆరున్ధానం=అరికట్టుచున్నదియు, అనన్య...శ్లాఘ్యాం=మన్మథుని కనులకుసైతము వేడుకనుగలిగించుచున్న, అనర్ఘ్యాం = వెలలేని, దశాం=అవస్థను, ఆతన్వానం=వెలయించుచున్నదియునగు, వ్రజ...మ్రాజ్యం=గోపాంగనలకుచతటముల సర్వాధిపత్యము, ఆమన్దం = మిక్కిలి, ఉజ్జృమ్భతే=వెల్లివిరియుచున్నది.

మ. నలినాస్త్రుండును జొక్కి కన్గొనుచు నానందించ నెమ్మోముఁ గ్రొం
దళుకున్నవ్వు లరుంధతీహృదయ మైనం బోవ నీ కాఁగ విం

తలుగాఁ బ్రొద్దొకరూపమై మిఱుఁగువిన్యాణంబులం దేఁగి ని
శ్చలనంద వ్రజసుందరీస్తనతటీసామ్రాజ్యము ప్పొంగెడిన్. 86

తా. ఒక్కొక్కదిన మొక్కొక్కతీరైన రూపసంపదలను బొందుచు మోహానందము చేత నరుంధతినైనను మోహింపఁజాలి మన్మథునికంటికి నింపైనదశను బొందుచున్న గోపాంగనల స్తనముల సామ్రాజ్యము సరసర పెరిగిపోవుచున్నది.

శ్లో. సముచ్ఛ్వసితయౌవనం తరళశైశవాలంకృతం
మదచ్ఛురితలోచనం మదనముగ్ధహాసామృతమ్,
ప్రతిక్షణవిలోభనం ప్రణయపీతవంశీముఖం
జగత్త్రయవిమోహనం జయతి మామకం జీవితమ్. 87

టీ. సము...యౌవనం=బాగుగనుప్పొంగుచున్న యౌవనముగలదియు, తరళ...కృతం=చపలమైన బాల్యముచేనలంకరింపఁబడినదియు, మద...చనమ్=కామమదముచేఁ బొదలుచున్న కన్నులుగలదియు, మదన...తమ్=మన్మథునిచేత సుందరమైనయమృతమోఁబోలు చిఱునగవుగలదియు, ప్రతి...భనమ్ = అడుగడుగునను ఆశగలుగఁజేయునదియు, ప్రణయ...ముఖమ్=ఆదరముతోఁ బట్టఁబడినపిల్లఁగ్రోవికొనగలదియు, జగత్త్రయవిమోహనమ్=ముల్లోకములను మోహపెట్టునట్టి, మామకం=నాదగు, జీవితమ్=ప్రాణము, జయతి=వెలయుచున్నది.

మ. తలఁ పంతంతను నీటు దేఱెఁ దళుకొందెన్ జాఱె బాల్యంబు వె
న్నెల నేలెం జెలినవ్వు క్రొందళుకు లీనెన్ నేత్రముల్ మోహికిం
గలవంశీముఖచుంబనంబు మెరె లోకంబుల్ విలోకించి యు
వ్విళు లూరెన్ మది నాదుజీవితము తీవిం బర్వెఁ గృష్ణాకృతిన్. 87

తా. స్త్రీయౌవనము విజృంభించుచున్నది. బాల్యమింకను గొంచెముగా వీడకున్నది. నేత్రములు మన్మథవికారములచే నెంతయు నందము నొందియున్నవి. చిఱునవ్వమృతము వోలె బయలు వెడలుచున్నది. ఇట్టిరూపముచేఁ జూచువారలకుఁ బ్రతిక్షణమును మోహము గలుగఁజేయుచుఁ బిల్లఁగ్రోవినూఁదుచు నాకు ప్రాణపదమైన శ్రీకృష్ణుఁడు సర్వోత్కృష్టుఁడై యున్నాఁడు.

శ్లో. చిత్రం తదేతచ్చరణారవిన్దం చిత్రం తదేతన్నయనారవిన్దమ్,
చిత్రం తదేతద్వదనారవిన్దం చిత్రం తదేతత్పునరమ్బ! చిత్రమ్. 88

టీ. తత్=ఆ, ఏతత్=ఈ, చరణారవిన్దమ్=అడుగుఁదామర, చిత్రమ్=అబ్బురమైనది, తదేతత్=అయియా, నయనారవిన్దమ్=కన్నుదామర, చిత్రం=వింతయైనది, తదేతత్=అయియా, వదనారవిన్దమ్=మోమూదమ్మి, చిత్రమ్ = ఆశ్చర్యము. అమ్బ=అమ్మా!

తదేతత్=అపాదాద్యవయవవిశిష్టమైనయీవస్తువు, చిత్రం=వింతయైనది, పునః=మఱియు, చిత్రమ్=ఆశ్చర్యము.

ఉ. లోకములోనమోములు విలోచనముల్ పదముల్ సహస్రసం
ఖ్యాకము లంచు నెంచు శ్రుతు లాపురుషోత్తము నివ్విధంబుగా
నీకనుఁదమ్మిదోయిచెలు వీముఖసారస మీపదాబ్జముల్
చేకొనఁ జిత్ర మంచు నుతి సేయఁగఁ బల్కఁగ నంబ! శక్యమే. 88

తా. అపాదము లొకవింత. అకన్ను లొకవింత. ఆమొగ మొకవింత. ఆరూపమే యొక యాశ్చర్యకరమైనది. అమ్మా! అది మఱియుఁ జిత్రము.

శ్లో. అఖిలభువనైకభూషణ మధిభూషితజలధిదుహితృకుచకుమ్భమ్,
వ్రజయువతీహారావలిమరకతనాయకమహామణిం వన్దే. 89

టీ. అఖిల...షణమ్=ఎల్లలోకములకు నద్వితీయమైన యలంకారమైనదియు, అధి...కుమ్భమ్= అలంకరింపఁబడిన లక్ష్మీదేవి స్తనకలశములుగలదియునగు, వ్రజ... మణిమ్=గొల్లతలబారులనెడి హారముల కంపుయొక్క నడిమిమరకతపుఁ బూసయైన గోవిందునిగూర్చి, వన్దే=నమస్కరించెదను.

చ. జలనిధికన్యకాఘనకుచస్థలి పచ్చలకోలి గోపికా
విలసితహారనీలమణి విశ్వజగద్వలయప్రకాశకో
జ్జ్వలమహనీయరత్న మనివారితకాళియభోగభోగిమం
డలగిరివజ్ర మై వెలయునందతనూజు భజింతు నామదిన్. 89

తా. ఎల్లలోకములకుభూషణమై లక్ష్మీదేవిచనుఁగుండల కలంకారమై గొల్లవనితల బారులనెడి హారములకు మధ్యమణివంటివాఁడగు శ్రీకృష్ణుని నమస్కరించుచున్నాను.

శ్లో. కాన్తాకచగ్రహణవిగ్రహబద్ధలక్ష్మీఖణ్డాఙ్గరాగరసరఞ్జితమఞ్జులశ్రీ,
గణ్డస్థలీముకురమణ్డలఖేలమాన ఘర్మాఙ్కురం కిమపి ఖేలతి కృష్ణతేజః.

టీ. కాన్తా...శ్రీ=అలుమగలజుట్టుపట్లతోఁగూడిన జగడమందుఁ బట్టుకోఁబడిన రుక్మిణియొక్క మైపూఁత చిరుపలరసముచే నలంకరింపఁబడిన మనోహరమగు సొబగుగలదియు, గణ్డ...ర్మాఙ్కురమ్=అద్దపుబిళ్లలఁబోలు చెక్కిళులయందు చిందులు ద్రొక్కు చెమటచుక్కలుగల, కిమపి=అనిర్వాచ్యమైన, కృష్ణతేజః=శ్రీకృష్ణాఖ్యతేజము, ఖేలతి=క్రీడించుచున్నది.

మ. కళుకుస్నిగ్ధపుఁ జెక్కుటద్దములపై ఘర్మాంకురం బూటఁగాఁ
గలికాభోగపయోధరాంశకలనత్కాశ్మీరసంబంధకం
ధిలవక్షస్థలుఁడై గృహీతఘనవేణీబంధుఁడై నెయ్యపుం
జెలియం జుంబనకేళిఁ దేల్చుహరి నాచిత్తంబునం జెందెడున్. 90

తా. జుట్టుపట్టుతోఁగూడిన యాలుమగలవేడుక తగవులయందు నోడిని యుక్కిరి బిక్కిరిగాఁ బట్టినందున నంటిన లక్ష్మీదేవి మైపూఁతచిదురుపలచే నొప్పినదియు, అద్దములఁబోలు చెక్కిళులయందుఁ బొడము చెమటచుక్కలుగలదియు నగు నబ్బురమైన కృష్ణతేజము వెలయుచున్నది.

శ్లో. మధురం మధురం వపు రస్య విభో
ర్మధురం మధురం వదనం మధురమ్,
మధుగన్ధి మృదుస్మిత మేత దహో
మధురం మధురం మధురం మధురమ్. 91

టీ. అస్య=ఈ, విభోః=ప్రభువగు కృష్ణునియొక్క, వపుః=శరీరము, మధురం మధురం=మిక్కిలిమధురము, మధుగన్ధి = మకరన్దపువాసనగలదియు, మృదుస్మితం=సుకుమారమైన నవ్వుగలదియు గనుక నే, మధురం=సుందరమైన, ఏతత్=ఈ, వదనమ్=ముఖము, మధురం మధురం మధురం మధురం=అతిమధురమైనది, అహో=చిత్రము!

శా. చూడం జూడఁగ మేనఁ బొ ల్చినమఁడించుం గా మాధురీసంపదల్
చూడం జూడఁగ మోముగోముపది మెచ్చుల్ గుల్కు ముమ్మాటికిం
జూడం జూడ మరందబిందువుల మించుం గా మందహాసంబు నీ
జాడం బల్మఱు మాధురిం జెలఁగునాస్వామిం విలోకించెదన్. 91

తా. ఈ శ్రీకృష్ణదేవుని దేహము మిగుల మధురము. పూఁదేనె వాసనతోఁగూడి చక్కని మందహాసము గలమొగ మంతకన్న మధురము. చిఱునవ్వు అంతకంటె నతిమధురము. అహా అంతయు మధురమే.

శ్లో. శృఙ్గారరససర్వస్వం శిఖిపిఞ్ఛవిభూషణమ్,
అఙ్గీకృతనరాకార మాశ్రయే భువనాశ్రయమ్. 92

టీ. శృంగార...సర్వస్వమ్=శృంగారరసముయొక్క సారాంశమైనవాఁడును, శిఖి...షణమ్=నెమ్మిపురి సొమ్ముగాఁగలవాఁడును, అఙ్గీకృతనరాకారమ్=స్వీకరించిన లీలామనుష్యరూపముగలవాఁడును, భువనాశ్రయమ్=లోకములకు నెలవైనకృష్ణదేవుని, ఆశ్రయే=ఆశ్రయించెదను.

ఉ. చక్కనివాని ముద్దు వెదఁజల్లెడువాని దయారసంబుచే
నెక్కొనువాని మౌళితటి నించినపింఛమువాని లోకముల్
మ్రొక్కఁగ నేలువాని నతిమోహనమానుషవేషధారియై
యొక్కఁడె లేనివాని జగదాశ్రయు నెప్పుడు నాశ్రయించెదన్. 92

తా. శృంగారముయొక్క స్థిరాంశమైనవాఁడును, నెమలిపురిని దాల్చినవాఁడును, లీలకొఱకు మనుజరూపమును దాల్చినవాఁడును, ఎల్లలోకములకు నాధారమగు కృష్ణుని ఆశ్రయించెదను.

శ్లో. నాద్యాపి పశ్యతి కదాచన దర్శనేన
చిత్తేన చోపనిషదా సుదృశాం సహస్రమ్,
న త్వం చిరం నయనయో రనయోః పదవ్యాం
స్వామిన్! కదా ను కృపయా మమ సన్నిధత్సే. 93

టీ. సుదృశామ్=పండితులయొక్క, సహస్రం=వేయి, అద్యాపి=ఇప్పటికిని, కదాచన=ఎప్పుడైనను, దర్శనేన=ప్రత్యక్షముచేతఁగాని, చిత్తేన=మనస్సుచేఁగాని, ఉపనిషదా=ఉపనిషత్తుచేతఁగాని, (ఎవనిని) నపశ్యతి=చూడదో, సః=అట్టి అదృశ్యుఁడగు, త్వం=నీవు, హేస్వామిన్=ఓకృష్ణా! మమ=నాయొక్క, అనయోః=ఈ ప్రకృతిసంబంధములగు, నయనయోః=కనులయొక్క, పదవ్యాం=త్రోవయందు, కృపయా=దయతోడ, కదాను=ఎప్పుడు, చిరం=చిరకాలము, సన్నిధత్సే=సన్నిధానము చేయుదువు.

ఉ. కొందఱు యోగదృష్టి నొకకొందఱు వేదవిచారవాసనం
గందురు నిన్ను నెప్పుడో యొకానొకవేళ నభిజ్ఞులైనవా
రందఱు నట్టినీవు కరుణాంబుధి! ప్రాకృతదృష్టిఁ జెందునా
ముందట నిల్చి యెన్నఁడు ప్రమోద మొనర్తువు నందనందనా! 93

తా. కృష్ణా! యోగులనేకులు నినుఁజూచుటకయి చిర ప్రయత్నములుచేసి, ప్రత్యక్షముగాఁగాని, ధ్యానములచేఁగాని, ఉపనిషద్విచారముచేఁగాని ఇప్పటికిఁ జూడకున్నారు. అట్టి వాఙ్మనస్సులకు గోచరింపనిరూపముతో నీప్రాకృతమానవుఁడనగు నాకన్నుల కపారదయతో నెప్పుడు పొడసూపెదవో కదా!

శ్లో. కేయం కాన్తిః కేశవ! త్వన్ముఖేన్దోః
కోఽయం వేషః కోఽపి వాచా మభూమిః,
సేయం సోఽయం స్వాదుతా మఞ్జులశ్రీః
భూయో భూయో భూయశ స్త్వాం నమామి. 94

టీ. హేకేశవ=ఓకృష్ణా, త్వన్ముఖేన్దోః=నీమోమను చందురునియొక్క, ఇయం=ఈ, కాన్తిః=మెఱుఁగు, కా=ఏది, కోఽపి=ఇట్టిదనరాని, వాచాం=నుడువులకు, అభూమిః=విషయముగాని, అయం=ఈయగపడుచున్న, వేషః=రూపము, కః=ఏదిఁ సేయం=ఆయీకాంతియు, సోఽయం=ఆయీవేషమును, స్వాదుతా=చక్కఁదనమును, మఞ్జులశ్రీః=మనోహరలక్ష్మియునగును. త్వాం=ఇట్టినిన్ను, భూయఃభూయః=మాటిమాటికి, భూయశః=విశేషముగా, నమామి=మ్రొక్కుచున్నాను.

ఉ. ఎక్కడిగోపరూప మిది యెక్కడిముద్దుమొగంబు సోయగం
బెక్కడ నీకళావిభవ మెక్కడ నేమని యెన్నవచ్చు న

మ్మక్క యగోచరంబు భవదాకృతి పద్మభవాదిసూక్తికిన్
బ్రెుక్కెద సారెసారెకు నమో హరయే యని నందనందనా. 94

తా. కృష్ణా! ఈనీముఖకాంతి యెక్కడ? నీరూపమెక్కడ? నీసోయగ మెక్కడ? నీమనోహర కాంతిసంపదయెక్కడ? ఆహాహా! నీయాకార మెవ్వారికి నగోచరముగదా! అట్టినిన్ను మాటిమాటికిఁ బలుమాఱుల మ్రొక్కుచున్నాఁడను.

శ్లో. వదనేన్దువినిర్జిత శ్శశీ దశధా దేవ! పదం ప్రపద్య తే,
అధికాం శ్రియ మశ్నుతేతరాం తవ కారుణ్యవిజృమ్భితం కియత్. 95

టీ. హే! దేవ=ఓకృష్ణా, శశీ=చంద్రుఁడు, వదనేన్దువినిర్జితః=నీమోముచందురునిచే జయింపఁబడినవాఁడై, దశధా=పదిగానయి, తే=నీయొక్క, పదమ్=అడుగును, ప్రపద్య=పొంది, అధికాం=గొప్ప, శ్రియం=శోభను, అశ్నుతేతరాం=పొందుచున్నాఁడు, తవ=నీయొక్క, కారుణ్యవిజృమ్భితం=దయయొక్కపొంగు, కియత్=ఎంతదో?

ఉ. ఆననకాంతితోడ నెదురాని శశాంకుఁడు నిల్వలేక నీ
మానితపాదపద్మములమాటునఁ జేరి నఖాంకురాకృతిం
బూని భజించినంతనె సమున్నతి శ్రీ లొనఁగూర్చి తౌర నీ
దీనదయాపరత్వము నుతింపఁగ శక్యమె నందనందనా. 95

తా. కృష్ణా! చంద్రుఁడు నీముఖచంద్రున కోడి, పదివక్కలై (గోరులరూపము నొంది) నీచరణముల నాశ్రయించి నిరుపమానసౌభాగ్యమును బొందుచున్నాఁడు. ఆహా! దీనులయెడ నీదయావిశేష మెంతని చెప్పవచ్చును?

శ్లో. తత్త్వన్ముఖం కథ మివాబ్జసమానకక్ష్యం
వాఙ్మాధురీబహుళపర్వకళాసమృద్ధమ్,
తత్కిం బ్రువే కి మపరం భువనైకకాన్తం
యస్య త్వదాననసమా సుషమా సదా స్యాత్. 96

టీ. వాఙ్మా...సమృద్ధమ్=మాటలతీయఁదనముచే మించినయానందముగల కళలచే నిండిన (వాఙ్మాధుర్యముచేఁ గలిగినకళలచే కృష్ణపక్షమందుఁగూడ పూర్ణిమయందు వలె కళాపూర్ణమయిన), తత్=ఆప్రసిద్ధమైన, త్వన్ముఖమ్=నీమొగము, అబ్జసమానకక్ష్యం=(చంద్ర) కమలములతో సమానకోటిగలది, కథమివ=ఎట్లగును? భువనైకకాన్తం=లోకములనొక్కటియై రమ్యమైన, అపరం=మఱియొకవస్తువును, బ్రువే కిం=చెప్పఁగలనా? యస్య=ఏవస్తువునకు, త్వదాననసమా=నీమొగముతో సాటిగల, సుషమా=అందము, సదా=ఎప్పుడును, స్యాత్=ఉండును.

చ. సరసిజ మంటిమా తగదు సాటికి శారదపూర్ణిమాసుధా
కరరుచి యంటిమా సమము గాదిక వేఱె జగంబునన్ మనో

హార మగువస్తు వొండొకటి యారసి చూడ నొకానొకప్పుడుం
బురడు ఘటిల్లునే భువనమోహన ? నీముఖకాంతకాంతికిన్. 96

తా. కృష్ణా ! సర్వదా కళాపూర్ణమైన నీమోముననకును, కృష్ణపక్షమున క్షీణించి పోవు చంద్రునకును ఈడు సేయనగునా ? ఇంక నెప్పుడు కృష్ణ మనక శుక్లమనక రాత్రి యనక పగ అనక సర్వదా వెలుఁగుచుండు సేవస్తువును దెచ్చి నీమోమునకీడగు నని చెప్పుదును ? ఎద్దియుఁ గానరాదుగదా !

శ్లో. శుశ్రూషసే యదిచ వచః శృణు మామకీనం
పూర్వైర్ అపూర్వకవిభి ర్న కటాక్షితం యత్,
నీరాజనక్రమధురం భవదాననేన్దోః
నిర్వ్యాజ మర్హతి చిరాయ శశిప్రదీపః. 97

టీ. మామకీనం=నాదగు, వచః=మాటను, శుశ్రూషసే యది=వినఁగోరెదవేని, శృణు=వినుము. యత్=ఏనామాట, పూర్వైః=వెనుకటివారగు, అపూర్వకవిభిః=అద్భుతకవితారసముగలకవులచేత, నకటాక్షితం=కనిపట్టఁబడలేదో, శశిప్రదీపః=చంద్రుఁడనుదీపము, భవదాననేన్దోః=నీముఖచంద్రునియొక్క, నీరాజనక్రమధురం=అరతెత్తుటను గూర్చి, నిర్వ్యాజం=టక్కులేక, చిరాయ=బహుకాలము, అర్హతి=తగుచున్నది.

చ. తొలుకటివ్యాసముఖ్యకవిధుర్యులు వల్కనిసాహసంబు నేఁ
బలికెద వింటివేని వినుమ పంకజలోచన ! నీదుమోముతోఁ
గలువలఱేని సాటి యనఁగాఁ దగ దారతివళ్లెరంబులోఁ
పల నిడి దివ్వెగా నతనిఁ బట్టి నివాళి యొనర్పఁగాఁ దగున్. 97

తా. కృష్ణా ! విన వేడుక గలదేని అత్యద్భుతకవితావిశేషశోభితు లైనను, ఇంతకుఁ బూర్వులగుకవులు సెప్పనిదానిని నావలన నొక్కటి వినుము. ఏమనఁగా, ఈచంద్రుఁడను దీపము నీమొగముచుట్టును దృష్టిదోషపరిహారార్థము త్రిప్పుటకుమాత్రము తగియున్నది. ఇంతేదియును బూటకము లేదు.

శ్లో. అఖణ్డనిర్వాణరసప్రవాహై ర్విఖణ్డితాశేషరసాన్తరాణి,
అయన్త్రితోద్వాన్తసుధార్ణవాని జయన్తి శీతాని తవ స్మితాని. 98

టీ. అఖణ్డ...వాహైః=పరిపూర్ణసుఖరసప్రవాహములచేత, విఖణ్డి...రాణి=జయింపఁబడినయితరరసము ఁతరసములు గలవియు, అయన్త్రి...వాని=అడ్డులేక వెడలించుచున్న యమృతసముద్రములుగలవియు, శీతాని=చల్లనివగు, తవ=నీయొక్క, స్మితాని=చిఱునగవులు, జయన్తి=వెలయుచున్నవి.

మ. కలితానందమహానుభావమున వేడ్కం జెంది యంతంతకుం
దెలియం బొంగుసుధాతరంగితపయోధిశ్రీ లీలఁ గన్పించుచుఁ

దళితాశేషరసాంతరంబు లగులేనవ్వుల్ మిటారింప గో
కులకాంతాజనభోగభాగ్యమహిమాంకూరంబు పెల్లొందెడిన్. 98

తా. కృష్ణా! ఎడలేని యానందరసప్రవాహములచే నితరరసములనన్నిటిని ధిక్కరించి, లెక్కకెక్కుడుగా నిరాటంకముగా నమృతసముద్రములను గ్రమ్మరించు నీ చల్లని చిఱునగవులు సర్వోత్కర్షముగలవై మెఱయుచున్నవి.

శ్లో. కామం సన్తు సహస్రశః కతిపయే సారస్యధౌరేయకాః
కామం వా కమనీయతాపరిణతిస్వారాజ్యబద్ధవ్రతాః,
తైర్నైవం వివదామహే నచ వయం దేవ! ప్రియం బ్రూమహే
యత్సత్యం రమణీయతాపరిణతి స్త్వయ్యేవ పారం గతా. 99

టీ. కతిపయే=కొందఱు, సారస్యధౌరేయకాః=రసజ్ఞతకు భారవాహకులు, సహస్రశః=వేలకొలఁది, కామం=మిక్కిలి, సన్తు=ఉందురుగాక. కమనీయ... వ్రతాః=లావణ్యపరిపాకమను స్వర్గాధిపత్యమందుఁ బట్టుపట్టినవారును, కామం=మిగుల, సంతు=ఉందురుగాక, హే దేవ=ఓకృష్ణా, యత్=ఎందువలన, ఏవం=ఇట్లు, రమణీయతాపరిణతిః=చక్కఁదనపునిటు, త్వయ్యేవ=నీయందే, పారంగతా=పరిపూర్తిం జెందెనో, తత్=అందువలన, ఏతైః=ఆరసికులతోఁ గాని సొగసుకాండ్రతోఁ గాని, వయం=మేము, నవివదామహే=కలహింపము. ప్రియం=ఇచ్చకమును, నచ బ్రూమహే=చెప్పము.

ఉ. లోకములోపలన్ రసికలోక మనేకము గల్గుఁ గాక యు
ష్లోకమనోహరాపయశోభితు లుందురు గాక వారితో
నే కలహింపనేల మొగమిచ్చక మేటికి సత్య మాడెదన్
నీ కమనీయతామహిమ నీక తగున్ పటి కాన మెయ్యెడన్. 99

తా. కృష్ణా! లోకములోన నేకులు రసికులుందురుగాక. సుందరులును మిక్కిలి గలుగుదురుగాక. మాకు వారితో వాదమాడఁబనిలేదు. వారియెడ నిచ్చకపుమాటలాడుటకును మే మొల్లము. నే నిజముగాఁ జెప్పెద వినుము. ఈయందము నీయందే కాని వే రెచ్చటను లేదు.

శ్లో. మన్దారమూలే మదనాభిరామం బిమ్బాధరాపూరితవేణునాదమ్,
గోగోపగోపీజనమధ్యసంస్థం గోపం భజే గోకులపూర్ణచన్ద్రమ్. 100

టీ. మన్దారమూలే=కల్పవృక్షము పాదువందు, మదనాభిరామం=మన్మథునివలె నందమైనవాఁడును, బిమ్బా...నాదమ్=దొండపండువంటి మోవిచే నొత్తఁబడిన వేణువు మ్రోఁతగలవాఁడును, గోగోప...సంస్థమ్=గోవులయు గోపాలకులయు గోపికలయు నడుమ నుండువాఁడును, గోకులపూర్ణచంద్రం=గోవులకు లేక (వ్రేపల్లెకు) చంద్రునివంటివాఁడగు, గోపం=గోపరూపుఁడైన కృష్ణునిగూర్చి, వన్దే=నమస్కరించుచున్నాను.

ఉ. గోపిక లోపికల్ సడలి కొల్వఁగ గోవులు గోవు లాడఁగాఁ
గోఁపులు మేపు లాని పరికింపఁగఁ గెంజిగురాకుమోవిపై
మోపినవేణు వగ్గలము మ్రోయఁగఁ గల్పవనిన్ వసించు నా
గోపకుమారమన్మథుని గోకులవార్ధిశశిన్ భజించెదన్. 100

తా. సొబగున మన్మథునిబోలువాఁడును, పిల్లఁగ్రోవిని పెదవినిజేర్చుకొని యావులమందలలో గోపకులతోడను గోపకామినులతోడను. గూడితిరుగువాఁడును, గోవులకు (లేక, వ్రేపల్లెవారికిఁ జంద్రునిపగిది నానందప్రదుఁడైన శ్రీకృష్ణుని సేవించెదను.

శ్లో. గళద్వ్రీడా లోలా మదనవనితా గోపవనితా
మధుస్ఫీతం గీతం కిమపి మధురా చాపలధురా,
సముజ్జృంభా గుమ్భా మధురిమగిరాం మాదృశగిరాం
త్వయి స్థానే జాతే ధరతి చపలం జన్మ చ ఫలమ్ 101

టీ. త్వయి=నీవు, జాతేసతి = అవతరింపఁగా, గళద్వ్రీడాః = సిగ్గులేని, లోలాః=చపలలైన, గోపవనితాః=గొల్లభామలు, మదనవనితాః=రతీదేవులు (మన్మథవశలు), జాతాః=అయిరి. గీతం = వేణుగానము, మధుస్ఫీతం = తేనెలచేనిండినదై కిమపి=చెప్పరానిదైనది. చాపలధురా=నీచపలత, మధురా=మనోజ్ఞమైనది, మాదృశగిరాం=మాబోఁటి వారి వాక్కులయొక్క, గుమ్భా=కూర్పులు, మధురిమగిరాం=కమ్మదనముకు పెదఁజల్లుమహాకవి వాక్యములయొక్క, సముజ్జృంభాః=అతిశయములైనవి. చపలం=చంచలమైన, జన్మచ = నాజన్మము, ఫలం = ముక్తిరూపపరములాభమును, ధరతి=పొందుచున్నది.

ఉ. నాన దొఱంగి తత్తరమునన్ మరు లెత్తినగోపకామినుల్
దేసయు గుల్కుపాటలును దియ్యనిమాటలు నీకతంబునం
బూని ఫలంబుఁ జెందు క్రియ మోదముతోడను సన్నుతింపఁగా
నానుడువుల్ ఫలించె జననంబుఁ గృతార్థతఁ జెందె నెంతయున్. 101

తా. కృష్ణా! కోటుఁదనము గల గొల్లభామలు నీయొద్దఁ జేరి రతీదేవులవలె సౌభాగ్యవతు లైరి. గానము నిన్నుజేరి మాధుర్యముగల దయ్యెను. చాంచల్యము స్థైర్యముగా మారెను. మాబోఁటి యనామధేయులవాక్కులుగూడ నిన్ను స్తుతించుటచే మహాకవి వాక్కులవలె మనోహరములై శోభిల్లుచున్నవి. నిన్ను సేవించుటచే నాబోఁటి దీనుని జన్మము సఫలమైనది.

శ్లో. భవనం భువనం విలాసినీ శ్రీ స్తనయ స్తామరసాసనః స్మరశ్చ,
పరిచారపరమ్పరా సురేన్ద్రా స్తదపి త్వచ్చరితం విభో విచిత్రమ్.

టీ. హే ప్రభో=ఓదొరా, భువనమ్ = ఎల్లచరాచరరూపమైన ప్రపంచము, భువనమ్=నీయిల్లు, విలాసినీ=భార్య, శ్రీః=సంపదలనిచ్చుజనరాలు, తనయః=కొడుకు, తామరసాసనః=ఎల్లలోకములను సృజించు బ్రహ్మయు, స్మరశ్చ=త్రిలోకవిజయియగు మన్మథుఁడును, పరిచారకవ్రాతాః=సేవకసంఘములు, సురేన్ద్రాః = దేవతలు, తదపి=అటులైనను, త్వచ్చరితం=నీకథ, విచిత్రం=ఆశ్చర్యమైనది

మ. లలనారత్నము శ్రీవధూటి జగముల్లం గేళికాసౌధ మా
జలజాతాననశంబరారులు సుతుల్ శక్రాదిదిక్పాలవ
ర్యులు భృత్యుల్ వివరింప నీమహిమ లోహో యిట్టిదై యుండ
గోకులవాటంబున జారచోరకృతి లోకుల్ నవ్వఁ గాంక్షింతు రే. 102

తా. కృష్ణా! ఎల్లలోకములకు నిలైన బ్రహ్మాండము నీయిల్లు. సంపదలనిచ్చులక్ష్మి నీభార్య. త్రిలోకకర్తయు,లోకజేతయు నగు బ్రహ్మయు మన్మథుఁడును నీకొడుకులు. ముప్పదిమూఁడుకోట్ల దేవతలు నీసేవకులు. ఇట్లయ్యును గొల్లయిండ్లలో జారచోర వ్యాపారములఁ జేయునీకథలు వింతగొలుపుచున్నవి.

శ్లో. దేవ స్త్రిలోకసౌభాగ్యకస్తూరీతిలకాఙ్కురః,
జీయా ద్వ్రజాఙ్గనానఙ్గకేళీలలితవిభ్రమః. 103

టీ. త్రిలోక...కురః=ముల్లోకములకు మంగళప్రదమైన కస్తూరిచుక్కగలవాఁడును, వ్రజా...భ్రమః=గొల్లపడుచుల మన్మథక్రీడలయందు సొంపైన విలాసముగల, దేవః=శ్రీకృష్ణుఁడు, జీయాత్=వెలయుఁగాక.

మ. కులుకుం జెక్కులఁ బిక్కటిల్లుపులకాంకూరంబు తోరంబుగాఁ
దళుకుం గస్తురిబొట్టు నెన్నొసలిపైఁ ద్రైలోక్యభాగ్యాకృతిం
జెలఁగన్ గోపనితంబినీరతికళాశృంగారభావోన్నతుల్
దోలంకం గన్నులపండువై నవిభుఁ గాంతున్ భాగ్యసంసిద్ధికిన్. 103

తా. ముల్లోకములకు నలంకారమైన కస్తురిబొట్టుగలవాఁడై గోపాంగనల మదనక్రీడలయందు విలాసముగ సంచరించు కృష్ణునకు జోహారు.

శ్లో. ప్రేమదం చ మే కామదం చ మే వేదనం చ మే వైభవం చ మే,
జీవనం చ మే జీవితం చ మే దైవతం చ మే దేవ నాపరమ్. 104

టీ. హే దేవ=ఓకృష్ణా, మే=నాకు, ప్రేమదంచ=సంతోషము నిచ్చునదియు, మే=నాకు, కామదంచ=కోరికలనిచ్చునదియు, మే=నాకు, వేదనంచ=జ్ఞానప్రదమును, మే=నాకు, వైభవంచ=ఐశ్వర్యమును, మే=నాకు, జీవనంచ=ప్రాణమును, మే=నాకు, జీవితంచ=బ్రతుకును, మే=నాకు, దైవతంచ=ఇష్టదైవమును, అపరమ్=నీవుగాక మఱియొకటి, న=లేదు.

ఉ. కోరిక లిచ్చినన్ నెనరు గూర్చిన జీవనజీవితమ్ము లే
దారి నొసర్చినం దెలివిఁ దార్చినఁ దల్లియుఁ దండ్రియుంబలెన్
నేరము లోర్చినం దిరుగ నేర్పఁగఁ దీర్చినఁ గల్మిఁ జేర్చినన్
భారము నీవె కాని మఱిపంకజనాభ! యెఱుంగ నన్యులన్. 104

తా. ఓస్వామీ! నాకోరికలిచ్చినను బ్రియంబుచేసినను జ్ఞానంబునొసంగినను నీవే. నావైభవము, నాప్రాణాధారమగుపదార్థము, నాజీవితము, నాదైవతము, నాపరదేవతయున్నియు. నీవుదప్ప వేరేమియు లేదు.

శ్లో. మాధుర్యేణ విజృమ్భన్తాం వాచో నస్తవ వైభవే,
చాపల్యేన వివర్ధన్తాం చిన్తా నస్తవ శైశవే. 105

టీ. నః=మాయొక్క, వాచః=వాక్కులు, తవ = నీయొక్క, వైభవే=లీలని వర్ణించుటయందు, మాధుర్యేణ=తీయఁదనముచే, విజృమ్భన్తామ్=మిాఱుఁగాక. నః= మాయొక్క, చిన్తాః=కల్పనలు, తవ=నీయొక్క, శైశవే=బాల్యమందు, చాపల్యేన= లోలతచేత, వివర్ధన్తామ్=పెరుగుఁగాక.

ఉ. ఏను భవత్కథామణుల నెన్నెడుపట్ల మదీయసూక్తినం
తానము మాధురీగుణవితానముఁ జెంది పొసంగుఁగాత నా
మానసవృత్తి నీదుసుకుమారకిశోరవయోవిహారము
ల్పూని నుతించుపట్ల నతిలోలతఁ గాంచి మెలంగుఁగావుతన్. 105

తా. కృష్ణా! నావాక్కులు నీవైభవమునువర్ణించుటలో మధురములై నిరాటంకముగా సాగుఁగాక. నాధ్యానములు నీబాల్యరూపమందు మిగులఁ జేరిమగలవై ప్రబలుఁగాక.

శ్లో. యాని త్వచ్చరితామృతాని రసనాలేహ్యాని ధన్యాత్మనాం
యే వా చాపలశైశవవ్యతికరా రాధావరాధోన్ముఖాః,
యా వా భావితవేణుగీతగతయో లీలాముఖామ్భోరుహే
ధారావాహికయా వహన్తు హృదయే తాన్యేవ తాన్యేవ మే. 106

టీ. యాని=ఏ, త్వచ్చరితామృతాని=నీకథామృతములు, ధన్యాత్మనామ్=కృతకృత్యులైన మహాత్ములకు, రసనాలేహ్యాని=నాలుకలకుఁ జప్పరింపఁదగినభోగ్యవస్తువులో, యే వా=ఏ, చాపలశైశవవ్యతికరాః=చాపల్యముతోఁగూడినచిన్నతనపుఁజేష్టలు, రాధాపరాధోన్ముఖాః = రాధనుజగడమునకుఁ జీరుచున్నవియో, లీలాముఖామ్భోరుహే= సొగసుగులుకుచున్న మోముదమ్మియందు, భావిత...తయః = సంభవించు వేణుగానప్రకారములుగలవో, తాన్యేవ తాన్యేవ = అయ్యవియే, హృదయే=నామనస్సున, ధారావాహికయా=ధారలుగట్టిపాఱురీతిచేత, వహన్తు = (ఎడతెరిపిలేకుండుటచేత) ప్రవహించుఁగాక.

మ. అలరుఁ ధన్యుల కేకథామృతము జిహ్వాలేహ్యమై బాల్యచా
పలముల్ రాధకు నియ్యవుం గినుక నాపాదించు నేయందముల్
వెలయున్ మోహన వేణుగానకలనన్ వేమాఱు నాదివ్యచ
ర్యలె నామానసవీథి వేఁడెదను ధారాళంబుగా నిల్వఁగన్. 106

తా. కృష్ణా! ఏని చరితములు మహానుభావులగు భక్తుల నాలుకలకు లేహ్యములో, ఏ చిన్నతనపుఁజేష్టలు రాధకు ప్రణయకోపమును గలిగించుచున్నవో, ఏని వేణుగానములు నీ మొగమంగు వెలయుచున్నవో, ఇవి యన్నియు నాచిత్తసీమయందు సర్వకాలములయందు మెలంగునుగాక.

శ్లో. భక్తిస్త్వయి స్థిరతరా భగవన్ యది స్యా
ద్దైవేన నః ఫలితదివ్యకిశోరవేషే,
ముక్తిః స్వయం ముకుళితాఞ్జలి సేవతేఽస్మాన్
ధర్మార్థకామగతయః సమయప్రతీక్షాః. 107

టీ. హేభగవన్=షడ్గుణైశ్వర్యయుక్తుఁడవగు కృష్ణా, దైవేన=అదృష్టముచేత, ఫలిత...వేషే=ఫలించిన యమానుషబాలరూపముగల, త్వయి=నీయందు, నః=మాకు, స్థిరతరా=కుదురైన, భక్తిః=అనురాగము, స్యాద్యది=కలిగెనేని, ముక్తిః=మోక్షము, ముకుళితాఞ్జలియథాతథా=మోడ్పుఁజేతులుఁగల గునట్లుగా, అస్మాన్=మమ్మును, స్వయం=తానై, సేవతే=కొలుచుచున్నాఁడు. ధర్మా...తయః=ధర్మ అర్థ కామములపోకలు, సమయప్రతీక్షాః=మాయనుగ్రహసమయమునకు వేచియుండును.

ఉ. గోపకుమారవేషమునఁ గూడిననీయెడ భక్తిదైవసం
ప్రాపితమై మదిన్ దృఢతరంబుగ నిల్చిన ముక్తికన్య నా
దాపునఁ గేలు మోడ్చి సతతంబును గొల్వఁగ వేళఁ జూచు మ
మ్మేపునఁ బిల్చి వీడ్కొలుప నేచినధర్మము నర్థకామముల్. 107

తా. కృష్ణా! దైవవశమున నెటులైన మాకు నీయందు కుదురైన భక్తిగుదిరినా ముక్తికాంత తనకుఁ దానే మాయండఁజేరి, చేతులుఁ కట్టుకొని పరిచర్య సలుపును. ఇఁక ధర్మార్థకామములా మాపంచలఁబడి యెప్పుడు దమ్ము కటాక్షింతుమా యని వేచియుండును.

శ్లో. జయజయజయ దేవ దేవ దేవ త్రిభువనమఙ్గళదివ్యనామధేయ,
జయజయజయ బాలకృష్ణ దేవ శ్రవణమనోనయనామృతావతార. 108

టీ. త్రిభు...ధేయ=ముల్లోకములకు మేలుగూర్చు దివ్యనామము గలవాఁడా, దేవదేవ=ఎల్లదైవతములకు దైవమా, హేదేవ=లీలారతి గలయో స్వామీ, జయజయ

జయ=సర్వోత్కృష్టుఁడవుగను. శ్రవణ... తార=చెవులకు మనమునకు కనులకు అమృతప్రాయమైన యావిర్భావము గలవాఁడా, బాలకృష్ణదేవ=గోపాలబాలకృష్ణస్వామీ, జయజయజయ=సర్వోత్కర్ష కలిగి యుండుము.

చ. జయజయ దేవ కృష్ణ రిపుసైన్యమహోద్ధతిఖేదకృద్ధనం
జయజయ కారణా భువనసన్నుతశోభననామధేయ సం
జయజయబోధసాధక వనశ్రీతినేత్రమనోమనోహరా
జయజయ విశ్వజన్మలయశాసన గాఢతమోనిరాసనా. 108

తా. ముల్లోకములకు మంగళప్రదమైనదివ్యనామములుగల దేవదేవుఁడవైన యోకృష్ణా! జయించుము. కనుటకు వినుటకు తలఁచుటకుఁగూడ మధురమైన దివ్య మంగళవిగ్రహము గల గోపాలకృష్ణా.

శ్లో. తుభ్యం నిర్భరహర్షవర్షవివశావేశస్ఫుటా[1]విర్భవ
ద్భూయశ్చాపలభూషితేషు సుకృతాం భావేషు నిర్భాసతే,
శ్రీమద్గోకులమణ్డనాయ మహతే వాచాం విదూరస్ఫుర
న్మాధుర్యైకరసార్ణవాయ మహసే కస్మైచిదస్మై నమః. 109

టీ. నిర్భర... తేషు=పూర్ణానందవర్షముచే మిమ్మటిచిన యావేశముచేఁ జక్కగాఁ బయలుఁపడుచున్న విస్తారమైనతృష్ణచే నొప్పుచున్న, సుకృతాం = పుణ్యవంతుల యొక్క, భావేషు=హృదయములయందు, నిర్భాసతే=స్ఫురించుచున్నదియు, శ్రీమ... నాయ=భాగ్యవంతమైనవ్రేపల్లెకు నలంకారమైనదియు, మహతే=గొప్పదియు, వాచామ్=మాటలకు, విదూరస్ఫురత్=మిక్కిలిదూరముగనందు ప్రకాశించు, మాధు...వాయ=సౌభాగ్యమనెడి ప్రధానరసమునకు సముద్రమైన, కస్మైచిత్=అనిర్వాచ్యమైన, అస్మై=ఈ, మహసే=తేజోరూపమయిన, తుభ్యమ్=నీకొఱకు, నమః=నమస్కారము.

శా. ఆనందంబున బాహ్యముల్ మఱచి యాత్మారామలీలారతిన్
ధ్యానుల్ గొల్వఁగ ముంగలన్ నిలిచి వాచాగోచరంబై యశో
దానందాంగణరత్నమై మధురమాధుర్యార్ణవంబై నయే
దే నత్యుజ్జ్వల మట్టితేజమున కెంతే మక్కువన్ మ్రొక్కెదన్. 109

తా. పూర్ణానందరసావేశముచే నొడలు మఱచియున్న యోగుల చిత్తసీమల నంటించునదియు, గోకులాలంకారమైనదియు, వాక్కులకు గోచరింపని సౌందర్యమున కునికిపట్టయిన వచింప నలవిగాని యీ తేజోరూపమైన నీకొఱకు నమస్కారము.

---

1 నిర్భరచాపలత్వైక విభూషితేషు.

శ్లో.* అనుగ్రహద్విగుణవిశాలలోచనై
రనుస్వనద్విగుణగిరశ్రవామృతైః,
యతోయతః ప్రసరతి మే విలోచనం
తత స్తతః స్ఫురతు తవైవ వైభవమ్. 110

టీ. మే=నాయొక్క, విలోచనమ్=నేత్రము, యతఃయతః = ఏయేవైపునకు, ప్రసరతి=పోవుచున్నదో, తతః తతః=ఆయావైపులనంతట, తవ=నీయొక్క, వైభవమేవ=శోభయే, అనుగ్రహ...లోచనైః=కరుణచే నినుమడించిన వెడఁదకన్నులతోడను, అను...మృతైః=అనుసరించి పలికింపుశబ్దములచేత నిబ్బడిగ స్రవించు పలుకు తేనియల సోనలతోడను, స్ఫురతు=మెఱయుఁగాక.

తా. కృష్ణా! నే నేయేవంకలఁజూపుల నిగిడించెదనో, యాయాచోట్ల దయారసముచే విపులములైన కన్నులతోడను, శ్రవణమధురములైన గానములతోడను నీరూపమే గోచరించుఁగాక.

శ్లో.* ధన్యానాం సరసానులాపసరణీసౌభాగ్య మభ్యస్యతాం
కర్ణానాం వివరేషు కామపి సుధావృష్టిం దుహానం ముహుః,
వశ్యానాం సుదృశాం మనోనయనయో ర్మగ్నస్య దేవస్య నః
కర్ణానాం వచసాం విజృమ్భిత మహో శ్రీకృష్ణకర్ణామృతమ్. 111

టీ. సరసా...భాగ్యం=తియ్యనిపలుకుల జాడల సొబగును, అభ్యస్యతామ్=నేర్చువారైన, ధన్యానామ్=కృతకృత్యులయొక్క, కర్ణానామ్=చెవులయొక్క, వివరేషు=రంధ్రములయందు, ముహుః=మాటిమాటికి, కామపి=చెప్పనలవికాని, సుధావృష్టిమ్=అమృతప్రవాహము, దుహానమ్ = కురియుచున్నదగు, శ్రీకృష్ణకర్ణామృతమ్=శ్రీకృష్ణకర్ణామృతమను నీగ్రంథము, వశ్యానామ్=భక్తివశులైన, సుదృశామ్=పండితులయొక్క, (స్త్రీలయొక్క) మనోనయనయోః=మనస్సునందును కన్నులయందును, మగ్నస్య=మునిఁగిన, నః=మాయొక్క, దేవస్య=శ్రీకృష్ణస్వామియొక్కయు, కర్ణానామ్=చెవులయొక్కయు, వచసాం=మాటలయొక్కయు, విజృమ్భితం=పొరలిక, అహో=ఔరా.

తా. సొగసైనమాటలనిట్టుననేరువఁదలఁచువారికిఁ గర్ణమధురముగనుకన్నకర్ణామృత మనఁబడు నీగ్రంథము యోగి మనోనివాసి యైన శ్రీకృష్ణుని తన్మయమైన మాకర్ణములయొక్కయు వాక్కులయొక్కయు విజృంభణమే.

శ్లో.*ఈశానదేవచరణాభరణేన నీవీ
దామోదరస్థిరయశః స్తబకోద్గమేన,

---

* ఈశ్లోకములు కొన్నిప్రతులలోఁ గానరావు. తెనిఁగింపఁబడనుగూడలేదు. కాఁబట్టి ప్రక్షిప్తములని తోఁచెడిని.

లీలాశుకేన రచితం తవ దేవ కృష్ణ
కర్ణామృతం వహతు కల్పశతాన్తరేఽపి. 112

టీ. హే దేవ=ఓదేవా, కృష్ణ=కృష్ణా, ఈశాన.. సేవ=శ్రీశివుని పాదములె సొమ్ముగాఁగలవాఁడును, నిధి... మేన = మూలధనమగు శ్రీకృష్ణుని స్థిరమగు కీర్తియనెడి పూగుత్తి కున్ముఖుఁడైయున్న, లీలాశుకేన=లీలాశుకుఁడనుకవి (విలాసపుఁజిలుక) చేత, రచితమ్=నిర్మింపఁబడిన, తవ=నీయొక్క, కర్ణామృతమ్=శ్రోత్రమధుర మగు కర్ణామృతమను నీగ్రంథము, కల్పశతాన్తరేఽపి=నూఱులకొలఁది కల్పములయందుఁ గూడ, వహతు=వెలయుఁగాక.

మ. ఫలవాంఛన్ హరికీర్తిగుచ్ఛరతియున్ ఫాలాక్షునం సేవయున్
గలలీలాశుకవాక్యముల్ దెనుఁగునం గర్ణామృతఖ్యాతిగా
నలరం జెప్పితి వెల్లపూడిమణిపెద్దామాత్యవెంగన్న నే
నలరుందోయిలిమాడ్కిఁ గైకొనుము కృష్ణా కల్పసంస్థాయిగాన్. 112

తా. కృష్ణా! శివపాదభక్తుఁడును, పండునుదినగోరి పూగుత్తినాశ్రయించు చిలుకమాడ్కి మోక్షార్థియై నీకీర్తియందు మిగుల నాసగల లీలాశుకుఁ డనుకవిచే రచియింపఁబడి శ్రోత్రపేయమైనయీకర్ణామృత మను గ్రంథము కల్పశతములకైనను చలనము లేక నిలిచియుండుఁగాక.

మాలిని. తనుజితజలవాహా దారితశ్వేతవాహా
జననకృతతమోహా శాంతదుర్దాంతమోహా
యనఘగుణసమూహా యార్తరక్షన్సమూహా
వినతవినయగేహా వేంకటాహార్యగేహా.

మ. ఇది కృష్ణాశ్రయయోగిపుంగవకృతాపీయూషాత్తసారస్వతా
భ్యుదయశ్రీవిభవప్రసిద్ధచిదచిద్బోధక్షమాశాంతిస
త్త్వదయాభూషణ వెల్లపూడిమణిపెద్దామాత్యవెంగాగ్రణీ
గదితాశ్వాసము పొల్చుఁ బ్రాథమికమై కర్ణామృతశ్రీకృతిన్.

శ్రీకృష్ణకర్ణామృతము

ప్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

శ్లో. అభినవనవనీతస్నిగ్ధ మాపీతదుగ్ధం
దధికణపరిదిగ్ధం ముగ్ధ మఙ్గం మురారేః,
దిశతు భువనకృచ్ఛ్రచ్ఛేది తాపిఞ్ఛగుచ్ఛ
చ్ఛవి నవశిఖిపిఞ్ఛాలాఞ్ఛితం వాఞ్ఛితం నః. 1

టీ. అభినవ...స్నిగ్ధమ్=అపుడు చిలికి యెత్తిన వెన్నవలె (చేత) మిసమిసలాడు నదియు, ఆపీతదుగ్ధమ్=దప్పిదీఱునట్లు త్రాగఁబడిన పాలుగలదియు, దధి...దగ్ధమ్=పెరుఁగుచిదుపలచేఁ బూయఁబడినదియు, భువన...ఛేది=లోకముల యాపదలను బాపునదియు, తాపింఛగుచ్ఛచ్ఛవి=క్రానుగుగుత్తికాంతివంటికాంతిగలదియు, నవ...లాఞ్ఛితమ్ = క్రొత్తనెమ్మిపురిచే నలంకరింపఁబడిన, ముగ్ధమ్ = సుందరమైన, మురారేః=కృష్ణునియొక్క, అఙ్గమ్=ఒడలు, నః=మాయొక్క, వాఞ్ఛితం = కోరికను, దిశతు=ఇచ్చుఁగాక.

శా. తాపింఛచ్ఛవి యై వినీలనవనీతస్నిగ్ధ మై ముగ్ధ మై
యాపీతామితదుగ్ధ మై దధికణైకాదిగ్ధ మై లోకకృ
చ్ఛ్రాపచ్ఛేదక మై వినీలశిఖిపింఛాలాంఛితం బై నక్రీ
గోపాలప్రభుమూర్తి వాంఛిత మొసంగుఁ మాకు నశ్రాంతమున్. 1

తా. క్రొత్తవెన్నెలవలె(చేత) నునుపైనదియు, పూర్ణముగాఁ బాలుద్రావినదియు, పెరుఁగుచిదురుపలచే నిండినదియు, లోకముల యాపదలను శాంతింపఁజేయునదియు, కానుగుగుబురువలె నల్లనైనదియు, క్రొత్తనెమ్మిపురిని దాల్చినదియు, సుందరమైన శ్రీకృష్ణునితనువు మాకోరికల నీడేరుచుఁ గాక.

శ్లో. యాం దృష్ట్వా యమునాం పిపాసు రనిశం వ్యూహో గవాం గాహతే
విద్యుత్వా నితి నీలకణ్ఠనివహో యాం ద్రష్టు ముత్కణ్ఠతే,
ఉత్తంసాయ తమాలపల్లవ మితి ఛిన్దన్తి యాం గోపికాః
కాన్తిః కాళియశాసనస్య వపుషః సా పావనీ పాతు నః. 2

టీ. పిపాసుః=దప్పిగొనియున్న, గవామ్=గోవులయొక్క, వ్యూహః=మంద, యామ్=ఏకాంతిని, యమునామ్=యమునానదిగా, దృష్ట్వా=చూచి(తలఁచి), అనిశమ్=

ఎల్లవేళలయందును (పలుమాఱు), గాహతే=ప్రవేశించుచున్నదో, యాం=ఏకాంతిని, కలకణ్ఠినివహాః=నెమిళ్లగుంపు, విస్మృత్యానితి=మొయిలని, ద్రష్టుం=చూచుటకొఱకు, ఉత్కణ్ఠతే=వేడుకపడుచున్నదో, గోపికాః=గొల్లెతలు (గోపికలు), యాం=ఏకాంతిని, తమాలపల్లవమితి=నల్లకానుగుచిగురనితలఁచి, ఉత్తంసాయ=శిరోభూషణముకొఱకు, ఛిన్దన్తి=త్రుంచుచున్నారో, పావనీ=పవిత్రమైన, సా=అట్టి, కాళియశాసనస్య=కాళియుని మర్దించిన శ్రీకృష్ణునియొక్క, వపుషః=మేనియొక్క, కాన్తిః=రంగు, నః=మమ్ముల, పాతు=ప్రోచుఁగాక.

చ. అనిశము యామునాంబు విధి యానెద మంచును గోగణంబు లె
ల్లను జొర బర్హిపంక్తులు వలాహక మంచును వేడ్కతోడఁ గ
న్గొనఁగఁ దమాలపల్లవము కొప్పున కౌనని గోపకామినుల్
చిదుమఁగ నొప్పుకృష్ణుని విశేషతనుద్యుతి నన్నుఁ బ్రోచుతన్. 2

తా. నల్లగానుంటచే యమునాజలమని భ్రమసి క్రేపులు నీరుద్రావఁబోఁగా, మొగిలని తలఁచి నెమ్మిగుంపులు రిచ్చపడి చూడఁగా, కానుఁగుచిగుళ్లని తలఁచి గొల్లపడఁతులు త్రుంపి తల దాల్పఁబోఁజూడఁగా మెఱయుచున్న జగన్మంగళకరమైన యాకృష్ణుని మేనికాంతి మమ్ముఁ బ్రోచుఁగాక.

*శ్లో. దేవః పాయా త్పయసి విమలే యామునే మజ్జతీనాం
యాచన్తీనా మనునయపదై రఞ్చితా న్యంశుకాని,
లజ్జాలోలై రలసవిలసై రున్మిషత్పఞ్చబాణై
ర్గోపస్త్రీణాం నయనకుసుమై రర్చితః కేశవో నః. 3

టీ. విమలే=స్వచ్ఛమైన, యామునే=యమునానదిసంబంధమగు, పయసి=ఉదకమందు, మజ్జతీనాం=స్నానముచేయుచున్నవారును, వంచితాని=మోసపుచ్చికొనిపోఁబడిన, అంశుకాని=చీరలను, అనునయపదైః=బుజ్జగింపుమాటలచేత, యాచన్తీనాం=అడుగుచున్నవారునగు, గోపస్త్రీణాం=గొల్లకాంతలయొక్క, లజ్జాలోలైః=సిగ్గుచేఁ జెదరుచున్నవియు, అలసవిలసైః = సౌమ్యములగుటచే ప్రకాశించుచున్న, ఉన్మిషత్పంచబాణైః-ఉన్మిషత్ = ప్రకాశించుచున్నటువంటి, పంచబాణైః = ఉదయించుచున్న మన్మథుఁడు గలవియును అగు, నయనకుసుమైః=పూవులవంటికనులచేత, అర్చితః = పూజింపఁబడిన, కేశవః దేవః = శ్రీకృష్ణదేవుఁడు, నః=మమ్ము, పాయాత్=రక్షించుఁగాక.

* ఈశ్లోకము గోపాలకృష్ణమంత్రరాజమందలి వస్త్రాకర్షణప్రయోగధ్యానమని సనత్కుమారసంహితయందుఁ జెప్పఁబడినది.

మ. యమునావేణిక గ్రుంకు గోపికలు నీరాడన్ స్వకీయాంశుకా
ఘనములన్ దాఁచఁగ సిగ్గుచే మృగులపాఙ్గప్రౌఢిగా వేడుకన్
నమదంచన్మదకాలసోల్లసనిరీక్షానీలనీరేజమా
ల్యములన్ వారలు పూజసేయఁ దగునబ్జాక్షుని సేవించెదన్. 3

తా. యమునలోఁ గ్రుంకులిడుచుండఁగాఁ గన్గొని దొంగిలించిన చీరలను వేఁడుచున్న గోపకామినుల సిగ్గుతోడివిలాసములగల మదనోద్దీపకములైన నేత్రపుష్పములచేఁ బూజింపఁబడినకృష్ణుఁడు మమ్ముఁ గాచుఁగాక.

శ్లో. మాతర్నాతః పర మనుచితం యత్ఖలానాం పురస్తా
దస్తాశఙ్కం జఠరపిఠరీపూర్తయే నర్తితాసి,
తత్క్షన్తవ్యం సహజసరళే వత్సలే వాణి! కుర్యాం
ప్రాయశ్చిత్తం గుణగణనయా గోపవేషస్య విష్ణోః. 4

టీ. సహజసరళే = సహజముగానే సౌమ్యాకారాలగుదానా, వత్సలే = పుత్రప్రేమ గలదానా, మాతః = ఓయమ్మా, వాణి = సరస్వతీ, జఠరపిఠరీపూర్తయే = బానవంటి కడుపును నించుకొనుటకొఱకు, ఖలానాం = దుష్టులయొక్క, పురస్తాత్ = ఎదుట, అస్తాశంకం యథాతథా = సిగ్గులేనట్లుగా, త్వం = నీవు, మయా = నాచేత, నర్తితాసీతి యత్ = ఆడింపఁబడితివనుట యేదిగలదో, అతః పరం = ఇంతకంటెవేఱైన, అనుచితమ్ = కూడనిపని, న = లేదు. తత్ = ఆనాతప్పిదము, క్షన్తవ్యం = సైఁపఁదగినది. గోపవేషస్య = గోపాలరూపుఁడైన, విష్ణోః = వెన్నునియొక్క, గుణగణనయా = కల్యాణగుణములనెన్నికచేత, ప్రాయశ్చిత్తమ్ = పవిత్రీకరణకర్మను, కుర్యామ్ = చేయుదును.

చ. ఉదరము నించఁ గోరి ఖలులుండెడుచోవులు చేరి వారిక
ట్టెదుట వశంక నిన్ను నటియింపఁగఁ జేసినపాతకంబులన్
సదయత నోర్వఁగా వలెఁ బ్రసన్నమతిన్ ననుఁ గన్నతల్లి శా
రద యదువంశనాయకుని ప్రస్తుతి నిష్కృతి నే నొనర్చెదన్. 4

తా. స్వభావసిద్ధంబగు ఋజుత్వంబు గలిగిననిమిత్తంబున మదీయప్రార్థనంబు విఫలంబు సేయనోపకయుండి జగంబులకెల్లఁ దల్లియైనకతంబున నాకుం దల్లియై యత్యంతదయావతియై మదీయవాగ్రూపంబునఁ బరిణమించిన ఓయమ్మా! సరస్వతీ! నా యపరాధము సైపుము. నిన్ని పొట్టకొఱకై పలువురుదుష్టులయొద్ద వినియోగించితిని. ఇంతకంటె నీకు వేఱైనయవమానము లేదు. అయినను ఇప్పుడు శ్రీకృష్ణుని కల్యాణగుణవర్ణనముచేసి యాదోషముఁ బాపుకొందును. నన్ను కరుణింపుము.

శ్లో. అఙ్గుళ్యగ్రై రరుణకిరణై ర్ముక్తసంరుద్ధరన్ధ్రం
వారం వారం వదనమరుతా వేణుమాపూరయన్తమ్,
వ్యత్యస్తాఙ్ఘ్రిం వికచకమలచ్ఛాయవిస్తారినేత్రం
వన్దే బృన్దావనసుచరితం నన్దగోపాలసూనుమ్. 5

టీ. అరుణకిరణైః=ఎఱ్ఱనికాంతులుగల, అఙ్గుళ్యగ్రైః=కొనవ్రేళ్లచేత, ముక్త... రన్ధ్రమ్=తెఱచి మూయఁబడిన సుషిరములు గలిగిన, వేణుమ్=పిల్లనగ్రోవిని, వదనమరుతా=ముఖమారుతముచేత, వారంవారం=తేపతేపకు, ఆపూరయన్తం=నిండించుచున్నవాఁడును, వ్యత్యస్తాఙ్ఘ్రిం=ఎచ్చుతక్కుగా నిడఁబడిన పాదములుగలవాఁడును, వికచ...నేత్రం=పూచినతెల్లదామరలకాంతివంటికాంతిని విరియఁజేయుకన్నులుగలవాఁడును, బృన్దావనసుచరితమ్=తులసితోఁటయందు మక్కువమీఱఁ జరించువాఁడును నగు, నన్దగోపాలసూనుం=నందుఁడను గొల్లనికొడుకైనకృష్ణునిగూర్చి, వన్దే=నమస్కరించుచున్నాను.

మ. అరుణశ్రీ దళుకొత్తు నంగుళుల నొయ్యారం గప్పుచున్ విప్పుచున్
మురళీరంధ్రము లాస్యమారుతమునం బూరించు చొయ్యారమై
చరణద్వంద్వము మార్పుచున్ నిలుచు కంజాతాయతాలోకభా
సురబృందావనమందిరాంతరచరిష్ణుం గృష్ణుఁ గీర్తించెదన్. 5

తా. ఒకయడుగుముందునకు నొకయడుగువెనుకకుఁ బెట్టి నిలిచి ఎఱ్ఱనివ్రేళ్లకొనలతోఁ బిల్లఁగ్రోవిరంధ్రములను మూయుచుఁ దెఱచుచుఁ దేపతేపకు ముఖవాయువుచేఁ బిల్లఁగ్రోవి నూఁదుచు విరియఁబూచిన తామరలవంటి కందోయిని ద్రిప్పుకొంచు తులసితోఁటలయందుఁ దిరుగుచున్న గోపాలకృష్ణమూర్తికి నమస్కారము.

శ్లో. మన్దం మన్దం మధురనినదై ర్వేణుమాపూరయన్తం
బృన్దం బృన్దావనభువి గవాం చారయన్తం చరన్తమ్,
ఛన్దోభాగే శతముఖమఖధ్వంసినాం దానవానాం
హన్తారం తం కథయ రసనే! గోపకన్యాభుజఙ్గమ్. 6

టీ. హేరసనే=ఓనాలుకా, మధురనినదైః=తీయనిమ్రోఁతలచే, మన్దంమన్దమ్=తిన్నతిన్నగా, వేణుం=పిల్లఁగ్రోవిని, ఆపూరయన్తం=నిండించుచున్నవాఁడును, బృన్దావనభువి=తులసితోఁటయందు, గవాం=క్రేపులయొక్క, బృన్దం=మందను, చారయన్తం=త్రిప్పుచున్నవాఁడును, ఛన్దోభాగే=వేదవాక్యములయందు, చరన్తం=మెలఁగుచున్నవాఁడును, శత...సినాం=దేవేంద్రుని యాగమును పాడుచేసిన, దానవానాం=రాక్షసులకు, హన్తారం=సంహారకుఁడును, గోపకన్యాభుజఙ్గమ్=గోపికాజారుఁడైన, తమ్=ఆకృష్ణుని, కథయ=పొగడుము.

శా. బృందారణ్యతటప్రదేశముల గోబృందంబులన్ మేపుచున్
మందం బౌమధురధ్వనిన్ మురళిఁ బల్కాయున్ వినోదించుచున్
ఛందోవీథిఁ జరించుచున్ వినుతరక్షస్స్తోమవిధ్వంసనా
నందుం డైన వ్రజాంగనావిభు రసజ్ఞా! ప్రజ్ఞఁ గీర్తింపుమా. 6

తా. ఓనాలుకా! పిల్లఁగ్రోవి నూఁదుకొనుచుఁ దులసితోఁటలో గోవుల మేఁపుచు విలాసముగాఁ జాయుచున్నవాఁడును, వేదములయందు వర్ణింపఁబడినవాఁడును, దేవేంద్రనియోగవిఘ్నకారులైన రాక్షసులఁ బరిమార్చిన గోపికాజారుఁడగు కృష్ణుని గీర్తింపుము.

శ్లో. * వేణీమూలే విరచితఘనశ్యామపింఛావచూడో
విద్యుల్లేఖావలయిత ఇవ స్నిగ్ధపీతామ్బరేణ,
మా మాలిఙ్గ న్మరకతమణిస్తమ్భగమ్భీరబాహుః
స్వప్నే దృష్ట స్తరుణతులసీభూషణో నీలమేఘః. 7

టీ. వేణీమూలే=జుట్టుమూడిమొదట, విరచిత...చూడః = చేయఁబడిన మొయిలునలుపు గల నెమిలిపురియనెడు శిరోభూషణముగలవాఁడును, స్నిగ్ధపీతామ్బరేణ= మెఱుఁగుపట్టుదోవతిచేత, విద్యుల్లేఖావలయితఇవ = మెఱుఁగుఁదీఁగచేఁ జుట్టఁబడినవానివలె నున్నవాఁడును, మర...బాహుః=ఇంద్రనీలపుఁ గంబములవలె గుఱువులైన భుజములుగలవాఁడును, తరు...షణః= లేఁతతులసియే యలంకారముగాఁ గలవాఁడును, అగు, నీలమేఘః = కృష్ణమేఘము, మాం=లక్ష్మీదేవిని, ఆలిఙ్గన్ = కౌఁగిలించుకొనినవాఁడై, స్వప్నే=కలలో, దృష్టః=చూడఁబడెను.

చ. అలరుమెఱుంగురంగు గలహాటకశాటికమాళిపాళి భా
సిలునవపింఛకంబు తులసీదళదామముఁ గల్గినట్టి మే
ఘలలితమూర్తి మానికపుఁగంబముఁబోనిభుజద్వయంబుచే
నలమి రమావధూటిఁ జెలువందఁ గలం గనుపించె నింపుగన్. 7

తా. కేశకలాపమున నెమలిపురిం జెరువుకొని, మెఱుపువన్నె పట్టుదోవతిగట్టి, తులసిపేరులఁదాల్చి, ఇంద్రనీలమణిస్తంభములవంటి బాహువులు గలకృష్ణమేఘము లక్ష్మీసనాథుఁడై నాస్వప్నమునఁ బొడసూపెను.

* ఈశ్లోకార్థంబు గోపాలకృష్ణషోడశాక్షరమంత్రధ్యానంబని సనత్కుమారసంహితయందు జెప్పఁబడినది.

శ్లో. *కృష్ణే ధ్యాత్వా నిచయనిచయం కూలకుఞ్జాధిరూఢే
ముగ్ధా కాచి న్మృదుహసనయోః కిన్త్వితి వ్యాహరన్తీ
సభ్రూభఙ్గం సదరహసితం సత్రపం సానురాగం
ఛాయా శౌరేః కరతలగతా న్యమ్బరా ణ్యాచకర్ష. ౪

టీ. నిచయనిచయం=కోకలమొత్తను, ధ్యాత్వా=దొంగిలించి, కృష్ణే=శ్రీకృష్ణుఁడు, కూలకుఞ్జాధిరూఢే=(యమున) యొడ్డుననున్న పొదరింటిపైఁ జేరియుండఁగా, కాచిత్=ఒకకొమ్మ, ముగ్ధా=యౌవనారంభమందున్న ముద్దరాలు, మృదుహసనయోః=లేపలేపనగు,అసనయోః=బుజ్జగింపుమాటలచే, కింను ఇతి=ఏమిరా యని, వ్యాహరన్తీ=పలుకుచున్నదై, సభ్రూభఙ్గం = బొమముడితోఁ గూడునట్లు, సదరహసితం=చిరునగవుతోఁగూడునట్లు,సత్రపం=సిగ్గుతోఁగూడినట్లు, సానురాగం=స్నేహముతోఁ గూడునట్లు,ఛాయాశౌరేః=ప్రతిబింబకృష్ణునియొక్క, కరతలగతాని=చేతనున్న, అమ్బరాణి=పటములను, ఆచకర్ష=లాగెను.

ఉ. కోకలు ముచ్చిలించి తటకుంజగృహంబున నిల్వ సిగ్గునున్
భ్రూకుటియున్ దరస్మితనిరూఢియుఁ బ్రేమముఁ దోఁప గట్టుకున్
రాక యి దేమిరా తగదురా యని ముగ్ధ యధూటి నీటిలోఁ
జేకొనెఁ బూని నీడ యగుచిన్నిముకుందునిచేతిచేలముల్. ౪

తా. యమునలో గోపికలు జలకమాడుచుండ గట్టుననున్నకోకలను గృష్ణుఁడు దొంగిలించి,గట్టుననున్న పొదలోఁ జొరఁబడఁగా `నొకముగుద ఏమిరాయిది యని బుజ్జగించుచు, బొమలు చిట్లించుచు, చిఱునగవునగుచు, లజ్జతోడను, స్నేహముతోడను గూడి నీటఁ బ్రతిఫలితమైనకృష్ణునినీడయొక్క చేతిబట్టలను బట్టి లాగుచున్నది.

శ్లో. అపి జనుషి పరస్మి న్నాత్తపుణ్యోభవేయం
తటభువి యమునాయా స్తాదృశో వంశనాళః,
అనుభవతి య ఏష శ్రీమదాభీరసూనో
రధరమణినమీపన్యాసధన్యా మవస్థామ్. ౫

టీ. యః=ఏ,ఏషః=ఈవంశనాళము,శ్రీమదాభీరసూనోః=సంపన్నుఁడైన నందగోపకుమారునియొక్క, అధర...ధన్యామ్ = మోవిరతనము చెంతనునికిచేఁ గృతార్థము, అవస్థానమ్=ఉనికిని, అనుభవతి = కాంచుచున్నదో, పరస్మిన్=మఱియొక, జనుష్యపి=జన్మమందైనను, ఆత్తపుణ్యః=పుణ్యములఁ బ్రోవు చేసికొనినవాఁడనై, యమునా

* ఈశ్లోకార్థము గోపాలకృష్ణమంత్రరాజప్రస్తావికర్షణప్రయోగధ్యాన మని గోపాలకల్పమందుఁ జెప్పఁబడినది.

యాః=యమునానదియొక్క, తటభువి=ఒడ్డున, తాదృశః=అట్టి,వంశనాళః=వెదురు కాఁడగా, భవేయం=అగుదునా?

ఉ. నందతనూజుమోవిరతినంబుసమీపముఁ జేరి ధన్యతం
బొందెఁ గళిందజాతటముపొంత వసించినవంశనాళ మా
యందనుఁ గాంతునొక్కొ జననాంతర మందె యశేషసత్క్రియా
బృందము వెంటనంటి ఫలమియ్యఁగఁ గోర్కులపంట పండఁగన్. 9

తా. ఈబొంగు వెదురుపిల్లఁగ్రోవి యై శ్రీకృష్ణునిమోవిచెంత నునికిఁ గని కృతకృత్య మయినట్లు నేను మఱుజన్మమున నైన బహుపుణ్యముల నార్జించి, యమున యొడ్డున నావంశనాళముగ బుట్టఁగలనా అని యొకవ్రేత దలఁచెను.

శ్లో. అయి పరిచిను చేతః ప్రాతరమ్భోజనేత్రం
కబరకలితచఞ్చత్పిఞ్ఛదామాభిరామమ్,
వలభిదుపలనీలం వల్లవీభాగధేయం
నిఖిలనిగమవల్లీమూలకన్దం ముకున్దమ్. 10

టీ. అయి చేతః=ఓమనసా, ప్రాత...నేత్రం=ప్రొద్దుపొడుపునందలి కమలముల వంటి కన్నులుగలవాఁడును, కబర...రామం=సిగయందుఁ జుట్టఁబడిన యందమైన నెమ్మిపురిచే సుందరమైనవాఁడును, వల...నీలం=ఇంద్రనీలమువలె నల్లనైనవాఁడును, వల్లవీభాగధేయం = గోపికలభాగ్యమయినవాఁడును, నిఖిల...కన్దం=ఎల్లశ్రుతిలతలకు మొదలిదుంపయైనట్టి, ముకున్దం=కృష్ణుని, పరిచిను=పరిచయముచేయుము (వెదకుము).

మ. లలితాంభోరుహనేత్రు గోపరమణీలావణ్యపాత్రుఁ సము
జ్జ్వలపౌరందరనీలగాత్రుఁ గబరాంచత్పింఛలీలుం విని
శ్చలవేదాంతలతాలవాలు మురళీసంగీతలోలుం దయా
నిలయుఁ సమ్మతిమీఱఁ గోరి మనసా నిత్యంబు సేవింపుమా. 10

తా. ఓమనసా! రేపటి తామరలవంటికన్నులుగలవాఁడును, నెమిలిపురిఁ జెరివిన సిగచే నొప్పినవాఁడును, ఇంద్రనీలముభాతి నల్లనైనవాఁడును, గోపికల నిక్షేపమైనను, వేదశ్రుతీఁగెలకెల్ల మొదటిదుంపయగువాఁడును నగుకృష్ణుని వెదకుమా (పరిచయము చేయుము).

శ్లో. అయి మురళి ముకున్దస్మేరవక్త్రారవిన్ద
శ్వసనమధురసజ్ఞే త్వాం ప్రణమ్యాద్య యాచే,
అధరమణిసమీపం ప్రాప్తవత్యాం భవత్యాం
కథయ రహసి కర్ణే మద్దశాం నన్దసూనోః. 11

టీ. ముకున్ద...రసజ్ఞే = వెన్నునిచేయునగవు దొలుకు మోముందామరయందలి యూరుపుదేన సారస్యము నెఱిఁగినట్టియి మురళీ=ఓపిల్లఁగ్రోవీ, త్వాం=నిన్నుగూర్చి, ప్రణమ్య=మ్రొక్కి, అద్య=ఇపుడు, యాచే=(ఒకదాని) వేఁడుచున్నాను. భవత్యాం= నీవు, అధరమణిసమీపం=మోవిరతనముచేరువను, ప్రాప్తవత్యాం=పొందిన దానవగు చుండఁగా, నన్దసూనోః=శ్రీకృష్ణునియొక్క, కర్ణే=చెవిలో, రహసి=ఏకాంతమందు, మద్దశాం=నాపాటును, కథయ=చెప్పుము.

చ. హరియధరాంతికస్థలవిహారరసంబునఁ జిత్తపూర్ణపక్తి తా
మరసనమీరసీధురసమాధురిఁ జెందిననిన్ను వేఁడెద
న్మురళిరొ నందసూను మది నూల్కొనఁ గాఁ జెవిదండ నుండి యె
వ్వరు వినకుండ నాదుపలవంత సమస్తముఁ దెల్పు మ్రొక్కెదన్. 11

తా. కృష్ణుని నగుమోము దామరయందలి తేనె వాసనరుచి యెఱిఁగిన యో వేణుఖండమా! నిన్ను మోడ్పు గేలుతో నొకదాని వేఁడుచున్నాను. నీవు కృష్ణుని పెదవి దగ్గరఁ జేరినప్పుడు స్వామి చెవిలో రహస్యముగ నాదీనదశను గట్టిగా నచ్చఁజెప్పుము.

శ్లో. సజలజలదనీలం వల్లవీకేళిలోలం
శ్రితసురతరుమూలం విద్యుదుల్లాసిచేలమ్,
సురరిపుకులకాలం సన్మనోబిమ్బలీలం
నతసురమునిజాలం నౌమి గోపాలబాలమ్. 12

టీ. సజలజలదనీలమ్=నీరునిండినమబ్బువలె నల్లనైనవాఁడును, వల్లవీకేళిలోలమ్= గోపికలతో నాడవేడుకగలవాఁడును, శ్రితసురతరుమూలం=ఆశ్రయించినకల్పవృక్ష ములుగలవాఁడును, విద్యు...చేలం=మెఱుపువలె మెఱయుధోవతి గలవాఁడును, సుర ...కాలం=రాక్షసులకు యమునివంటివాఁడును, సన్మనోబిమ్బలీలమ్=సజ్జనులచిత్తము లయందు బింబరూపముగాఁ గ్రీడించువాఁడును, నత...జాలం=మ్రొక్కఁబడిన దేవ మునిసంఘము గలవాఁడునునగు, గోపాలబాలం = గోపాలకృష్ణునిఁగూర్చి, నౌమి= మ్రొక్కుచున్నాను.

మ. సజలాంభోధరజాలనీలవిలసత్సౌదామినీచేలునిఁ
వ్రజభామానవకేళిలోలుని సుపర్వద్వేషకృత్కాలునిఁ
ద్విజరాణ్మానసబింబలీలుని శ్రితాదిత్యద్రుమూవాలుని
న్భజియింతుఁ మది గోపబాలు నతనానాదేవతాజాలునిన్. 12

తా. నీరుమబ్బువలె నల్లనివాఁడును, గోపకాంతలతోఁ గ్రీడించువాఁడును, కల్పవృక్షమూలమును జేరినవాఁడును, మెఱుపువలె మెఱయుపట్టుధోవతి గలవాఁడును,

రాక్షసుల పాలిటి యముఁడును, పండితుల చిత్తముల నుండువాఁడును, మ్రొక్కఁబడిన దేవమునులు గలవాఁడు నగు గోపాలబాలకృష్ణునికి నమస్కారము.

శ్లో. *అధరబిమ్బవిడమ్బితవిద్రుమం మధురవేణునినాదవినోదినమ్,
కమలకోమలకమ్రముఖామ్బుజం కమపి గోపకుమార ముపాస్మహే.

టీ. అధర...విద్రుమం=దొండపండువంటి పెదవిచేత ననుకరింపఁబడిన పవడముగలవాఁడును, మధుర...దినం = తీయని పిల్లఁగ్రోవి మ్రోఁతయందు దవిలినవాఁడును, కమల...మ్బుజం=కమలమువలె నందమైన మోముదమ్మి గలవాఁడును, కమపి= అనిర్వాచ్యస్వరూపముగల, గోపకుమారమ్ = గొల్లకుఱ్ఱని, ఉపాస్మహే = ఉపాసించెదను.

మ. మురళీనాదమధూళికాకలితసమ్మోదంబు సుధాసారమే
దురబింబాధరధూతవిద్రుమవినోదుఁ రాధికాంఘ్రిద్వయీ
వరలాక్షాలసమానఫాలతలు శ్రీవత్సాంకవక్షఃస్థలున్
సరసీజాతమనోహరాననుఁ మదిం జక్రాయుధుం గొల్చెదన్. 13

తా. దొండపండుపగడముల మించు మోవిసొబగుగలవాఁడును, శ్రోత్రపేయముగ వేణుగానముచే వేడుక మీఱియున్నవాఁడును, తామర సొంపుగల మోము గలవాఁడును, అనిర్వాచ్యరూపుఁడైన గోపాలకృష్ణు నుపాసించెదను.

శ్లో. అధరే వినివేశ్య వంశనాళం వివరాణ్యస్య సలీల మఙ్గుళీభిః,
ముహురన్తరయన్ముహుర్వివృణ్వన్ మధురం గాయతి మాధవో వనాన్తే.

టీ. మాధవః=కృష్ణుఁడు, అధరే=పెదవియందు, వంశనాళం=పిల్లఁగ్రోవిని, వినివేశ్య=పెట్టుకొని, అస్య=ఈ వేణువుయొక్క, వివరాణి=రంధ్రములను, సలీలం=అందముగా, అఙ్గుళీభిః=వ్రేళ్లచేత, ముహుః = తేపకు, అన్తరయన్=మూయుచున్నవాఁడై, ముహుః=మాటిమాటికి, వివృణ్వన్=తెఱచుచున్నవాఁడై, వనాన్తే=బృందావనదేశమందు, మధురం=ఇంపుగా, గాయతి=పాడుచున్నాఁడు.

ఉ. నెమ్మది యామునాంతరవనిన్ వసియించుచుఁ గావిమోవి నం
దమ్ముగ వంశిఁ గీల్కొలిపి తద్వివరమ్ముల నంగుళీతతిం
గ్రమ్ముచుఁ జిమ్ముచున్ శ్రుతిసుఖమ్ముగ గానముఁ దానమానముల్
గ్రుమ్మని మ్రోయఁజేయు రసికుం గనుఁగొంటిరె కంటి కింపుగన్. 14

తా. శ్రీకృష్ణుఁడు బృందావనమందు నోటఁ బిల్లఁగ్రోవిని గఱచుకొని వ్రేళ్లతో దానిరంధ్రములను సొగసుగా మూసి తెఱచుచు వినోదముగాఁ బాడుచున్నాఁడు.

---

*ఈశ్లోకార్థము గోపాలకృష్ణద్వాదశాక్షరీమంత్రధ్యాన మని సనత్కుమారసంహితయందుఁ జెప్పఁబడినది.

శ్లో॥ వదనే నవనీతగన్ధవాహం వచనే తస్కరచాతురీధురీణమ్,
నయనే కుహనాశ్రు మాశ్రయేథా శ్చరణే కోమలతాణ్డవం కుమారమ్.

టీ. వదనే=ముఖమందు, నవనీతగన్ధవాహమ్ = వెన్నవాసనను బొందినవాఁడును, వచనే=మాటయందు, తస్కర...రీణం=దొంగనేరుపులను ధరించినవాఁడును, నయనే = కంటియందు, కుహనాశ్రు = కల్లయేడుపువలన నైనకన్నీరు గలవాఁడును, చరణే=పాదమందు, కోమలతాణ్డవం = మృదువైనలాస్యముగల, కుమారం=బాలకృష్ణుని, ఆశ్రయేథాః=ఆశ్రయించుము.

ఉ. కమ్మని వెన్నవాసన ముఖమ్మున ఘుమ్మని సోఁడుముట్ట వా
క్యమ్ములఁ జౌర్యనైపుణులు గన్పడఁ గన్నుఁగవన్ మృషాశ్రువు
ల్గ్రిమ్మఁగఁ గోమలాంఘ్రియుగళమ్మునఁ దాండవకేళి యొప్పఁగాఁ
గ్రుమ్మరుగోపబాలకు ముకుందుని నామది నాశ్రయించెదన్. 15

తా. నోటియందు వెన్నవాసనతోఁ గూడినవాఁడును, మాటబొంకుటలో మిగుల తెలివిగలవాఁడును, కంటియందు కల్లకన్నీరుగలవాఁడును, అడుగులయందు మనోహర నాట్యము గలవాఁడు నగు శ్రీకృష్ణునియందుఁ జేరుము.

శ్లో॥ అమునాఽఖిలగోపగోపనార్థం యమునారోధసి నన్దనన్దనేన,
దమునా వనసమ్భవః పపే నః కిము నాసౌ శరణార్థినాం శరణ్యః. 16

టీ. అమునా=ఈ, నందనందనేన=కృష్ణునిచేత, అఖిలగోపగోపనార్థం=ఎల్లగోపాలురఁగాపాడుకొఱకు, యమునారోధసి=యమునానదియొడ్డున, వనసమ్భవః=అడవియందుఁ బుట్టిన, దమునాః=అగ్ని, పపే = మ్రింగఁబడినది. అసౌ=ఈకృష్ణుఁడు, శరణార్థినాం=సంరక్షణము గోరుచున్న, నః = మాకు, శరణ్యః = సంరక్షకుఁడు, కిము=ఎందులకు, న=కాఁడు? (అగు ననుట.)

త్రిప్రాసమత్తేభము.

యమునాతీరవనాంతసంజనితదావాగ్నిస్ఫుటార్చిర్నికా
యము నానాజనభీకరం బగుచు డాయన్ వేఁడి వేఁ గాచుని
య్యము నాయం బని దాని నానె నఁట నిత్యంబున్ వారిఁ గుప్తసం
యము నారాధన సేయు నా కిపు డభీష్టావాప్తి గాకుండునే? 16

తా. గోవులను గోపాలురను గూడ ముట్టినకార్చిచ్చును మ్రింగి వానిని గాపాడినస్వామి శరణాగతుల నైనమమ్ము మాత్ర మేల రక్షింపఁడు? రక్షించును.

శ్లో॥ జగదాదరణీయజారభావం జలజాపత్యవచోవిచారగమ్యమ్,
తనుతాం తనుతాం శివేతరాణాం సురనాథోపలసున్దరం మహో నః.

టీ. జగ .. భావం = లోకముచే మెచ్చఁదగినటుంకుఁదనముగలది యగు, జల .. గమ్యమ్ = నలువవాక్కుల (వేదవేదాంతముల) తర్కమునకు లోనైనది యు, సుర .. సున్దరమ్ = ఇంద్రనీలమణివలె నందమగు, మహః = వెలుఁగు, నః = మాయొక్క, శివేతరాణాం = అమఙ్గళములయొక్క, తనుతామ్ = వాళమును, తను తాం = చేయుఁగాక.

చ. సరసిజసంభవప్రముఖసర్వసుపర్వవచోవిచారగో
చర మగు దివ్యతేజ మఖిలంబు జగంబులు మెచ్చ జాఁ డై
మరకతనూత్నరత్నసుషమం జెలు వందఁ కుమారమూర్తియై
వరఁగి దయార్ద్రదృష్టి నశుభంబు లడంచి శుభంబు లీవుతన్. 17

తా. వేదవేదాంతగోచరమై ఋషిదైవతము లైనయెల్లశ్రుతు లనెడుపరదారల వాకర్షించు నేయువిద్దెలో దండియై ఇంద్రనీలమువలె మెఱయు తేజము మాకు మాయాపదలఁ బాపుగాక.

శ్లో. యా శేఖరే శ్రుతిగిరాం హృది యోగభాజాం
పాదామ్బుజే చ సులభా వ్రజసున్దరీణామ్,
సా కాఽపి సర్వజగతా మభిరామసీమా
కామాయ నో భవతు గోపకిశోరమూర్తిః. 18

టీ. యా = ఏది, శ్రుతిగిరాం = వేదవాక్కులయొక్క, శేఖరే = శిరమునందును, యోగభాజాం = యోగమును బొందినవారియొక్క, హృది = చిత్తమందును, వ్రజసున్దరీణాం = గొల్లపడంతులయొక్క, పాదామ్బుజే చ = పదపద్మమందును, సులభా = కష్టము లేక దొరకునదియో, సా = అత్రసిద్ధమైనదియు, కాఽపి = చెప్పనలవి గానిదియు, సర్వజగతాం = ఎల్లలోకములయొక్క, అభిరామసీమా = చక్కఁదనపు మేరయగు, గోపకిశోరమూర్తిః = గోపబాలుని యాకృతి, నః = మాయొక్క, కామాయ = కోరిక కొఱకు, భవతు = అగుఁగాక.

ఉ. ఎల్లజగంబులుఁ రహిఁ వహించుశుభాస్పదసీమ యోగిహృ
త్ఫుల్లసరోజపాళిఁ బదముల్ దులకింపఁ ద్రయీవధూటికా
హల్లకసీమలం బొలుచునద్భుతగోపకిశోరమూర్తి యీ
వల్లవకామినీచరణవారిజసేవకు లెస్సఁ జిక్కెఁగా. 18

తా. ఏరూపము వేదాంతములయందును, యోగిచిత్తములయందును, బ్రకాశింపనదియయ్యును గొల్లయిల్లాండ్ర కాళ్లచెంత సులభముగాఁ జిక్కెనో, యట్టి లోకైకసుందర మైనయాగోపాలమూర్తి నామనోరథమును బూరించుఁగాక.

శ్లో. అత్యన్తబాలమతసీకుసుమప్రకాశం
దిగ్వాససం కనకభూషణభూషితాఙ్గమ్,

విస్రస్తకేశ మరుణాధర మాయతాక్షం
కృష్ణం నమామి మనసా వసుదేవసూనుమ్. 19

టీ. అత్యల్పబాలం=మిగుల లేఁబ్రాయముగలవాఁడును, అతసీ..కాళం=అగిసెపూవువలె నల్లనైనవాఁడును, దిగ్వాససం=దిక్కులే కట్టు పుట్టములుగాఁ గలవాఁడును, కనక...తాఙ్గం=బంగరుసొమ్ములచే నలంకరింపఁబడినవాఁడును, విస్రస్తకేశం=వీడినకేశములు గలవాఁడును, అరుణాధరం=ఎఱ్ఱనిమోవిగలవాఁడును, ఆయతాక్షం=వెడఁదకన్నులు గలవాఁడును, వసుదేవసూనుం=వసుదేవుని కొడుకగు, కృష్ణం=శ్రీకృష్ణుని, మనసా=చిత్తముతో, నమామి=మ్రొక్కెదను.

ఉ. కోమలసుందరాకృతియు గొప్పకనుంగవ కెంపుమోవియు
న్నోమున వ్రేలుముంగురులు నూత్నవిభూషణభూషితాంగ ము
ద్దామదిగంబరాకృతియుఁ దాల్చినవెన్నునిఁ జిన్నిబాలునిన్
శ్రీ మెఱయన్ భజింతు నతసీసుమభానుని నందసూనునిన్. 19

తా. మిగులచిన్నవాఁడును, అగిసెపూవువోలె నల్లనైనవన్నెవాఁడును, దిగంబరుఁడును, బంగారుసొమ్ములఁ దాల్చినవాఁడును, విరియఁబోసికొన్నతల గలవాఁడును, ఎఱ్ఱనిమోవిగలవాఁడును, పెద్దకన్నులుగలవాఁడును, వసుదేవునిముద్దుపట్టియగుకృష్ణునకు మనఃపూర్వకముగా మ్రొక్కు లిడుదును.

శ్లో. హస్తాఙ్ఘ్రినిక్వణితకఙ్కణకిఙ్కిణీకం
మధ్యేనితమ్బ మవలమ్బితహేమసూత్రమ్,
ముక్తాకలాపముకుళీకృతకాకపక్షం
వన్దామహే వ్రజచరం వసుదేవభాగ్యమ్. 20

టీ. హస్తా...ణీకమ్=కాలుసేతులయందు మ్రోయింపఁబడిన మురుగులందెలచిఱుగజ్జలుగలదియు, మధ్యేనితమ్బమ్=పిఱుఁదులనడుమ, అవలమ్బితహేమసూత్రం=కట్టఁబడిన బంగరుమొలత్రాడుగలదియు, ముక్తా...పక్షమ్=ముత్తెపురావిరేకచే ముడిచికట్టఁబడిన జులపాలుగలదియు, వ్రజచరం=గోకులమందుఁ దిరుగుచున్న, వసుదేవభాగ్యం=వసుదేవుని భాగ్యమును(శ్రీకృష్ణునిగూర్చి), వందామహే=మ్రొక్కుచున్నాము.

చ. సరసనితంబమధ్యమున జాఱెడు పెన్మొలనూలు చిన్నముం
గురులు దళంబుగాఁ గమిచి కూర్చినముత్తెపురావిరేకయుం
గరచరణాగ్రనిక్వణితకంకణకింకిణు లొప్ప నందమం
దిరమున సంచరించువసుదేవతపఃఫలమున్ భజించెదన్. 20

తా. కాలుసేతులయందలి మురుగులు అందెలు మొదలగువానిని మ్రోయించుచు పిఱుఁదులపై బంగరుమొలత్రాడుగట్టుకొని ముద్దులరావిరేకను సిగయందలంకరించుకొని

మరిపము జూపుచు గోకులమందుఁ దిరుగుచున్న వసుదేవుని భాగ్యమును గూర్చి మొ్రొక్కుచున్నారము.

శ్లో. బృన్దావనద్రుమతలేషు గవాం గణేషు
వేదావసానసమయేషు చ దృశ్యతే యత్,
త ద్వేణునాదనపరం శిఖిపిఞ్ఛచూడం
బ్రహ్మ స్మరామి కమలేక్షణ మభ్రనీలమ్. 21

టీ. యత్=ఏది, బృందా...తలేషు=బృందావనమందలి చెట్టుపట్టులయందును, గవాం=ఆవులయొక్క, గణేషు=మందలయందును, వేదా...యేషు చ=ఉపనిషత్సిద్ధాంతములయందును, దృశ్యతే=కనఁబడుచున్నదో, వేణునాదనపరం=పిల్లఁగ్రోవినూఁదుటయందుఁ దవిలియున్నదియు, శిఖిపిఞ్ఛచూడం=నెమిలిపురి కిరీటముగాఁగలదియు, కమలేక్షణం=తామరపూవులవంటికన్నులు గలదియు, అభ్రనీలం=మేఘమువలె నల్లనైనదియునగు, బ్రహ్మ=బ్రహ్మమును, స్మరామి=తలఁచెదను.

శా. బృందారణ్యతరుప్రదేశముల గోబృందాగణశ్రేణులన్
ఛందోవీథులఁ గానిపించువరమన్వచ్ఛంద మాతేజమా
నందబ్రహ్మము వందనీయమురళీనాదానుమోదంబు నా
యందుర్ నిల్పెదఁ బింఛచూడము పయోజాక్షంబు మేఘాభమున్.

తా. బృందావనము తరువుల నీడలను, ఆవుల మందలయందును, వేదాంతములయందును జూడఁబడుచు విద్యుపకుండఁ బిల్లఁగ్రోవి నూఁదుచు, బర్హిబర్హావతంసమై నల్లనై కమలములవంటి కన్నులు గలయాబ్రహ్మమును దలఁచెదను.

శ్లో. వ్యత్యస్తపాద మవతంసితబర్హిబర్హం
సాచీకృతాననవివేశితవేణురన్ధ్రమ్,
తేజః పరం పరమకారుణికం పురస్తాత్
ప్రాణప్రయాణసమయే మమ సన్నిధత్తామ్. 22

టీ. వ్యత్యస్తపాదం=ముందువెనుకలుగాఁ బెట్టఁబడిన పాదములుగలదియు, అవ...బర్హం=శిరోభూషణముగాఁ జేయఁబడిన నెమ్మిపురిగలదియు, సాచీ...రన్ధ్రం=అడ్డముగాఁ ద్రిప్పఁబడినోటియందుంచుకొనఁబడిన పిల్లఁగ్రోవి రంధ్రముగలిగినదియు, పరమకారుణికం=అత్యంతదయామయమైన, పరం తేజః=పరతేజము, ప్రాణప్రయాణసమయే=ప్రాణములు దరలువేళ, మమ=నాయొక్క, పురస్తాత్=ఎదుట, సన్నిధత్తాం=ఆవిర్భవించుఁగాక.

చ. మొగ మొకయోరఁ జేసికొని మోవిని వేణువుఁ జేర్చి తిర్యగం
ఘ్రిగ విలసిల్ల వాలితటిఁ గేకికలాపకలాప ముంచి తీ

విగఁ గనుపట్టుసౌఖ్యాపదవిం గను వేళ మదీయసన్నిధిన్
నిగమనివాస తేజము వినిర్మలసత్కృపగాఢురీణమై. 22

తా. అత్యంతదయాకర మైనకృష్ణతేజము నెమిలిపురి దాల్చి, కాష్ఠ మందు వెనుకలుగాఁ బెట్టి నిలచి మొగమునడ్డముగాఁ ద్రిప్పికొని వేణువు నూఁదుచు ప్రాణావసానకాలమందు నా యెదుట నగపడుఁగాక.

శ్లో. ఘోషప్రఘోషశమనాయ మథోగుణేన
మధ్యే బబన్ధ జననీ నవనీతచోరమ్,
తద్బన్ధనం త్రిజగతా ముదరాశ్రయాణా
మాక్రోశకారణ మహో నితరాం బభూవ. 23

టీ. ఘోష...నాయ=గొల్లవాడయందలి అల్లరిని మాన్పుటకై, జననీ=తల్లియగు యశోద, నవనీతచోరం=వెన్నదొంగ యగుకృష్ణుని, మథోగుణేన=కవ్వపుత్రాటిచేత, మధ్యే=నడుమునందు, బబన్ధ=కట్టెను. తత్=ఆ, బన్ధనం=కట్టు, ఉదరాశ్రయాణాం=వానికడుపునాశ్రయించియున్న, త్రిజగతామ్=ముల్లోకములకు, నితరాం=మిక్కిలి, ఆక్రోశకారణం=పరివేదనహేతువు, బభూవ=అయెను. అహో=చిత్రము.

శా. పాలున్ వెన్నయు ముచ్చిలించె నని గోపాలాంగనల్ గుయ్యిడన్
జాలిం జెందుచుఁ దల్లి మట్టువఱుపం జర్చించి యాబాలకున్
ఆలం గవ్వపుఁ ద్రాటఁ గట్టె నఁట యాక్రోశించెఁ దత్కుక్షిలోఁ
దైత్రిలోక్యంబును దన్మహామహిమ ముగ్ధల్ గాంచఁగా నేర్తురే. 23

తా. గొల్లవాడయందు యశోద ఆనేక బ్రహ్మాండములు కుక్షిలోఁదాల్చినవాఁడని యెఱుఁగక తనబాలుని ఊరివారియల్లరి మాఁపుటకై కవ్వపుఁద్రాడుతోఁ గట్టివేసెను. అకట్టు వానికడుపులోనున్న లోకములకెల్ల బాధను గలుగఁజేయఁగా నవి ఘోషిల్లసాఁగెను.

శ్లో. శైవా వయం న ఖలు తత్ర విచారణీయం
పఞ్చాక్షరీజపపరా నితరాం తథాపి,
చేతో మదీయ మతసీకుసుమావభాసం
స్మేరాననం స్మరతి గోపవధూకిశోరమ్. 24

టీ. వయమ్=మేము, శైవాః=శివభక్తులము. తత్ర=అవిషయమై, నవిచారణీయం=విచారింపఁజనదు. నితరాం=మిక్కిలి, పంచాక్షరీజపపరాః = శివపంచాక్షరీమహామంత్రమును జపించువారము. తథాపి=అటులైనను, మదీయం=నాదగు, చేతః=చిత్తము, అతసీకుసుమావభాసం=అగిసెపూవులకాంతివంటికాంతిగలవాఁడును, స్మేరాననం=చిఱునవ్వుమోముగల, గోపవధూకిశోరం = గొల్లయిల్లాలగుయశోదబిడ్డని, స్మరతి=ధ్యానించుచున్నది.

మ. అనుమానింపఁగ నేమి శైవులము మే మత్యంతపంచాక్షరీ
మనుపారీణుల మౌదు మైన నెపుడుఁ మందస్మితభ్రాజితా
ననచంద్రుం గపిలాతసీసుమసమానద్యోతని స్తంద్రుఁ గృ
ష్ణుని గోపాలకబాలు నెంచని తలంతుం జిత్తమానాక్షితోన్. 24

తా. మేము శివభక్తులము. అందులోను శివపంచాక్షరీజపము నేయు మహాశైవులము. దీనిలో నేసందియము లేదు. అయినను, నాచిత్త మెప్పుడును నల్లనివాఁడగు గోపకుమారుని దలఁచుచుండును.

శ్లో. రాధా పునాతు జగ దచ్యుతదత్తచిత్తా
మన్థాన మాకలయతీ దధిరిక్తపాత్రే,
తస్యాః స్తనస్తబకచఞ్చలలోలదృష్టి
ర్దేవోఽపి దోహనధియా వృషభం నిరున్ధన్. 25

టీ. అచ్యుతదత్తచిత్తా=కృష్ణునియెడఁజేర్చినమదిగలదై, దధి...పాత్రే=పెరుఁగులేని బానయందు, మన్థానం=కవ్వమును, అకలయతీ=ఉంచుచున్న, రాధా=రాధ, జగత్=లోకమును, పునాతు=పావనము సేయుఁగాక. తస్యాః=అరాధయొక్క, స్తన...దృష్టిః=పూగుత్తులవంటి పాలిండ్లయందు మాటిమాటికిఁ బ్రవర్తించునదియై యాసతోఁ గూడికొనిన చూపుగలవాఁడై, వృషభం=ఎద్దును, దోహనధియా=పాలుపిండు తలఁపుతో, నిరున్ధన్=దాయఁగట్టుచున్న, దేవోఽపి=కృష్ణుఁడును, జగత్=లోకమును, పునాతు=పవిత్రము సేయుఁగాక.

చ. భ్రమసి హరిం దలంచి దధిభాండముదండ నుసించురిక్తభాం
డము మథియించురాధయు మనంబునఁ దత్కుచకుంభితుంభవి
భ్రమముఁ దలంచి యొక్కవృషభంబును దోహనబుద్ధిఁ గట్టున
క్కమలదళాక్షుఁడుం గరుణఁ గాతురు గాత జగద్విలాసమున్. 25

తా. కృష్ణునియందలిమోహముచేఁ జిత్తము తదేకాయత్తముచేసి పెరుఁగులేని వట్టిబానలోఁ బెరుఁగుఁ జిలుకుటకుఁ గవ్వము ద్రిప్పుచున్న రాధయు, ఆమె చనుబంతులమీఁద దృష్టి పెట్టి పరధ్యానముతో నెద్దును పాలుపితుకుటకై దాయఁ గట్టుచున్నకృష్ణుఁడును జగములఁ బావనముఁ జేయుదురుగాత.

శ్లో. గోధూళిధూసరితకోమలకున్తలాగ్రం
గోవర్ధనోద్ధరణకేళికృతప్రయాసమ్,
గోపీజనస్య కుచకుఙ్కుమముద్రితాఙ్గం
గోవిన్ద మిన్దువదనం శరణం భజామః. 26

టీ. గోధూళి...లాగ్రం=అవులకాలిదువ్వలచే బూడిదరంగు గలిగిన నున్నని శిరోజములు గలవాఁడును, గోవర్ధ...యాసమ్ = గోవర్ధనపుఁగొండ నెత్తుటయందుఁ బొందఁబడినయాయాసముగలవాఁడును, గోపీజనస్య=గొల్లపడఁతులయొక్క, కుచ...తాఙ్గం = చనులయందలికుంకుమలచే గురుతుగలిగింపఁబడిన యొడలుగలవాఁడును, ఇన్దువదనం = చందురునివంటిమోముగల, గోవిన్దం=కృష్ణుని, శరణం = రక్షకునిగా, భజామః=పొందుచున్నాము.

ఉ. గోపదధూళిధూసరితకోమలకుంతలు గోపికాకుచ
స్థాపితకుంకుమాంకితవిశాలభుజాంతరుఁ బాణిపంకజా
రోపితభూమిభృద్వరనిరూఢసుఖాస్పదనందగోకులుꣳ
గోపకుమారు నిందువదనుꣳ మదనుగ్రహవాంఛఁ గొల్చెదన్. 26

తా. గోధూళి ధూసరితములగు మెత్తనిముంగురులు గలవాఁడును, గోవర్ధనపర్వత మెత్తుటచే బడలినవాఁడును, గోపాంగనలచనులయందలికుంకుమలచే నొప్పుమేను గలవాఁడును, చంద్రునివంటిమోముగల గోపాలబాలుని శరణముఁ బొందెదము.

శ్లో. యద్రోమరన్ధ్రపరిపూర్తివిధావదక్షా
వారాహజన్మని బభూవు రమీ సముద్రాః,
తం నామ నాథ మరవిన్దదృశం యశోదా
పాణిద్వయాన్తరజలైః స్నపయాం బభూవ. 27

టీ. అమీ=ఈ, సముద్రాః=సముద్రములు, వారాహజన్మని = వరాహావతారమందు, యద్రోమ...విధౌ=ఏదేవునిరోమకూపముల నిండించుపనిలో, అదక్షాః=సమర్థములుకానివి, బభూవుః=అయినవో, యశోదా=యశోదమ్మ, అరవిన్దదృశం=తామరలవంటి కన్నులుగల, తం=ఆ, నాథం=దేవుని, పాణి.. జలైః=దోసిలియందలినీళ్లతో, స్నపయాంబభూవ బాబ=స్నానముచేయించెనో.

ఉ. ఏయధికుండు క్రోడతను వహించిన నాతనిరోమరంధ్రము
న్దోయధు లెల్ల నిండుచుహవణుల్ గన నేరక యుండె నట్టినా
ర్తాయణుఁ డర్భకాకృతిని రాగిలి నందవధూటిదోయిటం
దోయము చల్లఁగాఁ దనిసి తోఁగుచు నుండె ని దేమిచిత్రమో. 27

తా. ఏస్వామి వరహావతార మెత్తినప్పుడు సముద్రములన్నియును నాయనరోమరంధ్రములకే చాలలేదో అట్టి చిన్నికృష్ణుని యశోదమ్మ తనదోఁసెడునీళ్లతో స్నానము చేయించెను. ఈచిత్రముం జూడుఁడు.

శ్లో. వర మిమ ముపదేశ మాద్రియధ్వం
నిగమవనేషు నితాన్తచారఖిన్నాః,

విచినుత భవనేషు వల్లవీనా
ముపనిషదర్థ ములూఖలే నిబద్ధమ్. 28

టీ. నిగమవనేషు=వేదము లను కానలయందు, నితాన్తచారఖిన్నాః=ఎడతెగక తిరుగుటచేత బడలిన యోమనుజులారా, పరమ్=మేలైన, ఇమం=ఈ, ఉపదేశం=బోధను, అద్రియధ్వం=ఆదరింపుఁడు. వల్లవీనాం=గొల్లపడఁతులయొక్క, భవనేషు=ఇండ్లయందు, ఉలూఖలే=ఱోటియందు, నిబద్ధమ్=కట్టఁబడిన, ఉపనిషదర్థం=ఉపనిషత్ప్రతిపాద్య మైనవస్తువును, విచినుత=వెదకుఁడు.

చ. నిగమమహావనాంతములనే వెదకేఁ వలె నంచు ఖిన్నులై
వగవఁగ నేల యే నొకయుపాయముఁ జెప్పెదఁ బోయి చూడుఁడీ
యగణితవల్లవీమణిగృహాంగణభూమి నులూఖలంబుతో
డ గుణనిబద్ధ మై శ్రుతులఁ దాఁగినభావము గాన నయ్యెడున్. 28

తా. ఓద్విజులారా! వ్యర్థముగా వేదము లనునడవులయందుఁ దిరిగి తిరిగి యేల శ్రమపడియెదరు? మీరు వెదకువస్తువు గొల్లభామల యిండ్లలో ఱోలఁ గట్టఁబడియున్నది. అచ్చటి కేఁగి ఉపనిషత్సార మైన యాబ్రహ్మమును గనుఁగొనుఁడు.

శ్లో. దేవకీతనయపూజనపూతః పూతనారిచరణోదకధౌతః,
యద్యహం స్మృతధనఞ్జయసూతః కింకరిష్యతి న మే యమదూతః.

టీ. అహం=నేను, దేవకీ...పూతఃయది=శ్రీకృష్ణుని బూజించుటచే పవిత్రుఁడనేని, పూతనా...ధౌతః=శ్రీహరి పాదతీర్థముచేఁ గడుగఁబడినవాఁడనేని, స్మృత...సూతః=ధ్యానింపఁబడిన పార్థసారథి (కృష్ణుఁడు) గలవాఁడనేని, సః=ఆ, యమదూతః=యమకింకరుఁడు, మే=నాకు, కిం=ఏమి, కరిష్యతి=చేయఁగలఁడు? ఏమియుఁ జేయఁజాలఁడనుట.

మ. సకలప్రార్థిత దేవకీతనయపూజాపూజితుం బూతనాం
తకపాదాంబుజవారిధౌతుని మనోనాళీకహేళీభవ
త్ప్రకటాటోపకిరీటిసూతుని వచోరాజీవరాజన్ముకుం
దకథాన్వీతుని నన్ను నాశమనదూతల్ నేరఁగాఁ జూతురే. 29

తా. నేను దేవకికొడుకు సేవఁజేయుచు నాదేవుని పాదతీర్థముచేఁ బవిత్రుఁడనై ఎల్లవేళలయందు నాస్వామినే తలంచుచుందునేని యమదూతలు నన్నేమి చేయఁగలరు?

శ్లో. భానతాం భవభయైకభేషజం మానసే మమమముహుర్ముహుర్ముహుః,
గోపవేష ముపసేదుష స్స్వయం యాపి కాపి రమణీయతా విభోః.

టీ. భవభయైకభేషజం=సంసారమువలని భయమునకు నొక్కటి యగుమందైన, గోపవేషం=గొల్లనిరూపును, స్వయమ్=తానై, ఉపసేదుషః=అవలంబించిన,

విభోః=ప్రభువగుకృష్ణునియొక్క, యాపికాపి=ఏదో అనిర్వాచ్యమైన, రమణీయతా=సౌందర్యము, మానసే=నాచిత్తమున, ముహుః ముహుః ముహుః=మాటిమాటికి మాటిమాటికి, భాసతాం = మెఱయుఁగాక.

చ. భవభయభేషజంబు శ్రుతిభావ్యము నై తగుగోపవేష ము
త్సవమునఁ బూనినట్టిహరి నవ్యమనోహరదివ్యరూప మై
భవము మదీయభావమున భాసిలుఁగాత నిరంతరంబు మా
ఘనమణిశ్రేణికిరణకౌశలపేశలతేజ మొప్పఁగన్. 30

తా. సంసారమనురోగమునకు నమోఘమగునౌషధమైన గోపరూపమును దాల్చిన కృష్ణుని యనిర్వాచ్యలావణ్యము నామానసమునఁ బొడకట్టుఁగాక.

శ్లో. కర్ణలమ్బితకదమ్బమఞ్జరీకేసరారుణకపోలమణ్డలమ్,
నిర్మలం నిగమవాగగోచరం నీలిమాన మవలోకయామహే. 31

టీ. కర్ణ...మణ్డలమ్ = చెవుల వ్రేలుకడిమిపూగుత్తులయందలి అకరువుల చేత నెఱ్ఱనైనచెక్కిళ్లుగలదియు, నిర్మలం = శుద్ధమైనదియు, నిగమవాగగోచరం = వేదవాక్యములకు దొరకని, నీలిమానం=నలుపును, అవలోకయామహే=చూచెదము.

మ. చెవులన్ వ్రేలుకదంబమంజరులచేఁ జిన్నారిచెక్కుల్ జ్వల
న్నవసంధ్యారుణితాభ్రకాంతి చెలువందన్ మందహాసప్రభా
లవముల్ వెన్నెలతీఁగెలన్ జూప మృదులాంగకాయుఁడై వేదసం
స్తవనాగోచరుఁడైనశౌరి యసితచ్ఛాయన్ విలోకించెదన్. 31

తా. చెవులయందు వ్రేలాడుకడిమిపూగుత్తులపరాగముచే నెఱ్ఱవాఱినచెక్కిళ్లు గలదియు నిర్మలమైనదియు వేదవాక్యములకు సైతము దురవగాహమైననల్లనిరూపమును జూడఁగోరుచున్నాము.

శ్లో. సాచిసఞ్చలితలోచనోత్పలం సామికుట్మలితకోమలాధరమ్,
వేగవల్గితకరాఙ్గులీముఖం వేణునాదరసికం భజామహే. 32

టీ. సాచి...త్పలం=అడ్డముగాఁ ద్రిప్పఁబడిన కలువలఁబోలు కన్నులుగలవాఁడును, సామి...ధరం=సగము మోడ్పఁబడిన లేఁత పెదవిగలవాఁడును, వేగ...ముఖం=తొందరగా నడపఁబడిన వ్రేళుల కొనలుగలవాఁడును, వేణునాదరసికం=వేణుగానమందుఁ దవిలియున్న శ్రీకృష్ణుని, భజామహే=సేవించెదము.

చ. నిరతము నంఘ్రి మార్పడఁగ నిల్పి యొయారపుటోరచూపుతోఁ
దరళవిలోచనంబును ముదం బలరన్ దరహాసచంద్రికల్
మురువగు ముద్దుమోవి సరమోడ్పఁ జెలంగఁ గరాంగుళీతతిన్
మురళి నటింపఁ జేయు నతిమోహనగానధురీణుఁ గొల్చెదన్. 32

తా. కన్నుల నడ్డముగాఁ ద్రిప్పి యాడించుచు, అరమోడ్పు గల పెదవులతో బిల్లనగ్రోవిని గఱచికొని, తొందరగా వ్రేళ్లను ద్రిప్పుచు: బిల్లఁగ్రోవి నూఁదుచున్న గోపాలరూపుని సేవించెదము.

శ్లో. స్యన్దనే గరుడమణ్డితధ్వజే కుణ్డినేశతనయాధిరోపితా,
కేనచిన్నతతమాలపల్లవ శ్యామలేన పురుషేణ నీయతే. 33

టీ. కుణ్డినేశతనయా=కుండిన పట్టణపురాజగు భీష్మకుని కూఁతురగు రుక్మిణీదేవి, నవ...లేన=లేఁతకానుఁగు చిగురువలె నల్లనైన, కేనచిత్=ఒకానొకఁడగు, పురుషేణ=పురుషుని చేత, గరుడధ్వజమణ్డితే = గరుడకేతనముచే నలంకరింపఁబడిన, స్యన్దనే=రథమందు, అధిరోపితా=ఎక్కింపఁబడినదై, నీయతే=కొనిపోఁబడుచున్నది.

మ. కదనోర్విన్ శిశుపాలమాగధవిపక్షక్ష్మాతలాధీశగ
ర్వదనిర్భేదవినోద మొప్పఁగ గరుత్మత్కేతుభాస్వద్రథా
స్పదపీఠంబున రుక్మిణీరమణి నిశ్శంకస్థితిం దెచ్చె నే
విదితుం డట్టితమాలనీలపురుషున్ విశ్వంభరుం గొల్చెదన్. 33

తా. కుండిననగరపురాజగుభీష్మకునికూఁతురగు రుక్మిణి కానుగుచిగుళ్లవలె నల్లని మైచాయగల యొకతరుణునిచే గరుడధ్వజలాంఛితమైనరథముమీఁద నెక్కించి తీసికొని పోఁబడుచున్నది.

శ్లో. మాయాత పాన్థాః పథి భీమరథ్యాం దిగమ్బరః కోఽపి తమాలనీలః,
విన్యస్తహస్తోఽపి నితమ్బబిమ్బే ధూర్తః సమాకర్షతి చిత్తవిత్తమ్. 34

టీ. హే పాన్థాః=ఓ బాటసారులారా, భీమరథ్యాః=భీమరథియను నదియొక్క, పథి = త్రోవయందు, మాయాత = వెళ్లకుఁడు. అచట, తమాలనీలః = కానుగువలె నల్లనివాఁడగు, కోఽపి=ఎవఁడో, దిగమ్బరః=దిస్సమొలతో నున్న, ధూర్తః=టక్కరి, నితమ్బబిమ్బే=మొలయందు, విన్యస్తహస్తోఽపి = ఉంచుకోఁబడిన చేతులుగలవాఁడైనను, చిత్తవిత్తం=మానస మను ధనమును, సమాకర్షతి=అపహరించుచున్నాఁడు.

చ. పథికులు పోకుఁ డచ్చటికిఁ బల్మఱు భీమరథీపథంబునం
బృథులతమాలమేచకశరీరుఁ డొకండు దిగంబరాకృతిం
బ్రథితకటీతటీఘటితపాణితలుం డయి పోవిన్నిషన్మనో
రథుఁ డయి చిత్తవిత్తము నిరంతరమున్ హరియించు ధూర్తుఁడై. 34

తా. ఓ తెరువరులారా! భీమరథిమార్గమునఁ బోకుఁడు. అచ్చట నొకదొంగ యున్నాఁడు. వాఁడు దిస్సమొలతో నుండును. చేయి రొండినే పెట్టుకొని యుండును. ఐనను మనోధనములను బలుచమత్కారముతో దొంగిలించును.

రాసక్రీడాష్టకము.

శ్లో. అఙ్గనా మఙ్గనా మన్తరే మాధవో
మాధవం మాధవం చాన్తరే ణాఙ్గనా,
ఇత్థ మాకల్పితే మణ్డలే మధ్యగః
సఞ్జగౌ వేణునా దేవకీనన్దనః. 35

టీ. అఙ్గనాం అఙ్గనాం అన్తరే = ఇద్దఱు గోపికాస్త్రీలనడుమ, మాధవః = కృష్ణుఁడు, మాధవం మాధవం అన్తరేంచ = ప్రతియిద్దఱు కృష్ణులనడుమ, అఙ్గనా = గోపికయు, ఇత్థం = ఇట్లు అకల్పితే = రచియింపఁబడిన, మణ్డలే = గోపికాకృష్ణుల వలయమునందు, మధ్యగః = నడుమనున్నవాఁడై, దేవకీనందనః = కృష్ణుఁడు, వేణునా = పిల్లఁగ్రోవితోడ, సఞ్జగౌ = సొగసుగాఁ బాడెను.

చ. ఇరుదెస గూను నిల్చి తన కింతులు పార్శ్వములన్ వసింపఁగాఁ
గరములు గంఠపాళిఁ జెలఁగన్ బలభిన్మణివిద్రుమంబులన్
వర మొనరించినట్లు నరనస్థితి మండలమధ్యవర్తియై
మురళిరవంబునం జెలఁగు మోహనమూర్తి మురారిఁ గొల్చెదన్. 35

తా. ఒకగోపిక ఒకకృష్ణుఁడు మరల నొకగోపిక ఒకకృష్ణుఁడు ఇట్లు గుండ్రముగా బారు దీరియుండి నడుమ తా నిలిచి కృష్ణుఁడు సొగసుగా వేణువు నూఁదెను.

శ్లో. కేకికేకాదృతానేకపఙ్కేరుహాలీనహంసావళీహృద్యతాహృద్యతా,
కంసవంశాటవీదాహదావానలః సఞ్జగౌ వేణునా దేవకీనన్దనః. 36

టీ. కేకి...హృద్యతా = నెమిలికూఁతలచే నాదరింపఁబడినదియై కమలములనణఁగియున్న యంచపిండుల కుల్లాసమును సంపాదించుచున్న, వేణునా = పిల్లఁగ్రోవి చేత, కంస ..నలః = కంసుఁడను వెదురుటడవిఁ గాల్చుటకు కార్చిచ్చగు, దేవకీనందనః = శ్రీకృష్ణుఁడు, సఞ్జగౌ = ఊఁదెను

మన్నతనుకాంతులన్ జలదం బటంచు శిఖిసంతానంబుఁ గేకాస్వనం
బును గావింప విని యంచపిండు లలితాంభోజాళిలోనుండి చ
య్యన లేవన్ భ్రమ మూని నంతసము సేయం జాలువంశీమృదు
స్వనముం గాంచినకంసవంశదహనజ్వాలిన్ హరిం గొల్చెదన్. 36

తా. మేఘధ్వని యనుతలంపుచే నెమిలికూఁతలచేఁ బ్రేమింపఁబడినదియు, తామరలయం దణఁగియున్న హంసలను సైత ముల్లాసపఱుచుచున్న పిల్లఁగ్రోవిని బట్టుకొని కంసధ్వంసి యగుగోపాలకృష్ణుఁ డూఁదుచున్నాఁడు.

శ్లో. క్వాపి వీణాభి రారావిణా కమ్పితః క్వాపి వీణాభిరాకిఙ్కిణీ నర్తితః,
క్వాపి వీణాభిరామాన్తరం గాపితః సఞ్జగౌ వేణునా దేవకీనన్దనః. 37

టీ. దేవకీనందనః=శ్రీకృష్ణుఁడు, క్వాపి=ఒకచోట, వీణాభిః=వీణలచేత, ఆరావిణా=ధ్వనిగలవానిచేత, కమ్పితః=ఆడింపఁబడినవాఁడై, క్వాపి=ఒక్కచోట, వీణా...నర్తితః=వీణలకుఁదగినట్లు మ్రోయింపఁబడిన చిఱుగజ్జలచే నాడింపఁబడినవాఁడైనను, క్వాపి=ఒక్కచోట, వీణా...న్తరం=వీణలయొక్క మనోజ్ఞములగు మూర్ఛనలు గలుగునట్లు, గాపితః=పాడింపఁబడినవాఁడై, వేణునా=పిల్లఁగ్రోవిచే, సఞ్జగౌ=పాడెను.

మ. ఒకచో గానాలు మీటువీణియలకున్ యుక్తంబుగా నాడు వే
ఱొకచో వీణకు వియ్యమై యొనరఁ జేయుం గింకిణీనాద మిం
డొకచో వీణియతోడఁ బాడు జతగా నుత్సాహియై యట్టినం
దకుమారాగ్రణి వేణునాద మొనరన్ వర్తిల్లె నుల్లాసియై. 37

తా. శ్రీహరి యొకచోట వీణపాటలకుఁదగినట్లాడును. ఒక్కచో వీణాగానము ననుసరించి గజ్జెలతోఁ దాళము పట్టును. ఒక్కచోట వీణతోఁ గలిసి పాడును. ఇట్లుపలు తెఱఁగుల వేణువు నూఁదెను.

శ్లో. చారుచన్ద్రావలీలోచనైశ్చుమ్బితో గోపగోబృన్దగోపాలికావల్లభః,
వల్లవీబృన్దబృన్దారకః కాముకః సఞ్జగౌ వేణునా దేవకీనన్దనః. 38

టీ. చారు...చుమ్బితః=అందములగు నెమ్మిపురికన్నులవంటి కన్నులచేత, చుమ్బితః=ముద్దాడఁ (చూడఁబడినవాఁడనుట) బడినవాఁడును, గోప...వల్లభః=ఆలకాపరులకు ఆలకు ఆలకాపరిచేడియలకును నాథుఁడును, వల్ల...రకః=గొల్లపడుచులగుంపునకు దైవమైనవాఁడును నగు, దేవకీనందనః=కృష్ణుఁడు, వేణునా=పిల్లఁగ్రోవిచే, సఞ్జగౌ=పాడెను.

ఉ. క్రేవులు గోపదంపతులుఁ గేవలభక్తి భజింప నప్సరో
రూపముఁ గల్గువ్రేతలు మరల్కొని క్రీడ రొనర్ప సంభ్రమా
టోపదభూష లౌ చెలులు సౌధములం దిలకించి చూడఁగా
గోపకుమారుఁ డొప్పె రసగుంభితవేణునినాదలోలుఁడై. 38

తా. కాముకుఁడగు శ్రీకృష్ణుఁడు, నెమలికన్నులవలె నందమగు కన్నులతో యువతులు ఆదరముతోఁ జూడఁగా, గోవులు గోపాలుర వారిభార్యలు విగళితవేద్యాంతరముగాఁ జెవులొగ్గి వినఁగా వేణు వతిమనోహరముగా నూఁదెను.

శ్లో. మాలిమాలాభిళసత్త్రిభఙ్గీలతా భీతభీతస్త్రియా విభ్రమాలిఙ్గితః,
స్రస్తగోపీకుచాభోగసమ్మేళితః సఞ్జగౌ వేణునా దేవకీనన్దనః. 39

టీ. దేవకీనందనః=శ్రీకృష్ణుఁడు, మౌళి...లిఙ్గితః = తలఁదాల్చినపూలదండల యందుఁ దిరిగెడు తుమ్మెదబారులచే మిక్కిలి బెదరిన ప్రియురాండ్రచే విలాసముతోఁ గౌఁగిలింపఁబడినవాఁడై, స్ర స్త...సమ్మేళితః=వస్త్రహీన మైనగోపికల చనుబయళ్లచే నదుమఁబడినవాఁడై, వేణునా=పిల్లఁగ్రోవి చేత, నఞ్జగౌ=ఊఁదెను.

ఉ. మౌళితటీ ఘటించినసుమమ్ముల వెంబడి వచ్చుభృంగరా
జీలలితధ్వనిం గలఁగి చేలము లూడఁగఁ గౌఁగిలించుగో
పాలకభీరుకోటికుచభార మురమ్మున నానురాసలీ
లాలసమానమానసవిలాసుఁ వేణువినోదుఁ గాంచెదన్. 39

తా. తలయందుఁ దాల్చినపూదండలలోని తుమ్మెదలకు జడిసి వలువలు జాఱఁ బైఁబడి కౌఁగిలించికొనిన ప్రియురాండ్ర చనుఁగొండలచేఁ గ్రుమ్మఁబడినవాఁడై కృష్ణుఁడు మనోహరముగా వేణువు నూఁదెను.

శ్లో. చారుచామీకరాభాసభామావిభు
రై వైజయన్తీలతావాసితోరఃస్థలః,
నన్దబృన్దావనే వాసితామధ్యగః
నఞ్జగౌ వేణునా దేవకీనన్దనః. 40

టీ. దేవకీనన్దనః = శ్రీకృష్ణుఁడు, చారు...విభుః= మేలిమి బంగారువన్నెగల స్త్రీసహస్రములకు నాథుఁడై, వైజయంతి యనుమాలికచేఁ బరిమళింపఁజేయఁబడిన ఱొమ్ముగలవాఁడై, నన్దబృన్దావనే=నందునిబృందావనమందు, వాసితామధ్యగః=ఆఁడువారలనడుమనున్నవాఁడై, వేణునా=పిల్లఁగ్రోవితోడ, నఞ్జగౌ=ఊఁదెను.

మ. జత లై బంగరుతీఁగెగుంపు నదలించం జాలుబృందావనాం
చితబిబ్బోకవతుల్ విలాసగతులన్ సేవించ రాసక్రియా
చతురత్వంబున వైజయంతి నటియింపన్ వేణుగానస్వనా
మృతధారాపటిమం జెలంగువారి నెమ్మిం బ్రోచు మమ్మెప్పుడున్. 40

• తా. శ్రీకృష్ణుఁడు, వైజయంతి ఱొమ్మున వ్రేల బంగరువన్నెగలప్రియురాండ్రతోఁగూడి, నందుని బృందావనమందు వేనవేలు గోపికలనడుమ విలాసముతో వేణువు నూఁదెను.

శ్లో. బాలికాతాళికాతాళలీలాలయాసఙ్గసన్దర్శితభ్రూలతావిభ్రమః,
గోపికాగీతదత్తావధానస్స్వయం నఞ్జగౌ వేణునా దేవకీనన్దనః. 41

టీ. బాలికా.. విభ్రమః = గోపాంగనలను తాళకత్తియలతాళములయొక్క సొంపైన లయపాఁదికయందుఁ జూపింపఁబడిన తీఁకనుబొమలయొక్క సొబగు గల

వాఁడై, స్వయం=తానై, గోపికా...ధానః=గోపికల పాటలయందు మోజుపెట్టిన వాఁడై, దేవకీనందనః=కృష్ణుఁడు, వేణునా=పిల్లఁగ్రోవితో, సఙ్గగౌ=ఊఁదెను.

ఉ. తాళము లుగ్గడించుఁ గని తాకరతాళలయానుభావిత
భ్రూలితసాంపు వల్లవసరోజముఖీస్పృదుగానవైఖరిం
దాలిచి నెచ్చరించునవధానము మీరఁగ వేణుపాణి యై
లాలితగానవైభవకళానిపుణుం డగుశౌరిఁ గొల్చెదన్. 41

తా. ఒకవంక గొల్లపడుచులను కనుబొమలచే సైగచేసి ఆయాతప్పకుండఁ దాళములు వేయించుచు, మఱియొకపజ్జ గొల్లెతలపాటల తనవేణువు ననుసరించి పాడించుచు, సమందానందముఁగలిగి శ్రీహరి జగన్మోహనముగా సావధానుఁడై వేణువు నూఁదుచున్నాఁడు.

శ్లో. పారిజాతం సముద్ధృత్య రాధావరో
రోపయామాన భామాగృహ స్యాఙ్గణే,
శీతశీతే వటే యామునీయే తటే
సఙ్గగౌ వేణునా దేవకీనన్దనః. 42

టీ. రాధావరః=రాధకు వల్లభుఁడైన, దేవకీనందనః=శ్రీకృష్ణుఁడు, పారిజాతం=కల్పవృక్షమును, సముద్ధృత్య=పెల్లగించి, భామాగృహస్య=సత్యభామయింటి యొక్క, అఙ్గణే=ముంగిలియందు, రోపయామాస=నాటెను. యామునీయే=యమున సంబంధమైన, తటే=ఒడ్డున, శీతశీతే=మిగులచల్లనైన, వటే=భాండీర మను మఱ్ఱి చెంతను, వేణునా=పిల్లఁగ్రోవిచే, సఙ్గగౌ=ఎచ్చగాపాడెను.

మ. రమతో డగ్గ సమమైనకాంతిగుణముల్ రాధావధూరూపవి
భ్రమముల్ గల్గినభామముంగిటను గల్పక్ష్మాజముం నిల్పి య
య్యమునాసైకతమధ్యశీతలశలన్యగ్రోధవీథిం ముదం
బమరం వేణువినోదనాదరతుఁ డౌ నబ్జాక్షు నీక్షించెదన్. 42

తా. రాధయందే ప్రీతియున్నట్లు నటించియు స్వర్గమునుండి కల్పవృక్షమును దెచ్చి సత్యభామముంగిట నాఁటిన యాటకాఁడైనవాఁడు యమునానదియొడ్డున మిగులఁ జల్లనిదగు భాండీరమనుమఱ్ఱిక్రింద మిగులమనోహరముగ వేణువు నూఁదెను.

శ్లో. అగ్రే దీర్ఘతరో ఽయ మర్జునతరు స్తస్యాగ్రతో వర్తనీ
సా ఘోషం సముపైతి తత్పరిసరే దేశే కళిన్దాత్మజా,
తస్యా స్సీరతమాలకాననతలే చక్రం గవాం చారయన్
గోపః క్రీడతి దర్శయిష్యతి సఖే పన్థాన మవ్యాహతమ్. 43

టీ. సఖే=ఓమిత్రమా, అగ్రే=ముందర, దీర్ఘతరః=మిగులపొడవగు, అయం=ఇదె, అర్జునతరుః=మద్దిచెట్టు (గలదు). తస్య=దానికి, అగ్రతః=ముందర, వర్తనీ=

కాలిత్రోవ (యున్నది). తత్పరిసరే దేశే=ఆవెంబడి, సా=అ, కళిన్దాత్మజా=యమునా నది, ఘోషం=వ్రేపల్లెను, సముపైతి=చేరుచున్నది. తస్యాః=ఆయమునయొక్క, తీర... తలే=ఒడ్డుయందలి చీఁకటికానుగుచెట్ల యడవిమాటున, గవాం=క్రేపులయొక్క, చక్రం=మందను, చారయన్=త్రిప్పుచు, గోపః=గోపాలకృష్ణుఁడు, క్రీడతి=ఆడుకొనుచున్నాఁడు. సః=ఆగోపాలుఁడు, అవ్యాహతం=చెఱుపులేని, పన్థానం=త్రోవను, దర్శయిష్యతి=చూపఁగలఁడు.

ఈశ్లోకమునకు మఱియొక యర్థము:—

హేసఖే=ఓమిత్రుఁడా! అగ్రే=రథాగ్రమందు, దీర్ఘతరః=మహోన్నతుఁడైనవాఁడును, అయం=ఈప్రసిద్ధుఁడైన, అర్జునతరుః=వృక్షమువంటి యర్జునుఁడు, తస్య=ఆయర్జునునియొక్క, అగ్రతః=ముందర, వర్త్మ=ఉపదేశమార్గము, ఘోషం = ఉపనిషత్తును, సముపైతి=పొందుచున్నది. తత్పరిసరే= ఆయుపనిషత్తుయొక్క సమీపమందు, కళిందాత్మజా=యమునానది, తస్యాః = ఆయమునానదియొక్క, తీర...తలే-తీర=గట్టునందుండు, తమాలకానన = చీఁకటికానుగుచెట్లవఁడలియొక్క, తలే=ప్రదేశమందు, గవాం= ఉపనిషద్వాక్యములయొక్క, చక్రం= సమూహమును, చారయన్=అధ్యయనము చేయించుచు, గోపః=శ్రీకృష్ణుఁడు, క్రీడతి=విహరించుచున్నాఁడు. సః=ఆకృష్ణుఁడు, త్వాం=నిన్నుగూర్చి, అవ్యాహతం=అతిశ్రేష్ఠమైన, పన్థానం=మార్గమును, దర్శయిష్యతి = చూపఁగలఁడు.

మ. అదిగో ముంగల పెద్దమ్రద్ది యట పో నా చెంత వ్రేపల్లె యు
న్నది యా దండఁ గళిందజాతటమానం దాపింఛభూజాళిలోఁ
గదుపుల్ మేపుచు గోపబాలకుఁడు నిక్కం బొప్పఁగాఁ దెల్పు న
త్పదవిం బొమ్ము సఖా ! సుఖాస్పదముగా భావంబు రంజిల్లెడున్. 43

తా. చెలికాఁడా ! అదిగో చూచితివా పొడవు మద్దిమ్రానొకటి గనఁబడుచున్నది. దానివెంబడినే కాలిత్రోవ యున్నది. అచ్చటనే యమునవచ్చి వ్రేపల్లెతోఁ జేరి పాఱుచున్నది. ఆయమునయొద్దను ఆవులమందను మేఁపుచు నొకగోపాలబాలుఁడున్నాఁడు. అక్కడకు వెళ్ళి వాని నాశ్రయించితివా చక్కనిదారిఁ జూపఁగలఁడు.

శ్లో. గోధూళిధూసరితకోమలగోపవేషం
గోపాలబాలకశతై రనుగమ్యమానమ్,
సాయన్తనే ప్రతిగృహం పశుబన్ధనార్థం
గచ్ఛన్త మచ్యుతశిశుం ప్రణతోఽస్మి నిత్యమ్. 44

టీ. గోధూళి.. వేషం=ఆవులకాలిదుమ్ములచేబూదిరంగుపడియున్న సొంపైన పసులకాపరివేసము గలవాఁడును, గోపా... శతైః=పెక్కు నూఱుల గొల్లపిల్లకాయలచేత,

అనుగమ్యమానం=అనుసరింపఁబడినవాఁడును, సాయంతనే=సంజవేళ, పశుబన్ధనార్థం=(మేపికొని తెచ్చిన) పశువులఁగట్టుటకొఱకు, ప్రతిగృహం=ఇంటింటికిని, గచ్ఛంతం=వెళ్లుచున్న, అచ్యుతశిశుం = బాలుఁడైయున్నవిష్ణునిగూర్చి, నిత్యం=ఎల్లప్పుడు ప్రణతః=మ్రొక్కినవాఁడను. అస్మి=అయితిని.

ఉ. గోపకధూళిధూసరితకోమలవేషముతోడ నందెలం
గోపకబాలకాళి తనకుం గయివోఁడుగ నింటనింటనుం
గోవులఁ గట్టఁగాఁ దిరుగుకృష్ణుని బాలకరాభిశోభితుం
గోపకుమారు నిందువదనుం మునసుం బురునయ్యుఁ గొల్చెదన్. 44

తా. పసుల కాలిదుమ్ములచే నొడలెల్ల బూడిదవన్నెగలిగి సందలకొలఁది గొల్ల పిల్లకాయలను వెంటజేసికొని ఇంటింటికి పసులఁగట్టుటకై తిరుగుచున్న కపటగోపబాలుఁడగు విష్ణునకు మ్రొక్కెదను.

శ్లో. నిధిం లావణ్యానాం నిఖిలజగదాశ్చర్యనిలయం
నిజావాసం భాసాం నిరవధికనిశ్శ్రేయసరసమ్,
సుధాధారాసారం సుకృతపరిపాకం మృగదృశాం
ప్రపద్యే మాఙ్గల్యం ప్రథమమధిదైవం కృతధియామ్. 45

టీ. లావణ్యానాం=సొబగులకు, నిధిం=గనియైనవాఁడును, నిఖిల...నిలయం=ఎల్లలోకముల నబ్బురము గొలుపువాఁడును, భాసాం=వెలుఁగులకు, నిజావాసం=పుట్టుచోటును, నిరవధి...రసం=హద్దులేని యానందముగలవాఁడును, సుధాధారాసారం=అమృతపుజడివానయును, మృగదృశాం=కామినులయొక్క, సుకృతపరిపాకం=పున్నెముల పంటయైనవాఁడును, కృతధియాం=శిక్షితబుద్ధులైనవారియొక్క, మాఙ్గల్యం=మంగళమైన, ప్రథమం అధిదైవం=తొలివేల్పగు కృష్ణుని, ప్రపద్యే=ఆశ్రయింతును.

ఉ. చక్కఁదనంబు ప్రోవు రుచిసంతతి పొల్చినతావు లోకము
మ్మక్కన నుంచుదంట పికచాంబుజనేత్రలనోముపంట పెం
పెక్కుడు ముక్తిధామము మునీశుల కాదిమధామ మూర్జన
మ్యక్కృతసౌఖ్యవర్ష మజహార్షము నైనమురారిఁ గొల్చెదన్.. 45

తా. సొబగులకనియు, అబ్బురము పుట్టినిల్లును, సింగారముల యిక్కయు, మేరలేని యానందము గలవాఁడును, అమృతపుఁజడివానయు, స్త్రీలనోముల పంటయు, పరిణతబుద్ధుల శుభమును, ఎల్లదేవతలకు మొదటిదైవ మగుకృష్ణునియందుఁ జేరెదను.

శ్లో. ఆతామ్రపాణికమలప్రణయప్రతోద
మాలోలహారమణికుణ్డలహేమసూత్రమ్,

ఆవిశ్శ్రమాంబుకణ మంబుదనీల మవ్యా
దాద్యం ధనఞ్జయరథాభరణం మహో నః. 46

టీ. ఆతా మ్ర...ప్రతోదం=అంతటనెఱ్ఱని కేలుదామరయం దంద మైనపగ్గములు గలదియు, ఆలోల ..సూత్రం=అంతటఁ గలియఁబడుచున్న సరములు రత్నములయం టుజోడు బంగరుమొలత్రాడుగలదియు, అవి...కణం=పుట్టుచున్న స్వేదోదక బిందువులుగలదియు, అమ్బుదనీలం=మబ్బువలెనే నల్లనైనదియు, ధనఞ్జయరథాభరణం=అర్జునుని రథమునకు నలంకారమైన, ఆద్యమ్=ఎల్లలోకములకు మొదటిదగు, మహః=తేజము, నః=మమ్ముల, అవ్యాత్=కాపాడుఁగాక.

ఉ. కెంజిగు రాకుఁగేలఁ దాలిచిం ప్రతోదముచేత నాజి ధా
నంజయ వాజిరాజిగమనక్రియ యేర్పఱుపఁగ మొగంబునం
గ్రొంజెమ టూఱ హారమణికుండలముల్ చలియింప నొప్పున
య్యంబుదనీల తేజము రథాభరణం బనయంబుఁ బ్రోచుతన్. 46

తా. గుఱ్ఱములపగ్గములఁ జేతఁ బుచ్చుకొని, హారములు కుండలములు గదుల, మొలనూలు మెఱయ నొడలు చెమర్ప, నర్జునుని రథము గుఱ్ఱములఁదోలుచున్నదియు, లోకముల కాదియైనదియు, నర్జునునిరథము నలంకరించియున్న మేఘమువలె నల్లనైన వెలుఁగు మమ్ముఁ గాచుఁగాత.

శ్లో. నఖనియమితకణ్ఠా న్పాణ్డవస్యన్దనాశ్వా
ననుదిన మభిషిఞ్చ న్నఞ్జలిస్థైః పయోభిః,
అవతు వితతగాత్రస్తోత్రనిష్ఠ్యూతమౌళి
ర్దశనవిధృతరశ్మి ర్దేవకీపుణ్యరాశిః. 47

టీ. నఖ...కణ్ఠాన్=గోళ్లచేఁ దీర్పఁబడిన మెడలుగల, పాణ్డవస్యన్దనాశ్వాన్=అర్జునుని తేరిగుఱ్ఱములను, అఞ్జలిస్థైః=దోయిలియందుఁ బట్టఁబడిన, పయోభిః=నీళ్లచేత, అనుదినం=ప్రతిదినము, అభిషిఞ్చన్=కడుగుచున్నవాఁడును, వితతగాత్రః=చాఁచఁబడినమేనుగలవాఁడును, తోత్రనిష్ఠ్యూతమౌళిః=మునికోలచేఁ జుట్టఁబడిన తలగలవాఁడును, దశన విధృతరశ్మిః=పండ్లతోఁ గఱచికొఁబడినపగ్గములుగల, దేవకీపుణ్యరాశిః=దేవకీపుణ్యముల ప్రోవగు శ్రీకృష్ణుఁడు, అవతు=మమ్ముఁ గాపాడుఁగాక.

మ. తలఁ దోత్రంబు ధరించి పగ్గములు దంతశ్రేణిఁ గీలించి య
గ్గలికన్ మే నిగిడించి పార్థరథకంఖాణంబులన్ దోయిటన్
జలముల్ సల్లి నఖాళిమై నివురుచున్ రక్షించు నా దేవకీ
లలనాపుణ్యఫలంబు నన్నుఁ గరుణాలంకారుఁగాఁ జేయుతన్. 47

తా. కొరడా తలకుఁ జుట్టుకొని, పగ్గములు నోటఁ గఱచుకొని యొడలు గిని డించి, గోళ్లతో గోఁకుచు, నర్జునుని తేరిగుఱ్ఱములను దోసిలితో నీళ్లు కొట్టి తడుపుచున్న దేవకీపుణ్యసమూహ మగుకృష్ణుఁడు మమ్ము రక్షించుఁగాక.

శ్లో. వ్రజయువతిసహాయే యౌవనోల్లాసికాయే
సకలశుభవిలాసే కున్దమన్దారహాసే,
నివసతు మమ చిత్తం తత్పదాయత్తవృత్తం
మునిసరసిజభానౌ నన్దగోపాలసూనౌ. 48

టీ. వ్రజయువతి సహాయే=గొల్లకాంతలే తోడుగాఁ గలవాఁడును, యౌవనోల్లాసి కాయే=తారుణ్యముచే మెఱయు నొడలుగలవాఁడును, సకలశుభవిలాసే=అన్ని మంగళముల విలాసముగల, కున్దమన్దారహాసే=మల్లెలుకల్పప్రసూనములవంటి నవ్వుగలవాఁడును, ముని...భానౌ=మునులనుకమలములకు సూర్యుఁడగు, నన్దగోపాలసూనౌ=నందుఁడను గొల్లనికొడుకునందు, తత్ప...వృత్తం=వాని పాదముల యధీనమైన చరిత్రముగల, మమ=నాయొక్క, చిత్తం=మనసు, నివసతు=నిలుచుఁగాక.

చ. వ్రజయువతీసహాయు నతిరాజితయౌవనకాయు మౌనిచి
త్తజలజమిత్రు విశ్వజనతానుతిపాత్రు వినీలగాత్రుఁ దో
యజదళనేత్రుఁ గుందనిభహాసు శుభైకదయావిలాసునిః
సుజనహితుం దదంఘ్రిరతిఁ జొప్పడునామది నామతించెదన్. 48

తా. గోపవనితలతోఁ గూడినవాఁడును, నిత్యతారుణ్యముచే వెలయువాఁడును, ఎల్లశుభములకు నిల్లైనవాఁడును, మల్లెలు పారిజాతములవంటి నగవుగలవాఁడును, మునిమానసహంసుఁడగు నందునికొడుకు పాదముల యధీనమై నాచిత్తముండుఁగాక.

శ్లో. అరణ్యానీ మార్ద్రస్మితమధురబిమ్బాధరసుధా
సరణ్యా సంక్రాన్తైః స్నపది మదయ న్వేణునినదైః,
ధరణ్యా సాన్ద్రోత్పులక ముపగూఢాఙ్ఘ్రికమలః
శరణ్యానా మాద్య స్స జయతు శరీరీ మధురిమా. 49

టీ. ఆర్ద్ర...సరణ్యా=ప్రేమార్ద్రమైన చిఱునగవుచే ముద్దుగులుకు కావి దొండయందలి అమృతప్రవాహముతోడ, సఙ్క్రాన్తైః=కలిసిన, వేణునినదైః=పిల్లఁగ్రోవిధ్వనులచేత, సపది=అప్పుడే, అరణ్యానీం=అరణ్యసంతతిని, మదయన్=కొరుకొనఁజేయుచున్నదియు, ధరణ్యా=భూమిచేత, సాన్ద్రోత్పులకం=ఆనందపుగగుర్పాటులు గలుగునట్లుగా, ఉప...కమలః=కౌఁగిలింపఁ (స్పృశింపఁ) బడిన యడుగుఁదామరలు గలదియు, శరణ్యానాం=ఎల్లప్రాపులలో, ఆద్యః=మొదటిదగు, సః=ఆ, శరీరీ=తనువు దాల్చిన, మధురిమా=సౌందర్యము, జయతు=అన్నిటికి మిన్నయగుఁగాక.

మ. స్మితబింబాధరమాధురీకలితవంశీనాదమోదంబుచే
నతివిస్ఫూర్తిని గానసం బలరఁ బాదాంభోజసంసక్తిచే
క్షితి రోమాంచము గాంచెనో యని నిత్కరింపం బ్రవర్తించున
చ్యుతుఁ డుద్యన్మధురాభిరూప్యమున సర్వోత్కృష్టుఁడై వర్తిలున్.

తా. నగవు దొలకు మోవిచేఁ బిల్లఁగ్రోవిని నొక్కి యూఁదుచు నడవిని దట్టముగాఁ జేయునదియు, భూమిచే దట్టపుగగుర్పాటుతోఁ గూడునట్లు ఆలింగనము చేయఁబడిన పాదములుగలదియు, ఎల్లప్రాపులకు మొదలైన ఆశరీరము దాల్చిన లావణ్యము అన్నిటికంటె హెచ్చై యున్నది.

*శ్లో. ముగ్ధం స్నిగ్ధం మధురమురలీమాధురీధీరనాదైః
కారంకారం కరణవివశం గోకులవ్యాకులత్వమ్,
శ్యామం కామం యువజనమనోమోహనం మోహనాఙ్గం
చిత్తే నిత్యం నివసతు మహో వల్లవీవల్లభం నః. 50

టీ. ముగ్ధం=సొగసైనదియు, స్నిగ్ధం=మెఱుఁగుగలదియు, మధుర...నాదైః=శ్రావ్యములైనపిల్లఁగ్రోవియొక్క తీయనిమ్రోఁతలచేత, కరణవివశం = ఇంద్రియజ్ఞానమూఢమైన, గోకులవ్యాకులత్వం=వ్రేపల్లెయొక్క కలవరపాటును, కారంకారం=మాటిమాటికిని గలిగించుచున్నదియు, శ్యామం = నల్లనిదియు, కామం = మిక్కిలి, యువ...హనం = తరుణుల చిత్తముల మోహింపఁజేయు శరీరముగలదియు, వల్లవీవల్లభం=గోపికలకుఁ బ్రియమైన, మహః = కృష్ణతేజము, నః=మాయొక్క, చిత్తే=మనమునందు, నిత్యం=ఎల్లప్పుడు, నివసతు=ఉండుఁగాక.

తా. సుందరమైనదియు, మెఱుఁగైనదియు తీయని వేణుగానములచే, గోవులను గోపాలురను పరవశమొందించుచున్నదియు, నల్లనిదియు, యౌవనవంతులైనపురుషుల చిత్తము మరులుకొలుపుచున్నదియు, జగన్మోహనమైన యాకారముగలదియు గోపాంగనలకుఁ బ్రియమైన తేజము మాచిత్తముల నిత్యము వెలయుఁగాక.

శ్లో. విదగ్ధగోపాలవిలాసినీనాం సంభోగచిహ్నాఙ్కితసర్వగాత్రమ్,
పవిత్ర మామ్నాయగిరా మగమ్యం బ్రహ్మ ప్రపద్యే నవనీతచోరమ్.

టీ. విదగ్ధ...నీనాం = జాణలగు గొల్లసొగసుకత్తెలయొక్క, సంభోగ...గాత్రం=కూటమియందలి గుఱుతులు గలిగిన సర్వావయవములు గలదియు, పవిత్రం=పావనమైనదియు, ఆమ్నాయగిరాం=వేదవాక్కులకు, అగమ్యం=పొందరానిదియు, నవనీతచోరం=వెన్న మ్రుచ్చగు, బ్రహ్మ=కృష్ణపరమాత్మను, ప్రపద్యే=ఆశ్రయింతును.

---

*ఈశ్లోకము కొన్నిప్రతులయం దిచ్చటఁ గానరాదు. దీనికిఁ దెలుఁగుపద్యము గూడలేదు. ప్రక్షిప్తమని తోఁచెడి.

మ. నవలావణ్యవిలాసినీనికరనానాబంధసంబంధసం
భవదర్ధాంకశరీరు విశ్వపరమామ్నాయాంతవాచోవిధే
యవిహారుఁ నవనీతచోరుని బవిత్రాచారసంచారునిఁ
భువనాధారుని శాంతిసారుని నిసుం బూజింతు నెల్లప్పుడున్. 51

తా. ఒడలెల్ల జాణలగు గోపకాంతల సంభోగచిహ్నములు గలదియు, సర్వజగత్పావనమైనదియు, వేదములకు సైతము గోచరింపనిదియు, వెన్నదొంగయగు శ్రీకృష్ణపరమాత్మను సేవించెదను.

శ్లో. అన్తర్గృహే కృష్ణ మవేక్ష్య చోరం బద్ధ్వా కవాటం జననీం గతైకా,
ఉలూఖలే దామనిబద్ధ మేనం తత్రాపి దృష్ట్వా స్తిమితా బభూవ. 52

టీ. ఏకా=ఒకగొల్లది, అన్తర్గృహే=గర్భగృహమున, చోరం=వెన్నదొంగయగు, కృష్ణం=కృష్ణుని, అవేక్ష్య=కాంచి, కవాటం=తలుపును, బద్ధ్వా=మూసిపెట్టి, జననీం=వాని తల్లినిగూర్చి, గతా = వెళ్లినదై, ఉలూఖలే – ఱోటియందు, దామనిబద్ధం=త్రాటఁగట్టఁబడిన, ఏనం=ఈకృష్ణుని, తత్రాపి=అచ్చటను, దృష్ట్వా=చూచి, స్తిమితా=భ్రాన్తపడినది, బభూవ=అయెను.

చ. నిలయములో నొకరు నవనీతహరుఁ హరిఁ గాంచి గట్టిగాఁ
తలుపు బిగించి యక్కొడుకుఁ దల్లికిఁ దెల్పఁగఁ బోయి యం దులూ
ఖలగుణబద్ధుఁ డౌనతనిఁ గన్గొని యాజడి వచ్చి రిత్తబా
నలు గని సారె కేక లిడ వర్తిలునాబలుఁదంటఁ గొల్చెదన్. 52

తా. ఒకగొల్లది తనయింటిలో దొంగిలుచున్న వెన్నునిఁజూచి యట్లే తలుపు మూసి వానితల్లితోఁ జెప్పఁబోయి, అచ్చటను, యశోదచే ఱోలఁగట్టి దండింపఁబడువానిని జూచి యాశ్చర్యముచే నొడలెఱుంగక నిలుచుండెను

శ్లో. రత్నస్థలే జానుచరః కుమారః సఙ్క్రాన్త మాత్మీయ ముఖారవిన్దమ్,
ఆదాతుకామ స్తదలాభఖేదా ద్విలోక్య ధాత్రీవదనం రురోద. 53

టీ. జానుచరః=దోఁగాడుచున్న, కుమారః=బాలుఁడైనకృష్ణుఁడు, రత్నస్థలే=రత్నములకట్టడపునేలయందు, సంక్రాంతం=ప్రతిఫలించిన, ఆత్మీయముఖారవిన్దం=తన మోముఁదమ్మిని, ఆదాతుకామః = కైకొనఁదలఁచినవాఁడై, తదలాభఖేదాత్=అది చిక్కలేదనుకినుకతో, ధాత్రీవదనం=దాదిమొగమును, విలోక్య=చూచి, రురోద=ఏడ్చెను.

మ. ఘనరత్నస్థగితావనిఁ నిజముఖాకారంబు పద్మాకృతిం
గనుపట్టం గని నవ్వి తద్గ్రహణకాంక్షం జిన్నికేల్ సాఁచి చే
రనిఖేదంబున జానుయానము దలిర్పఁ దాది సీక్షించి శో
వనుచుం బో రిదునందనందనుని మాయాడింభకుం గొల్చెదన్. 53

తా. ఒక్కనాఁడు, కృష్ణుఁడు రతనములకట్టడపు నేలమీఁద దోఁగాడుచు, అరత్నములలోఁ బ్రతిబింబిత మైనతనమోముఁజూచి, యదియొకవిచిత్రవస్తువని లాగికొనఁబోయి, యదిరాకపోయినందున దాదిమొగము నూచి యేడువసాగెను.

శ్లో. ఆనన్దేన యశోదయా సమదనం గోపాఙ్గనాభి శ్చిరం
సాశఙ్కం బలవిద్విషా సకుసుమైః సిద్ధైః పృథి వ్యాకులమ్,
సేర్ష్యం గోపకుమారకైః స్సకరుణం పౌరైః ర్జనైః ససి్మతం
యో దృష్టః స పునాతు నో మురరిపుః ప్రోత్క్షిప్తగోవర్ధనః. 54

టీ. యశోదయా=యశోదమ్మచేత, ఆనందేన = సంతోషముతోడను, గోపాఙ్గనాభిః=గొల్లపడఁతుకలచేత, సమదనం=మన్మథోద్రేకముతోఁ గూడునట్లును, బలవిద్విషా=ఇంద్రునిచే, చిరం=తడవుగా, సాశఙ్కం = విస్మఁబాటుతోను, సిద్ధైః=దేవతావిశేషులచేత, సకుసుమం=పువ్వులవానతోడను, పృథివ్యా=భూమిచేత, ఆకులం=కలవరముతోఁగూడునట్లును, గోపకుమారకైః=గొల్లపిల్లకాయలచేత, సేర్ష్యం=పరోత్కర్షాసహిష్ణుత్వముతోడను, పౌరైః=ఊరివారలచే, సకరుణం=దయతోడను, జనైః=మిగిలినమాపరులచేత, సస్మితం=చిఱునగవుతోఁ గూడునట్లును, యః = ఏదేవుఁడు, దృష్టః=చూడఁబడెనో, ప్రోత్క్షిప్తగోవర్ధనః=ఎత్తఁబడిన గోవర్ధనపుకొండగల, సః = ఆ, మురరిపుః=కృష్ణుఁడు, నః=మమ్ము, పునాతు=పవిత్రముసేయుఁగాక.

చ. ముదమున నందగోపికలు మోహముతో జనపాలినవ్వునం
ద్రిదశవిభుండు సాధ్వసముతో విరివానల సిద్ధపుంగవుల్
పొదలినయాకులత్వమున భూమియు గోపకుమారు లేపునన్
సదయతఁ బౌరులుం గన రసాధర మెత్తినచక్రి ప్రోచుతన్. 54

తా. ఆనందముతో యశోదయు, మదనవికారముతో గోపికలును, ఇదియేమిరా యనుభీతితో నింద్రుఁడును, పుష్పవర్షముతో సిద్ధులును, మనోవ్యాకులతతో భూమియు, మచ్చరముతో గొల్లపిల్లకాయలును, దయతో నూరివారును, నవ్వుతో నితరులును జూడఁగా గోవర్ధనగిరి నెత్తినకృష్ణుఁడు మమ్ము పాపములఁ బాపి పవిత్రులఁ జేయుఁగాక.

శ్లో. ఉపాసతా మాత్మవిదః పురాణాః
పరం పుమాంసం నిహితం గుహాయామ్,
వయం యశోదాశిశుబాలలీలా
కథాసుధాసిన్ధుషు లీలయామః. 55

టీ. పురాణాః=పూర్వులైన, ఆత్మవిదః=బ్రహ్మవేత్తలైనమునులు, గుహాయామ్=దహరాకాశగుహయందు, నిహితం=ఉంచఁబడిన, పరంపుమాంసం=పరమపురుషుని,

ఉపాసతాం=ధ్యానింతురుగాక. వయం=మేముమాత్రము, యశోదా...సిన్ధుషు = యశోదకొడుకుయొక్క బాల్యవిలాసకథ అనుసమృతసముద్రములయందు, లీలయా మః=విహారము సల్పెదము.

మ. దహరాకాశనివాస మాపరము నాత్మజ్ఞాను లీక్షించి ప్ర
త్యహముం గాంతురు గాక నే నలయశోదాబాలలీలాసుధా
లహరీవీచిపరంపరం గడిసి కొల్లల్ గాఁగఁ గ్రీడించున
న్నహనప్రౌఢిఁ జెలంగుడెందమున నానందంబు సంధించెదన్. 55

తా. ఆత్మస్వరూపవేత్తలైన పూర్వపుముసీశ్వరు లనేకులు హృదయగుహయందలి పరమాత్మను దదేకచిత్తులై ధ్యానింతురుగాక. మేముమాత్రము లీలాగోపబాలుఁడై క్రీడసలుపుచున్న కృష్ణపరమాత్మయొక్క బాల్యమందలి విలాసకథలను సమృతసముద్రములలో నోలలాడెదము.

శ్లో. విక్రేతుకామా కిల గోపకన్యా మురారిపాదార్పితచిత్తవృత్తిః,
దధ్యాదికం మోహవశా దవోచ ద్గోవిన్ద దామోదర మాధ వేతి.

టీ. దధ్యాదికం=పెరుఁగు మొదలగువానిని, విక్రేతుకామా = అమ్మదలఁచిన, గోపకన్యా = గొల్లపడుచు, మురారి...వృత్తిః=శ్రీహరిపాదములయం దుంచఁబడిన మనోవ్యాపారముగలదై, మోహవశాత్ = (కృష్ణునియందలి) మోహమువలన, గోవింద, దామోదర, మాధవ, ఇతి=అని, అవోచత్=కేక వేసెను.

మ. నవలావణ్యవిలాసినీతిలక మానందంబునన్ నందనం
దనపాదార్పితచిత్తవృత్తి మురళీంపన్ నేరకే వీటిలో
నవనీతాదిక మమ్ముచో నుఱుపు జెండం బొరులం గాంచి మా
ధవ గోవింద ముకుంద కృష్ణ యను నుద్యన్మోహవిభ్రాంతితోన్. 56

తా. ఒకగొల్లపడుచు, పెరుఁగు పాలు నమ్మఁబోయి ఎప్పుడు కృష్ణునియందే మరులుకొనియుండును గాన కృష్ణునియందలిమోహముచే 'పెరుఁగోయమ్మ పెరుఁగు' అని పిలువవలసినదియై 'గోవిందా దామోదరా మాధవా' యని కేక లిడఁ దొడంగెను.

శ్లో. ఉలూఖలం వా యమినాం మనో వా
గోపాఙ్గనానాం కుచకుట్మలం వా,
మురారినామ్నః కలభస్య నూన
మాలాన మాసీ త్త్రయ మేవ భూమౌ. 57

టీ. మురారినామ్నః=కృష్ణుఁడనెడి, కలభస్య=ఏనుఁగుగున్నకు, ఉలూఖలంవా=యశోదయింటిలోనిఱోలు గాని, యమినాం=యోగులయొక్క, మనోవా=చిత్త

ముగాని, గోపాఙ్గనానాం=గొల్లవనితలయొక్క, కుచకుట్మలం వా=చను మొగ్గగాని, భూమౌ=భూమియందు, త్రయమేవ=రెండుమూఁడే, ఆలానం=కట్టుకంబము, ఆసీత్=ఆయెను.

చ. మునిజనమానసాంబురుహముం బశుపాలకబాలికామణీ
స్తనవనజాతకోరకవితానములూఖలముఁ మురారిమో
హనకలభంబు నిల్పుటకునై విలసిల్లినకట్టుఁగంబముల్
దనరెడు నొండురెండు సివి దక్కఁ ధరాస్థలిఁ గల్గనేర్చునే. 57

తా. ఎట్టివారలకును వశపడుచుకోనలవిగాని కృష్ణుఁడనుకొదమఏనుఁగునకు యశోదయింటిలోనిఱోలుగాని, యోగులచిత్తముగాని, గోపికలచనుబంతులుగాని యిటుల రెండు మూఁడు దప్ప వేఱే బంధనస్థానములులేవు. వీనికి నిత్యసన్నిహితుఁడై నట్లు మఱియెరికిఁ గాఁడనుట.

శ్లో. కరారవిన్దేన పదారవిన్దం ముఖారవిన్దే వినివేశయన్తమ్,
వటస్య పత్త్రస్య పుటే శయానం బాలం ముకున్దం మనసా స్మరామి.

టీ. కరారవిన్దేన=కేలుదామరచే, పదారవిన్దం=అడుగుఁదామరను, ముఖారవిన్దే=మోముఁదామరయందు, వినివేశయంతం=చొనుపుకొనుచున్నవాఁడును, వటస్య=మఱ్ఱిచెట్టుయొక్క, పత్త్రస్య=ఆకుయొక్క, పుటే=దొన్నెయందు, శయానం=పండియున్న, బాలం=బాలుఁడగు, ముకున్దం=కృష్ణుని, మనసా=చిత్తముతోడ, స్మరామి=తలఁచెదను.

శా. కేలుందామరచేఁ బదాబ్జ మెలమిం గీలించి నెమ్మోముపై
వాలింగ్ నిల్పి వటప్రవాళమృదుశయ్యం బొల్చునబ్బాలునిన్
లీలాలోలవిశాలలోచనుని లాలిం బెట్టి లాలించుచున్
జోలల్ పాడుయశోదభాగ్యమునకే జోహారు గావించెదన్. 58

తా. కేలుదమ్మిచే నడుగుఁదమ్మిని మోముదమ్మి నిడుకొని మఱ్ఱియాకుదొప్పయందు నిదురఁగూరియున్న కుమారబాలుఁడగువెన్నుని మదిలోఁ జింతించెదను.

శ్లో. శమ్భో స్వాగత మాస్యతా మిత ఇతో వామేన పద్మాసన
క్రౌఞ్చారే కుశలం సుఖం సురపతే విత్తేశ నో దృశ్యసే,
ఇత్థం స్వప్నగతస్య కైటభజితః శ్రుత్వా యశోదా గిరః
కిం కిం బాలక జల్పసీతి రచితం ధూధూకృతం పాతు నః. 59

టీ. హే శమ్భో=ఓయీశ్వర, స్వాగతం=సుఖముగవచ్చితివా? పద్మాసన=ఓబ్రహ్మా, ఇత ఇతః వామేన=ఇటుల యెడమప్రక్కను, ఆస్యతాం=కూర్చుండుము. క్రౌఞ్చారే=కుమారా, కుశలం=క్షేమమా? సురపతే=ఇంద్రా, సుఖం=సుఖముగలదా? విత్తేశ=కుబేరా, నో దృశ్యసే=మాచేఁ జూడఁబడవు. ఇత్థం=ఈలాగున, స్వప్నగతస్య=నిద్రించి

యున్న, కైటభజితః=కృష్ణునియొక్క, గిరః=కలవరింతమాటలను, శ్రుత్వా=విని, యశోదా=యశోద, హే బాలక=ఓబిడ్డా, కింకిం=ఏమేమి, జల్పసి=పలవరించెదవు. ఇతి=అని, రచితం=చేయఁబడిన, థూథూకృతం=పీడాపనోదకమైన 'థూంథూ' అను నిష్ఠీవనశబ్దము, నః=మమ్ము, పాతు=రక్షించుఁగాక.

మ. హర రారమ్ము శుభంబె డాపలను భాషాధీశ కూర్చుండుమా
పరిణామంబె కుమార యింద్ర సుఖమే పౌలస్త్య వీక్షింపమే
సరణిన్ నిన్ననఁగా యశోద విని వత్సా యేమి యేమంచు ని
ద్దురను బూచ్చినకృష్ణుపై నిడినథూంథూకారముల్ ప్రోచుతన్. 59

తా. రుద్రా! సుఖముగావచ్చినావా? బ్రహ్మా! ఇట్లెడమవైపునఁ గూర్చుండుము. కుమారా! నీవు మేలా? ఇంద్రా! సౌఖ్యమా? కుబేరా! ఏమి బొత్తిగా అగపడుటేలేదు. అనికృష్ణుఁడు నిదురలోఁ గలవరింపఁగా, యశోద వచ్చి ఏమిరా కలవరించుచున్నావు నాయనా యని పీడాపరిహారమునకుఁ గాఁ జేసిన థూథూకారము మమ్ముఁ గాపాడుఁగాక.

అవ. కవి యీశ్లోకంబున యశోదాశ్రీకృష్ణుల ప్రశ్నోత్తరముల వర్ణించు చున్నాఁడు.—

శ్లో. మాతః కిం యదునాథ దేహి చషకం కిం తేన పాతుం పయ
స్తన్నాస్త్యద్య కదాస్తి వా నిశి నిశా కా వాఽన్ధకారోదయః,
ఆమీల్యాక్షియుగం నిశాప్యుపగతా దేహీతి మాతుర్ముహు
ర్వక్షోజాంశుకకర్షణోద్యతకరః కృష్ణస్స పుష్ణాతు నః. 60

టీ. కృష్ణుఁడు, హే మాతః=ఓ యమ్మా అని పిలువ, యశోద, హే, యదునాథ=ఓయాదవులరాజా, కిం=ఏమిరా, (కృ) చషకం=నాకూజాను, దేహి=తెమ్ము. (య) తేన=దానితో, కిం=ఏమిపని? (కృ) పయః=పాలను, పాతుం=త్రాగుటకు, (య) తత్=(అగిన్నె) ఆపాలు, అద్య=ఇప్పుడు, నాస్తి=లేవు. (కృ) కదా=ఎప్పుడు, అస్తి వా=ఉండును. (య) నిశి=రాత్రియందు, (కృ) నిశా=రాత్రియన, కా=ఏది? (య) అన్ధకారోదయః=చీఁకటిపడుట, (అనఁగానే) అక్షియుగం=రెండుకన్నులను, ఆమీల్య=గట్టిగా మూసికొని, నిశాపి=రాత్రియు, ఉపగతా=వచ్చినది. దేహి=పాలగిన్నె తెమ్ము. ఇతి=అని, మాతుః=తల్లి యగు యశోదయొక్క, వక్షోజాంశుకకర్షణోద్యతకరః=పైఁటకొంగును లాగుటకై చాఁచఁబడిన చేయిగల, సః=ఆ, కృష్ణః=శ్రీకృష్ణుఁడు, నః=మమ్ము, పుష్ణాతు=పోషించుఁగాక.

ఉ. అమ్మ యదేమిరా యదుకులాగ్రణి గిన్నె యొసంగు మేల పా
లిమ్ముగఁ ద్రావ లేదివు డదెప్పుడు రే యది యెట్టి దంధకా

రమ్మగు నన్నుఁ గన్మొగిచి రాతిని వచ్చెను వేగ పాలు తే
తెమ్మని తల్లిపైఁట వడిఁ దీయుముకుందుఁడు నన్నుఁ బ్రోచుతన్. 60

తా. అమ్మా! ఏమిరా కృష్ణా! నా అపుకొర రమేదీ ఇటులిమ్ము ! ఎందుకురా? పాలుత్రాగవలె. పాలు లేవే. అయిన ఎప్పుడుండును? రాత్రికి. రాత్రియనఁగా నెట్టులుండును. రాత్రివచ్చినచోఁ జీఁకటిపడును. అని తల్లియనఁగానే రెండుకన్నులు గట్టిగా మూసికొని, అమ్మా రాత్రివచ్చినది. నాపాలగిన్నె నియ్యవే యని మఱుగు సేయుచు యశోదపైఁటకొంగుప ట్టి లాగుచున్న కృష్ణుఁడు మమ్ముఁ బ్రోచుఁగాక.

శ్లో. కాళిన్దీపులినోదరేషు ముసలీ యావద్గతః ఖేలితుం
తావత్కార్పరికం పయః పిబ హరే వర్ధిష్యతే తే శిఖా,
ఇత్థం బాలతయా ప్రతారణపరాః శ్రుత్వా యశోదాగిరః
పాయాన్నః స్వశిఖాం స్పృశన్ ప్రముదితః క్షీరేఽర్ధపీతే హరిః

టీ. హరే=కృష్ణా, ముసలీ=బలరాముఁడు, కాళిన్దీపులినోదరేషు=యమునయొండలి యిసుకతిప్పల=నడుమ, యావత్ = ఎంతలో, ఖేలితుం = ఆడుకొనుటకొఱకు, గతః=వెళ్లెనో, తావత్ = వాఁడు వెళ్లి వచ్చులోపల, కార్పరికం = గిన్నెలోనున్న, పయః=పాలను, పిబ=త్రాగుము. తే=నీయొక్క, శిఖా=జుట్టు, వర్ధిష్యతే=పెరుగును. ఇత్థం=ఇట్లు, బాలతయా=కుఱ్ఱయగుటచేత, ప్రతారణపరాః=మోసపుచ్చుటకై పలుకఁబడిన, యశోదాగిరః=యశోదమాటలను, శ్రుత్వా=విని, ప్రముదితః=ఆనందముఁ బొందినవాఁడై, క్షీరే=పాలు, అర్ధపీతే=సగము గ్రోలఁబడినదికాఁగా, స్వశిఖాం=తన జుట్టును, స్పృశన్=తడవుకొనుచున్న, హరిః=కృష్ణుఁడు, నః=మమ్ము, పాయాత్= రక్షించుఁగాక.

ఉ. హేళితనూభవాపులినహేలఁ జరించుబలుండు రాకముం
బాలక పైఁడిగిన్నెఁ గలపాల్ వెస నానుము గొప్పవెండ్రుక
ల్గ్రాలు నటన్న నందసతిలాలనమాటల కుబ్బి సామిపాల్
గ్రోలుచుఁ జుంచుఁ జూచికొనుగోపకుమారుఁడు నన్నుఁ బ్రోచుతన్.

తా. కృష్ణా! అన్న యమునకుఁ బోయి ఆడుకొని వచ్చులోపల పాలన్నియు నీవే త్రాగివేయుము. పాలు ఎంతగా త్రాగిన జుట్టు అంతపొడుగుగాఁ బెరుగును. అను యశోదమాటలు విని యుబ్బినవాఁడై, గిన్నెఁ బట్టుకొని పాలు సగపడఁద్రాగి సిగ దడవి చూచుకొను చిన్నికృష్ణుఁడు మమ్ముఁ గాపాడుఁగాక.

శ్లో. కైలాసో నవనీతతి క్షితి రియం ప్రాగ్జగ్ధమృల్లోష్టతి
క్షీరోదోఽపి నిపీతదుగ్ధతి లసత్స్మేరే ప్రఫుల్లే ముఖే,

మాత్రాఽజీర్ణధియా దృఢం చకితయా నష్టాఽస్మి దృష్టః కయా
ధూధూ వత్సక! జీవ జీవ చిర మిత్యుక్తోఽవతాన్నో హరిః. 62

టీ. లసత్స్మేరే=ప్రకాశించుచిఱునగవుగల, ముఖే=నోరు, ప్రఫుల్లేసతి=తెఱవఁబడినదగుచుండఁగా, కైలాసః=వెండికొండ, నవనీతతి=నిత్యము దినుచున్న వెన్నముద్దవలెనయ్యెను. ఇయమ్=ఈ, క్షితిః=భూమి, ప్రాగ్దగ్ధమృల్లోష్టతి=మునుపుదిన్న మన్నుగడ్డవలెనగుచున్నది. క్షీరోదోఽపి=పాలకడలియు, నిపీతదుగ్ధతి=త్రాగఁబడినపాలవలెనగుచున్నది, అజీర్ణధియా=అఱుగకుండునని తలఁపుతో, దృఢం=మిక్కిలి, చకితయా=భయపడిన, మాత్రా=తల్లిచేత, నష్టా=విపన్నురాలను, అస్మి=అయితిని. వత్సక=బిడ్డా, కయా=ఎవతెచేత, దృష్టః=చూడఁబడితివిరా. ధూధూ, (అనుకరణము) చిరం=తడవుకాలము, జీవజీవ=బ్రదుకుముబ్రదుకుము. ఇతి=అని, ఉక్తః=పలుకఁబడిన, హరిః=శ్రీకృష్ణుఁడు, నః=మమ్మును, అవతాత్=రక్షించుఁగాక.

చ. తనిచిననవ్వునెమ్మొగమునన్ ధర భక్షితమృత్తుగాఁ బయో
వనధి నిపీతదుగ్ధమునస్థితిగా రజతాద్రి వెన్నగాఁ
గని భయభ్రమం జెల్ల నేచెలువ గాంచెనొ దృష్టిగ సంచు నంబదీ
వనమును ధూత్కృతుల్ నియప వర్తిలుపాపనిప్రాపుఁ గాంచెదన్. 62

తా. యశోద, కృష్ణుఁడు మన్నుఁ దిన్నాఁడని విని రావించి చూపు మనఁగా వాఁడు నవ్వుచు నోరు తెఱచి చూపఁగా మెయు వానికడుపులో సమస్తబ్రహ్మాండమును గానిపించెను. అదిమాచి యశోద అందున్న కైలాసపర్వతమును వాఁడు దిన్న వెన్నముద్దయనుకొనెను. భూమిని మాచి వాఁడుదిన్న మట్టిగడ్డ యనుకొనియెను. పాలసముద్రమును వాఁడు రోజు త్రాగినపాలుగాఁ దలఁచెను. ఇట్లు తలఁచి భయపడి, అయ్యో నేచచ్చిపోయితినే కొడుకా యెవరు నిన్ను చూచిరా, యిట్లజీర్ణముచేసినది? ధూధూ, చిరంజీవ, చిరంజీవ యని రక్షపెట్టెను. ఇట్టికృష్ణుఁడు మమ్ముఁ గాచుఁగాక.

శ్లో. కిఞ్చిత్కుఞ్చితలోచనస్య పిబతః పర్యాయపీతం స్తనం
సద్యః ప్రస్నుతదుగ్ధబిన్దు మపరం హస్తేన సమ్మార్జతః,
మాత్రైకాఙ్గులిలాలితస్య చుబుకే స్మేరాననస్యాధరే
శౌరేః క్షీరకణాన్వితా నిపతితా దన్తద్యుతిః పాతు నః. 63

టీ. కిఞ్చి...నస్య=కొంచెముప్రక్కకుఁ ద్రిప్పఁబడినకన్నులుగలవాఁడును, పర్యాయపీతస్తనం=ఒకటివెంటనొకటిని కుడువఁబడిన స్తనమును, పిబతః=త్రాగుచున్నవాఁడును, సద్యః=అప్పుడే, ప్రస్నుతదుగ్ధబిందుం=కాఱిన పాలచుక్కలుగల, అపరం=మఱియొకచన్నును, హస్తేన=చేతితో, సమ్మార్జతః=రాయుచున్న వాఁడును, మాత్రా=

తల్లిచేత, చుబుకే=గడ్డమందు, ఏకాఙ్గులిలాలితస్య=ఒకవ్రేలిచేబుజ్జగింపఁబడినవాఁడును, స్మేరాననస్య=చిఱునగవుగల, శౌరేః=కృష్ణునియొక్క, అధరే=పెదవియందు, నిపతితాః=పడిన, క్షీరకణాన్వితాః=పాలచుక్కలతోఁగూడిన, దన్తద్యుతిః=పండ్లరంగు, వః=మిమ్ముల, పాతు=రక్షించుఁగాక.

చ. ఒకకుచ మాని పాల్ గురియునొక్కకుచం బొకకేలఁ బూని యా
ముకులితనేత్రుఁడై జనని ముద్దునకుం జుబుకంబు వ్రేలఁ జి
ట్టిముగ నంటి మోచిఁ బ్రకటం బగులేనగ వొప్పు శౌరి దు
గ్ధకణసమేత దంత రుచితత్పరత న్ననుఁ బ్రోచుఁగావుతన్. 63

తా. ఒకటివెంట నొకటి వరుసగా నందుకొని త్రాగుచుండక, ఒక చన్ను త్రాగుచు, పాలచుక్కలం గాఱుచున్న వేఱొకచన్నును చేతఁదాఁకుచు చూపునడ్డము త్రిప్పి, గడ్డముమీఁద వ్రేలిడి తల్లి వినోదపఱచుచుండఁ జిఱునవ్వు నవ్వుచున్నకృష్ణుని పాలచుక్కలతోఁగూడిన తెల్లని దంతకాంతి మమ్ముఁ గాపాడుఁగాక.

శ్లో. ఉత్తుఙ్గస్తనమణ్డలోపరిలసత్ప్రాలమ్బముక్తామణే
రన్తర్బిమ్బిత మిన్ద్రనీలనికరచ్ఛాయానుకారిద్యుతేః,
లజ్జావ్యాజ ముపేత్య నమ్రవదనా స్పష్టం మురారే ర్వపుః
పశ్యన్తీ ముదితా ముదేఽస్తు భవతాం లక్ష్మీ ర్వివాహోత్సవే. 64

టీ. వివాహోత్సవే=పెండ్లిసంబంధమందు, లజ్జావ్యాజం=సిగ్గుఅనుసాకును, ఉపేత్య=పొంది, నమ్రవదనా=తలవంచుకొనినదై, ఉత్తుఙ్గ...మణేః=ఉన్నతమైనచనుకట్టుమీఁద మెఱయుచు వ్రేలుచున్న ముత్తెపుకొలికిపూసయొక్క, అంతః=నడుమ, బిమ్బితం=ప్రతిఫలించిన, ఇంద్ర...ద్యుతేః=ఇంద్రనీలమణిరాశియొక్క కాంతినిబోలుచున్న కాంతిగల, మురారేః=శ్రీకృష్ణునియొక్క, వపుః=శరీరమును, స్పష్టం=విశదముగా పశ్యన్తీ=చూచుచున్నదై, ముదితా=సంతసించిన, లక్ష్మీః=రుక్మిణీరూపయగులక్ష్మి, భవతాం=మీకు, ముదే=సంతసముకొఱకు, అస్తు=అగుఁగాక.

మ. హరినీలచ్ఛవి గేరుశౌరిమృదుదేహచ్ఛాయ వక్షోరుహో
పరిముక్తామణియందుఁ గన్పడఁ ద్రపావ్యాజంబునం బెండ్లికూఁ
తురు దాఁ గాన్పున మోము వాంచికొని సంతోషస్థితిం జెందు నిం
దిర మాకీవుత సిష్టసంపద దయాదృష్టిన్ విలోకించుచున్. 64

తా. రుక్మిణీకృష్ణుల పెండ్లియందు రుక్మిణి తనయురమున వ్రేలుహారము నడిమిముత్తెపుఁబూసయందుఁ బ్రతిబింబించిన కృష్ణుని నల్లనిమేనికాంతిని సిగ్గను నొకసాకుచేఁ దలవంచుకొని యట్టిచూచి యానందించు రుక్మిణీరూపిణియగు లక్ష్మి మీసేమము కొఱకగుఁగాక.

శ్లో. కృష్ణే నామ్బ గతేన రన్తు మధునా మృద్భక్షితా స్వేచ్ఛయా
తథ్యం కృష్ణ క ఏవ మాహ ముసలీ మిథ్యామ్బ పశ్యాననమ్,
వ్యాదేహీతి విదారితే శిశుముఖే దృష్ట్వా సమస్తం జగ
న్మాతా యస్య జగామ విస్మయపదం పాయాత్స నః కేశవః. 65

టీ. హేఅమ్బ=ఓయమ్మా, రన్తుం = ఆడుటకొఱకు, గతేన=వెళ్లిన, కృష్ణేన=శ్రీకృష్ణునిచేత, అధునా=ఇప్పుడు, స్వేచ్ఛయా=ఇష్టముకొలఁది, మృత్=మన్ను, భక్షితా=తినఁబడినది, (అని రాముఁడు యశోదకుఁ జెప్పఁగా నామె) కృష్ణ=కృష్ణుఁడా, తథ్యం=మన్ను దిన్నది నిజమేనా, (అనియడుగ) కృష్ణుఁడు, కః=ఎవఁడు, ఏవం=ఇట్లు, ఆహ=చెప్పెను. (యశోద) ముసలీ=బలరాముఁడు చెప్పినాఁడు. (కృ) అమ్బ=అమ్మా, మిథ్యా=ఇదికల్లమాట. ఆననం=మొగమును, పశ్య=చూడుము, (యశోద) వ్యాదేహీతి=తెఱువుమనఁగా, విదారితే=తెఱవఁబడిన, శిశుముఖే=బిడ్డనోటియందు, సమస్తం జగత్=ఎల్లలోకములను, దృష్ట్వా=చూచి, యస్య=ఏకృష్ణునియొక్క, మాతా=తల్లి, విస్మయపదం=ఆశ్చర్యస్థానమును, జగామ=పొందెనో, సః=ఆ, కేశవః=కృష్ణుఁడు, నః=మమ్మును, పాయాత్=రక్షించుఁగాక.

మ. మను భక్షించితె కృష్ణ యెవ్వ రని రమ్మా యన్న యన్నాఁడు గ
ల్గాను నామోము గదకల్ల చూపు మనుచుఁ నోరెత్త విశ్వంబు లె
ల్లను గన్పించిన నింతపెల్లఁ డిన నేలా గయ్యె నాశ్చర్య మం
చును వీక్షించుయశోదఁ గాంచి నగుకృష్ణుం గాంతు నశ్రాంతమున్.

తా. బలరాముఁడువచ్చి, అమ్మా మనకృష్ణుఁడు ఆడుకొనఁబోయి, ఇష్టము వచ్చినట్లు మన్నుఁదిన్నాఁడు. అని చెప్పఁగా, యశోద, ఏమిరా కృష్ణా నిజమేనా? యన, లేదమ్మా, ఎవరు చెప్పిరి? రాముఁడు. అది కల్లమాట. కావలసిన నానోరుఁజూడుము. అని తెఱచిచూప, వానికడుపులో నెల్లలోకములు గాంచి తల్లి యాశ్చర్యపడియెను. అట్టికృష్ణుఁడు మమ్ముఁ గాపాడుఁగాక.

అవ:—ఈ శ్లోకమునందు శ్రీకృష్ణుఁడు రోహిణీనక్షత్రమందుఁ బుట్టెను గావున దాని నుత్ప్రేక్షించుచున్నాఁడు.—

శ్లో. స్వాతీ సపత్నీ కిల తారకాణాం ముక్తాఫలానాం జననీతి రోషాత్,
సా రోహిణీ నీల మసూత రత్నం కృతాస్పదం గోపవధూకుచేషు.

టీ. తారకాణాం=చుక్కలకు, సపత్నీ=సవతియగు, స్వాతీ=స్వాతి, ముక్తాఫలానాం=ముత్తెములకు, జననీకిల=తల్లిగదా, (పుట్టించునది) ఇతి=అని, రోషాత్=మత్సరమువలన, సా=ఆ, రోహిణీ=అనునక్షత్రము, గోపవధూకుచేషు=గొల్లతలచనులయందు, కృతాస్పదం=కాఁపురమున్న, నీలం=నల్లని, రత్నం=మణిని, అసూత=కనెను.

ఉ. తారల కెల్లనుర్వి సవతి దా నగుస్వాతి విశుద్ధమౌక్తికో
దారఘృణుల్ గనం గని నిజాత్మ ననూయ వహించి రోహిణీ
తారక గాంచె గోపవనితా కుచకోరకహారసంతతి
జేరినకృష్ణనాయకమణిన్ రవికోటిఘృణిన్ ముదంబునన్. 66

తా. నక్షత్రముల కెల్ల సవతియగు స్వాతి ముత్యముల నీనుచున్నది. అనుచ్చరమున రోహిణియను నక్షత్రము, గోపికలచన్నుల యందు వ్రేలుచున్న హారమందలి నల్లని నాయకమణి నొకదానిని గనెను. (రోహిణీనక్షత్రమందు కృష్ణుఁడు జన్మించెనని భావము) నక్షత్రములన్నియుఁ జంద్రునకు భార్యలని లోకప్రతీతి. ఇందుచేతన ముత్యముల కన్నను రత్నము విశేషము గాన స్వాతికన్న రోహిణి యాధిక్యత గాంచెను. స్వాతిముత్యములు గనుట.—స్వాతికార్తెయందు గురియు వర్షబిందువులు ముత్యములగునని ప్రసిద్ధముగ రత్నశాస్త్రాదులయందుఁ జెప్పఁబడినది. మఱియు స్వాతి, ముక్త=ముక్తి వడసిన వారలకు, అఫల=ఫలము గాని వారలఁ గనుచున్నది. ఈరోహిణియో ముక్తులకు ఫలరూపమైన నీలమణి నీనుచున్నది. అనియును ఒక భావము ధ్వనించుచున్నది.

శ్లో. నృత్యన్త మత్యన్తవిలోకనీయం కృష్ణం మణిస్తమ్భగతం మృగాక్షీ,
నిరీక్ష్య సాక్షాదివ కృష్ణ మగ్రే ద్విధా వితేనే నవనీత మేకమ్. 67

టీ. మృగాక్షీ=యశోద, నృత్యన్తం=గంతులిడుచున్న, అత్యన్తవిలోకనీయం=మిగుల చూడఁదగిన, మణిస్తమ్భగతం=రత్నపుఁగంబమందుఁ బ్రతిఫలించిన, కృష్ణం=కృష్ణుని, అగ్రే=ముందర, సాక్షాదివ=ప్రత్యక్షముగా, నిరీక్ష్య=చూచి, ఏకం=ఒక్క, నవనీతం=వెన్నముద్దను, ద్విధా=రెండుగా, వితేనే=భాగించెను.

మ. ప్రకటానందవిచిత్రనాట్యపరుఁ డౌ బాలున్ విలోకించుచుం
జకితాలోకకురంగలోచన మణిస్తంభంబులో నిక్కమై
నకుమారుం బలె దోఁచు నీడఁ జెలువొందం గాంచి భాగించె నా
త్మకరాంభోజమునందు నున్న నవనీతం బయ్యెడన్ రెండుగన్. 67

తా. యశోద కృష్ణుఁడు మనోహరముగా గంతులిడి యాడుచుండ, వానికి వెన్నఁగుడుపవచ్చి రత్నస్తంభమున నున్న వానినీడను చూచి నిజముగా నిద్దఱుకృష్ణు లని భ్రమసి, చేతిలోని వెన్నముద్దను రెండుగా విఱిచి యీయఁబోవుచున్నది.

శ్లో. వత్స జాగృహి విభాత మాగతం జీవ కృష్ణ శరదాంశతం శతం,
ఇత్యుదీర్య సుచిరం యశోదయా దృశ్యమానవదనం భజామహే.

టీ. వత్స=కుమార, విభాతం=తెల్లవాఱుటు, ఆగతం=వచ్చెను. జాగృహి=నిద్ర లెమ్ము. కృష్ణ=కృష్ణుఁడా! శరదాంశతం=నూఱేండ్లు, జీవ=బ్రదుకుము. ఇతి=ఇట్లు,

ఉదీర్య=పలికి, యశోదయా=యశోదచేత, సుచిరం=చాలకాలము, దృశ్యమానవద నం=చూడఁబడిన మొగముగల కృష్ణుని, భజామహే=సేవించెదను.

ఉ. వెన్నయుఁ బాలుఁ ద్రాగుచును వేగము లెమ్ము కుమార తెల్లవా
ఱె న్ననుఁ గన్నతండ్రి నిదురింపకు లే పనివేలయేఁ ద్దు నీ
కు న్నెఱయాయు నయ్యొంచు ముకుంద యటన్న యశోదఁ జూచునా
వెన్నునిముద్దునెమ్మొగము వేడుక మీఱ భజింతు మెప్పుడున్. 68

తా. ప్రొద్దునఁనే లేచి యశోద కృష్ణా, తెల్లవాఱినది. ఇఁక నిద్రలేవరాయని లేపి చిరంజీవ అని రక్షపెట్టి చాలసేపు స్నేహముతోఁ జూడఁబడిన కృష్ణుని సేవించెదము.

శ్లో. ఓష్ఠం జిఘ్రన్ శిశు రితి ధియా చుమ్బితో వల్లవీభిః
కణ్ఠం గృహ్ణన్నరుణితపదం గాఢ మాలిఙ్గితాఙ్గః,
దోర్భ్యాం లజ్జాపద మభిమృశ న్నఙ్క మారోపితాత్మా
ధూర్తస్వామీ హరతు దురితం దూరతో బాలకృష్ణః. 69

టీ. వల్లవీభిః=గొల్లతలచేత, శిశుః ఇతి ధియా=పిల్లవాఁడను తలఁపుతో, చుమ్బితః=ముద్దుగొనఁబడినవాఁడై, ఓష్ఠం=మోవిని, జిఘ్రన్=కొఱుకువాఁడును. ఆలి ఙ్గితాఙ్గః=కౌఁగిలించుకోఁబడిన శరీరముగలవాఁడై, అరుణితపదం=ఎఱ్ఱనైనతావుగలుగు నట్లు, కణ్ఠం=మెడను, గాఢం=గట్టిగా, గృహ్ణన్=గ్రహించువాఁడును, అఙ్కం=తొడను, ఆరోపితాత్మా=ఎక్కించుకొనఁబడిన యొడలుగలవాఁడై, దోర్భ్యాం=బాహువులతో, లజ్జాపదం=మఱుఁగుపట్టును, అభిమృశన్= తాఁకుచున్నవాఁడు, ధూర్త స్వామీ=విటనాయకుఁడునగు, బాలకృష్ణః=చిన్నికృష్ణుఁడు, దురితః=పాపమును, దూరతః=దూరముగా, హరతు=పోఁగొట్టుఁగాక.

ఉ. బాలుఁ డటంచు ముద్దు లిడుబాలలఁ బట్టుక మోవి నొక్కి కెం
గేలఁ దెమల్చి మన్మథనికేతన పంకముమీఁద నుంపఁ జాల్
చాలు నటంచు నెత్తికొనఁ జన్గవఁ బట్టుక కౌఁగిలించుగో
పాలకధూర్తశేఖరుఁడు పాపముఁ గాచి కృతార్థు జేయుతన్. 69

తా. గొల్లతలు బాలుఁడని తలఁచి ముద్దుఁగొనఁబోఁగాఁ బెదవిగొఱికెను. కౌగి లించుకోఁగాఁ గట్టిగా మెడఁ బట్టి కౌఁగిలించెను. ఒడిలోఁ గూర్చుండఁ బెట్టుకోఁగా మర్మదేశములఁ దడవెను. ఇట్టి గడుసుపనులు చేయువిటరాజు మాపాపములఁ బాఱఁ దోలుఁగాక.

శ్లో. ఏతే లక్ష్మణ జానకీవిరహితం మాం ఖేదయన్త్యమ్బుదా
మర్మాణీవ చ ఘట్టయ న్త్యల మమీ క్రూరాః కదమ్బానిలాః,
ఇత్థం వ్యాహృతపూర్వజన్మచరితం యో రాధయా వీక్షితః
సేర్ష్యం శఙ్కితయా స న స్సుఖయతు స్వప్నాయమానో హరిః. 70

టీ. హేలక్ష్మణ=ఓయిలక్ష్మణుఁడా, ఏతే=ఈ, అమ్బుదాః=మబ్బులు, జానకీవిరహితం=సతతో నెడఁబాసిన, మాం=నన్ను, ఖేదయన్తి=శోకపెట్టుచున్నవి. క్రూరాః=క్రూరములైన, అమీ=ఈ, కదమ్బానిలాః=కడిమిచెట్లయందలి గాడ్పులు, మర్మాణి=ఆయుఃస్థానములను, అలం=మిక్కిలి, ఘట్టయన్తిచ=నొవ్వఁజేయుచున్నవి, ఇత్థం=ఇట్లు, వ్యాహృతపూర్వజన్మచరితం యథాతథా=పలుకఁబడిన తొలిపుట్టువుయందలి కథలుగలుగునట్లుగా, స్వప్నాయమానః=నిదురలోఁ గలువరించుచున్నవాఁడై, యః=ఏకృష్ణుఁడు, శఙ్కితయా=సవతియొకతె పేరు వాడుటచే ననుమానపడిన, రాధయా=రాధచేత, సేర్ష్యం=రోషముతోఁ గూడునట్లుగా, వీక్షితః=చూడఁబడెనో, సః=ఆ, హరిః=కృష్ణుఁడు, వః=మమ్ము, సుఖయతు=సుఖింపఁజేయుఁగాక.

శా. అన్నా లక్ష్మణ జానకీరహితు నన్నంభోధరశ్రేణి యీ
నన్నంప్రున్వలిగాలి మర్మములు నొంచం జొచ్చె నంచుం బురా
ఖిన్నత్వంబు వచింప నీను వెఱపుం గీల్కొన్నచిత్తంబుతోఁ
దన్నుఁ రాధిక గాంచఁగాఁ గలవరింతం బూన్చువాఁ డేలుతన్. 70

తా. లక్ష్మణా సీతావియోగము నొందిననన్ను ఈ మేఘములు చల్లగాడ్పులును బాధించుచున్నవిరా, యని వెనుకటిపుట్టువుయందలి గాథలఁ గలువరించి, రాధచేఁ గోపముతోఁ జూడఁబడినకృష్ణుఁడు మమ్ము సుఖపెట్టుఁగాక.

శ్లో. ఓష్ఠం ముఞ్చ హరే బిభేమి భవతా పానై ర్హతా పూతనా
కణ్ఠాశ్లేష మముం జహీహి దలితా వాలిఙ్గనే నార్జునౌ,
మా దేహి చ్ఛురితం హిరణ్యకశిపు ర్నీతో నఖైః పఞ్చతా
మిత్థం వారితరాత్రికేళి రవతా ల్లక్ష్మ్యాపహాసా ద్ధరిః. 71

టీ. హే హరే=ఓవిష్ణూ, ఓష్ఠం=పెదవిని, ముఞ్చ=విడుము. బిభేమి=భయపడుచున్నాను, భవతా=నీచేత, పూతనా=పూతనయనురక్కసి, పానైః=చీఁకుటలచేత, హతా=చంపఁబడినది. అముం=ఈ, కణ్ఠాశ్లేషం=కౌఁగిలింతను, జహీహి=వదలుము, ఆలిఙ్గనేన=నీకౌఁగిలింతచేత, అర్జునౌ=మద్దిచెట్లురెండును, దలితౌ=కూల్పఁబడినవి. ఛురితం=గిల్లుటను, మా దేహి=చేయకుము. నఖైః=గోళ్లచేత, హిరణ్యకశిపుః=హిరణ్యకశిపువను రక్కసుఁడు, పఞ్చతాం=మృతిని, నీతః=పొందింపఁబడెను. ఇత్థం=ఇట్లు, లక్ష్మ్యా=లక్ష్మీదేవి (రుక్మిణి) చేత, అపహాసాత్=పరిహాసమువలన, వారితరాత్రికేళిః=అడ్డుకోఁబడిన రాత్రిక్రీడగల, హరిః=కృష్ణుఁడు, అవతాత్=రక్షించుఁగాక.

ఉ. అమ్మకచెల్ల మోవిచపి యానకు పూతన సోలెఁ గ్రోలఁగాఁ
గ్రుమ్మకు ఱొమ్ము బల్మిన ధరం బడె మద్దులు కాన గోటిచేఁ

జిహ్మకుమీా హిరణ్యాక్షధచే మది భీతిలె నంచుఁ దచ్చనల్
బ్రహ్మచుఁ గేళి పోాన్పురముఁ బైకొని కూడినశౌరిఁ గొల్చెదన్. 71

తా. కృష్ణా! నాకు భయమయ్యెడిని. పెదవి గఱచకుము. నీవు వెనుక చనులుపె దవులతోఁ జీకి పూతనను జంపితివి. మెడ విడువుము. పూర్వము నీవు కౌఁగిలించుకోఁగా మద్దులు రెండు కూలిపోయెను. నన్ను గిల్లకుము. ముందు హిరణ్యకశిపుని గోళ్లతోఁ జీజీచంపితివి. ఇట్లు పరిహాసముతో రుక్మిణిచేత రాత్రికేళియందు వారింపఁబడినకృష్ణుఁడు మమ్ము గాచుఁగాక.

శ్లో. రామోనామ బభూవహుంతదబలాసీతేతి హుం *తాం పితు
ర్వాచా పఞ్చవటీతటే విహరత స్తస్యాహర ద్రావణః,
నిద్రార్థం జననీకథా మితి హరే ర్హుఙ్కారతః శృణ్వతః
సౌమిత్రే క్వ ధను ర్ధను రితి వ్యగ్రా గిరః పాన్తు వః. 72

టీ. రామోనామ = రాముఁడనియెడియొకరాజు, బభూవ=ఉండెను. హుం= ఊఁ, తదబలా=వానిపెండ్లాము, సీతేతి=సీతయనిపిలువఁబడును. హుం=ఊఁ, పితుః వాచా=తండ్రియాజ్ఞచేత, పఞ్చవటీతటే=పంచవటిచెంతను, విహరతః=తిరుగుచున్న, తస్య=వానియొక్క, తాం=ఆభార్యయగుసీతను, రావణః=రావణుఁడనువాఁడు, ఆహరత్=దొంగిలించెను. ఇతి=ఇట్లు, నిద్రార్థం=నిదురఁబుచ్చుటకై, జననీకథాం=తల్లిచెప్పుచున్నరామకథను, హుంకారతః=ఊఁకొట్టుచు, శృణ్వతః=వినుచున్న, హరేః=శ్రీకృష్ణునియొక్క, సౌమిత్రే=లక్ష్మణా, ధనుః=విల్లు, క్వ=ఎచ్చట, ధనుః=ధనువు, క్వ=ఎచ్చట, ఇతి=ఇట్లు, వ్యగ్రాః=పరవశములైన, గిరః=మాటలు, వః=మమ్ము, పాంతు=రక్షించుఁగాక.

మ. ఇలలో రాఘవుఁ డొప్పు వానిసతి యయ్యెన్ సీత వారిన్ వనం
బులకుం బంచె గురుం డటందు నిసురం బొందించునయ్యంబవ
ల్కులు దానూఁకొని రావణుండు మహిజం గొంపోయె నా నుల్కి విల్
విలు దే లక్ష్మణ యంచుఁ బల్కుహరియుద్వేలోక్తి నన్ బ్రోచుతన్.

తా. కృష్ణుని నిద్రఁ బుచ్చుటకొఱకు యశోద కథలను అబ్బాయీ! రాముఁడనునొకరాజుండెను. ఆతనికి సీతయనుభార్యగలదు. వానిని వానితండ్రి భార్యతోఁ గూడ నడవికంపెను. వారు పంచవటిదగ్గర మెలఁగుచుండ ఆచ్చట సీతను రావణుఁడనువాఁ డెత్తుకొనిపోయె ననునంతలో లక్ష్మణా! విల్లు, విల్లు తేతెమ్ము అనుకృష్ణునితొందరతోఁగూడినమాటలు మీకు సేమము నిచ్చుఁగాక.

శ్లో. బాలోఽపి శైలోద్ధరణాగ్రపాణి ర్నీలోఽపి నీరన్ధ్రయశఃప్రదీపః,
ధీరోఽపి రాధానయనావబద్ధో జారోఽపి సంసారహరః కుతస్త్వమ్.

* పా. తాం పితుర్వాచా పఞ్చవటీవనే.

టీ. త్వం=నీవు, బాలోఽపి = చిన్నవాఁడవైనను, శైలోద్ధరణాగ్రపాణిః=కొన చేతితోఁ గొండనెత్తినవాఁడవు, నీలోఽపి=నల్లనివాఁడవైనను, నీరన్ధ్రితమఃప్రదీపః =కటికచీఁకటికి (అజ్ఞానమునకు) దీపమవు. ధీరోఽపి = ధైర్యముగలవాఁడవయ్యు, రాధానయనావబద్ధః = రాధకడకన్నులకు లోనైతివి. జారోఽపి=విటుఁడవయ్యును, సంసారహారః=సంసారమోచకుఁడవు, మతః=ఇదియేమో నీమహిమ తెలియఁగము.

ఉ. బాలుఁడవయ్యు శైల మొకపాణితలంబునఁ దాల్చి సల్పఁగాఁ
జాలుట పాపపుంజముల జారుఁడవయ్యు హరించుటల్ మహా
నీలతనుండవయ్యు నతినిర్భరబాధతమోగ్రప్రదీపమై
వ్రాలుట ధైర్యశాలి వయి రాధకుఁ జిక్కుట యెంతగా హరీ! 73

తా. కృష్ణా నీవు బాలుఁడవయ్యు కేళీలీలతోఁ గొండనెత్తితివి. నల్లనివాఁడవయ్యు నజ్ఞానమను చీఁకటిం బాపుదీపమైతివి. ధీరుఁడవయ్యును రాధచూపునకులోఁబడితివి జారుఁడవయ్యు సంసారతారకుఁడవు. ఇది యెట్లో తెలియరాదు.

శ్లో. బాలాయ నీలవపుషే నవకిఙ్కిణీక
జాలాభిరామజఘనాయ దిగమ్బరాయ,
శార్దూలదివ్యనఖభూషణభూషితాయ
నన్దాత్మజాయ నవనీతముషే నమస్తే. 74

టీ. బాలాయ=బాలుఁడును, నీలవపుషే=నల్లనియొడలు గలవాఁడును, నవ...నాయ=క్రొత్తచిఱుగజ్జెలపేరుచే నొప్పు మొలగలవాఁడును, దిగమ్బరాయ=దిసమొలవాఁడును, శార్దూల...తాయ=అందమైన పులిగోరుసొమ్ముచే నలంకరింపఁబడినవాఁడును, నవనీతముషే=వెన్నదొంగయగు, నన్దాత్మజాయ=నందునికొడుకగు, నీకొఱకు, నమః= నమస్కారము.

చ. అలరుపసిండికంకణము లందెలు మువ్వలు రావిరేక సం
కులపులిగోరుఁ దామెతుటఁ గుప్పిడపున్నొలనూలు ముద్రికా
యలుఁ గలనందనందను నగంబరుఁ జారుజటీకటోజ్జ్వలు
న్నీలసితనీలదేహు నవనీతహరుం డగుబాలుఁ గొల్చెదన్. 74

తా. చిన్నవాఁడును, నల్లనివాఁడును, గజ్జలమొలత్రాడుగట్టుకొనినవాఁడును, దిసమొలవాఁడును, పులిగోరుసొమ్ముచే నలంకరింపఁబడినవాఁడును, వెన్నదొంగయు నగు కృష్ణునికొఱకు నమస్కారము.

శ్లో. పాణౌ పాయసభక్తమాహితరసం బిభ్రన్ముదా దక్షిణే
సవ్యే శారదచన్ద్రమణ్డలనిభం హైయఙ్గవీనం దధత్,

కణ్ఠే కల్పితపుణ్డరీకనఖము ద్యద్దామదీప్తిం వహన్
దేవో దివ్యదిగమ్బరో దిశతు నః సౌఖ్యం యశోదాశిశుః. 75

టీ. దక్షిణేపాణౌ = కుడిచేతియందు, ఆహితరసం = తేనెలో ముంచఁబడిన, పాయసభక్తం=పాలపరమాన్నమును, ముదా=మక్కువతో, బిభ్రత్=పట్టుకొని యున్నవాఁడును, సవ్యే=ఎడమ చేతియందు, శారదచన్ద్రమణ్డలనిభం=శరత్కాలమందలి వెన్నెలతో సమానమగు, హైయంగవీనం=అప్పుడు చిలికితీసినవెన్నను, దధత్=పట్టుకొన్నవాఁడును, కణ్ఠే=మెడయందు, కల్పి...నఖమపి=కట్టఁబడిన పులిగోరు గలవాఁడును, ఉద్దామదీప్తిం=మిక్కుటపు వెలుంగును, వహన్=తాల్చువాఁడును, దేవః=క్రీడార్థమై మానుషశరీరము దాల్చినవాఁడును, దివ్యదిగమ్బరః=చక్కనిదిసమొలరూపుగల, యశోదాశిశుః=యశోదకొడుకు, నః=మాకు, సౌఖ్యం=సుఖమును, దిశతు=ఇచ్చుఁగాక.

మ. అలడాకేల శరన్మృగాంకనిభ మౌహైయంగవీనంబు న
వ్వలికేలన్ రసయుక్తపాయసము గ్రీవాబద్ధశార్దూలకరో
జ్జ్వలశార్దూలనఖం బనం బరకటీచక్రంబుఁ బెంపొంద ని
చ్చలుఁ గ్రీడించుయశోదపట్టి కరుణన్ సౌఖ్యంబు మాకీవుతన్. 75

తా. కుడిచేతఁ దేనెలో ముంచిన పరమాన్నపుముద్దయు, ఎడమచేత నప్పుడు చిలికి యెత్తినవెన్నముద్దయు, మెడలోఁ బులిగోరును గలిగిన జగన్మోహనాకారముగల, దిగంబరుఁడైన యశోదకొడుకు మాకు సేమముఁ గలుగఁజేయుఁ గాక.

శ్లో. కిఙ్కిణికిణికిణిరభసైః రఙ్గణభువి రిఙ్గణైః సదాఽటన్తమ్,
కుణుకుణుపదయుగళం కఙ్కణకరభూషణం హరిం వన్దే. 76

టీ. కిఙ్కిణి...రభసైః=చిఱుగజ్జెల కిణికిణి యను మ్రోఁతలుగల, రిఙ్గణైః=దోఁగాడుటలచేత, అఙ్గణభువి=ముంగిటియందు, సదా=ఎప్పుడును, అటన్తం=తిరుగుచున్నవాఁడును, కుణుకుణు...గళం=కుణుకుణు అని మ్రోఁయుచున్న రెండుపాదములు గలవాఁడును, కఙ్కణకరభూషణం=మురుగులచే ముద్దుగొలుపు చేతులుగల, హరిం=కృష్ణునిగూర్చి, వన్దే=మ్రొక్కుచున్నాను.

చ. గణనకు నెక్కుడై నకరకంకణనిక్వణనంబు మీఱఁ గుం
కుణుకుణునాదపాదములకుం దగు హేమమణీనిబద్ధకిం
కిణికిణినాదసంభ్రమము గీడ్పడ దాఁటుచు నందమందిరాం
గణమున సంచరించునయ్యగారవుముద్దులబాలుఁ గొల్చెదన్. 76

తా. మొలగజ్జెలు గల్లురన ముంగిలిలో దోఁగాడుచు, కాళ్లకడియములు చేతిమురుగులుఁ జిత్రముగా మ్రోఁగించుచు క్రీడించుకృష్ణునకు నమస్కారము.

శ్లో. *సమ్బాధే సురభీణా మమ్బా మాహ్వానయన్త మనుయాన్తీమ్,
అమ్బాలక మవలమ్బే తం బాల మనుపలగ్నజమ్బాలమ్. 77

టీ. సురభీణాం=ఆవులయొక్క, సమ్బాధే=త్రొక్కిసలాటయందు, అనుయాన్తీం=తలుపుకొనివచ్చుచున్న, అమ్బాం=తల్లిని, ఆహ్వయన్తం=పిలుపులఁబెట్టువాఁడును, అమ్బాలకం=వ్రేలుచుండుకురులుగలవాఁడును, అను...జమ్బాలం=మేననంటనిబురదగల, తం=ఆ, బాలకం=పిల్లని, అవలమ్బే=ఆశ్రయించెదను.

ఉ. బాలక కేళి నాలకపుఁ బిల్లలు నాదఁగ నంబ వెంబడిన్
న్గాలిమి లేక రాఁ గుఱుగునం బరువెత్తులలాటభాగజం
బాలకుఁ జక్రవాతశకటాదివిఘాతకు నంగలగ్నజం
బాలకుఁ బాలకుం దలఁతుఁ బాలితదిక్తటలోకపాలకున్. 77

తా. మందలో నావులసందున నాటలతమిం బఱచుచు పసులనడుమ బిడ్డఁడేమయ్యెడినో యని తల్లి వెంబడిఁ బడ గునుకుఁబరువు లిడుచు నామెను త్రిప్పి యలయఁజేయుచుఁ దలవిరియఁబోసికొని యొడలెల్ల బురదచేసికొని యాడుచున్న యాచిన్నికృష్ణుని నాశ్రయించెదను.

శ్లో. అఞ్చితపిఞ్ఛాపీడం వఞ్చితసౌజన్యవల్లవీనిచయమ్,
అధరమణినిహితవేణుం బాలం గోపాల మనిశ మవలమ్బే. 78

టీ. అఞ్చితపిఞ్ఛాపీడం=ఒప్పిదమైన నెమ్మిపురియే తలదాల్పుగాఁ గలవాఁడును, వఞ్చిత...చయం=మోసపుచ్చఁబడిన ప్రేమవతులైన గోపికలసమూహముగలవాఁడును, అధర...వేణుం=మోవిరత్నమందిడికొనిన పిల్లఁగ్రోవిగలవాఁడును, బాలం=శిశువగు, గోపాలం=ఆలకాపరిని, అనిశం=ఎల్లప్పుడును, అవలమ్బే=ఆశ్రయింతును.

మ. విలసత్పింఛవతంసుఁడై చిగురుమోవిన్ వేణువుం జేర్చి కం
దళితాలాపసుధాపరంపరలచేతం జేతనాచేతన
మ్ములకున్ నిశ్చలతాచలత్వములు పెంపుల్ గూర్చునగ్గోపికా
లలితాంగీసుజనత్వవంచకుని గొల్వం గాంతు గోపాలకున్. 78

తా. నెమ్మిపురిసొమ్ముగాఁగలవాఁడును, గోపికలను వంచించువాఁడును, పిల్లఁగ్రోవి నూఁదుచున్న బాలగోపాలకృష్ణుని నాశ్రయించెదను.

శ్లో. ప్రహ్లాదభాగధేయం నిగమమహాద్రేర్గుహాన్తరాధేయమ్,
నరహరిసదాభిధేయం విబుధవిధేయం మమానుసన్ధేయమ్. 79

---

* ఈశ్లోకార్థంబు సనత్కుమారసంహితయందు గోపాలసంపత్కృదష్టాక్షరీమంత్రధ్యాన మని చెప్పఁబడినది. "పఞ్చవర్షమతిదృప్త మీశానం ధావమానం వ్రజాంగణే, కింకిణీనూపురగ్రీవాకర్ణభూషోజ్జ్వలం స్మరేత్."

టీ. ప్రహ్లాదభాగధేయం=ప్రహ్లాదునియదృష్టమును, నిగమమహాద్రేః=వేదపర్వతముయొక్క, గుహాన్తరాధేయం=కందరమున వసింపఁదగినదియు, నరహరిసదాభిధేయం=నరసింహామని పిలువఁదగిన, విబుధవిధేయం=పండితులకు వశమైన తేజము, మమ=నాకు, అనుసన్ధేయం=ధ్యానింపఁదగినది.

మ. యమిసంభావితరూపధేయమును బ్రహ్లాదోల్లసద్భాగధే
యము నామ్నాయమహాగుహాంతరనిధాంతాధేయమున్ బొల్లన
త్సుమనశ్శ్రేణివిధేయమున్ నరమృగేంద్రాభిధానాభిధే
యముఁ గొల్తుం గమలాననాదికములనత్యాదధేయంబుగా వేడుకన్. 79

తా. ప్రహ్లాదునిభాగ్యమును, వేదగుహయందు వసించినదియు, నరసింహనామము గలదియు, విద్వాంసుల కెఱుఁగఁదగినదియు నగు వెలుఁగు నాశ్రయించెదను.

శ్లో. సంసారే కిం సారం కంసారేశ్చరణకమలపరిభజనమ్,
జ్యోతిః కిమన్ధకారే యదన్ధకారేరనుస్మరణమ్. 80

టీ. సంసారే=సంసారమందు, కిం=ఏది, సారం=మేలు, కంసారేః=కృష్ణునియొక్క, చరణకమలపరిభజనమ్=కృష్ణునిపాదసేవయే, అన్ధకారే=చీఁకటిలో, జ్యోతిః=వెలుఁగు, కిం=ఏది, యత్=ఏ, అన్ధకారేః=కృష్ణునియొక్క, అనుస్మరణం=ధ్యానమే.

ఉ. సారము కంసవైరిపదసారసచారుతరార్చనంబు సం
సారమునందు నిందుధరసన్నుతి గాఢతమోంధకారవి
స్తారను వీనికిం దగినసద్గురుసేవయె కారణంబుగా
కారయ నింతకంటెను శుభావహమైనది లేదు మున్నెడే. 80

తా. సంసారమున మేలైన దేది? కంసారిపాదసేవనమే. అజ్ఞానపుఁజీఁకటికి దీపమేది? కృష్ణునిస్మరణమే.

శ్లో. కలశనవనీతచోరే కమలాదృక్కుముదచన్ద్రికాపూరే,
విహరతు నన్దకుమారే చేతో మమ గోపసున్దరీజారే. 81

టీ. కలశ...చోరే=బానయందలి వెన్నను దొంగిలించువాఁడును, కమలా...పూరే=లక్ష్మీదేవికలువగన్నులకు వెన్నెలప్రవాహమైనవాఁడును, గోపసున్దరీజారే=గొల్లతల విటకాఁడునునగు, నన్దకుమారే=నందునికొడుకునందు, మమ=నాయొక్క, చేతః=చిత్తము, విహరతు=విహరించుఁగాక.

ఉ. శ్రీరమణీమణీవికచదృక్కుముదస్మితసాంద్రచంద్రికా
సారు వ్రజాంగనానివహజారు జగజ్జనతామనోహరా
కారు విశుద్ధమానిహృదగారుఁ బయోనవనీతచోరు నా
భీరకుమారు నాహృదయపీఠికయందు వసింపఁజేసెదన్. 81

తా. బానలలోనుండి వెన్నను దొంగిలుచుండు నట్టియొక్క కలువకన్నులకు వెన్నెలప్రవాహమును, గోపికలకు విటుఁడును నగు నందునికొడుకునందు నాచిత్తము క్రీడించుఁగాక.

అవతారిక.—ఈశ్లోకమున వెన్న దొంగలించు శ్రీకృష్ణునియొక్కయు ఒక గోపికయొక్కయు ఉత్తరప్రత్యుత్తరములీరూపముగా కవి వర్ణించుచున్నాఁడు.—

*శ్లో. కస్త్వం బాల బలానుజః కిమిహ తే మన్మన్దిరాశఙ్కయా
యుక్తం తన్నవనీతపాత్రవివరే హస్తం కిమర్థం న్యసేః,
మాతః కఞ్చన వత్సకం మృగయితుం మాగా విషాదం క్షణా
దిత్యేవం వరవల్లవీప్రతివచః కృష్ణస్య పుష్ణాతు నః. 82

టీ. హేబాల=ఓకుఱ్ఱఁడా, త్వం=నీవు, కః=ఎవఁడవు, బలానుజః=బలరాముని తమ్ముఁడను, ఇహ=ఇచ్చట, (మాయింటిలో) కిం=ఏమిపని, మన్మందిరాశఙ్కయా=మాయిల్లను భ్రమతో, వచ్చితిని, తత్=అది, యుక్తం=మంచిదేకాని, నవ...వరే=వెన్నబానలో, హస్తం=చేతిని, కిమర్థం=ఎందులకు, న్యసేః=పెట్టెదవు. మాతః=ఓయమ్మా! కఞ్చన=ఒక, వత్సకం=లేదూడను, మృగయితుం=వెదకుటకు, క్షణాత్=కొంచెము సేపు, విషాదం=కళవరమును, మాగాః=పొందకు. ఇత్యేవం=ఈలాగున, కృష్ణస్య=కృష్ణునియొక్క, వర...వచః=గొల్లమిటారిమాటల కిచ్చుజవాబు, నః=మమ్ముల, పుష్ణాతు=కాచుఁగాక.

ఉ. చిన్నికుమార యెవ్వఁడవు సీరికిఁ దమ్ముఁడ నేల యిందు రా
మన్నిలయం బటంచు నిది మంచిదె కేలటు సాఁచె దేటికి
న్వెన్నపనంటిలోన జననీ! యొకదూడను జూడవచ్చితిన్
విన్నఁదనంబు మాను మని వేళితుఁ బల్కుమురారిఁ గొల్చెదన్. 82

తా. వెన్నదొంగిలుచున్న కృష్ణునిఁ జూచి యొకగొల్లది అబ్బాయీ! ఎవరురా నీవు? అనియడుగ కృష్ణుఁడు నేను బలరామయ్య తమ్ముఁడఁగదా యనెను. సరిగాని మాయింటి కేలవచ్చితివి? మాయిల్లే యనుకున్నాను. అయినవెన్నబానలో చేయిదూర్చ దవేల? మాదూడ యొక్కటితప్పిపోయినది. అది యీబానలో నున్నదేమోయని వెదకుచున్నాను. కొంచముసేపూరకుండుము. పోయెదనులే యని చెప్పుకృష్ణుని జవాబులు మమ్ముఁ గాచుఁగాక.

---

* ఈశ్లోకార్థంబు గోపాలకృష్ణైకాదశాక్షరీమంత్రధ్యానమని సనత్కుమారసంహితయందుఁ జెప్పఁబడియున్నది. "హరంతం నవనీతాదీన్ చౌర్యేణవ్రజయోషితామ్, సగోపాలైర్యుతం కృష్ణం ధ్యాయేన్మంత్రంజపేదిదమ్."

శ్లో. గోపాలాజిరకర్దమే విహరసే విప్రాధ్వరే లజ్జసే
బ్రూషే గోకులహుంకృతైః స్తుతిశతై ర్మౌనం విధత్సే విదామ్,
దాస్యం గోకులపుంశ్చలీషు కురుషే స్వామ్యం న దాన్తాత్మసు
జ్ఞాతం కృష్ణ తవాఙ్ఘ్రిపఙ్కజయుగం ప్రేమ్ణాచలం మఞ్జులమ్. ౮౨

టీ. గోపా...ర్దమే = గొల్లలయింటిముంగిళ్లబురదలయందు, విహరసే=ఆడెదవు. విప్రాధ్వరే=బ్రాహ్మణులయాగమందు, లజ్జసే = జంకెదవు. గోకులహుంకృతైః = ఆవులఅంకెలతో, బ్రూషే=మాఱుపలికెదవు. విదాం=పండితులయొక్క, స్తుతిశతైః=స్తోత్రశతములచేత, మౌనం=మౌనమును, విధత్సే=పూనెదవు. గోకులపుంశ్చలీషు = గొల్లఅంకుటాండ్రయందు, దాస్యం=ఊడిగమును, కురుషే=చేయుదువు. దాన్తాత్మసు=శాంతచిత్తులయెడ, స్వామ్యం=ప్రాభవమును, నకురుషే=చేయవు. హేకృష్ణ=ఓకృష్ణా, జ్ఞాతం=తెలిసెను. మంజులం=అందమైన, తవ=నీయొక్క, అఙ్ఘ్రిపఙ్కజయుగం = అడుగుఁదామరలజంట, ప్రేమ్ణా=అనురాగముచేత, చలం=లోలమైనది.

మ. క్రతుభూమింజొరఁ బోవు గోపగృహపంకం బన్న నుత్సేవు గో
తతిహుంకారము విన్నఁ బల్కెదవు విద్వద్గోష్ఠికిం బల్క వా
నతి గావింతువు గోపజారలకు దాన్తశ్రేణిఁ గైకోవు యో
గ్యత యేహేతువు ప్రేమ కారణము గాదా దేవ! నీచర్యకున్. 83

తా. కృష్ణా! గొల్లయిండ్లవెంబడిబురదలోఁదిరిగియాడెదవు. బ్రాహ్మణయజ్ఞముల లోఁబోవ సిగ్గుపడుదువు. ఆవులఅంకెలకు మాఱుపలికెదవుగాని జ్ఞానులు చేయుస్తుతుల నాలింపవు. గొల్లఅంకుటాండ్రకు నూడిగముసేతువు. శాంతచిత్తులకుఁ బ్రభుత్వము నేయుమన్నను చేయవు. నిపోఁబడి తెలిసినదిలే నీకెక్కడ ప్రేమయున్నదో అక్కడ కేఁగుదువుగాని యెచ్చుతగ్గులు నీకు లేవు.

శ్లో. నమ స్తస్మై యశోదాయా దాయాదా యాస్తు తేజసే,
యద్ధి రాధాముఖామ్భోజం భోజం భోజం వ్యవర్ధత. 84

టీ. యశోదాయాః=యశోదయొక్క, దాయాదాయ=పుత్త్రుఁడైన, తస్మై=అ, తేజసే=వెలుఁగుకొఱకు, నమః=నమస్కారము. యద్ధి=ఏది, రాధాముఖామ్భోజం = రాధమోముదమ్మిని, భోజంభోజం=ఆస్వాదించి యాస్వాదించి, వ్యవర్ధత = పెరిగెనో.

ఉ. ఏమహితప్రకాశ ముదయించినపిన్నటనాఁటనుండి రా
ధామధురాధరాంచితసుధారసధారలఁ గ్రోలుచుఁ యశో
దామహనీయదాయసముదాయముఁ గాంచి ప్రవర్ధమాన మా
నామహ మిచ్చుఁ గాక హరినాంబు నశేషసుఖాయుకున్నతుల్. 84

తా. యశోద సర్వస్వమునకు భోక్తయైన యావాలుఁగునకు ప్రొక్కు లొసఁగె దను. ఏ . . . బాధకూభయకరగంద . . నను గోపాలి శ్రీ . . . పెట్టవయ్యనో. . .

శ్లో. అనవాప్తాం సర్వస్వం సగసినను . . నసన్న . . . ప్రోం,
కృష్ణాదన్యం కో . . ప్రభవతి గోగోపగోపీజనానాం ఉక్త్యై 85

టీ. సర్వతో భద్రాం = అంగటమఖభగరసుభగ, సరసిజనయనస్య = కృష్ణునియొక్క, అన్యే = ఇతరములైన, అనా . . = మూర్ఖు . . , . . . గాదె. కృష్ణాత్ = కృష్ణునికంటె, అన్యః = ఇతరుఁడైన, . . = . . , గోగోపగోపీజనానాం ఉక్త్యై = గోవులు గోపాలురు గోపికలు వీరల . . . కొఱకు, ప్రభవతి = సమర్థుఁ డగును.

మ. అనఘ . . . లేని . . . కటకక్షా . . . లిక్షా త్రలో
నవి పెక్కుల్ . . వెండి గోపక . . . .
. . హ . . యు . . సంగ . . జాలెనే కృష్ణా . . దు . . కి . .
రి . . . . . మూ . . . . . దివ్యాఘ్రి . . . . . లల్లప్పాపున. 85

తా. విష్ణునిలో రక్షకములైనయవతారములు పెక్కులు వెలయుఁగాక. గోవులను గోపాలురను గోపసతులను కృతార్థులఁ గావించుటలోఁ గృష్ణునికంటె యితరుఁడెవఁడు నేర్చును?

శ్లో. *మధ్యే గోకులమణ్డలం ప్రతిదిశం చామ్భారవోజ్జృమ్భితే
ప్రాతర్దోహమహోత్సవే నవఘనశ్యామం రణన్నూపురమ్,
ఫాలే బాలవిభూషణం కటిరటత్సత్కిఙ్కిణీమేఖలం
కణ్ఠే వ్యాఘ్రనఖం చ శైశవకళాకల్యాణకార్త్స్న్యం భజే. 86

టీ. గోకులమణ్డలమధ్యే = ఆవులమందలనడుమ, ప్రతిదిశం = ఎల్లవంకలను, అమ్భారవోజ్జృమ్భితే = అమ్మా యనునాదచే వెల్లివిరిసిన, ప్రాతర్దోహమహోత్సవే = ప్రొద్దుటిపూఁట పాలుపితికెడు సంబరమందు, నవఘనశ్యామం = క్రొమ్మబ్బువలె నల్లనైనవాఁడును, రణన్నూపురం = మొరయు నందెలుగలవాఁడును, ఫాలే = నుదుట, బాలవిభూషణం = శిశువులకుఁదగినసొమ్మును దాల్చినవాఁడును, కటి... మేఖలం = కొంలయందు మ్రోయుచున్న గజ్జెలుగలవాఁడును, కంఠే = మెడయందు, వ్యాఘ్రనఖం చ = పులిగోరు గలవాఁడును, శైశవ... కార్త్స్న్యం = బాల్యకళాసౌభాగ్యసర్వస్వమగు కృష్ణుని, భజే = ఆశ్రయింతును.

మ. మొలనూ లందెలుఁ గజ్జెలున్ మొరయ జీమూతాకృతిం జేరి మం
దల నంబారవ మెల్లెడం జెలఁగఁ బ్రాతర్దోహ మొప్పంగ జా

---

* ఈశ్లోకము గోపాలకృష్ణసర్వస్వమత్యద్భుతాక్షరీమంత్రధ్యానమని సనత్కుమారసంహితయందుఁ జెప్పఁబడియున్నది. "పఞ్చవర్షమతిలోలమఙ్గణే ధావమానం ప్రజాఙ్గణే, కిఙ్కిణీనూపురస్రగ్వికర్ణభూషోజ్జ్వలం స్మరేత్."

గులలాటంబున రావిరేఁ బులిగోరుం గంఠవీథిం బటి
త్తులుగా ముద్దులు గుల్కు బాలుని మనంగొల్తుం జేతఃప్రౌఢికిన్. 86

తా. ప్రొద్దున పాలుపిదుకునప్పుడు అమ్ముపురసముతో నిండియున్న మండలో మేఘమువలెఁ జేరి, గజ్జెల సందెలను ధరియించినను, నుదుట రావిరేకయు మొలలో మొలనూలును, మెడలోఁ బులిగోరును మెఱయ ముద్దులు గురిపించుచు నూపుచున్న బాల గోపాలకృష్ణమూర్తి నాశ్రయించెదను.

శ్లో. సజలజలదనీలం దర్శితోదారలీలం
కరతలధృతశైలం వేణునాదైరసాలమ్,
వ్రజజనకులపాలం కామినీకేళిలోలం
కలితలలితమాలం నౌమి గోపాలబాలమ్. 87

టీ. సజలజలదనీలం=నీరుమబ్బువలె నల్లనైనవాఁడును, దర్శితోదారలీలం=చూపఁబడిన గంభీరమైనవిలాసములుగలవాఁడును, కర...శైలం=చేతఁబట్టియెత్తఁబడినకొండగలవాఁడును, వేణునాదైః=పిల్లఁగ్రోవి మ్రోఁతలచేత, రసాలం=రసవంతమైనవాఁడును, వ్రజజనకులపాలం=వ్రేపల్లెయందలిజనుల రక్షించువాఁడును, కామినీకేళిలోలం=గోపకాంతలతోఁ గ్రీడసల్పువాఁడును, కలితలలితమాలం=పట్టఁబడిన యందమైన వనమాలగలవాఁడునునగు, గోపాలబాలం=గోపాలకృష్ణునిగూర్చి, నౌమి=మ్రొక్కెదను.

మ. మురళీనాదవిశాలు నీలఘనకోజీమూతాకారునీలు నీ
రరుహాక్షీరతిలోలు హా స్తజలజాగ్రన్యస్తశైలుఁ గనబా
వరశీలుఁ వ్రజలోకపాలుఁ గటిశోభాచారికలీలుఁ భుజాం
తరరాజద్వనమాలుఁ గొల్చెద నమస్యద్గోపబాలున్ మదిన్. 87

తా. నీరుమబ్బువలె నల్లనైనవాఁడును, చిత్రవిలాసములఁ జూపుచున్నవాఁడును, కొండను జేతఁ దాల్చినవాఁడును, తేనెలొలుక వేణువు నూఁదుచున్నవాఁడును, వ్రేపల్లియవారలను గాపాడువాఁడును, గోపకామినీక్రీడాసక్తుఁడును, చక్కని వనమాలను దాల్చినవాఁడగు గోపాలకృష్ణునకు మ్రొక్కెదను.

శ్లో. స్మితలలితకపోలం స్నిగ్ధసంగీతలోలం
లలితచికురజాలం చౌర్యచాతుర్యలీలమ్,
శతమఖరిపుకాలం శాతకుమ్భాభచేలం
కువలయదళనీలం నౌమి గోపాలబాలమ్. 88

టీ. స్మితలలితకపోలం=చిఱునగవుచే నందమైన చెక్కిళ్ళుగలవాఁడును, స్నిగ్ధసంగీతలోలం=తీయనిపాటలయందు దవిలియున్నవాఁడును, లలితచికురజాలం=అంద

మైన కుచములుగలవాఁడును, చౌర్యచాతుర్యలీలం=దొంగతనము సేయు నైపుణ్యగలవాఁడును, శతమఖరిపుకాలం=రాక్షసులకు మృత్యువైనవాఁడును, శాత...చేలం=బంగరువస్త్రములుగలవాఁడును, కువలయదళనీలం=కలువరేకులవలె నల్లనైన, గోపాలబాలం=గోపాలకృష్ణుని, నౌమి=మ్రొక్కెదను.

మ. సరసస్మేరకపోలుఁ గొల్తు మురళీసంగీతలోలుఁ శుభా
కరచామీకరచేలు నీలమణిరంగత్కుంతల శ్రీవిశా
లు గమూపాలు నితాంతచౌర్యగుణశీలుం దానవప్రాణహృ
త్కరపాలుం గపిలాదనీకువలయోద్యన్నీలు గోపాలునిన్. 88

తా. నగవుచోలఁకు చెక్కిళ్లు గలవాఁడును, మృదువుగా గానము సేయువాఁడును, సొంపైనకురులు గలవాఁడును, దొంగతనమున గడితేరినవాఁడును, రాక్షసులపాలిటిమృత్యువును, బంగరువలువ గలవాఁడును, కలువరేకులఁ బోలుకన్నులు గలవాఁడు నగుగోపాలకృష్ణునిఁ గూర్చి మ్రొక్కెదను.

శ్లో. మురళినినదలోలం ముగ్ధమాయూరచూడం
దళితదనుజజాలం ధన్యసౌజన్యలీలమ్,
పరహితనవహేలం పద్మసద్మానుకూలం
నవజలధరనీలం నౌమి గోపాలబాలమ్. 89

టీ. మురళినినదలోలం=పిల్లఁగ్రోవి మ్రోఁతయందుఁ దవిలినవాఁడును, ముగ్ధమాయూరచూడం=సొంపైన నెమలిపురిని తలఁదాల్చినవాఁడును, దళితదనుజజాలం=పోకార్పఁబడిన రక్కసులమూఁక గలవాఁడును, ధన్యసౌజన్యలీలం=కృతకృత్యులగుసాధులయెడ నాదరముకలవాఁడును, పర...హేలం=ఇతరులకు మేలు సేయునూత్న విలాసములు గలవాఁడును, పద్మసద్మానుకూలం=లక్ష్మికి వశమైనవాఁడును, నవజలధరనీలం=నూతనమేఘమువలె నల్లనివాఁడునగు, గోపాలబాలం=గొల్లపిల్లవానినిఁ గూర్చి, నౌమి=మ్రొక్కెదను.

చ. మురళినినాదలోలు నతిముగ్ధశిఖావళిపింఛచూలునిం
బరహితశీలు రాత్రిచరపాళివిఘాలుఁ గృతార్థలోలుఁ బం
కరుహగృహానుపాలు వ్రజకంజముఖీహితహేలు నవ్యపు
ష్కరధరనీలుఁ గొల్తుశుభకాంచనచేలుని గోపబాలునిన్. 89

తా. పిల్లఁగ్రోవి నూఁదుచున్నవాఁడును, సొంపైననెమ్మిపురిని దాల్చినవాఁడును, రాక్షసులరూపుమాపినవాఁడును, సాధురక్షకుఁడును, లోకక్షేమములైనవిలాసములు గలవాఁడును, లక్ష్మికి వశమైనవాఁడును, క్రొత్తమబ్బువలె నల్లనైనవాఁడునునగు గోపాలబాలునకు మ్రొక్కెదను.

శ్లో. సరసగుణనికాయం సచ్చిదానన్దకాయం
శమితసకలమాయం సత్యలక్ష్మీసహాయమ్,
శమదమసముదాయం శాన్తసర్వాన్తరాయం
సుహృదయజనదాయం నౌమి గోపాలరాయమ్. 90

టీ. సరసగుణనికాయం = మేలైనగుణములప్రోవుగలవాఁడును, సచ్చిదానన్దకాయం=సచ్చిదానందరూపుఁడును, శమితసకలమాయం=అణఁగింపఁబడిన యెల్లకుచ్చితములు గలవాఁడును, సత్యలక్ష్మీవిహారం = సూనృతసంపదతోఁ గూడినవాఁడును, శమదమసముదాయం=బహిరంతరింద్రియనిగ్రహముగలవాఁడును, శాన్త...రాయం=శమింపఁజేయఁబడినయెల్లవిఘ్నములు గలవాఁడును, సుహృదయజనదాయం=శుద్ధమైనచిత్తము గలవారలపాలిభాగ్యమగు, గోపాలరాయం=గొల్లఱేఁడగుకృష్ణునిగూర్చి, నౌమి=మ్రొక్కెదను.

చ. సరసగుణోదయుఁ శమితసర్వనిశాచరమాయునిఁ సుహృ
న్నరివరదాయు సత్యచిదనంతసుఖోజ్జ్వలకాయు సత్యకా
హారిణదృగిందిరాదిరసహాయుని శాంతమహాంతరాయు జి
త్వరు దమశాంతిముఖ్యసముదాయునిఁ గొల్చెద గోపరాయనిన్. 90

తా. మంచిగుణములకుగనియు, సచ్చిదానందరూపుఁడును, ఎల్లమాయలను జల్లార్చువాఁడును, సత్యసంపదకాకరమైనవాఁడును, అంతరింద్రియబహిరింద్రియనిగ్రహముగలవాఁడును, విఘ్నహంతయు, సాధుజనులపాలిభాగ్యము నగుకృష్ణునిగూర్చి నమస్కరించెదను.

శ్లో. లక్ష్మీకళత్రం లలితాబ్జనేత్రం పూర్ణేన్దువక్త్రం పురుహూతమిత్రమ్,
కారుణ్యపాత్రం కమనీయగాత్రం వన్దే పవిత్రం వసుదేవపుత్రమ్. 91

టీ. లక్ష్మీకళత్రం=లక్ష్మియేభార్యగాఁగలవాఁడును, లలితాబ్జనేత్రం=సుందరమైనతామరలవంటికన్నులుగలవాఁడును, పూర్ణేన్దువక్త్రం = నిండుజాబిల్లివంటిమోము గలవాఁడును, పురుహూతమిత్రం=ఇంద్రునకుఁ జెలికాఁడైనవాఁడును, కారుణ్యపాత్రం=దయకునెలవైనవాఁడును, కమనీయగాత్రం=సుందరమైన మేనుగలవాఁడును, పవిత్రం=పావనుఁడైన, వసుదేవపుత్రం=వసుదేవునికొడుకగు కృష్ణునిగూర్చి, వన్దే=నమస్కరించుచున్నాను.

ఉ. శ్రీరమణీకళత్రు సరసీరుహవక్త్రవిశాలనేత్రు బృ
న్దారకనాథమిత్రుఁ గరుణాగుణపాత్రుఁ బవిత్రుఁ బూర్ణిమా
నీరజవైరివక్త్రుఁ గమనీయవయోగివటుగాత్రు నాబృహ
ద్ధీరవనౌఘచైత్రు వసుదేవునిపుత్రు మదిం దలంచెదన్. 91

తా. లక్ష్మీభర్తయు, తామరలఁబోలు కన్నులుగలవాఁడును, నిండుజాబిల్లివంటి మోముగలవాఁడును, ఇంద్రునకు నెచ్చెలియైనవాఁడును, దయకు నెలవైనవాఁడును, సుందరమైనశరీరముగల యందగాఁడగు కృష్ణునకు మ్రొక్కెదను.

శ్లో. మదమయ మదమాయు దురగం యమునా మవతీర్య వీర్యశాలీ యః,
మమ రతి మమరతిరస్కృతిశోధనపర స్సక్రియా త్కృష్ణః. 92

టీ. యః=ఎవఁడు, వీర్యశాలీసన్=పరాక్రమముగలవాఁడై, యమునాం=యమునానదిని, అవతీర్య=దిగి, మదమయం=పొగరుకొనియున్న, ఉరగం=పామును, అదమయత్=శిక్షించెనో, అమర...పరః = దేవతాపరాధములు శమింపఁజేయువాఁడగు, సః=ఆ,కృష్ణః=శ్రీకృష్ణుఁడు, మమ=నాకు, రతిం=ప్రీతిని, క్రియాత్=చేయుఁగాక.

శా. కాళిందీజల ముబ్బి గట్లు కెదు రెక్కంగం జొచ్చి హాలాహల
జ్వాలాలీఢకరాళకాళియఫణాజాలంబు నృత్తక్రియం
గాలం గేల నడంచి నిర్జరతిరస్కారంబు వారించుగో
పాలస్వామికటాక్షవీక్షణము మాపాలం దిరం బయ్యెడిన్. 92

తా. యమునయందుండి, జలమును విషమయముగాఁ జేయుచున్న కాళియునణఁచి గోవులను గోపాలురను గాపాడినవాఁడును, దేవతలకుఁ దోడునీడయై కాపాడువాఁడగుకృష్ణుఁడు నాకు మేలొసంగుఁగాక.

శ్లో. మాళౌ మాయూరబర్హం మృగమదతిలకం చారులాలాటపట్టే
కర్ణద్వన్ద్వేచ తాళీదళ మతిమృదులం మౌక్తికం నాసికాయామ్,
హారో మన్దారమాలాపరిమళభరితే కౌస్తుభస్యోపకణ్ఠే
పాణౌ వేణుశ్చ యస్య వ్రజయువతియుతః పాతు పీతామ్బరో నః. 93

టీ. మాళౌ=తలయందు, మాయూరబర్హం=నెమ్మిపురియు, చారు...పట్టే=అందమైననొసలియందు, మృగమదతిలకం = కస్తురిచుక్కయు, కర్ణద్వన్ద్వే=రెండుచెవులయందు, అతిమృదులం = మిక్కిలిలేతదైన, తాళీదళం = తాటాకును, నాసికాయాం=ముక్కున, మౌక్తికం=ముత్యమును, మన్దార...రితే=మందార పుష్పమాలికపరిమళముచేనిండిన, కౌస్తుభస్య=కౌస్తుభ మాణిక్యముయొక్క, ఉపకంఠే = వెంబడిని, హారి=వనమాలికయు, పాణౌ=చేతిలో, వేణుశ్చ=పిల్లఁగ్రోవియుఁ(కలవో), వ్రజయువతియుతః=గొల్లపడఁతులతోఁ గూడియున్న, పీతామ్బరః=వంగపండు వన్నెపట్టుదోవతి గలకృష్ణుఁడు, పాతు=రక్షించుఁగాక.

మ. నుదుటం గస్తురిబొట్టు నాసికతుద న్ముత్యంబు కర్ణద్వయిన్
మృదుతాళీదళయుగ్మముల్ మురళి పాణిన్ మౌళిఁ బింఛంబు పే

శ్లో. త్వయి ప్రసన్నే మమ కిం గుణేన త్వయ్యప్రసన్నే మమ కిం గుణేన,
రక్తే విరక్తే చ పరే వధూనాం నిరర్థకః కుఙ్కుమపత్త్రభఙ్గః. 100

టీ. త్వయి=నీవు, ప్రసన్నే=కరుణగలవాఁడవేని, మమ=నాకు, గుణేన=నీతితోడ, కిం=ఏమిపని? త్వయి=నీవు, అప్రసన్నే=ప్రసన్నుఁడవు కావేని, మమ=నాకు, గుణేన=మంచిగుణముతో, కిం=ఏమిపని? వధూనాం=జవ్వనులకు, పరే=మగఁడు, రక్తే=ప్రేమించినవాఁడైనను, విరక్తే చ=ప్రేమలేనివాఁడయినను, కుఙ్కుమపత్త్రిభఙ్గః=మకరికాదిపత్త్రిరచన, నిరర్థకః=ఉపయోగము లేనిదేకదా.

చ. నీవు ప్రసన్నమైనయెడ నేరువు లేటికి నప్రసన్నతన్
నీవు పరాకుచేసినను నేరువు లేమిటి కెంచి చూడఁ గృ
ష్ణా! విభుఁ డాదరించునమయంబున నొల్లమి సేయు వేళలం
గావలెనే లతాంగులకుఁ గైపగుకుంకుమపత్త్రభంగముల్. 100

తా. కృష్ణా! నీవు ప్రసన్నుఁడవైన నాకు మంచిగుణము లేకున్న చేటులేదు. నీవు ప్రసన్నుఁడవు కాకుండిన నాకు మంచిగుణము లేకున్నను బాధలేదు. ఉండియుఁ బ్రయోజనము లేదు. యువతులకు మగఁ డనుకూలుఁడేని, యలంకారములు లేకున్నను బాధలేదు. అతఁడు ప్రతికూలుఁడౌనేని, ఎన్నియలంకారములున్నను వ్యర్థమే.

శ్లో. గాయన్తి క్షణదావసానసమయే సానన్ద మిన్దుప్రభా
రున్ధన్త్యో నిజదన్తకాన్తినివహై ర్గోపాఙ్గనా గోకులే,
మథ్నన్త్యో దధి పాణికఙ్కణఝణత్కారానుకారం జవా
ద్వ్యావల్గద్వసనాఞ్చలా య మనిశం పీతామ్బరోఽవ్యాత్స నః. 101

టీ. గోకులే=గొల్లపల్లెయందు, గోపాఙ్గనాః=గొల్లకాంతలు, క్షణదావసానసమయే=తెల్లవాఱుజామున, దధి=పెరుఁగును, మథ్నన్త్యః=చిలుకుచున్నవారలై, నిజదన్త...నివహైః=తమపలువరంగులగుంపులచే, ఇన్దుప్రభాం=వెన్నెలను, రున్ధన్త్యః=నివారించుచున్నవారలై, నిజ...కారం=తమచేతిగాజులచప్పుడులకనుకూలముగా, జవాత్=తొందరవలన, వ్యావల్గద్వసనాఞ్చలాః=విసరుచున్నపైఁటకొంగులుగలవారలై, యం=ఏకృష్ణుని, అనిశం=ఎల్లప్పుడు, సానన్దం=సంతోషముగా, గాయన్తి=పాడుదురో, సః=అతి, పీతామ్బరః=పట్టుబట్టలవాఁడు, నః=మమ్ము, పాయాత్=రక్షించుఁగాక.

ఉ. ప్రాకటకంకణారవము భాసిలి పయ్యెదకొంగు దూఁగఁగా
వేకువ మోద మొప్ప నరవిందముఖుల్ పెరుగుల్ మథించుచుం
గోకవిరోధికిం గలలు గూర్చురదద్యుతి మీఱ నీహరిం
గోకులవాటిఁ బాడుదురు కోరిక లావరి యిచ్చుఁ గావుతన్. 101

తా. వ్రేపల్లెలోఁ జెల్లవాఱుజామున గోపికలందఱు పెరుఁగు జిలుకుచుఁ దమ పలురంగులతో వెన్నెలను దిరస్కరించుచు, చేతిమురుఁగుల మ్రోఁతలకుఁదగినట్లు పైఁట కొంగు లాడఁగా, నానందముతో నెవనిఁ బాడుచుందురో, ఆకృష్ణుఁడు మమ్ముఁ బ్రోచుఁ గాక.

శ్లో. అంసాలమ్బితవామకుణ్డలభరం మన్దోన్నతభ్రూలతం
కిఞ్చిత్కుఞ్చితకోమలాధరపుటం సాచిప్రసారేక్షణమ్,
ఆలోలాఙ్గుళిపల్లవై ర్మురళికా మాపూరయన్తం ముదా
మూలేకల్పతరో స్త్రిభఙ్గిలలితం జానే జగన్మోహనమ్. 102

టీ. అంసా...భరమ్=ఎడమబుజముమీఁద వ్రాలఁబడిన యంటుజోడుబరవు గలవాఁడును, మన్దోన్నతభ్రూలతమ్ = కొంచెముగా నెత్తఁబడిన తీవకనుబొమలు గలవాఁడును, కిఞ్చి... పుటమ్=కొంచెమువిఱువఁబడిన లేఁబెదవిగలవాఁడును, సాచిప్రసారేక్షణమ్=అడ్డముగాఁ ద్రిప్పఁబడిన చూపులుగలవాఁడును, ముదా = ఆనందముతో, ఆలోలాఙ్గుళిపల్లవైః=కదలుచున్న చిగురువ్రేళ్లతో, మురళికామ్=పిల్లఁగ్రోవిని, ఆపూరయన్తమ్=ఊఁదుచున్నవాఁడును, కల్పతరోః=కల్పవృక్షముయొక్క, మూలే=మొదటనున్న, త్రిభంగిలలితమ్ = మూఁడువంపులచే ముద్దుగులుకువాఁడును, అగు, జగన్మోహనం=లోకమోహకుఁడగు కృష్ణుని, జానే=ధ్యానించి తెలిసికొనుచున్నాను.

ఉ. మూఁపున వామకుండలము మోవి నొకించుక మోమునందముం
జూపెడునోరచూపు సొగసుంబొమ నొక్కట నిక్కఁ గన్పడం
గ్రేవులు సొక్కఁ గల్పకముక్రిందఁ ద్రిభంగిగ నిల్చి యంగుళీ
వ్యాపితవంశపూర్తి యయి వర్తిలుమోహనమూర్తిఁ గొల్చెదన్. 102

తా. అంటుపోఁగు బుజముమీఁదను బడునట్లు తల యొరుగఁబెట్టికొని, ఆనందముచేఁ గొంచెముగావంగిన కనుబొమ్మలుకలుగునట్లు, పెదవిని విఱిచి పిల్లఁగ్రోవిని గఱచికొని యొయ్యారముగాఁజూచుచు వ్రేళ్లనువేసి మహానందముతోఁ బిల్లఁగ్రోవి నూఁదికొనుచుఁ గల్పవృక్షము క్రిందఁ గూర్చున్న శ్రీకృష్ణుని ధ్యానించెదను.

శ్లో. మల్లైః శైలేన్ద్రకల్పః శిశురితరజనైః పుష్పచాపోఽఙ్గనాభి
ర్గోపైస్తు ప్రాకృతాత్మా దివి కులిశభృతా విశ్వకాయోఽప్రమేయః,
క్రుద్ధః కంసేన కాలో భయచకితదృశా యోగిభిర్ధ్యేయమూర్తి
ర్దృష్టో రఙ్గావతారే హరి రమరగణానన్దకృ త్పాతు యుష్మాన్. 103

టీ. రంగావతారే=కంసునిసభలోఁ దారసిల్లినయుద్ధములో, మల్లైః=చాణూరుఁడు మొదలగుమల్లులచేత, శైలేన్ద్రకల్పః=కొండతోఁదుల్యమైనవాఁడుగాను, ఇతరజనైః=

తక్కుఁగలచాపములచేత, శిశుః=బాలుఁడుగాను, అఙ్గనాభిః = స్త్రీలచే, పుష్పచాపః=మన్మథుఁడుగాను, గోపైః = గోపాలురచేత, ప్రాకృతాత్మా=పామరుఁడుగాను, దివి = ఆకసముననుండి చూచుచున్న, కులిశభృతా = ఇంద్రునిచేత, అప్రమేయః = ఊహింపరాని, విశ్వకాయః = విశ్వరూపము గలవాఁడుగాను, భయ...దృశా = భయవిహ్వలములైన కన్నులుగల, కంసేన=కంసునిచేత, క్రుద్ధః=కోపముగొనిన, కాలః =యముఁడుగాను, యోగిభిః = యోగులచేత, ధ్యేయమూర్తిః = ధ్యానింపఁదగినయాకృతికలవాఁడుగాను, దృష్టః=తలఁపఁబడినవాఁడును, అమరగణానన్దకృత్=దేవతాసంతోషకారియునగు, హరిః = శ్రీకృష్ణమూర్తి, యుష్మాన్ = మిమ్ముల, పాతు = రక్షించుఁగాక.

చ. నగ మని చెట్లు పావఁ డని నాగరికుల్ మరుఁ డంచుఁ గాంత ల
భ్రగపతి విశ్వరూపుఁ డని ప్రాకృతుఁ డంచును గోపబాలు రు
గ్రగతిఁ దనర్చు మృత్యు వని కంసుఁడు యోగులు స్వామిగాఁ గనం
దగి సుర లుబ్బ రంగమునఁ దార్కొను దేవుఁడు మిమ్ముఁ బ్రోచుతన్.

తా. కంసుఁడు గల్పించిన మల్లయుద్ధరంగమున చాణూరాదుల కొక కొండగాను, చూపఱులకు బాలుఁడు గాను, స్త్రీలకు మదనుఁడుగాను, గోపాలకులకు తమతోడి గోపాలుఁడుగాను, ఆకసముననుండి చూచునింద్రాదులకు విశ్వమూర్తిగాను, కంసునకు తనపాలిటియముఁడుగాను, యోగులకు ధ్యానింపఁదగినమూర్తిగాను గన్పించుచు దేవతామోదకారియగు కృష్ణుఁడు మిమ్ముఁ బ్రోచుఁగాక.

శ్లో. సంవిష్టో మణివిష్టరే ఽఙ్కతల మధ్యాసీనలక్ష్మీముఖే
కస్తూరీతిలకం ముదా విరచయన్ హర్షాత్కుచౌ సంస్పృశన్,
అన్యోన్యస్మితచన్ద్రికాకిసలయై రారాధయ న్మన్మథం
గోపీగోపపరీవృతో యదుపతిః పాయా జ్జగన్మోహనః. 104

టీ. మణివిష్టరే=రత్నాలపీటయందు, సంవిష్టః=కూరుచున్నవాఁడై, అఙ్క...ముఖే=తొడమీఁదఁ గూరుచున్న లక్ష్మిమోమున, ముదా = వేడుకతో, కస్తూరీతిలకమ్=కస్తురిచుక్కను, విరచయన్ = పెట్టుచు, హర్షాత్=సంతసముతో, కుచౌ=స్తనములను, సంస్పృశన్ = అంటుచు, అన్యోన్య...కిసలయైః = పరస్పరప్రసక్తములైన చిఱునగవులనుచిగుళ్లతో, మన్మథం=పూవింటివానిని, ఆరాధయన్=కొలుచుచు, గోపీగోపపరీవృతః=గోపీగోపాలురతోఁ గూడియున్న, జగన్మోహనః = లోకమోహనుఁడగు, యదుపతిః=యాదవులదొర, పాయాత్=(మమ్ము) రక్షించుఁగాక.

చ. చెలు వగురత్నపీఠమున శ్రీసతి నంకముఁ జేర్చి కస్తురిం
దిలకము దిద్ది దిద్ది తమి దీరక వెంటన గుబ్బ లంట మో

ములఁ దళుకొత్తునవ్వు విరి మొత్తములన్ మరుపూజ సేయు న
చ్చెలు వగువల్లవ ప్రకర సేవితమోహనమూర్తి ప్రోచుతన్. 104

తా. రతనపుఁబీఁటపయిఁగూర్చుండి, తొడయందలి లక్ష్మీదేవి మోమున వేఁడు కగాఁ దిలకము దిద్దుచు, సంతోషముతోఁ గుచములనంటుచు, ఉభయులనవ్వులచే మన్మథుని బూజించుచు, గోపీగోపకులతోఁగూడి కొలువు దీరి జగన్మోహనుఁడైయున్న యాదవనాథుఁడు మమ్ముఁ గాచుఁగాక.

శ్లో. ఆకృష్టే వసనాఞ్చలే కువలయశ్యామా త్రపాధఃకృతా
దృష్టిః సంవలితా రుచా కుచయుగే స్వర్ణప్రభే శ్రీమతి,
బాలః కశ్చన చూతపల్లవ ఇతి ప్రాప్తస్మితాస్యశ్రియం
శ్లిష్యం స్తా మథ రుక్మిణీం నతముఖీం కృష్ణస్స పుష్ణాతు నః. 105

టీ. వసనాఞ్చలే=చీరకొంగు, ఆకృష్టేసతి=లాగఁబడిన దగుచుండఁగా, కువలయశ్యామా = కలువవలె నల్లనైనదియు, త్రపాధఃకృతా=సిగ్గుచే వాలినదియు, శ్రీమతి=చక్కనైన, రుచా=కాంతిచే, స్వర్ణప్రభే=బంగారువన్నెగల, కుచయుగే=చనుదోయియందు, సంవలితా=సంక్రమించిన, దృష్టిః=చూపు, చూతపల్లవ ఇతి=మామిడిచిగురని, ప్రాప్తస్మితాస్యశ్రియం=చిఱునగవుతోఁగూడిన మోముగలదియు, నతముఖీం = మోమువంచుకొనియున్న, తామ్=ఆ, రుక్మిణీం=రుక్మిణీదేవిని, శ్లిష్యన్=కౌఁగిలించుకొన్న వాఁడును, కశ్చన=అనిర్వాచ్యుఁడును, బాలః=చిన్న వాఁడగు, సః=ఆ, కృష్ణః=కృష్ణుఁడు, నః=మమ్ము, పుష్ణాతు=పోషించుఁగాక.

మ. అలరుంబయ్యెదకొంగు దీయఁ దపనీయశ్రీ విడంబించుగు
బ్బలపై సిబ్బితిగబ్బిచూపు నెలకొల్పం దద్ద్యుతిన్ నూత్నచూ
తలతాపల్లవరీతిఁ గాంచి స్మితవక్త్రప్రౌఢ యౌరుక్మిణీ
లలనం గౌఁగిట గారవించుహరి కళ్యాణంబు మా కిచ్చుతన్. 105

తా. పైఁటకొంగు లాగఁగానే సిగ్గుపడి మోము వంచుకొని బంగరుచాయగల తనచనులయందు, వ్రాలిన తనదృష్టి యాపసుపువన్నెతోఁ గలిసి యుండుటను జూచి మామిడిచిగురని తలఁచుచు నవ్వుకొని రుక్మిణిఁ గౌఁగిలించు కుమారాకారుఁడగు కృష్ణుఁడు మమ్ముఁ గాపాడుఁగాక.

అవ. ఈశ్లోకమును రుక్మిణీకృష్ణసంవాదముగ గవి చెప్పుచున్నాఁడు.

శ్లో. ఉర్వ్యాం కోఽపి మహీధరో లఘుతరో దోర్భ్యాం ధృతో లీలయా
తేన త్వం దివి భూతలే చ సతతం గోవర్ధనోద్ధారకః,

త్వాం త్రైలోక్యధరం వహామి కుచయో రగ్రే న తద్గణ్యతే
కిం వా కేశవ భాషణేన బహునా పుణ్యై ర్యశో లభ్యతే. 106

టీ. హే కేశవ=ఓకృష్ణా, త్వయా=నీచేత, ఉర్వ్యామ్=భూమియందు, కోఽపి=ప్రసిద్ధముకాని, లఘుతరః=చులకనగు, మహీధరః=కొండ, లీలయా=వేడుకచేత, దోర్భ్యామ్=బాహువులచే, ధృతః=తాల్పఁబడినది. తేన=ఆకారణముచేత, త్వమ్=నీవు, దివి=స్వర్గమునను, భూతలేచ భూమియందును, సతతం=ఎల్లప్పుడు, గోవర్ధనోద్ధారకః=గోవర్ధనపుఁ గొండనెత్తినవాఁడని, (కీర్తింపఁబడుదువు.) త్రైలోక్యధరం=ముల్లోకములను భరించువాఁడవగు, త్వాం=నిన్ను, కుచయోః=చనులయొక్క, అగ్రే=మీఁద, వహామి=మోయుదును. తత్=ఆసంగతి, నగణ్యతే=లెక్కింపఁబడదు. బహునా భాషణేన=పలుమాటలతో, కింవా = ఏమిలాభము? పుణ్యైః=సుకృతములచేత, యశః=కీర్తి, లభ్యతే=పొందఁబడును.

మ. ధరణిం జేతుల నొక్క చిన్నగిరి యెత్తఁ నిన్ను గోవర్ధనో
ద్ధరణుం డంచు నుతించె నీదళదిశల్ త్రైలోక్యధారేయ! ని
న్నురువక్షోజములఁ భరింప ననుఁ బేర్కొ రెవ్వరుం బుణ్యవి
స్ఫురణం గీర్తి చెలంగుఁ బెక్కువచనంబుల్ కృష్ణ! యింకేటికిన్. 106

తా. కృష్ణా, నీవొక తేలికయైన కొండను (గోవర్ధనగిరిని) అనాయాసముగా నెత్తితి వని నిన్ను భూమిలో జనులు, స్వర్గములో వేల్పులు గోవర్ధనోద్ధారకుఁడని యిప్పటికిని బొగడుచున్నారు. త్రిలోకధారివగు నిన్ను, సర్వకాలములయందు కుచములమీఁద నుంచి మోచు నన్నెవ్వరును దలఁపరు. ఎందుకు ఈసోది. ఇంతకు గొప్పపేరు రావలెనన్నఁ బుణ్యము జేసికొనవలెను. దానికి యోగ్యతాయోగ్యతలు పనికిరావు.

శ్లో. సన్ధ్యావన్దన భద్రమస్తు భవతే భోః స్నాన తుభ్యం నమో
భో దేవాః పితరశ్చ తర్పణవిధౌ నాహం క్షమః క్షమ్యతాం,
యత్ర క్వాపి నిషీద్య యాదవకులోత్తంసస్య కంసద్విషః
స్మారంస్మార మఘం హరామి తదలం మన్యే కి మన్యేన మే. 107

టీ. హే సన్ధ్యావన్దన=ఓ సంధ్యావందనమా, భవతే=నీకొఱకు, భద్రం=శుభము, అస్తు అగుఁగాక. భోః స్నాన=ఓ స్నానమా, తుభ్యం=నీకొఱకు, నమః=నమస్కారము! భోః దేవాః పితరశ్చ=ఓ దేవతలారా పితరులారా, తర్పణవిధౌ=మీకుఁదర్పణము చేయుటయందు, అహం=నేను, నక్షమః=చాలినవాఁడను కాను. క్షమ్యతాం=సైఁచుఁడీ. యత్ర క్వాపి=ఎక్కడనో ఒక్కచోట, నిషీద్య=కూరుచుండి, యాదవకులోత్తంసస్య=యదువంశ నాయకుఁడగు, కంసద్విషః=కృష్ణుని, స్మారంస్మారం=తలఁచి తలఁచి, అఘమ్=పాపమును, హరామి=పాపుకొందును. తత్=ఆహరిధ్యానము, అలం=చాలును.(అని) మన్యే=తలంచెదను. మే=నాకు, అన్యేన=ఇతరచింతతో, కిం=ఏమిపని.

శ్లో:

చ. సతతము సంధ్యకున్ శుభము స్నానజపాదివిశేషసత్క్రియా
తతికిని మ్రొక్కు దేవపితృతర్పణచర్య కశక్తియుక్తుఁడన్
మతిఁ గరుణింప నొక్కనియమస్థితిఁ గంసరిపున్ యదూద్వహున్
స్తుతి యొనరించి కల్మషవిదూరుఁడ నౌదు ననన్యకర్మతన్. 107

తా. ఓసంధ్యావందనమా! నీకొకదండము. ఓస్నానమా! నీకు నొక్క మ్రొక్కు. నేచేయఁజాలను. ఓదేవతలారా, పితరులారా! నే మీకుఁ దర్పణముఁ జేయలేనైతిని; మన్నింపుఁడు. నేనేమూలనైనఁగూర్చుండి కృష్ణుని ధ్యానించుకొందును. నాకదిచాలు. మఱియొకదానితో నాకేమిపని?

శ్లో. హేగోపాలక హేకృపాజలనిధే హేసింధుకన్యాపతే
హేకంసాంతక హేగజేంద్రకరుణాపారీణ హేమాధవ,
హేరామానుజ హేజగత్త్రయగురో హేపుండరీకాక్ష మాం
హేగోపీజననాథ పాలయ పరం జానామి న త్వాం వినా. 108

టీ. హేగోపాలక=ఓగొల్లఁడా, హేకృపాజలనిధే=ఓదయాసముద్రమా, హేసింధుకన్యాపతే=ఓకడలికూఁతురిమగఁడా, హేకంసాంతక=ఓకంసవిధ్వంసీ, హేగజేంద్రకరుణాపారీణ=ఓగజరాజవరదా, హేమాధవ=ఓలక్ష్మీపతీ, హేరామానుజ=ఓబలరామునితమ్ముఁడా, హేజగత్త్రయగురో=ఓముల్లోకములదొరా, హేపుండరీకాక్ష=ఓతెల్లదామరలఁబోలుకన్నులుగలవాఁడా, హేగోపీజననాథ=ఓగొల్లపడుచులప్రాణప్రియుఁడా, మాం=నన్ను, పాలయ=కాపాడుము, త్వాంవినా=నిన్నువిడిచి, పరం=అన్యుని, నజానామి=ఎఱుఁగను.

శా. ఓకారుణ్యసముద్ర యోకరటికక్షోదీర్ణ యోమాధవా
యోకంసాంతక యోరమాసహచరా యోవల్లవీకింకరా
యోకంజేక్షణ యోజగద్గురుమణీ యోరౌహిణేయానుజా
మీకన్నన్ మఱియన్య నే నెఱుఁగఁ జుమ్మీ నన్ను రక్షింపుమీ. 108

తా. ఓగోపాలా, ఓదయామయా, ఓలక్ష్మీనాథా, ఓకంసవిధ్వంసీ, ఓగజరాజవరదా, ఓమాధవా, ఓకృష్ణా, ఓముల్లోకములతండ్రీ, ఓతామరకన్నులవాఁడా, ఓగోపాంగనావల్లభా, ననుఁగావుము. నీకంటె నన్య నెఱుఁగను.

శ్లో. కస్తూరీతిలకం లలాటఫలకే వక్షఃస్థలే కౌస్తుభం
నాసాగ్రే నవమౌక్తికం కరతలే వేణుం కరే కఙ్కణమ్,
సర్వాఙ్గే హరిచన్దనం చ కలయన్ కణ్ఠే చ ముక్తావళిం
గోపస్త్రీపరివేష్టితో విజయతే గోపాలచూడామణిః. 109

టీ. లలాటఫలకే=పలకవంటి నొసలియందు, కస్తూరీతిలకం=కస్తురిచుక్కను, వక్షఃస్థలే=ఱొమ్మున, కౌస్తుభమ్=కౌస్తుభమును, నాసాగ్రే=ముక్కుకొనయందు, నవమౌక్తికం=క్రొత్తముత్తెమును, కరతలే=చేతియందు, వేణుం=పిల్లఁగ్రోవిని, కరే=ముంజేతియందు, కంకణమ్=మురుఁగును, సర్వాఙ్గే=ఒడలియందంతటను, హరిచన్దనంచ=శ్రీచందనమును, కణ్ఠే=మెడయందు, ముక్తావళిమ్=ముత్యాలహారమును, కలయన్=ధరించుచున్న, గోపాలచూడామణిః=గోపాలశ్రేష్ఠుఁడు, గోపస్త్రీపరివేష్టితః=గొల్లపడఁతులతోఁ గూడినవాఁడై, విజయతే=వెలయుచున్నాఁడు.

మ. నుదుటం గస్తురిబొట్టు నాసికతుద న్ముత్తెంబు శ్రీగంధనం
పద నెమ్మేనఁ గరంబులం గటకముల్ వంశంబు హస్తాగ్రమం
దెదపై నిస్తులకౌస్తుభంబు నఱుత న్శృంగారహారంబు నిం
పొదవం గృష్ణుఁడు గోపికాన్వితుఁడు సర్వోత్కృష్టుఁడై సత్కీర్తులన్.

తా. మొగమునఁ గస్తురిచుక్కయు, ఱొమ్మున కౌస్తుభమును, ముక్కున ముత్యమును, చేతిలోఁ బిల్లఁగ్రోవియు, మణికట్టున మురుగును, ఒడలంతయు గంధమును, మెడలో ముత్యాలదండయు దాల్చినకృష్ణుఁడు గోపీజనపరివృతుఁడై వెలయుచున్నాఁడు.

శ్లో. లోకా నున్మదయన్ శ్రుతీ ర్ముఖరయన్ క్షోణీరుహాన్ హర్షయన్
శైలాన్ విద్రవయన్ మృగా న్వివశయన్ గోబృన్ద మానన్దయన్,
గోపాన్ సంభ్రమయన్ మునీ న్ముకుళయన్ సప్తస్వరాన్ జృమ్భయ
న్నోఙ్కారార్థ ముదీరయన్ విజయతే వంశీనినాదః శిశోః. 110

టీ. శిశోః=బాలకృష్ణునియొక్క, వంశీనినాదః=పిల్లఁగ్రోవిమ్రోఁత, లోకాన్=భువనములను, ఉన్మదయన్=మోహింపఁజేయుచు, శ్రుతీః=వేదములను, ముఖరయన్=బదులుమ్రోఁతపెట్టించుచు, క్షోణీరుహాన్=వృక్షములను, హర్షయన్=సంతసింపఁజేయుచు, శైలాన్=కొండలను, విద్రవయన్=కరఁగించుచు, మృగాన్=మృగములను, వివశయన్=ఒడలుమఱపించుచు, గోబృన్దం=గోవులమందను, ఆనన్దయన్=ఆలరింపఁజేయుచు, గోపాన్=గొల్లలను, సంభ్రమయన్=సంబరపెట్టుచు, మునీన్=ఋషులను, ముకుళయన్=ధ్యాననిమీలితులనుగాఁజేయుచు, సప్తస్వరాన్=ఏడుస్వరములను, జృమ్భయన్=విస్తరించుచు, ఓంకారార్థం=ఓంకారవాచ్యమును, ఉదీరయన్=చెప్పుచు, విజయతే=వెలయుచున్నది.

చ. మృగములుసొక్కి మ్రాఁకు లిగురింపఁగ రాలు గరంగ మ్రోయఁగా
నిగమము లావులుబ్బఁగ మునిచ్ఛట మ్రాన్పడ గోవు లాడఁగా
జగము నెలంగ నోంకృతి యెసంగఁగ సప్తవిధస్వరాంగుళు
ల్లిగుడఁ గడంగె బాలమురళీనినదంబు ముదం బెసంగఁగన్. 110

తా. చిన్నికృష్ణుని వేణుగానధ్వని భువనముల మోహింపఁజేయుచున్నది. వేదముల మాఱుపలికించుచున్నది. వృక్షముల నానందము నొందించుచున్నది. కొండల నీఱు సేయుచున్నది. మృగములను మఱులుకొల్పుచున్నది. గోవులను తృప్తిపఱచుచున్నది. గోపాలురకుఁ దిక్కుదెచ్చుచున్నది. మునులను గనులుమూయించుచున్నది. సప్తస్వరముల వెదఁజల్లుచున్నది. ఓంకారార్థమును వ్యాఖ్యానము సేయుచున్నది.

*శ్లో. యస్యాత్మభూతస్య గురోః ప్రసాదా
దహం విముక్తోఽస్మి శరీరబన్ధాత్,
సర్వోపదేష్టుః పురుషోత్తమస్య
తస్యాఙ్ఘ్రిపద్మం ప్రణతోఽస్మి నిత్యమ్. 111

టీ. ఆత్మభూతస్య = ఆత్మరూపియగు, యస్య=ఏ, గురోః=సోమగిరిదేశికుని యొక్క (కృష్ణునియొక్క), ప్రసాదాత్ = కారుణ్యమువలన, అహం=నేను, శరీరబన్ధాత్=జన్మబంధమునుండి, విముక్తః=విడిపింపఁబడినవాఁడను, అస్మి=ఐతినో, సర్వోపదేష్టుః = అన్నియుపదేశములుసేయు, తస్య=ఆ, పురుషోత్తమస్య = పురుషోత్తముని (విష్ణుని)యొక్క, అంఘ్రిపద్మం=అడుగుఁదామరను గూర్చి, నిత్యం=ఎల్లవేళలయందు, ప్రణతః అస్మి=మ్రొక్కెదను.

తా. ఆత్మరూపియగు నే మహామహుని యనుగ్రహమువలన నేను సంసారసాగరమునుండి జన్మక్లేమరణములను వీడి గట్టునఁ బడఁగలిగితినో, అట్టి శ్రీగురువుయొక్క పాదకమలములకు నమస్కారము.

మాలినీవృత్తము. సతతవినుతభీమా సచ్చిదానందసీమా
శతముఖనుతనామా సాధుహృన్నిప్రణామా
దితిజకులవిరామా దేవతాసార్వభౌమా
వితతతపనధామా వేంకటాహార్యధామా.

మ. ఇతి కృష్ణాశ్రయయోగిపుంగవకృపాపీయూషసారస్వతా
భ్యుదయశ్రీవిభవప్రసిద్ధచిదచిద్భోధకమాశాన్తి న
త్యుదయాభూషణ వెల్లపూడిమణిపిద్దామాత్య వెంగాగ్రణీ
గదితాశ్వాసము వొల్చు రెండవదియై కర్ణామృతశ్రీకృతిన్
ద్వితీయాశ్వాసము సంపూర్ణము.

---

* ఈశ్లోకము కొన్నిప్రతులయందు గానరాదు. తెలుఁగున పరివర్తనము సైతము లేదు. దానఁజేసి ఇయ్యది ప్రక్షిప్తమని కొందఱూహించినట్లే ఇది ప్రకృతమునకుఁ గూడ సంబంధించినట్లు తోఁపదు.

తృతీయాశ్వాసము.

శ్లో. అస్తి స్వస్త్యయనం సమస్తజగతా మభ్యస్తలక్ష్మీస్తనం
వస్తు ధ్వస్తరజస్తమోభి రనిశం న్యస్తం పురస్తాదివ,
హస్తోద స్తగిరీన్ద్రమ స్తకతరుప్రస్తారవిస్తారిత
ప్రస్తస్వస్తరునూననం స్తరలసత్ప్రస్తావిరాధా స్తుతమ్. 1

టీ. సమస్తజగతామ్=ఎల్లలోకములకు, స్వస్త్యయనం=శుభప్రదమైనదియు, అభ్యస్తలక్ష్మీస్తనమ్=లక్ష్మీదేవి స్తనములయందు పరిచితమైనదియు, ధ్వస్తరజస్తమోభిః=పాడుచేయఁబడిన రజస్తమోగుణములు గలవారిచేత, అనిశమ్=ఎల్లప్పుడు, పురస్తాత్=ముందట, న్యస్తమివ=ఉంచుకోఁబడిన దానివలెనున్నదియు, హస్తో...లసత్=చేతులతో నెత్తఁబడిన గోవర్ధనగిరి మీఁది చెట్లగుంపులనుండి గుట్టలుగా రాలుచున్న పూవులచే వినుమడించిన కల్పకుసుముల పఱుపుచేఁ బ్రకాశించునదియు, ప్రస్తావి=పొగడఁబడిన, రాధాస్తుతం=రాధచేఁ బొగడఁబడిన, వస్తువు, అస్తి=కలదు.

శా. హస్తోద స్తగిరీంద్రమ స్తకతరువ్యత్యస్తవిస్తారిత
ప్రస్తస్వస్తరునూననం స్తరలసత్ప్రస్తార మభ్యస్తవ
క్షాస్తోక స్తన మస్తకల్మషవుఁ న్యస్తంబు నుదగ్రజ్జగ
త్స్వస్తిశ్రీదము రాధికాస్తుతము చంచద్వస్తు వెంతే తగున్. 1

తా. ఎల్లలోకములకు రక్షకమైనదియు, లక్ష్మీదేవి చనులయందలవాటుపడినది యు, రజస్తమోదూరులచే నెల్లప్పుడు స్వాధీనము చేసికోఁబడినదియు, చేతులతో గోవర్ధనము నెత్తినప్పుడు దానిమీఁది చెట్లనుండి రాలుపూవులచేతను, మింటనుండి పడు కల్పకుసుములచేతను బఱచఁబడిన క్రిందిభాగముగలదియు, జగన్నుతమైన రాధాస్తవపాత్రమైనయొకవస్తు వున్నది.

శ్లో. రాధారాధిత విభ్రమాద్భుతరసం లావణ్యరత్నాకరం
సాధారణ్యపదవ్యతీతసహజస్మేరాననామ్భోరుహమ్,

ఆలమ్బే హరినీలగర్వగురుతాసర్వస్వనిర్వాపణం
బాలం వైణవికం విముగ్ధమధురం మూర్ధాభిషిక్తం మహః. 2

టీ. రాధా...రసమ్=రాధచే సేవింపఁబడు విలాసములచే నాశ్చర్యమైన శృంగారముగలదియు, లావణ్యరత్నాకరం=తేటఁదనమునకు సంద్రమైనదియు, సాధారణ్య...రుహం=లోకసామాన్యపదవిని దాఁటినసహజమగు చిఱునవ్వుగల మోముఁదమ్మిగలదియు, హరి...పణమ్=ఇంద్రనీలములయొక్క గర్వభారమునంతయు రూపుమాపినదియు, బాలం=కిశోరరూపమైనదియు, విముగ్ధమధురం = ప్రకృతి సుందరమై చిత్తాకర్షకమైనదియు, మూర్ధాభిషిక్తం=మనోహర వస్తువులకు రాజగు, వైణవికం= వీణాగానమందు మిన్నయగు, మహః=ఒకానొక తేజమును, ఆలమ్బే=ఆశ్రయించుచున్నాను.

శా. సాధారణ్య[1]పదవ్యతీతదరహాసశ్రీముఖాంభోజుఁడై
మాధుర్యైకనిధానుఁడై మరకతాశ్మప్రౌఢిగర్వార్భటీ
వైధుర్యావహతేజుఁడై సరసనిర్వ్యాజాంగశృంగారుఁడై
రాధారాధితుఁడైన వైణవికమూర్ధన్యున్ మదిం గొల్చెదన్. 2

తా. రాధచే ననుభవింపఁబడిన యాశ్చర్యవిలాసపుంజముగలదియు, తేటఁదనపుఁజోకైనదియు, లోకసాధారణము గాని, యవ్యాజమై ప్రకృతిసుందరమైన నగుమోముగలదియు, ఇంద్రనీలమునకున్న సౌందర్యగర్వ మంతయుఁ బిండి తలబరువుదింపినదియు, కిశోరరూపమైనదియు, అత్యంతసుందరమును మధురమునైనదియు, సౌందర్యవస్తువులకు రాజుగాఁ జేయఁబడినదియు, వీణావాదనచణమైన యొకానొకదివ్యతేజము నాశ్రయించెదను.

శ్లో. కరిణాం ములజ్ఘ్యగతి వైభవం భజే
కరుణావలమ్బితకిశోరవిగ్రహమ్,
యమినామనారతవిహారి మానసే
యమునావనాన్తరసికం పరం మహః. 3

టీ. కరిణాం=ఏనుఁగులకు, అలజ్ఘ్యగతివైభవం=గెలువరానినడకసోయగముగలవాఁడును, కరుణా...గ్రహం=దయతోఁ దాల్చఁబడిన బాలరూపముగలవాఁడును, యమినాం=యోగులయొక్క, మానసే = చిత్తమున, అనారతవిహారి=విడువకుండునదియు, యమునావనాన్తరసికం=యమునదరినున్న యడవి సారస్యము నెఱిఁగినదియు, పరం=ఉత్తమమైన, మహః=తేజమును, భజే=సేవించెదను.

ఉ. అల్లన మందయానము గజావలి గోరఁగ మానిమానసో
త్ఫుల్లసరోజపాళిఁ బదముల్ నెలఁగన్ యమునాతరంగిణీ

1 సరణ్యతీత.

నల్లలితాంబుపూరనములు సారవయస్థలమీఁదఁ జిమ్ముచుం
జల్లనిచూపులం గరుణఁ జల్లెడు నల్లనిబాలుఁ గొల్చెదన్. 3

తా. ఏనుఁగు గున్నలకు మీఱరాని గతిసౌష్ఠవముగలదియు, భక్తానుగ్రహార్థము గోపవేషమును దాల్చినదియు, యోగులమానసముల నేప్రొద్దు వీడకుండునదియు, యమునాతీరమందలి యడవిసొబగెత్తిఁగిన యొక యుత్తమ దివ్యతేజమును సేవించెదను.

శ్లో. అతన్త్రితత్రిజగదపి వ్రజాఙ్గనా
*నియన్త్రితం విపులవిలోచనాజ్ఞయా,
నిరన్తరం మమ హృదయే విజృమ్భతాం
సమన్తతః సరసతరం పరం మహః. 4

టీ. అతన్త్రితత్రిజగదపి=అస్వతంత్రముగాఁ జేయఁబడిన ముల్లోకములు గలదయ్యును, విపులవిలోచనాజ్ఞయా=వెడదకన్నుల యుత్తరవుచేత, వ్రజాఙ్గనానియన్త్రితం=గొల్లకాంతలచే బంధింపఁబడినదియు, సమన్తతః=ఎల్లయెడల, సరసతరం=కడురసికమైన, పరం=మేలైన, మహః=వెలుఁగు, మమ=నాయొక్క, హృదయే=చిత్తమున, నిరన్తరం=ఎల్లప్పుడు, విజృమ్భతామ్=చెలరేఁగుఁగాక.

ఉ. లోకము లన్నియుం దనకు లోకువగాఁ గొని యేలుమేటి యస్తోకమనోహరావయవశోభితుఁ డొకటివింత గోపికాలోకనలీల నెల్లపనులుం దనుఁ బూన యొనర్చె వారిదేశాక ప్రభావ మట్టిత్రిజగత్సులభుఁ మది నాశ్రయించెదన్. 4

తా. ముల్లోకముల నస్వతంత్రములుగాఁ జేసినను తానుమాత్రము గొల్లయిల్లాండ్రకనుసన్నలకు లోనైనదియు సర్వవిధముల సరసమైన యుత్కృష్టతేజ మెప్పుడును నామనమున నిండియుండుఁగాక.

శ్లో. కన్దర్పప్రతిమల్లకాన్తివిభవం కాదమ్బినీబాన్ధవం
బృన్దారణ్యవిలాసినీవ్యసనినం వేషేణ భూషామయమ్,
మన్దస్మేరముఖామ్బుజం మధురిమవ్యామృష్టబిమ్బాధరం
వన్దే కన్దళితార్ద్రయౌవనవనం కైశోరకం శార్ఙ్గిణః. 5

టీ. కందర్ప...భవం=మన్మథునికిఁ బ్రతిభటమైన సొబగునొయ్యారముంగలదియు, కాదమ్బినీబాన్ధవమ్=మబ్బుతుట్టెలచుట్టమును, బృందారణ్యవిలాసినీవ్యసనినం=బృందావనమందలి (గొల్ల) హొయలుకత్తెలనంటుకొన్నదియు, వేషేణ=అలంకారముచేత, భూషామయం=సొమ్ముల పెట్టెయైనదియు, మన్దస్మేరముఖామ్బుజమ్=చిఱునగవుకల

* నియన్త్రితం.

హాముదమ్మిగలదియు, మధురిమవ్యామృష్టబిమ్బాధరం=తీయదనముచేఁబూయఁబడిన దొండపండువంటి పెదవిగలదియు, కన్దళితార్ద్రయౌవనవనమ్= ఉద్బుద్ధమై రసార్ద్రమైన జవ్వనపుటడవిగలదియునగు, శార్ఙ్గిణః=కృష్ణునియొక్క, కైశోరకం=పసితనము నుగూర్చి, వన్దే=నమస్కరించెదను.

శా. కందర్పప్రతిమల్లధాము నవమేఘశ్యామకుఁ బ్రేమోల్లస
ద్బృందారణ్యవధూరతుల్ మధురిమామృష్టాధరోష్ఠాన్వితు
న్మందస్మేరకపోలు వేషకృతనానాభూషణోద్వేలుఁ జె
ల్వొందం గొల్చెద బాల్యయౌవనవిలాసాలంకృతుల్ శ్రీయుతున్. 5

తా. మన్మథునిఁ బ్రతిఘటించు సౌందర్యముగలదియు, మొగిళ్లకుఁ జుట్టమైనదియు, బృందావనమందలి గోపయువతులం దనురక్తమయినదియు, ఒడలెల్ల సొమ్ములచే నిండినదియు, చిఱునవ్వుచే నందమైనమోముగలదియు, తేనెగాఱు పెదవిగలదియు, శృంగారపూర్ణమైన ప్రథమయౌవనముగలదియు, నగు శ్రీకృష్ణునితేఁబ్రాయముంగూర్చి మ్రొక్కెదను.

శ్లో. అముక్తమానుష మముక్తనిజానుభావ
మారూఢయౌవన మగూఢవిదగ్ధలీలమ్,
అమృష్టయౌవన మనష్టకిశోరభావ
మాద్యం మహః కిమపి మాద్యతి మానసే మే. 6

టీ. అముక్తమానుషం=కైకొనఁబడిన మానుషభావము గలదియు,అముక్తనిజానుభావం=విడువఁబడని తన ప్రభావముగలదియు, ఆరూఢయౌవనం=పొందఁబడినయౌవనముగలదియు,అగూఢవిదగ్ధలీలం=వెల్లడియైన గడుసుఁదనపు విలాసములు గలదియు, అమృష్టయౌవనమ్=పొలఁబడిన యౌవనముగలదైనను, అనష్టకిశోరభావం=పూర్తిగా వీడనిపిన్నచేఁతలుగలదియు, కిమపి=అనిర్వాచ్యమైన, ఆద్యం=మొదటిదగు, మహః=తేజము, మే=నాయొక్క, మానసే=చిత్తమున, మాద్యతి=కైపువెట్టుచున్నది.

ఉ. మానవలీలయున్ నిరుపమానసుహామహిమానుభావమున్
మేనిపరిగ్రహంబు మిఱి మీఱినప్రౌఢియు బాల్యచాపలా
నూనవిలాసముల్ నవమనోహరయౌవనముం జెలంగ నెం
తేనియు హర్షవిస్మయము లిచ్చుఁ జెలంగ వెలుంగు నామదిన్. 6

తా. మనుజరూపమునఁ దాల్చియుఁ దననిజానుభావముల వీడనిదియు, యౌవనోదయమై వెల్లివిరియు విలాసములుగలదియు, యౌవనము వచ్చినను చిన్నతనపుఁజేఁతల విడువనిదియునగు ననిర్వాచ్యమైన యామొదలితేజము నామనమును బరవశముగాఁ జేయుచున్నది.

శ్లో. తే తేభావా స్సకలజగతీలోభనీయప్రభావాః
నానాతృష్ణాసుహృది హృది మే కామ మావిర్భవన్తు
వీణావేణుక్వణితలసితస్మేరవక్త్రారవిన్దా
న్నాహం జానే మధుర మపరం నన్దపుణ్యామ్బురాశేః. 7

టీ. సకల...భావాః - ఎల్లలోకములకును వాంఛింపఁదగిన యనుభావములుగల, తే తే=ఆయా, భావాః=వస్తువులు, నానా...సుహృది=పలువిధములైన యాశలకు మిత్రమైన, మే=నాయొక్క, హృది=చిత్తమున, కామం=మిగుల, ఆవిర్భవంతు=పుట్టుఁగాక. అహం=నేను, నందపుణ్యామ్బురాశేః=నందునిపుణ్యములకు సముద్రప్రాయమైన వస్తువుయొక్క, వీణా...విన్దాత్=వీణవంటిపిల్లఁగ్రోవిమ్రోఁతలచే సొబగారుమోముదమ్మికంటె, అపరం=మఱియొక, మధురం=ప్రియవస్తువును, నజానే=ఎఱుఁగను.

మ. అమితాశావశమానసుదిన్ నిఖిలలోకాశాస్య మౌ పెక్కు భా
వము లెన్నేనియు నిల్చుఁ గాక విలసద్వంశీనినాదానుమో
దము మందస్మితసుందరం బగుయశోదానందపుణ్యాంబుసా
రముకన్నన్ మధురంబు లే దొకటి చర్చల్ సేయ నిం కేటికిన్. 7

తా. ఎల్లజగముల మోహింపఁజేయఁజాలు పేరుపుగల యాయాభావములు నానాదురాశలతోఁగూడి నామదిలోఁ బుట్టుచుండుఁగాక. నేను మాత్ర మెన్నివిధములఁ దలఁచిచూచినను నందునినోములపంటయగు కృష్ణుని వేణుగానమధుర మైన మోముకంటె నింకొక ప్రియవస్తువును గానను.

శ్లో. సుకృతిభి రాదృతే సరసవేణునినాదసుధా
రసలహరీవిహారనిరవగ్రహకర్ణపుటే,
వ్రజవరసున్దరీముఖసరోరుహసారసికే
మహసి కదాను మజ్జతి మదీయ మిదం హృదయమ్. 8

టీ. సుకృతిభిః=పుణ్యవంతులచేత, ఆదృతే=మెచ్చుకోఁబడినదియు, సరస...పుటే=సొంపైన పిల్లఁగ్రోవిమ్రోఁతలను తేనెకాలువలఁ గ్రీడించుటచేఁ దనిసిన కర్ణరంధ్రములుగలదియు, వ్రజ...సికే=గోపకాంతల మోముఁదామరలసౌభాగ్యము నెఱిఁగిన, మహసి=వెలుఁగునందు, ఇదమ్=ఈ, మదీయమ్=నాసంబంధియైన, హృదయం=చిత్తము, కదాను=ఎప్పుడు, మజ్జతి=మునుఁగునో.

చ. విమలతపోధనామృతము వేణురవామృతసారపూరవి
శ్రమవదకర్ణగోళము వ్రజప్రమదాముఖపద్మచంచరీ
కము కమనీయనాకము సకామజనావన మైనదివ్యతే
జమున మునుంగు టెన్నఁడొకో చల్లగ నుల్లము పల్లవింపఁగన్. 8

తా. అనేకులగు పుణ్యాత్ములచే గారవింపఁబడినదియు, మనోహరవేణుగానమను నమృతప్రవాహములో నీఁదె తనిసిన కర్ణరంధ్రములుగలదియు, గొల్లపడంతుల మోముఁదామరల సారస్యమెఱింగిన దివ్యతేజమం దీనాచిత్తమెప్పుడు మునిఁగి (లయమయి) పోవునో!

శ్లో. తృష్ణాతురే చేతసిజృంభమాణం ముష్ణన్ముహుర్మోహమహాంధకారమ్,
పుష్ణాతు నః పుణ్యదయైకసింధోః కృష్ణస్య కారుణ్యకటాక్షకేళిః. 9

టీ. తృష్ణాతురే=ఆశాగ్రస్తమైన, చేతసి=నాచిత్తమందు, ముహుః=తేప తేపకు, జృంభమాణం=కమ్ముకొనుచున్న, మోహమహాంధకారం=అజ్ఞానమను పెనుచీఁకటిని, ముష్ణన్=దొంగిలించుచున్న, పుణ్యదయైకసింధోః=పుణ్యమునకును దయకును ముఖ్యస్థానమైన, కృష్ణస్య=శ్రీకృష్ణునియొక్క, కారుణ్యకటాక్షకేళిః=దయగలిగిన కడగంటి చూపులవిలాసము, నః=మమ్ము, పుష్ణాతు=పోషించుఁగాక.

మ. అమితాశాపరిశ్రాంతమైననామది నవశ్యం బైన మోహాంధకా
రము గారుణ్యకటాక్షవీక్షణవిభారాశిన్ విఘాలించి న
య్యమునం బ్రోచు దయాపయోధి ఘనబృందారణ్యకర్మంది బృం
దమనోలోచనసాధుసేవధి ప్రమోదం బొప్ప నెల్లప్పుడున్. 9

తా. తేప తేపకుఁ గ్రమ్ముకొనుచున్న నాచిత్తమందలి యజ్ఞానగాఢాంధకారము మ్రింగివేసిన పుణ్యదయారాశియగు శ్రీకృష్ణునిదయామయమైన కడగంటిసొబగు నన్ను రక్షించుఁగాక.

శ్లో. నిఖిలాగమమౌళిలాలితం పదకమలం పరమస్య తేజసః,
వ్రజభువి బహుమన్మహే తరాం సరసకరీషవిశేషరూషితమ్. 10

టీ. నిఖిలా...లాలితం=ఎల్ల వేదాంతములచే నుపచరించఁబడినదియు, వ్రజభువి=వ్రేపల్లెయందలి, సరస...రూషితమ్=పచ్చిపేడచిదురుపలచేఁ బూయఁబడిన, పరమస్య తేజసః=గొప్ప తేజముయొక్క, పదకమలం=అడుగుఁదామరను, బహుమన్మహే తరాం=మిగుల గౌరవించెదము.

మ. సిరి కేల్దమ్ముల నొత్తఁగా శ్రుతివధూసీమంతసింధూరసుం
దర మై యొప్పెసలార నందముగ మందర్ణ నందగోపాలునిం
దిరశాలాంతకరీషరూషితరసోదీర్ణంబు లౌ పాదము
ల్పరమానందముఁ జేయు నామదికి నుల్లాసంబు గల్పించుచున్. 10

తా. ఉపనిషత్తులచేఁ బొగడఁబడినదియు, గొల్లపల్లియలోని వీథులయందలి పేఁడచిదురుపలను బూసికొన్నదియునగు నొకపరమతేజమును స్తుతించెదము.

శ్లో. ఉదారమృదులస్మితవ్యతికరాభిరామాననం
ముదా ముహు రుదీర్ణయా మునిమనోమ్బుజామ్రేడితమ్,
మదాలసవిలోచనవ్రజవధూముఖాస్వాదితం
కదాను కమలేక్షణం కమపి బాల మాలోకయే. 11

టీ. ఉదార...ననం = గంభీరమైన చిఱునవ్వుకలయికచే నందమగుమోముగల, వాఁడును, ముహుః = తేపకు, ఉదీర్ణయా, పుట్టిన, ముదా = ఆనందముతోఁ (గూడిన) మునిమనోమ్బుజామ్రేడితం = యోగిచిత్తములయం దిబ్బడియైనవాఁడును, మదాలస... దితమ్ = (యౌవన) మదఘూర్ణితనేత్రలగుగొల్లయిల్లాండ్ర మోములచేఁ దనివారఁ జూడఁబడినవాఁడును, కమలేక్షణమ్ = తామరలవంటికన్నులుగల, కమపి = అనిర్వాచ్య మహిమగల, బాలం = కుఱ్ఱని, కదాను = ఎప్పుడు, ఆలోకయే = చూతునో!

ఉ. కన్నులకొర్దిఁ జూచి వ్రజకాంతలు వేడుక ముద్దులాడఁగా
నన్నువునవ్వువెన్నెలలు నల్దిగఁ జల్లగ నెల్లమౌనులర్
సన్నుతమానసాబ్జముల సారెకు సారె వహింప మించు న
క్కన్నులపండువైనముఖకంజము రంజిలుబాలుఁ గాంచెదన్. 11

తా. గంభీరముగాఁ జిన్నవవ్వులచే మోముగలవాఁడును, యోగిపుంగవులచే మహానందముతో ధ్యానింపఁబడినవాఁడును, మదవతులైన గొల్లపడుచులచేఁ బ్రేమింపఁబడువాఁడును, తామరలవంటి కన్నులుగలబాలరూపుఁడైన దేవుని నే నెప్పుడు చూడఁగలనో!

శ్లో. వ్రజజనమదఘోషిల్లోచనోచ్ఛిష్టశేషీ
కృత మతిచపలాభ్యాం లోచనాభ్యా ముభాభ్యామ్,
సకృదపి పరిపాతుం తే వయం పారయామః
కువలయదళనీలం కాంతిపూరం కదాను. 12

టీ. వయం = మేము, వ్రజ...కృతం = మదించిన గొల్లపడతుల కన్నులచేఁ ద్రాగి వేయఁగా మిగిలిన, తే = నీయొక్క, కువలయదళనీలం = కలువఱేకువలె నల్లనైన, కాంతిపూరం = సొబగులమొత్తమును, అతిచపలాభ్యాం = మిగులనాశచేఁ గొట్టుకొను చున్న, ఉభాభ్యాం = రెండగు, లోచనాభ్యాం = కన్నులచే, సకృదపి = ఒక్కమారైనను, పరిపాతుం = గ్రోలుటకొఱకు, కదాను = ఎన్నఁటికి, పారయామః = అర్హతగల వారమగుదుమో!

మ. కొమరుంబ్రాయపుముబ్బు గుబ్బెతలఁ గోర్కుల్ జొబ్బిలర్ వల్లవ
ప్రమదల్ గన్నుల నాని యూని దగుపాటిర్ శేషమై పొల్చునా

రమణీయోత్పలకాంతిపూర మెదురై రానొక్కసారైనఁ బొం
కముగా నీకనుదోయి నానఁ గలభాగ్యం బెన్నఁడో కల్గెడున్. 12

తా. కృష్ణా, గొల్లపడుచులచేఁ దమ నేత్రములచేఁ గ్రాగిత్రాగి యెంగిలిచేసి విడువఁ బడినదైనను కలువలవలె నల్లనై మహాతృష్ణను గలిగించు నీసొబగు నొక్కతూరి రైన రెండుకన్నులతోఁ దనవితీరఁ జూచుటకు మాకెప్పటికి యోగ్యత కలుగునో కదా!

శ్లో. ఘోషయోషిదనుగీతయౌవనం కోమలస్తనితవేణునిస్వనమ్,
సారభూత మభిరామసమ్పదాం ధామ తామరసలోచనం భజే. 13

టీ. ఘోష...వనం=గొల్లభామలచే స్తుతింపఁబడిన యౌవనముగలదియు, కోమల...స్వనం=మధురధ్వనిగల వేణుగానముగలదియు, అభిరామసంపదాం=సౌందర్యసంపదలకు, ధామ=చోటగు, తామరసలోచనం= తామరలవంటి కన్నులుగల, ధామ=తేజమును, భజే=సేవించెదను.

ఉ. వ్రేజవరాంద్రు జవ్వనపువిన్ననువుం గొనియాడఁగా ముఖాం
భోజమునందు లేయుఱుముఁబోనిరవంబున వేణు వొప్ప రా
రాజితకాంతిసంపదలరాశి యనఁ వెలుఁగొందుశారదాం
భోజదళాక్షు దైవతవిభుం ద్రిజగత్పతి నాశ్రయించెదన్. 13

తా. గొల్లకాంతలచేఁ బాడఁబడిన యౌవనమహిమగలవాఁడును, మనోహరమైన పిల్లఁగ్రోవిపాటగలవాఁడును, సొబగులగనియు, తామరలవంటి కన్నులుగలవాఁడును నగు తేజోరూపుఁడగు శ్రీకృష్ణపరబ్రహ్మను సేవించెదను.

శ్లో. లీలయా లలితయావలమ్బితం మూలగేహమివ మూర్తిసమ్పదామ్,
నీలనీరదవికాసవిభ్రమం బాలమేవ వయ మాద్రియామహే. 14

టీ. లలితయా=సొంపైన, లీలయా=సొబగుచే, అవలమ్బితం=ధరింపఁబడినవాఁడును, మూర్తిసమ్పదాం=శరీరసౌందర్యములకు, మూలగేహమివ= నివాసస్థానమువలె నున్నవాఁడును, నీలనీరదవికాసవిభ్రమం=నీరుమబ్బులసొబగువంటిసొబగుగలవాఁడును నగు, బాలమేవ=బాలకృష్ణునే, వయం=మేము, అద్రియామహే=మెచ్చుకొందుము.

శా. బాలుఁ మోహనవేషలీలు మురళీపాండిత్యశీలుఁ దయా
లోలుఁ సాంద్రఘనాఘనావళివినీలుఁ గోపకన్యానుత
శ్రీలావణ్యవయోవిశాలు సవనీరేజాయతాక్షిప్రభా
జాలుఁ సర్వకళాలవాలు నతివాంఛం గొల్తు నానెమ్మదిన్. 14

తా. మనోహరసౌందర్యము గలవాఁడును ఎల్లసొబగులకు నిధివంటివాఁడును, నల్లని మేఘములకాంతివంటి కాంతిగలవాఁడును నగు గోపాలబాలునే మేము భక్తితో సేవించెదము.

శ్లో. వన్దేమురారే శ్చరణారవిన్దద్వన్ద్వం దయావర్తితశైశవస్య,
వన్దారుబృన్దారకబృన్దమౌళిమన్దారమాలావినిమర్దభీరు. 15

టీ. దయా...వస్య=భక్తానుగ్రహార్థము బాలరూపముఁ దాల్చిన, మురారేః=శ్రీకృష్ణునియొక్క, వన్దారు...భీరు=మ్రొక్కుచున్న దేవసంఘముల కిరీటములయందుఁ జుట్టికొన్నకల్పవృక్షములపూవుదండలరాపిడికి జడియుచున్న, చరణారవిందద్వంద్వం=అడుగుఁదామరల జంటనుగూర్చి, వందే=మ్రొక్కుచున్నాను.

మ. దితిజానీకముఁ ద్రుంప మానితగతి వర్తింపఁగ యశోదాదయా
దితకైశోరకళావిలాసుఁ డగునాదేవాదిదేవోత్తముఁగ
నతబృందారకబృందమౌళివిలసన్మందారమాలాతరం
గితధారాళమరందబిందుస్రుతమలాంఘ్రిద్వంద్వమ్ము సేవించెదన్. 15

తా. నమస్కరింప వచ్చినదేవతల శిరస్సులయందలి పూవుదండలరాపిడికి భయపడుచున్నదియు, (అనఁగా: దేవతలచే ననవరతము మ్రొక్కఁబడునదియనుట) భక్తపాలనమునకై గోపాలబాలరూపముఁ దాల్చిన శ్రీహరియొక్క యందమైనయాయడుగుఁదామరలను మ్రొక్కెదను.

శ్లో. యస్మిన్నృత్యతి యస్య శేఖరభరైః క్రౌఞ్చద్విషశ్చన్ద్రికీ
యస్మిన్ద్రిప్యతి యస్య ఘోషసురభిం జిఘ్రన్వృషో ధూర్జటేః,
యస్మిన్సజ్జతి యస్య విభ్రమగతిం వాఞ్ఛన్హరేస్సిన్ధుర
స్తద్బృన్దావనకల్పకద్రుమవనం తం వా కిశోరం భజే. 16

టీ. యస్మిన్=ఏబృందావనమందు, యస్య=ఏకృష్ణునియొక్క, శేఖరభరైః=జౌదలనున్న నెమ్మిపురులకట్టలచేత, క్రౌంచద్విషః=కుమారస్వామియొక్క, చన్ద్రికీ=నెమిలి, నృత్యతి=పొంగియాడునో, యస్మిన్=ఏయడవిలో, ధూర్జటేః=శివునియొక్క, వృషః=ఎద్దు, యస్య=ఏకృష్ణునియొక్క, ఘోషసురభిం=మందయందలియావు, జిఘ్రన్=మోహముచే మూర్కొనుచు, దృప్యతి=గర్వించునో, యస్మిన్=ఏయడవిలో, హరేః=ఇంద్రునియొక్క, సిన్ధురః=ఏనుఁగు, యస్య=ఏకృష్ణునియొక్క, విభ్రమగతిం=ఒయారపునడకను, వాఞ్ఛన్=కోరుచు, సజ్జతి=అట్లు నడవఁజూచునో, తత్=ఆ, బృన్దా...వనం=బృందావనమనెడి కల్పవృక్షములతోపును, తం=ఆ, కిశోరం=బాలునిగాని, భజే=సేవించెదను.

శా. ఎందే నెవ్వనిమౌళిఁ గాంచి గుహవాజీంద్రంబు నర్తించుఁ దా
నెందే నెవ్వనియానరీతి హరిపత్తేభంబుఁ గాంక్షించుఁ దా

నిండే నెవ్వనియందు మయూర్యాకుచు భూతేశాశ్వయుం బొందు నా
బృందారణ్యసుధేంద్రసాంద్రుని నాకృష్ణుని మదిం గొల్చెదన్. 16

తా. ఏబృందావనమున కృష్ణునితలలోని నెమలిపురినిఁజూచి, కుమారవాహనమైన నెమలి యుత్సాహముతో కుంచె విప్పియాడునో, ఎచట శివుని యాఁబోతు మందలోనియావులు మదముచే మూర్కొనునో, ఎచ్చోట వింధ్యగిరియైరావతము కృష్ణునివద్దకనుజూచి తాను దానిసేయుఁజూమనో, ఆబృందావనమును శ్రీకృష్ణస్వామిని సేవించెదను. శ్రీహరిసేవార్థమై యింద్రాదులెల్లను నిత్యసన్నిహితులై యుండురని భావము.

శ్లో. అరుణాధరసామృతవిశేషితస్మితం
వరుణాలయానుగతవర్ణవైభవమ్,
తరుణారవిన్దదళదీర్ఘలోచనం
కరుణామయం కమపి బాలమాశ్రయే. 17

టీ. అరుణా...స్మితం=ఎఱ్ఱనై అమృతమువలె భోగ్యమైన అధరముచేత మిక్కిలి సుందరముగాఁ జేయఁబడిన చిఱునవ్వు గలవాఁడును, వరుణ...వైభవమ్=సముద్రముతో పోల్పఁబడిన కాంతిసమృద్ధి గలవాఁడును, తరుణా...లోచనం= అప్పుడేపూచిన తామరరేకులవంటి విశాలములైన కన్నులు గలవాఁడును, కరుణామయం=దయాస్వరూపుఁడైన, కమపి=ఒకానొక (వాచామగోచరుఁడైన), బాలం=బాలకృష్ణుని, ఆశ్రయే=సేవించుచున్నాను.

ఉ. చల్లనివాని నవ్వు వెన్నెలల్లెడువాని దయారసంబు జొ
బ్బిల్లెడువాని గెంపుఁజిగి పెంపు నెలంగెడుమోవివాని సం
ఫుల్లసరోజనేత్రములఁ బోల్చినవానిఁ బయోధివీచికా
వేల్లితనీలనీరదనవీనతనుద్యుతివానిఁ గాంచెదన్. 17

తా. మిక్కిలియందమై మధురమైన యధరమునందు దొలఁకుటచేత మఱింతగ ముద్దులుగులుకుచున్న చిఱునగవుగలవాఁడును, సముద్రమును బోలిన దేహకాంతి గలవాఁడును, లేఁదామర రేకులవంటి కన్నులుగలవాఁడును, దయాస్వరూపుఁడును నయిన బాలకృష్ణుని నాశ్రయించుచున్నాను

శ్లో. లావణ్యవీచీరచితాఙ్గభూషాం భూషాపదారోపితపుణ్యబర్హామ్,
కారుణ్యధారాళకటాక్షమాలాం బాలాం భజే వల్లవవంశలక్ష్మీమ్.

టీ లావణ్య...భూషాం=ముత్తెపుతేటవంటి కాంతియొక్క అలలచేత చేయఁబడినఅవయవములయొక్క అలంకారముగలదియు, భూషా...బర్హాం=అలంకారస్థానమునం దుంపఁబడినపవిత్రమైననెమలిపింఛముగలదియు, కారుణ్యా...మాలాం=కరుణారసముచేత ఎల్లప్పుడు నిండియుండు కడగంటిచూపులయొక్క మాలిక (వరుస) గలది

యు. బాలాం=లేతప్రాయముగల, వల్లవపంక్తిలక్ష్మీం=గొల్లవారికొలముయొక్కలక్ష్మిని, (సంపదనుగలిగించు బాలకృష్ణుని) భజే=ఆశ్రయించెదను.

చ. మెఱుఁగుల కేమి చక్కఁదనమే పదిలక్షలు సేయు మాయురే
సురుచిరపింఛదామకమె సొమ్ములలో వెల లేనిసొమ్మగుం
బరమకృపాకటాక్షసుమమాలిక బాపురె నందమందిరేం
దిరముఖపెంపుశైశవము సీటులు మీఱెనయారె కంటిరే. 18

తా. ముత్తెపుతేటవలె తళతళలాడు కాంతివిశేషముచేత దేహమున కలంకారమును గలిగించుచున్నదియు, భూషణములు ధరించు స్థానములయందు నెమలిపించము నుంచుకొనినదియు. కరుణారసము నొలుకుచున్న కడకంటిచూపులుగలదియు నగు బాలకృష్ణుఁడనెడు గొల్లవారిసంపదను ఆశ్రయించుచున్నాను.

శ్లో. మధురైకరసం వపు ర్విభో, ర్మధురావీథిచరం భజామహే,
నగరీమృగశాబలోచనా, నయనేన్దీవరవర్ష వర్షితమ్. 19

టీ. మధురైకరసం=సౌందర్యముయొక్క ముఖ్యమైన సారమైనదియు, మధురా...చరం=మధురాపట్టణపు వీథులయందు సంచరించునదియు, నగరీ...తర్షితం=మధురాపట్టణమునందలి లేడిపిల్లలకన్నులవంటికన్నులుగల స్త్రీలయొక్క కన్నులనెడు నల్లగలువలవర్షముచేత సంతసించినదియు నగు, విభోః = శ్రీకృష్ణునియొక్క, వపుః= దేహమును, భజామహే=సేవించుచున్నాము.

మ. అమరన్ సాహిణుం లెల్ల నుల్లసిలఁగా నారట్టకంభాణముం
దుమికించం దిశలందుఁ గ్రేళ్లుఱుకుమాధుర్యైకకాంతుల్ ఘన
భ్రమ సేయన్ మధురావధూచపలనేత్రవ్రాతనీలాబ్జవ
ర్షము పైఁగ్రమ్మఁగఁ జిత్రమై చెలఁగు కృష్ణస్వామి నీక్షించెదన్. 19

అత్యంతమైన సౌందర్యమే ముఖ్యముగాఁ గలిగి మధురాపట్టణమందు సంచరించుచు అచ్చటి స్త్రీలచూపులచేత సంతసించు శ్రీకృష్ణునిదివ్యమంగళవిగ్రహమును సేవించుచున్నాము.

శ్లో. పర్యాకులేన నయనా న్తవిజృమ్భితేన
వక్త్రేణ కోమలదరస్మితవిభ్రమేణ,
మన్ద్రేణ మఞ్జులతరేణ చ జల్పితేన
నన్దస్య హ న్త తనయో హృదయం ధునోతి. 20

టీ. పర్యాకులేన=చంచలమైన, నయనాంతవిజృంభితేన = కడకన్నులయొక్క నిక్కుటచేతను, కోమల...విభ్రమేణ=కోమలమైన చిఱునగవుయొక్క విలాసముగల,

వక్త్రేణ=ముఖముచేతను, మన్ద్రేణ=గంభీరమై, మంజులతరేణ = మిక్కిలిమనోహరమైన, జల్పితేన చ=పలుకుచేతను, నన్దస్య = నందునియొక్క, తనయే=కుమారుడైన కృష్ణునియందు, హృదయం=మనస్సు, ధునోతి=ప్రీతిగలిగియున్నది.

మ. తెలుపుం గన్నులు మోముచుట్టుఁ దిరుగన్ బింబాధరోష్ఠంబుపైఁ
దళుకున్ వెన్నెల లీను లేనగవు వింతల్ మాధురిం జెందఁ గం
దళితాలాపసుధారుచుల్ చెవికి నానందంబుగా సందుమం
దల నానందముఁ జెందు బాలుని యశోదానందనుం గాంచెదన్. 20

తా. చంచలమూలైన కడకంటిచూపులును మిక్కిలియందమగు చిఱునగవును ముద్దులొలుకు (భావగంభీరముగల) పలుకులును గల శ్రీకృష్ణునియందు నామనస్సు ప్రేమకలిగియున్నది.

శ్లో. కన్దర్పకణ్డూలకటాక్షబన్దీ రిన్దీవరాక్షీ రభిలాషమాణాన్,
మన్దస్మితాధారముఖారవిన్దా న్వన్దామహే వల్లవధూర్తపాదాన్. 21

టీ. కందర్ప...బందీః=కామముచేత తాళఁజాలని మక్కువను దెల్పునట్టి కడకంటిచూపులకు లోఁబడిన, ఇందీవరాక్షీః = నల్లగలువలవంటి కన్నులుగల స్త్రీలను, అభిలాషమాణాన్=కోరుచున్నవారును, మన్ద...విందాన్=చిఱునగవునకు నికిపట్టైన మోముదామరగలవారునునగు, వల్లవ...పాదాన్ = గొల్లవిటకాఁడుగారిని, వందామహే=నమస్కరించుచున్నాము.

మ. సరసాపాంగతరంగరంగితవిలాసప్రౌఢిచే నగ్గమై
మరుబారిన్ నలిగుబ్బ లుబ్బి పులకింపం గ్రొమ్ముడుల్ వీడఁ ద
త్తరపున్మేల్ సిచ మెత్తి మత్తిలినకాంతాపాళి లాలించు బి
త్తరపున్నవ్వు మొగంబునుం గలుగు ధూర్తస్వామిఁ గీర్తించెదన్. 21

తా. సుందరములయిన కడకంటిచూపులకు లోఁబడిన స్త్రీలఁ గోరుచున్న వాఁడై చిఱునవ్వు దొలఁకునట్టి ముద్దుమొగముగల గోపాలకృష్ణునికి వందనము చేయుచున్నాము.

శ్లో. లీలాటోపకటాక్షనిర్భరపరిష్వఙ్గప్రసఙ్గాధిక
ప్రీతే గీతివిభఙ్గసఙ్గరలసద్వేణుప్రణాదామృతే,
రాధాలోచనలాలితస్య లలితస్మేరే మురారే ర్ముదా
మాధుర్యైకరసే ముఖేన్దుకమలే మగ్నం మదీయం మనః. 22

టీ. రాధా...లాలితస్య=రాధయొక్క కన్నులచేత బుజ్జగింపఁబడినవాఁడైన, మురారేః=కృష్ణునియొక్క, లీలా...ప్రీతే=విలాసములయొక్క అతిశయముచేతను గాఢమైన కౌఁగిలింతయందు మిక్కిలిప్రీతిగలదియు, గీతి...దామృతే = గానముల

యొక్క-రచనాభేదముల యొరయికచేతఁ బ్రకాశించుచున్న పిల్లనగ్రోవియొక్క- ధ్వని యనెడు అమృతముగలదియు, లలితస్మేరే=అందమైన చిఱునవ్వుగలదియు, మాధుర్యైకరసే=సౌందర్యమనెడు ముఖ్యమైన రసముగలదియునగు, ముఖేందుకమలే=చంద్రునివలెను తామరవలెను నున్న మోమునందు, మదీయం=నాదియగు, మనః=మనస్సు, ముదా=సంతోషముతో, మగ్నమ్=మునిఁగినది.

మ. లలితాలోకతరంగసంగతము లీలామందహాసప్రభా
    పులినంబుల్ మురళీరవామృతరసంబుల్ రాధికాలోచనో
    త్పలసంభావితమాధురీగుణము నై భాసిల్లు శ్రీకృష్ణుని
    ర్మలవక్త్రాంబురుహాకరంబున రమింపం గోరెదల్ నామదిన్. 22

తా. రాధాదేవి శ్రీకృష్ణుని విలాసముతోఁ జూచుచుండఁగా నతనిముఖ మాదేవియొక్క- కౌఁగిలింతయందు మిక్కిలి ప్రీతిని దెల్పుచున్నదై, నానావిధములైన గానవిశేషములయొక్క- మార్పులచేత నమృతమువంటి వేణునాదముగలదై, ముద్దులుగుల్కు-చిఱునవ్వుగలిగి, అత్యంతసౌందర్యముగలిగి కాంతిచేఁ జంద్రుని దామరగను బోలియున్న మోమునందె నామనస్సు నిలిచియున్నది.

శ్లో. శరణాగతవజ్రపంజరే, శరణే శార్ఙ్గధరస్య వైభవే,
    కృపయా ధృతగోపవిగ్రహే, కియ దన్య న్మృగయామహే వయమ్.

టీ. శరణా...జరే=శరణుచొచ్చినవారికి వజ్రములతోఁ జేయఁబడిన పంజరమైనదియు, కృపయా=దయచేత, ధృత...విగ్రహే=ధరింపఁబడిన గొల్లవాని దేహముగలదియును అగు, శార్ఙ్గధరస్య=విష్ణువుయొక్క, వైభవే=పెంపు, శరణే=రక్షకమగుచుండఁగా, అన్యత్=ఇతరమైన, కియత్=దేనిని, వయం=మేము, మృగయామహే=వెదకుదుము ?

ఉ. ఇవ్వల నవ్వలన్ వెదక నేటికి నన్యుల మాటిమాటికి
    న్దవ్వుల నుండియైనఁ గరుణావరుణాలయగోపమూర్తియై
    నవ్వుచు డాయ వచ్చి యుదనన్ శరణాగతవజ్రపంజరుం
    డవ్వనజాతనేత్రుఁ డనయంబు నయంబు నెలంగఁ బ్రోవఁగన్. 23

తా. శరణుసొచ్చినవారికి అత్యంతరక్షకుఁడై శరణాగతులయందలి దయచేత గొల్లవాఁడుగనుండిన శ్రీకృష్ణుఁడు రక్షకుండనఁగా మఱియితరులను రక్షకులను వెదుకనక్క-ఱలేదు.

శ్లో. జగత్త్రిమైకాన్తమనోజ్ఞభూమిచేత స్యజస్రం మమ సన్నిధత్తామ్,
    రమావమాస్వాదితసౌకుమార్యం రాధాస్తనాభోగరసజ్ఞమోజః. 24

టీ. జగత్...భూమి=ముల్లోకములకును అచ్చపు చక్కఁదనమునకును ఉనికి పట్టైనదియు, రమా...మార్యం = లక్ష్మీదేవిచేత అనుభవింపఁబడిన సుకుమారత్వము గలదియు, రాధా...జ్ఞమ్=రాధాదేవియొక్క కుచములవిరివియొక్క రసము సెజేఁగినదియు అగు, తేజః=శ్రీకృష్ణుఁడను తేజము, మమ=నాయొక్క చేతసి=మనస్సునందు, అజస్రమ్=ఎల్లప్పుడు, సన్నిధత్తామ్=నిలుచుఁగాత.

ఉ. నామది నామతింతు భువనత్రయమోహనరూపధేయు రా
    ధామదిరేక్షణాపరిణత స్తనభారవిధేయు భోజక
    న్యామహనీయవిభ్రమరసాస్పదవిగ్రహసౌకుమార్యలీ
    లామధురాధర స్మితకలాపుఁ గళాగురువర్యు నెప్పుడున్. 24

తా. మూఁడులోకములకును ఆధారమైనవాఁడును అచ్చపుచక్కఁదనమునకు స్థానమైనవాఁడును, లక్ష్మిరూపిణియగు రుక్మిణీదేవిచేతఁ జక్కఁగ ననుభవింపఁబడినవాఁడును రాధాదేవి స్తనముఁలయొక్క సౌందర్యము సెజేంగినవాఁడు నైన శ్రీకృష్ణుని యందు నామనస్సు నిల్చుఁగాత.

శ్లో. వయ మేతే విశ్వసిమః, కరుణాకరమూర్తి కింవద న్త్యజ్ఞే,
    అపిచ విభో తవ లలితే, చపలతరా మతి రియం బాల్యే, 25

టీ. విభో=స్వామీ, కరుణా...త్యజ్ఞే=దయకు జన్మస్థానమైన ఆకారముగలవాఁడు అనులోకప్రవాదరూపమైనశరీరమందు, ఏతేవయమ్=ఈమేము, విశ్వసిమః=నమ్ముచున్నాము. అపిచ=మఱియు, తవ=నీయొక్క, లలితే=సొగసైన, బాల్యే=బాల్యమందు, ఇయమ్మతిః=ఈబుద్ధి, చపలతరా=మిక్కిలి మక్కువగలిగియున్నది.

చ. అనిశము లోక మెల్లఁ గరుణాకరమూర్తి నటంచుఁ దెల్పఁగా
    జనవపరంపరల్ గడచి సౌఖ్యము నొందు నంచుఁ గృష్ణ నా
    మనమున నమ్మినాఁడ నను మాత్రము కాదు భవత్కిశోరతా
    జనితకథాసుధారసము సారెకుఁ గ్రోలఁగఁ దత్తరించెదన్. 25

తా. కృష్ణా! నీవుపెద్దవాఁడవై ఎందఱినో రక్షించి కీర్తిని బొందినను, అట్టినీ పెద్దతనమునకన్నను మిక్కిలి ముద్దులుగుల్కు నీబాల్యమునందే నామనస్సు మిక్కిలి మక్కువఁగలిగి యున్నది.

శ్లో. వత్సపాలచరః కోఽపి వత్సః శ్రీవత్సలాఞ్ఛనః,
    ఉత్సవాయ కదా భావీ త్యుత్సుకే మమ లోచనే. 26

టీ. వత్సపాలచరః=దూడలను గాచు గొల్లపిల్లవాండ్రలోఁ దిరుగుచున్నవాఁడు, శ్రీవత్సలాంఛనః=శ్రీవత్సమను పుట్టుమచ్చ ఱొమ్మునందుఁగలవాఁడును అగు, కోఽపి వత్సః=ఇట్టివాఁడని చెప్పనలవిగాని యొకచిన్నవాఁడు, ఉత్సవాయ=వేడుకకొఱకు,

కదా=ఎప్పుడు, భావీతి=అగునో యని, మమ=నా యొక్క, లోచనే= కన్నులు, ఉత్సుకే=ఉద్యుక్తములై యున్నవి.

శా. శ్రీవత్సాంకితవక్షుఁ డుల్లసిత నీరేజాక్షుఁ డంభోధిక
న్యావక్షోరుహకుంభికుంభయుగళాధ్యక్షుండు బ్రహ్మాదిసా
ఖ్యావిర్భావవిధానదక్షుఁ డగువాఁ డానందపూర్ణాకృతిన్
గోవత్సంబుల మేపఁ గన్గొనుచుఁ జక్షుఃప్రీతి వాటించెదన్. 26

తా. దూడలఁగాచు గొల్లవాండ్రవడువుఁ దిరుగుచు శ్రీవత్సలాంఛనముగల చిన్నికృష్ణుఁడు కన్నులపండువుగా నాకెప్పు డగపడునోయని యువ్విళ్ళూరుచున్నాను.

శ్లో. మధురిమభరితే మనోభిరామే
మృదులతరస్మితముద్రితాననేన్దౌ
త్రిభువననయనైకలోభనీయే
మహసి వయం వ్రజభాజి లాలసాః స్మః. 27

టీ. మధురిమభరితే=సౌందర్యముచేత నిండినదియు, మనోభిరామే=మనస్సునకింపైనదియు, మృదుల...నేన్దౌ=మిక్కిలి సుకుమారమై చిఱునవ్వుచేత గుఱుతిడఁబడిన చంద్రునివంటి మోముగలదియు, త్రిభువన...భనీయే=మూఁడులోకములయందుండువారియొక్క నేత్రములకు ముఖ్యముగాఁ గోరఁదగిన, వ్రజభాజి=వ్రేపల్లెను బొందినది అగు, మహసి=శ్రీకృష్ణుఁడను తేజమునందు, వయం=మేము, లాలసాః=ఆసక్తిగలవారము, స్మః=అగుచున్నాము.

మ. రమణీయస్మితమాధురీకలితముద్రాముద్రితంబై సుధా
సమసల్లాపకలాపమై త్రిజగతీసంమోహనాకారమై
కమలానేత్రమనోభిరామరుచియై కన్పట్టు వక్త్రేందుబిం
బమునన్ మీఱి వెలుంగు గొప్పగృహసౌభాగ్యంబు నేఁ గోరెదన్.

తా. మిక్కిలి చక్కఁదనముగలిగి మనస్సునకింపై లేఁతనవ్వు నెలకొన్న చందురునిబోలిన మోముగలిగి ముల్లోకములవారికిని మిక్కిలి యాసతోఁ జూడఁదగిన గొల్లపల్లెయందుఁ దిరుగునట్టి తేజస్స్వరూపుఁడైన శ్రీకృష్ణునియందు మేము ఆసక్తిగలిగి యున్నారము.

శ్లో. ముఖారవిన్దే మకరన్దబిన్దు, నిష్యన్దలీలామురళీనినాదే,
వ్రజాఙ్గనాపాఙ్గతరఙ్గభృఙ్గ, సఙ్గ్రామభూమౌ తవ లాలసాః స్మః. 28

టీ. మకరంద...నినాదే= పూఁదేనెయొక్క బొట్టులయొక్క స్రవించుటగల విలాసార్థమైన పిల్లఁగ్రోవియొక్క నాదముగలదియు, వ్రజ...భూమౌ=వ్రేపల్లెయందలి స్త్రీలయొక్క కడకంటిచూపులయొక్క అలలు అనెడు తుమ్మెదలయొక్క, యుద్ధము

నకు స్థానమైనదియును అగు, తస్య=అతనియొక్క, ముఖారవిందే = మోముదామరయందు, లాలసాః=ఆసక్తిగలవారము, స్మః=అగుచున్నాము

మ. మురళీగానమరందబిందుమధ్యశోభితసమ్మోహనభ్రూలతాపల్లవీ
సరసాపాంగతరంగభృంగపటలీసంగ్రామరంగస్థలీ
సరసీంద్రజెల్వగుసీమంబులున్ముఖాంబుజమునం జెందినన్ పంకజా
కరమధ్యంబునఁ బొడకట్టునట్టి సాటికాంతుఁడౌ నల్లవాడున్. 28

తా. కృష్ణా! మకరందబిందువులవలె మధురమైన వేణునాదములు చేయుచు గోపికా స్త్రీలయొక్క చూపులుపై వ్యాపించుచున్న నీముఖకమలము సేవించుటకు మిక్కిలి ఆసక్తిగలిగి యున్నారము.

*శ్లో. ఆతామ్రాయతలోచనాంశులహరీలీలాసుధాప్యాయితైః
గీతామ్రేడితదివ్యకేళిభరితైః స్ఫీతం వ్రజస్త్రీజనైః,
స్వేదామ్భఃకణభూషితేన కిమపి స్మేరేణ వక్త్రేన్దునా
పాదామ్భోజమృదుప్రచారసుభగం పశ్యామి దృశ్యం మహః. 29

టీ. ఆతామ్ర...యితైః=కొంచెము ఎఱ్ఱనివియు నిడుదలైనవియు అగు కన్నుల కిరణముల ప్రవాహముయొక్క విలాసమనెడి అమృతముచేత సుఖించినవియు, గీతా... తైః=గానములచేత రెండింతలుగాఁ జేయఁబడిన సుందరములైన విలాసములచేత నిండినవియు అయిన, వ్రజస్త్రీజనైః=గోపికల సమూహములచేత, స్ఫీతమ్ = వృద్ధిపొందినదియు, పాదా... సుభగమ్=అడుగుదామరల సుకుమారమైన నడకచేత అందమైనదియు, స్వేదామ్భఃకణభూషితేన=చెమటనీటియొక్క బొట్లచేత అలంకరింపఁబడినదై, స్మేరేణ=చిఱునవ్వుగల, వక్త్రేన్దునా=చంద్రునివంటి ముఖముతోఁగూడినదియు, దృశ్యం=చూడఁదగినదియు, కిమపి = ఇట్టిది అని చెప్పుటకు సాధ్యముకానిదియు అగు, మహః=శ్రీకృష్ణుఁడను తేజమును, పశ్యామి=చూచుచున్నాను.

మ. మురిపెంపుఁజిఱునవ్వుఁ గ్రొంజెమటఁబొంపుల్ నింపునెమ్మోముపై
సరసాలోకసుధాతరంగములు మించన్ వేణుగానధ్వనుల్
ద్దఱచై రంజిలఁ జొక్కి గోపికలు గొల్వన్ నృత్యలీలాయత
స్ఫురణన్ మెల్లన సంచరించుహరి నంభోజాక్షు నీక్షించెదన్. 29

---

*. ఈశ్లోకార్థంబు శ్రీగోపాలకృష్ణమంత్రరాజధ్యానం బని గోపాలకల్పంబునందుఁ జెప్పఁబడియున్నది.

శ్లో. గోపీనాంపాదపద్మాని, గృహీత్వా సహావృత్యతః,
ధ్యాయేల్లక్షం జపంచైవ కన్యకా మద్వహేచ్ఛుభామ్.

తా. కొనలయందు ఎఱ్ఱనై విస్తారములయిన నేత్రములకాంతుల పరంపరలను అమృతప్రవాహమువలె వెల్లిఁగొల్పుచు పాటలచేత రెట్టింపఁబడిన యాటలుగల గోపికలతో కడుసంతసించుచు, చిఱుచెమటబిందువులచే నొప్పుచు చిఱునగవుగల మోముతో సుకుమారముగా నడుగులువేయుచు ఆముందు శ్రీకృష్ణునిఁ జూచెదను.

*శ్లో. పాణౌ వేణుః ప్రకృతిసుకుమారాకృతౌ బాల్యలక్ష్మీః
పార్శ్వే బాలాః ప్రణయసరసాలోకితాపాంగలీలాః,
మౌళౌ బర్హం మధురవదనాంభోరుహే మౌగ్ధ్యముద్రే
త్యార్ద్రాకారం కిమపి కితవం జ్యోతి రన్వేషయామః. 30

టీ. పాణౌ=హస్తమందు, వేణుః=పిల్లఁగ్రోవియు, ప్రకృ...కృతౌ=స్వభావముచేత కోమలమైన ఆకారమునందు, బాల్యలక్ష్మీః = బాల్యముయొక్క సంపదయును, పార్శ్వే=ప్రక్కను, ప్రణయ...లీలాః=ప్రేమచేత రసముతోఁగూడిన చూపులుగలకడకన్నులయొక్క విలాసములుగలవారైన, బాలాః=బాలురును, మౌళౌ = సిగయందు, బర్హం=నెమిలిపింఛమును, మధురవదనాంభోరుహే=మిక్కిలి యందమగు మోముఁదామరయందు, మౌగ్ధ్యముద్రా=బేలతనపుగుఱుతును, ఇతి=ఇట్లు, ఆర్ద్రాకారం=మనోహరమైన ఆకారముగల, కితవం=కృత్రిమమైన, కిమపి=నచింపనలవిగాని, జ్యోతిః=తేజమును, (శ్రీకృష్ణుని) అన్వేషయామః=వెదకుచున్నాము.

మ. నరసాపాంగవినోదవాక్యములు మించన్ బాలకుల్ గొల్వఁగా
మురళిం గేల సమర్చి పింఛమకుటంబున్ మోముచెల్వంబు సుం
దరవేషంబును బాల్యకాయము దయార్ద్రస్వాంతముం గల్గుచి
త్తరవుంధూర్తశిఖామణిన్ వెదకి హృత్పద్మంబునన్ నిల్పెదన్. 30

తా. చేత వేణువును ధరించి స్వభావముగా సుకుమారమైన యాకారమునందు బాల్యవేషము సొంపు గుల్కఁగా పార్శ్వములయందు ప్రేమను జిల్కు సరసములైన కడకంటి చూపులుగల గోపబాలకులుండఁగా సిగను పింఛమును దాల్చి మోమునందుఁ బసితనపు బేలతన మింపులు గుల్కఁగా, అందమైన ఆకారము గలిగి కృత్రిమమైన బాలగోపాలవేషమును దాల్చిన శ్రీకృష్ణుని వెదకుచున్నారము.

---

* ఈశ్లోకార్థంబు శ్రీగోపాలకృష్ణదశాక్షరీమంత్రధ్యానంబని సనత్కుమారసంహితయందుఁ జెప్పఁబడియున్నది.

శ్లో. హరన్తం నవనీతాది చౌర్యేణ వ్రజయోషితాం
గోపీబాలైర్యుతం కృష్ణం ధ్యాయేన్మంత్ర మిమం జపేత్.

శ్లో. ఆరూఢవేణుతరుణాధరవిభ్రమేణ
మాధుర్యశాలివదనాంబుజముద్వహన్తీ
ఆలోక్యతాం కిమనయా వనదేవతా వః
కైశోరకే వయసి కాపి చ కాన్తియష్టిః. 31

టీ. వనదేవతాః=ఓవనదేవతలారా, వః=మీకు, అనయా=ఈవ్యర్థమైన పనిచేత, కిం=ఏమిప్రయోజనము ? కైశోరకే=బాల్యమైన, వయసి=వయస్సునందు, ఆరూఢ... విభ్రమేణ=ఉంచఁబడిన పిల్లనగ్రోవి గలదియు, కోమలమైనదియు నగుపెదవి యొక్క విలాసముచేత, మాధుర్యశాలి=సౌందర్యముచేత ఒప్పుచున్న, వదనాంబుజం=మోముదామరను, ఉద్వహన్తీ=వహించుచున్నదై, కాపి=చెప్పనలవి కానిదైన, కాంతియష్టిః=కట్టెవలె నిలుకడగాఁగుదిరియున్న కాంతి (శ్రీకృష్ణమూర్తి), ఆలోక్యతాం=చూడఁబడుఁగాత.

ఉ. దాఁపక వంశ మింపొదవ దా నధరంబున మోపి నాటనం
బ్రాపితమందహాసమధురాననుఁడై పసహానీయతేజుఁడై
క్రేవల నేఁడు మీపొదల కేలికిఁ బోవఁడ. నిల్చినాఁడు మీ
రోపితిరేని పట్టుఁ డీక నో వనదేవతలార తెల్పితిన్. 31

తా. వనదేవతలారా, మీరు ఇతరములయిన కార్యములు మాని సుకుమారమై ముద్దులుగుల్కెడు కెంపెదవిమీఁద వేణువు నిడుకొని విలాసముచేత కడుసుందరమైన మోముదామరగలిగి బాల్యప్రాయముగలిగి నిలుకడగల కాంతియో యనునట్లున్న చిన్నికృష్ణుని సేవింపుఁడు. ఇదియే ప్రయోజనకారి.

శ్లో. అనన్యసాధారణకాన్తికాన్తమాక్రాన్తగోపీనయనారవిన్దమ్,
పుంసః పురాణస్య నవం విలాసం పుణ్యేన పూర్ణేన విలోకయిష్యే. 32

టీ. అనన్య...కాంతం=ఇతరులకు సాధారణముగాని కాంతిచేత మనోహరమైనదియు, ఆక్రాన్త...విందం=ఆక్రమింపఁబడిన గోపికలయొక్క కనుదామరలు గలదియు అగు, పురాణస్య పుంసః = పురాణపురుషుఁడగు నారాయణునియొక్క, నవం విలాసం=క్రొత్తవిలాసమును, పూర్ణేన = నిండిన, పుణ్యేన = పుణ్యముచేత, విలోకయిష్యే=చూచెదను.

చ. ఇతరుల కందరానిజగదేకమనోహరకాంతియుక్ నవా
గతనవయౌవనాకరవికాసము లన్నియు గోపబాలికా
యుతనయనారవిందముల కగ్గము సేయుపురాణపూరుషున్
మతిఁ దలపోసి చూచెద సమగ్రనవాతతపుణ్యసంగతిన్. 32

తా. ఇతరులకు ఎవ్వరికిని లేని దివ్యకాంతిచేత సుందరమై గోపికల కన్నుదాము రలచే మిక్కిలి యాసతోఁ జూడఁబడునట్టి శ్రీకృష్ణుని విలాసమును పూర్వమునందు పుణ్యము చేసియుంటినేని సేవింపఁగలను.

శ్లో. సాష్టాఙ్గపాత మభివన్ద్య సమస్తభావైః
సర్వాన్ సురేన్ద్రనికరా నిదమేవ యాచే,
మన్దస్మితార్ద్రమధురాననచన్ద్రబిమ్బే
నన్దస్య పుణ్యనిచయే మమ భక్తి రస్తు. 33

టీ. సాష్టాంగపాతం=(హస్తములు పాదములు భుజములు ఉరము లలాటము) అను అష్టాంగములు క్రింద పడునట్లుగా, సర్వాన్=సకలములైన, సురేంద్రనికరాన్=దేవతాశ్రేష్ఠులసమూహములను, అభివంద్య=నమస్కరించి, సమస్తభావైః=సర్వవిధములచేత, ఇదమేవ=ఇదియే, యాచే=యాచించుచున్నాను. (ఏదియనఁగా) మంద...బింబే=చిఱునవ్వుచేత సరసమై సుందరమై చంద్రబింబమును బోలిన మోము గల, నందస్య=నందగోపునియొక్క, పుణ్యనిచయే=పుణ్యరాశియందు (అనఁగా: అందుండు చేసిన పుణ్యమునకు ఫలముగా నవతరించిన శ్రీకృష్ణునియందు), మమ=నాకు, భక్తిః=భక్తి, అస్తు=కలుగుఁగాక.

మ. అమరన్ సర్వసుపర్వముఖ్యతతికిన్ సాష్టాంగదండప్రణా
మము గావించుచు సర్వభావముల నాత్మన్ వేఁడెదన్ మందహా
సముఖాంభోజవిలాసవైభవనివాసం బైన నందార్జితో
త్తమపుణ్యావలియందు భక్తి నెలు పందన్ మాకు నెల్లప్పుడున్. 33

తా. నేను దేవతలనందఱిని గొల్చి యాచించున దేమనఁగా: చిఱునవ్వుచే ముద్దులుగుల్కెడు నందమగు మోముచందురుఁడు గల నందునిపుణ్యఫలముగా నవతరించిన శ్రీకృష్ణునియందు నాకు భక్తి గలుగుఁగాక.

శ్లో. ఏషు ప్రవాహేషు స ఏవ మన్యే క్షణోఽపిగణ్యః పురుషాయుషేషు,
ఆస్వాద్యతే యత్ర కయాపి భక్త్యా నీలస్య బాలస్య నిజంచరిత్రమ్. 34

టీ. ఏషు ప్రవాహేషు = ఈఎడతెగక జరుగుచున్నట్టి, పురుషాయుషేషు = పురుషుని జీవితకాలములలో, యత్ర=ఏక్షణమందు, కయాపి=అనన్యవిషయమై (యిట్టిదియని నుడువ నశక్యమైన), భక్త్యా = భక్తిచేత, నీలస్య=నీలవర్ణుఁడైన, బాలస్య = బాలకృష్ణునియొక్క, నిజం=స్వకీయమైన, చరిత్రం=వృత్తాంతము, ఆస్వాద్యతే=సుఖముగా అనుభవింపఁబడుచున్నదో, సఏవక్షణః=అక్షణమె, గణ్యః=లెక్కింపఁదగినది. (సార్థకమైనది.)

ఉ. ఏమిటి కంబుజాక్షు మది నెంచనియాయువు లెక్కపెట్టఁగాఁ
బాముర వృత్తినైన మతిభక్తివిధంబుననైనబాలలీ
లామహనీయుఁ డౌహరిఁ దలంచునిమేషములుఁ ముహూర్తముల్
జాములు లెక్క కెక్కునటు వల్పనికాలము లెల్ల వ్యర్థముల్. 34

తా. పురుషుని జీవితకాలములు జన్మపరంపరలచేత నెడతెగక జరుగుచున్నవి గాని అవియన్నియు సార్థకములు గావు. భక్తితో శ్రీకృష్ణునిచరిత్రము ఏక్షణమందు సుఖముగా వినఁబడునో ఆక్షణమె సార్థకమైనది.

శ్లో. నిసర్గసరసాధరం నిజదయార్ద్రదివ్యేక్షణం
మనోజ్ఞముఖపఙ్కజం మధురసార్ద్రమన్దస్మితమ్,
రసజ్ఞహృదయాస్పదం రమితవల్లవీలోచనం
పునఃపున రుపాస్మహే భువనలోభనీయం మహః. 35

టీ. నిసర్గసరసాధరం = స్వభావముతో రసవంతమైన పెదవిగలదియు, నిజ...క్షణం=తనదియగు దయారసముచేత తడిసినమహనీయములగు కన్నులుగలదియు, మనో...ఙ్కజం=సుందరమైనదియు తామరను బోలినదియు అగు ముఖము గలదియు, మధు...స్మితం=తేనెచేతఁ దడిసిన (తేనెవలె భోగ్యమైన) చిఱునవ్వుగలదియు, రస...స్పదం=రసికులైనవారిహృదయమువలె స్థానముగాఁ గలదియు, రమిత...లోచనం = రమించునట్లుగా చేయఁబడిన గోపికలనేత్రములు గలదియు, భువనలోభనీయం = లోకములకు పేరాసపడఁదగినదియు, అగు, మహః = శ్రీకృష్ణుఁడను తేజస్సును, పునః=పలుమాఱు, ఉపాస్మహే=ఉపాసించుచున్నాము.

ఉ. కమ్మని తేనెవానజడి గ్రమ్మెడుమోవి సుధారసంబులం
జిమ్మెడు తేటనవ్వు దయ చిప్పిలుచూపులు మోముఁదమ్మి చె
ల్వమ్మును గోపికల్ గని హళాహళిఁ జెంద రసజ్ఞులెల్ల లో
కమ్ములుఁ గాంచి సొక్క నవశంబగు తేజముఁ గొల్చెదఁ మదిన్. 35

తా. స్వభావముచేత సరసమైన యధరముగలిగి దయారసము కన్నులయందుఁ జూపుచుఁ సొంపుగుల్కెడు మోముగలిగి, ముద్దులుగుల్కెడు నందమగు చిఱునవ్వుగలిగి, రసికులగువారియుల్లంబుల నెలకొనుచు, గోపికలనేత్రములకు పరవశమై లోకములోనివారికందఱికిని పేరాసపడఁదగిన శ్రీకృష్ణుఁడను తేజమును సారెసారెకును గొలుచుచున్నారము.

శ్లో. న కోఽపి బాల స్సరసీరుహాక్ష స్సా చ వ్రజస్త్రీజనపాదధూళిః,
ముహు స్తదేతద్యుగళం మదీయే మోముహ్యమానేఽపి మనస్యదేతు.

టీ. సః=ప్రసిద్ధుఁడై, కోఽపి=అనిర్వాచ్యుఁడైన, సరసీరుహాక్షః = తామరల వంటి కన్నులుగలవాఁడు అగు, బాలః=బాలకృష్ణుఁడును, సా=ప్రసిద్ధమైన, వ్రజస్త్రీ జనపాదధూళిశ్చ=గోపికాసమూహముయొక్క అడుగులయందలి దుమ్మును, ఏతత్ యుగళం=ఈ రెండును, మోహమ్యామనేఽపి = మోహమును పొందుచున్నదైనను, మదీయే=నాదియగు, మనసి=మనస్సునందు, ముహుః=మాటిమాటికి, ఉదేతు=పుట్టును గాత.

చ. అలఘువిమోహభారమున నల్కుచుఁ గుయ్యిడుచున్నఁ బ్రోవఁగా
లలితవిశాలలోచనములం బరికించుచు వాయువేగుఁడై
దులదుల వచ్చుబాలుఁడును దోడని కౌ నసియాడ నాత్రనిం
గలిసికొనంగ వచ్చువ్రజకాంతలపాదరజంబుఁ గాంచెదన్. 36

తా. నా మనస్సు ఎంత యజ్ఞానమును బొందుచున్నదైనను తామరలవంటి కన్నులుగల చిన్నికృష్ణునియందు అకృష్ణునిసంబంధముచేత పుణ్యాత్మలైనగోపికల పాదధూళియందును ఎల్లప్పుడు నిలిచి సేవించుఁగాక.

శ్లో. మయిప్రయాణాభిముఖేచ వల్లవీ స్తనద్వయీదుర్లలిత స్స బాలకః,
శనైశ్శనై శ్శ్రావితవేణునిస్వనో విలాసవేషేణ పురః ప్రతీయతామ్.

టీ. మయి=నేను, ప్రయాణాభిముఖే = ప్రయాణము చేయుటకు ఎదురుకొన్నవాఁడ నగుచుండఁగా, వల్లవీ...లలితః = గోపికలయొక్క చన్నుదోయిచేత ఎక్కువగా లాలనచేయఁబడిన వాఁడైన, సః బాలకః=ప్రసిద్ధుఁడయిన చిన్నికృష్ణుఁడు, శనైశ్శనైః=మెల్లమెల్లఁగా, శ్రావి...స్వనః=వినిపింపఁబడిన పిల్లఁగ్రోవియొక్క ధ్వని గలవాఁడగుచు, విలాసవేషేణ = విలాసముగల వేషముతోడ, మమ = నాకు, పురః=ఎదుట, ప్రతీయతామ్=తోఁచునుగావుత.

ఉ. గొల్లమిటారిపూవచనుగుత్తులు హత్తిన వింతలాగుతోఁ
జల్లనిచూపుతో వదలి సారెకు జాఱెడుపీలిదండతో
నల్లపరాకుఁ దెల్పుటకునై విలసిల్లినపిల్లఁగ్రోవితో
నల్లనిబాలుఁ డొక్కరుఁడు నావయనంబున నిల్చు మ్రుంగలన్. 37

తా. నేను ప్రయాణమగునపుడు గోపికల కుచయుగముచేత మిక్కిలి లాలింపఁబడిన కృష్ణుఁడు మందమధురముగా వేణుగానము సేయుచు విలాసముగల వేషముతో నాకు ముందర తోఁచుచుండును గాక.

శ్లో. అతిభూమి మభూమి మేవ వా వచసాం వాసితవల్లవీ స్తనమ్,
మనసా మపరం రసాయనం మధురాద్వైత ముపాస్మహే మహః. 38

టీ. వచసాం=వాక్కులకు, అతిభూమిం=మిక్కిలి విషయమయినదియు, వా= లేక, అభూమిం=విషయము కానిదియు (పరస్వరూపముచే వాగతీతుఁడనియు సౌలభ్య

యు క్తమైన యీవిభవస్వరూపముచే మిక్కిలి విషయమైన వాఁడును అనియు భావము).
వాసితవల్లవీ స్తనం=నివాసస్థానముగా చేసికొనఁబడిన గోపికలయొక్క స్తనములుగల
దియు, మనసాం=మనస్సులకు, అపరం=రెండవదిలేని (సాటిలేని), రసాయనం=భోగ్య
మైనదియు, మధురాద్వైతం=మధురమే తప్ప రెండవది లేనిదియు అగు, మహః=తేజ
మును, ఉపాస్మహే=సేవించుచున్నారము.

చ. పలుకఁ గొలందిగానియనుభావముఁ గాంచియు నద్వితీయమై
పొలుపు వహించి నెమ్మది కపూర్వరసాయనమై మహోన్నతిం
దొలఁకెడు దివ్యతేజము మనోహరవల్లవపల్లవాధరీ
లలితపయోధరాంతరవిలాసనివాసము గాంచెఁ గంటిరే. 38

తా. వాగతీతుఁడును, వాక్కులకు విషయమైనవాఁడును అనవరతము గొల్లచెలు
వల గుబ్బలకౌఁగిలింతలయందె మిక్కిలి యాసక్తిగలవాఁడును, మనస్సునకు తలంచినం
తమాత్రముననె నత్యంతసుఖము నిచ్చువాఁడును అచ్చపు చక్కఁదనము గలవాఁడును
అగు శ్రీకృష్ణుఁ డను తేజమును సేవించుచున్నారము.

శ్లో. జననాన్తరేఽపి జగదేకమణ్డనే, కమనీయధామ్ని కమలాయతేక్షణే,
వ్రజసున్దరీజనవిలోచనామృతే, చపలాని సన్తు సకలేన్ద్రియాణి మే.

టీ. జగదేకమండనే=లోకములకు సాటిలేని అలంకారమైనదియు, కమలాయ
తేక్షణే=కమలములవలె విశాలములయిన నేత్రములు గలదియు, వ్రజ...నామృతే=
గొల్లపల్లెయందలి చక్కని స్త్రీలయొక్క కన్నులకు అతిభోగ్యమైనదియు, అగు, కమ
నీయధామ్ని=మనోహరమైన తేజమునందు (శ్రీకృష్ణునియందు), జననాంతరేఽపి=మఱి
యొక జన్మమందును, మే=నాయొక్క, సకలేంద్రియాణి=సర్వేంద్రియములును, చప
లాని=మిక్కిలి ఆసక్తిగలవిగా, సన్తు=అగుఁగాక.

మ. శతపత్రోజ్జ్వలపత్రనేత్రు వ్రజకంజాతాననాలోకనా
మృతధారాధరచారుగాత్రుభువనోన్నైకభూషానము
న్నతచారిత్రుఁ బవిత్రుఁ గొల్చి యనుజన్మంబున విలోలేంద్రియ
ప్రతతుల్ సౌఖ్యము నొందుఁగాత నిజచాపల్యంబు లీడేరఁగన్. 39

తా. లోకములకు ముఖ్యమైన యలంకారమై తామరలవంటి కన్నులుగలిగి
గోపికల కన్నులకు భోగ్యమై దివ్యసుందరమగు శ్రీకృష్ణుఁడను తేజమునందు జన్మాంత
రమందును నాయొక్క సర్వేంద్రియములును ఆసక్తి గలిగి యుండునుగాక.

శ్లో. మునిశ్రేణీవన్ద్యం మదభరలసద్వల్లవవధూ
స్తనశ్రోణీబిమ్బస్తిమితనయనామ్భోజసుభగమ్,

పునశ్శ్లాఘాభూమిం పులకితగిరాం నైగమగిరాం
ఘనశ్యామం వన్దే కిమపి కమనీయాకృతి మహః. 40

టీ. ముని...వంద్యం = మునులసమూహమునకువందనము చేయఁదగినదియు, మద...సుభగం=మిక్కుటమైన మదముచేత ప్రకాశించుచున్న గోపస్త్రీలయొక్క కుచములయందును వట్రువలైన పిఱుఁదులయందు నిశ్చలములైన తామరలవంటి కన్నులచేత సుందరమైనదియు, పునః = ఇంకను, పులకితగిరాం=గగ్గురుపొడిచిన వాక్కులుగల, నైగమగిరాం=వేదవాక్కులకు, శ్లాఘాభూమిం = పొగడ్తకు విషయమైనదియు, ఘనశ్యామం=మేఘమువలె నల్లనైనదియు, కమనీయాకృతి = మనోజ్ఞమైన ఆకారముగలదియు, కిమపి=వచింపనశక్యమైనదియు, అగు, మహః = శ్రీకృష్ణాఖ్య తేజమునుగూర్చి, వందే=నమస్కరించుచున్నాను.

చ. పులకలు గ్రమ్మ మౌనిజనముల్ శ్రుతివాక్యములన్ నుతింపఁగా
జలదమనోహరాకృతి యెసంగ మదాలసపల్లవాంగనా
లలితపయోధరాంతరవిలాసకటీతటలోలలోచనం
బులఁ దనరారునందకృతపుణ్యనిధానము నన్నుఁ బ్రోఁచుతన్. 40

తా. సకలమునులచేత నమస్కరింపఁదగినవాఁడును, యౌవనమదసుందరలగు గోపికల కుచములందును పిఱుఁదులందును సుందరముగఁ జూడ్కులను నిలుపువాఁడును, మఱియు వేదవాక్యములచేత మిక్కిలి ప్రీతితో పొగడఁబడినవాఁడును, మేఘమువలె నీలమైనవర్ణము గలిగి యత్యంతసుందరమైన యాకారము గలవాఁడు నగు శ్రీకృష్ణునికి వందనము చేయుచున్నాను.

శ్లో. అనుచుమ్బితా మవిచలేన చేతసా
మనుజాకృతేర్మధురిమశ్రియం విభోః,
అయి దేవ కృష్ణ దయితేతి జల్పతా
మపి నో భవేయు రపి నామ తాదృశాః. 41

టీ. అవిచలేన=అంతగా చలింపకుండెడు, చేతసా=మనస్సుచేత, మనుజాకృతేః=మనుష్యరూపము దాల్చిన, విభోః=స్వామియొక్క, మధురిమశ్రియం=సౌందర్యసంపదను, అనుచుంబతాం = ఆస్వాదించువారును, దేవ-కృష్ణ-దయిత = శ్రీకృష్ణమూర్తీ, ఇతి=అని, జల్పతాం=చెప్పుచున్నవారును, అగు, నఃఅపి = మాకునుగూడ, తాదృశాః=అట్టివి (మేము మనస్సులోఁ దలఁచినట్టివి) అపినామభవేయుః=అగునా? అగునో యేమో.

ఉ. మానుషవేషధారి యగుమాధవుమోహనకాంతి చంచలం
బై నటియించుచిత్తమున నానుచుఁ 'గృష్ణ! ముకుంద!' యంచు న

స్నానము మీఱంగాఁ బలుక మాకొనఁగూడెడుఁ గాత నీదృశ
ధ్యానవిధేయులైన సనకాదిమహామునిభాగ్యసంపదల్. 41

తా. చలింపని మనస్సుచేత శ్రీకృష్ణుని దివ్యసౌందర్యమును దలంచుచు 'ఓ కృష్ణ, ఓదేవ, ఓదయిత' అని పలుకుచున్న నావంటివారికినిగూడ పూర్వము ప్రత్యక్షముగాఅనుభవించిన మహాత్ములకుఁ గలిగిన భాగ్యములు గలుగునో యేమో కదా.

శ్లో. కిశోరవేషేణ కృశోదరీదృశాం, విశేషదృశ్యేన విశాలలోచనమ్,
యశోదయా లబ్ధయశోనవాంబుధే, ర్నిశామయే నీలనిశాకరం కదా.

టీ. కృశోదరీదృశాం = సన్నని నడుముగల గోపికల కన్నులకు, విశేషదృశ్యేన=మిక్కిలి యాసతోఁజూడఁదగిన, కిశోరవేషేణ = బాల్యవేషముతో (గూడినవాఁడును), విశాలలోచనం = వెడలుపైన కన్నులఁగలవాఁడును, యశోదయా = యశోదచేత, లబ్ధయశోనవాంబుధేః=పొందఁబడిన కీర్తియను క్రొత్తసముద్రమునకు, నీలనిశాకరం=నల్లనిచంద్రుఁడైనవాఁడును (అయిన కృష్ణుని), కదా=ఎప్పుడు, నిశామయే=చూతును ?

శా. లీలాలోలవిశాలలోచనునిఁ గేళీశైశవాలంకృతు
న్బాలుం బాలితలోక పాలువ్రజకాన్తల్ సొక్కుచుం బెక్కుచం
దాలం గన్నులకొద్దిఁ గన్గొనుయశోదాకీర్తిరత్నాకర
ప్రాలేయాంశుని నీలనీరదతనుం భావింతు నెల్లప్పుడున్. 42

తా. బాలుఁడైనను యౌవనవతులగు గోపికలకు అశింపఁదగిన దివ్యసౌందర్యము గలవాఁడును యశోదబిడ్డఁడగుటచే అయమకు కీర్తిని వృద్ధిఁబొందించువాఁడును అగు శ్రీకృష్ణుని ఎప్పుడు చూతును?

శ్లో. ప్రకృతిరవతునోవిలాసలక్ష్మ్యాః, ప్రకృతిజడం ప్రణతాపరాధవీథ్యామ్,
సుకృతికృతపదం కిశోరభావే, సుకృతిమనః ప్రణిధానపాత్రమోజః.

టీ. కిశోరభావే=బాల్యమునందు, విలాసలక్ష్మ్యాః = విలాసములసంపదకు, ప్రకృతిః = మూలకారణమైనదియు, ప్రణ...వీథ్యాం = నమస్కరించువారి అపరాధములయొక్క పరంపరలవిషయమై, ప్రకృతిజడం=స్వభావముగా మందమైనదియు, సుకృతి...పాత్రం = పుణ్యపురుషులమనస్సులయొక్క నిశ్చలత్వమునకు విషయమయినదియు, సుకృ...పదం = పుణ్యపురుషులయందు చేయఁబడిన స్థానముగలదియు, అగు, ఓజః = శ్రీకృష్ణుఁడను తేజము, నః=మమ్ము, అవతు = రక్షించుఁగాక.

చ. హితజనతాపరాధముల నెన్నడుపట్ల జడస్వభావమై
కృతమతు లాత్మలోనఁ బరికింపఁగఁ బాత్రము నై కిశోరతా
ర్పితపదమై విలాసమ్మృదురీతికి హేతువునై మనోహరా
కృతిఁ గనిపించునా సుకృతి కేవల తేజము మమ్ముఁ బ్రోఁచుతన్. 43

తా. బాల్యమునందు సకలములైన విలాసములుగలిగి ఆశ్రితులు చేసిన యప రాధములను పాటింపక కాపాడుచు, పుణ్యాత్ములు చేయు మనస్సమాధికి విషయమై (అనఁగా యోగులు తనునుగూర్చియే మనస్సును సమాహితము చేయుచున్నారు) అట్టి సజ్జనుల హృదయములందు నెలకొనియుండు శ్రీకృష్ణుఁడు మమ్ము రక్షించును గాక.

శ్లో. అపహసితసుధామదావలేపైః రతిసుమనోహర మార్ద్రమందహాసైః,
వ్రజయువతివిలోచనావలేహ్యం రమయతు ధామరమావరోధనం నః,

టీ. అప...లేపైః=ఎగతాళిచేయఁబడిన అమృతముయొక్క మదముచేతనైన గర్వముగల, ఆర్ద్రమందహాసైః=సరసములైన చిఱునవ్వులచేత, అతిసుమనోహరం=మిక్కిలి సుందరమైనదియు, వ్రజ...లేహ్యం=యౌవనవతులయిన గోపికలకన్నులచేత నాకఁదగినదియు (అతిప్రేమచేతఁ జూడఁదగినది అనిభావము), రమావరోధనం=లక్ష్మీదేవికి వల్లభుఁడైనదియు, అగు, ధామ=శ్రీకృష్ణుఁడను తేజస్సు, నః=మమ్ము, రమయతు=ఆనందమునుబొందింపఁజేయు గాత.

చ. నవసుధగర్వనవ్య చిఱునవ్వులు మోమున గోము నూప వ
ల్లవలలనావిలోచనవిలాసవిలేహ్యము నై రమామణీ
భవనభుజాంతరస్థలిని భాసిలునంచితపక్ష్మ ప్రభావనం
భవఫల మైనధామము శుభంబు లభంగురభంగి నిచ్చుతన్. 44

తా. అమృతమువలె అత్యంతభోగ్యములైన మందహాసములచేత మిక్కిలి సుందరమైనవాఁడును, గోపికల చూపులకు మిగుల వేడ్కఁగొలుపుచున్నవాఁడును, లక్ష్మీదేవికి ప్రాణనాథుఁడును అయిన శ్రీకృష్ణుఁడు మమ్ము రక్షించు గాక.

శ్లో. ఆకూరితస్మేరదశావిశేషై రశ్రాంతహర్షామృతవర్షమక్ష్ణామ్,
సంక్రీడతాం చేతసి గోపకన్యా ఘనస్తనస్వస్త్యయనం మహో నః.

టీ. అకూ...శేషైః=అంకురించిన చిఱునవ్వుతోఁగూడిన అవస్థాభేదముల చేత, అక్ష్ణాం చూచువారికన్నులకు, అశ్రా...వర్షం=ఎడతెగనిసంతోషమను అమృతవర్షమైనదియు, గోప..యనం=గోపస్త్రీలయొక్క చక్కనిచన్నులకు మంగళము నిచ్చునదియు, అగు, మహః=తేజస్సు, నః=మాయొక్క, చేతసి=మనస్సునందు, సంక్రీడతాం=లెస్సగా క్రీడించుఁ గాక.

చ. అతులితమందహాసరుచి గాననముల్ విలసిల్ల దర్శనో
ద్యతజనితావలోకఘనహర్షసుధామయవర్షరూప మై
సతతము గోపికాఘనకుచస్థలనిస్తులదివ్యమంగళా
యతనము నైనధామము నిరంతరముం జరియించు నామదిన్. 45

తా. శ్రోత్రశ్రోత్రగ మొలకలెత్తుచుండు చిఱునగవుచేత చూచువారి కెల్ల అమృతపుసోనలు గురిసినట్లు ఆనందమును గలిగించుననియు గొల్లపడుచుల చన్నుఁగవలకు నిబ్బరమైనయానందమును గూర్చునదియు అగు శ్రీకృష్ణుఁడను దివ్యతేజము మాహృదయమునందు క్రీడించును గాక.

శ్లో. మృగమదపఙ్కసఙ్కరవిశేషితవన్యమహో
గిరితటగణ్డగైరికఘనద్రవవిద్రుమితమ్,
అజితభుజాన్తరం భజత హే బత గోపవధూ
స్తనకలశస్థలీఘుసృణమర్దనకర్దమితమ్. 46

టీ. మృగ...విద్రుమితం = కస్తూరిబురదయొక్క కూడికచేత ఎక్కువగా చేయఁబడిన అడవియందుండునట్టి పెద్దకొండయొక్క చఱియయందలి పెనుబండలయొక్క గైరికమను ధాతువిశేషముయొక్క దట్టమైన ద్రవముచేత పగడముగాఁ జేయఁబడినదియు, గోప...కర్దమితమ్ = గోపికల కలశములవంటి స్తనములయొక్క ప్రదేశమండలి కుంకుమయొరపిడిచేత బురదగలిగినదిగాఁ జేయఁబడినదియు అగు, అజి...తరం = జయింపరానివాఁడైన కృష్ణునియొక్క ఱొమ్మును, బతహే = ఓజనులారా !, భజత = సేవింపుఁడు.

చ. మృగమదపంకసంకరగిరిస్థితగైరికధాతురక్తిమం
దొగరు వహించి వల్లవవధూపృథులస్తనకుంకుమంబునన్
ద్విగుణితకాంతివక్షుఁ డగునీరరుహాక్షుఁ గృపాకటాక్షునిం
దగిలి భజింప నిల్పుఁడు ముదంబున నుత్తములార చిత్తముల్. 46

తా. అడవియందలి గొప్పకొండల చఱులయందు కస్తూరిమృగములు లెక్కకు మిక్కిలి పరుండఁగా వానిపొక్కిటి కస్తూరి మిక్కిలి యంటుకొని యాబండలయందలి ఎఱ్ఱని గైరికధాతువు పరిమళించుచుండును. అట్టిగైరికధాతుద్రవమును పూసికొనుటవలన పగడమువలెఁ గనుపట్టుచు గోపికల గుబ్బలయందుఁ బూసికొనిన కుంకుమపూఁత దట్టముగా నంటుకొని యందగించు కృష్ణుని ఱొమ్మును జనులారా సేవింపుఁడు

శ్లో. ఆమూలపల్లవితలీల మపాఙ్గజాలై
రాసిఞ్చతీ భువన మాదృతగోపవేషా,
బాల్యాకృతి ర్మృదులముగ్ధముఖేన్దుబిమ్బా
మాధుర్యసిద్ధి రవతాన్మధువిద్విషో నః. 47

టీ. ఆమూలపల్లవితలీలం = మొదటివరకు చిగురొత్తిన విలాసములుగలుగునట్టుగా(అంతయు విలాసముగనే), అపాంగజాలైః = కడకంటిచూపులయొక్క సమూహములచేత, భువనం = ప్రపంచమును, ఆసించతీ = తడుపుచున్నదియు, ఆదృతగోపవేషా = ఆదరింపఁబడిన గొల్లవేషముగలదియు(గొల్లవేషమును దాల్చినదియు), బాలాకృతిః = బాల్యసంబంధియైన

ఆకారముగలదియు, మృదు...బింబా = కోమలమయి సుందరమయి చంద్రబింబమును బోలిన మోముగలదియునగు, మధువిద్విషః = విష్ణుమూర్తియొక్క, మాధుర్యసిద్ధిః = సౌందర్యఫలపరిపాకము, నః = మమ్ము, అవతు = రక్షించును గాక.

చ. కరుణను బాదుకొల్పినజగంబుఁ గటాక్షసుధారసాప్తిచేఁ
బరిణతపల్లవప్రసవపక్వఫలంబును గా నొనర్చుచుం
జిఱుత మిటారిప్రాయమునఁ జెల్వగుచక్కఁదనాలపంట న
మ్మురహరుఁ బూర్ణచంద్రముఖు మోహనవల్లవవేషుఁ గొల్చెదన్. 47

తా. పరిపూర్ణముగ విలాసములను దోఁచునట్లు చల్లని కడకంటిచూపులచేత జగమును అప్యాయనమును బొందించుచున్నవాఁడును గొల్లపిల్లవాని వేషమును దాల్చినవాఁడును, కోమలమై సుందరమై చంద్రునివలె అహ్లాదకరమైన మోముగలవాఁడైన శ్రీకృష్ణునియొక్క సౌందర్యసారము మమ్ము రక్షించును గాక.

శ్లో. విరణన్మణినూపురం వ్రజే చరణామ్భోజ ముపాస్స్వ శార్ఙ్గిణః,
సరసే సరసి శ్రియాశ్రితం కమలం వా కలహంసనాదితమ్. 48

టీ. సరసే = మనోహరమయిన, సరసి = సరస్సునందు, శ్రియా = కాంతిచేత, ఆశ్రితం = ఆశ్రయింపఁబడినదై, కలహంసనాదితం = రాజహంసచేత ధ్వనిగలదిగా చేయఁబడినదియు అగు, కమలంవా = కమలమువలె, వ్రజే = గొల్లపల్లెయందు, విరణన్మణినూపురం = మ్రోయుచున్న అందెగల, శార్ఙ్గిణః = కృష్ణునియొక్క, చరణాంభోజం = అడుగుఁదామరను, ఉపాస్స్వ = సేవింపుము.

ఉ. సారసరోమరాళవరసారససన్నిభనూత్నరత్నమం
జీరవిలాసపాదములచేఁ జరియించుచు వీథి లేఁగలం
బాఱఁగ దోలి వెంబడిని పర్వులు వాఱుచుఁ జేరి పట్టుచుం
గేరి నటించుచిన్నియదుకేసరి నాయది నాశ్రయించెదన్. 48

తా. శ్రీకృష్ణుఁడు గొల్లపల్లెయందు సంచరించుచుండఁగా అందెలచేత మ్రోయుచున్న పాదాబ్జము సరస్సులో కాంతియుక్తమై కలహంసనాదితమగు కమలమును బోలియున్నది. అట్టిపాదము నుపాసింపుము.

శ్లో. శరణ మశరణానాం శారదామ్భోజనేత్రం
నిరవధిమధురిమ్ణా నీలవేషేణ రమ్యమ్,
స్మరశరపరతన్త్రస్మేరనేత్రామ్బుజాభి
ర్వ్రజయువతిభి రవ్యా ద్బ్రహ్మ సంవేష్టితం నః. 49

టీ. అశరణానాం=దిక్కులేనివారిని, శరణం = రక్షించునదియు, శారదాంభోజనేత్రం=శరత్కాలమందలి పద్మములవంటి నేత్రములు గలదియు, నిరవధిమధురిమ్ణా=మితిలేని సౌందర్యముగల, లీలావేషేణ=నల్లనివేషముచేత, రమ్యం=రమణీయమైనదియు, స్మర...జాభిః=మన్మథునియొక్క బాణములకు అధీనములైన వికసించిన తామరలవంటి కన్నులుగలవారైన, వ్రజయువతిభిః=గోపికలచేత, సంవేష్టితం=చక్కఁగా చుట్టుకొనఁబడినదియు అగు, బ్రహ్మ = శ్రీకృష్ణపరమాత్మ, నః=మమ్ము, అవ్యాత్=రక్షించును గాక.

మ. శరదంభోరుహనేత్రు నిస్తులకళాసౌందర్యపాత్రున్ మనో
హరపౌరందరనీలగాత్రుఁ గుసుమాస్త్రావేశజాతస్మితాం
కురనంద వ్రజసుందరీపరివృతుం గోపాంగనాలింగితున్
శరణత్రాణసమున్నతున్ వరదయాసారోన్నతుం గొల్చెదన్. 49

తా. దిక్కులేనివారిని గాపాడుచున్నవాఁడై అత్యంత సుందరమగు నీలవేషము గలవాఁడై తనయందు మదనవికారమును దెల్పు చూపులఁ జూచుచున్న గోపికలచేత కొలువఁబడిన శ్రీకృష్ణుఁడు మమ్ము రక్షించుఁ గాక.

శ్లో. సువ్యక్తకాన్తిభరసౌరభదివ్యగాత్ర
మవ్యక్తయౌవనపరీతకిశోరభావమ్,
గవ్యానుపాలనవిధావనుశిష్టమవ్యా
దవ్యాజరమ్యమఖిలేశ్వరవైభవం నః. 50

టీ. సువ్యక్త...గాత్రం=మిక్కిలి స్ఫుటమైన కాంతులయొక్క అతిశయముచేతను పరిమళముచేతను సుందరమైన దేహముగలదియు, అవ్య...భావమ్ = తెలియఁబడనియౌవనముచేత ఆవరింపఁబడిన బాల్యముగలదియు, గవ్యా...విధౌ=గోవులసమూహము కాచుటయొక్క విధానమందు, అనుశిష్టం=నేర్పుగలదియు, అవ్యాజరమ్యం=నిమిత్తములేకయే రమణీయమైనదియు అగు, అఖిలేశ్వరవైభవం=సర్వేశ్వరుఁడగు శ్రీవిష్ణుదేవునియొక్క విభవము (శ్రీకృష్ణుఁడు), నః=మమ్ము, అవ్యాత్=రక్షించును గాక.

చ. ప్రకటితకాంతిసౌరభకరంబితగాత్రము యౌవనార్భటీ
చకితకిశోరభావము సిసగ్గమనోహరరూపధేయమై
సకలజగన్నియంతయగు శౌరిమహత్త్వము గొల్లపల్లెఁ బా
యక యొకయింట నావసుల నారసి మేపెనిదేమి చిత్రమో. 50

తా. మిక్కిలికాంతియు మిక్కిలివాసనయుఁ గలిగినదివ్యమంగళవిగ్రహము గలవాఁడును, కొంచెము యౌవనముతోఁ గలిసిన బాల్యముగలవాఁడును, గోవులఁగాచుటయందు నేర్పుగలవాఁడును, భూషణాది నిమిత్తములు లేకయే రమణీయమైనవాఁ

డును అగు శ్రీకృష్ణుఁడె సర్వేశ్వరుఁడగు విష్ణుమూర్తి యవతారములలో మిక్కిలి మనోహరమైనవాఁడు. అట్టి కృష్ణుఁడు మమ్ము రక్షించునుగాక.

శ్లో॥ అనుగత మమరీణా మమ్బరాలమ్బినీనాం
నయనమధురిమ శ్రీనర్మనిర్మాణసీమ్నామ్,
వ్రజయువతివిలాసవ్యాపృతాపాఙ్గ మవ్యా
త్త్రిభువనసుకుమారం దేవకైశోరకం నః॥ 51

టీ. అంబరాలంబినీనాం = ఆకాశమును ఆశ్రయించినవారును, నయన...సీమ్నాం= నేత్రసౌందర్యముయొక్క సంపదకు సంబంధించిన విలాసముయొక్క సృష్టికి మేరయైనవారును, అగు, అమరీణాం=దేవతాస్త్రీలచే, అనుగతం=అనుసరింపఁబడినదియు, వ్రజ...పాంగం = గోపికలయొక్క విలాసములయందు వ్యాపింపఁజేయఁబడిన కడకంటిచూపులుగలదియు, త్రిభు...మారం=మూఁడులోకములయందును కోమలమైనదియు అగు, దేవకైశోరకం = శ్రీకృష్ణునిబాల్యము, నః=మమ్ము, అవ్యాత్ = రక్షించుఁగాక.

శా. లోలాలోకనహావభావముల నాలోకించుచుఁ దేవతా
నాళీకాస్యలు మింట నంటి తిరుగ నందవ్రజాంభోరుహా
క్షీలీలార్ద్రకటాక్షవీక్ష లనురక్తిం బర్వఁ ద్రైలోక్యర
మ్యాలంకారము నై చెలంగుహరిబాల్యప్రౌఢి నన్ బ్రోచుతన్. 51

తా. దేవతాస్త్రీలు ఆకాశమునందు సంచరించుచున్నవారై శ్రీకృష్ణుని దివ్యసౌందర్యమును అతిసుందరములగు తమనేత్రములవిలాసములతోఁ జూచుచు నతని విడనాడలేక వెంటనంటి తిరుగుచున్నారు గాన అట్టివాఁడును గొల్లగుబ్బెతల కులుకులందు తనక్రేగంటిచూపుల నిగుడ్చుచున్నవాఁడును ముల్లోకములందు ముద్దులుగుల్కెడు సుకుమార సౌందర్యముగలవాఁడును అగు బాలకృష్ణుఁడు మమ్ము రక్షించునుగాక.

శ్లో॥ ఆపాద మాచూడ మతిప్రసక్తై రాపీయమానా యమినాం మనోభిః,
గోపీజనజ్ఞాతరసాఽవతాన్నో గోపాలభూపాలకుమారమూర్తిః॥ 52

టీ. ఆపాదం=పాదము మొదలు, ఆచూడం = శిఖవఱకు, అతిప్రసక్తైః=మిక్కిలి యాసక్తిగలిగిన, యమినాం=మునులయొక్క, మనోభిః=మనస్సులచేత, ఆపీయమానా=మిక్కిలి పానముచేయఁబడుచున్నదియు, గోపీ...రసా=గోపికలయొక్క సమూహముచేత తెలియఁబడిన రసముగలదియు అగు, గోపా...మూర్తిః=గోపకులకు రాజైన నందునియొక్క కుమారుఁడైన కృష్ణునియొక్క దివ్యమంగళవిగ్రహము, నః=మమ్ము, అవతాత్ = రక్షించుఁగాక.

మ.విమలాపాంగవిలాసగోపమహిళావిజ్ఞాతసారస్యముం
దమితో నువ్విళు లూరుడెందములచేతన్ మౌను లాపాదమ
స్తము నాపోవఁగ నానునట్టిసుషమాసౌభాగ్యధారామనో
జ్ఞము గోపాలకబాలరూపము మహానందంబు మీ కిచ్చుతన్. 52

తా. మునులు మనస్సునందు కృష్ణునిసౌందర్యమునంతయు సేవించుచున్నారు. గోపికలు ప్రత్యక్షముగా అట్టిసౌందర్యసౌకుమార్యములను అనుభవించినారు. కనుక మునులకును గోపికలకును అనుభావ్యుఁడై నందుని ముద్దుపట్టియగు కృష్ణుఁడు నన్ను రక్షించుఁగాక.

శ్లో. దిష్ట్యాబృన్దావనమృగదృశాం విప్రయోగాకులానాం
ప్రత్యాసన్నం ప్రణయచపలాపాఙ్గవీచీతరఙ్గైః,
లక్ష్మీలీలాకువలయదళశ్యామలం ధామ కామాన్
పుష్ణీయాన్నః పులకముకుళాభోగభూషావిశేషమ్. 53

టీ. విప్రయోగాకులానాం=(కృష్ణుఁడు తమ్ము) ఎడఁబాయుటచేత కలఁగినవారైన, బృందావనమృగదృశాం=బృందావనమందలిగోపికలకు, ప్రణయ...తరంగైః=ప్రేమచేత చంచలములైన కడకంటిచూపులయొక్క పరంపరలచేత, పులక...విశేషం=మొగ్గలవంటి గగ్గురులయొక్క పరిపూర్ణతయనెడి అభరణవిశేషములుగలుగునట్లుగా, దిష్ట్యా=భాగ్యవశమున, ప్రత్యాసన్నం=కడుదాపునకుచేరినదియు, లక్ష్మీ...శ్యామలం=లక్ష్మీదేవియొక్క విలాసార్థమైన కలువపువ్వుయొక్క రేకులవలె నల్లనైనదియు అగు, ధామ=శ్రీకృష్ణుఁడను తేజము, నః=మాయొక్క, కామాన్ = కోర్కులను, పుష్ణీయాత్=పోషించుఁగాక.

మ. విరహోష్మన్ వ్రజభామినుల్ గరఁగి యువ్విళ్లూర భాగ్యంబునం
దరళాపాంగతరంగసంతతుల సేదల్ దీర్చుచున్ వచ్చి ని
ర్భరరోమాంచవిశేషభూషుఁ డగు గోపాలుండు పద్మాలయా
కరనీలోత్పలనీలవర్ణుఁ డొసఁగుం గళ్యాణపారంపరిన్. 53

తా. బృందావనమందలి గోపికలను లీలార్థము ఎడఁబాసిపోవఁగా వారు కలఁతఁజెంది కలఁగుటను జూచి తన చల్లనికటాక్షములచే వారివిరహాగ్నిని జల్లార్చుచు వారిమేనులు పులకరింపఁగా వారిభాగ్యవశమున కనుపడినట్టివాఁడును, లక్ష్మీదేవి విలాసార్థము ధరించునట్టి నల్లగలువరేకులవంటి కాంతిగలవాఁడును అగు శ్రీకృష్ణుఁడు మా కోర్కులను దీర్చునుగాక.

శ్లో. జయతి గుహశిఖీన్ద్రపిఞ్ఛమౌళి స్సురగిరిగైరికకల్పితాఙ్గరాగః,
సురయువతివికీర్ణసూనవర్షస్నపితవిభూషితకున్తలః కుమారః. 54

టీ. గుహ...మౌళిః=కుమారస్వామియొక్క శ్రేష్ఠమయిన నెమిలియొక్క పురి సిగయందుఁ గలవాఁడును, సుర...రాగః= మేరుపర్వతముయొక్క గైరికధాతువుల చేత చేయఁబడిన మైపూఁత గలవాఁడును, సురయు...కుంతలః=దేవతాస్త్రీలచేత చల్లఁబడినపుష్పములయొక్క వానచేత తడుపఁబడినదై అలంకరింపఁబడిన కురులు గలవాఁడును, అగు, కుమారః=బాలుఁడగు కృష్ణుఁడు, జయతి=సర్వోత్కృష్టుఁడై వర్తించు చున్నాఁడు.

మ. సురకన్యాకరముక్తకల్పకుసుమస్తోమంబు లొయ్యారపుం
దఱుచుం బెన్నెఱిగుంపుపై నిలిపి చెంతం దాఁ యెతుల్ సుట్టి ని
ర్జరధాత్రీధరధాతుధారఁ జెలువారం బూని సేనానివా
పురపుంబింఛపుఁదావళిం బసమిదేవ్రం డొప్పు బాల్యోన్నతిన్. 54

తా. కుమారస్వామియొక్క నెమిలిపింఛమును సిగయందుఁ దాల్చినవాఁడును, మేరుపర్వతమునందలి గైరికము బూనికొన్నవాఁడును, దేవతాస్త్రీలు చల్లినపూవుల వానకుఁ దడిసి యొప్పుచున్నవాఁడును అగు కృష్ణుఁడు సర్వోత్కృష్టుఁడై యుండుఁ గాక.

శ్లో. మధురమన్దరుచిస్మితమఞ్జులం వదనపఙ్కజ మఙ్గజవేల్లితమ్,
విజయతాం వ్రజబాలవధూజన స్తనతటీలుఠదక్షియుగం విభోః. 55

టీ. మధుర...మంజులం=సుందరమై కొంచెపాటిదై పరిశుద్ధమై చిఱునవ్వు చేత ఒప్పుచున్నదియు, అంగజవేల్లితం=మదనునిచేత చలింపఁబడినదియు, వ్రజ...యుగం=వ్రేపల్లెయందలి బాలలయిన స్త్రీలయొక్క సమూహముయొక్క చనుమిట్టల యందు సంచరించునట్టి కన్నులుగలదియు, అగు, విభోః=శ్రీకృష్ణునియొక్క, వదన పంకజమ్=మోముఁదామర, విజయతాం=సర్వోత్కృష్టమగుఁగాక.

మ. ముఱిపెంపుంజిఱునవ్వు నివ్వటిలు కెమ్మోవిన్ సుధాబిందువుల్
గురియం జొక్కపుమోముఁ జిత్తజునిసొక్కుల్ నక్కఁగాఁ దీర్చున
బ్బురపుం బ్రాయము గొల్లపల్లెకులుకుంబూఁబోండ్ల పాలిండ్ల బి
త్తరపుంజన్నులఁ జూచుచూపు గలధూర్తస్వామి సెల్వొందెడిన్. 55

తా. మధురమగు మందహాసముతో నొప్పుచు మన్మథవికారముల (అనఁగా: కులుకుఁ దళుకుల) నెఱపుచు ప్రాయంపుగోపికల గుబ్బచన్నులందుఁ జూపుల నిగుడ్చు చుండుకృష్ణుని వదనారవిందము సర్వోత్కృష్టమైనది.

శ్లో. అలసవిలసన్ముగ్ధస్నిగ్ధస్మితం వ్రజసున్దరీ
మదనకదనస్విన్నం ధన్యం మహద్వదనామ్బుజమ్,

తరుణ మరుణజ్యోత్స్నా కా_ర్త్స్నచ్ఛురస్మితస్నపితాధరమ్
జయతి విజయశ్రేణీ మేణీదృశాం మదయన్మహః. 56

టీ. అలస... స్మితం=మందమై ప్రకాశించుచున్నదై సుందరమై స్నిహాముగల దైనచిఱునవ్వుగలదియు, వ్రజ... స్విన్నం=గొల్లభామలతోడి మన్మథక్రీడలచేత చెమర్చినదియు, ధన్యం=స్వతస్సుందరమైనదియు, తరుణం=సుకుమారమైనదియు, అరుణ ...ధరం=ఎఱ్ఱనైన వెన్నెలయొక్క సాకల్యముగల (ఎఱ్ఱనికాంతులన్నియుఁగలిగిన) చిఱునగవుచేత తడుపఁబడిన పెదవిగలదియు, మహః=మిక్కిలి తేజముగలిగి యొప్పుచున్న, మహాద్పదనాంబుజం=శ్రీకృష్ణునిపద్మమువంటి ముఖము, ఏణీదృశాం=గోపికాస్త్రీలయొక్క, విజయశ్రేణీం=కార్యసిద్ధులయొక్క పరంపరలను, మదయన్=ఉప్పొంగించుచు (అతిశయింపఁజేయుచున్నదై), జయతి=సర్వోత్కృష్టమై వర్తించుచున్నది.

మ. పొఁగరుంగెంపులసొంపునింపులలితంపుంజేట కెమ్మోవిపై
సొగసున్నిద్దపుఁదళ్కులేనగవుమోసుల్ మీఱ బృందావనీ
మృగనేత్రా సురతశ్రమాంబుకణికాహృద్యాననాబ్జంబుతోఁ
జిగురుంబోండ్ల విరాళిఁ గొల్పురసికుఁ జేవించి భావించెదన్. 56

తా. మందమై మధురమై యొప్పుచున్న చిఱునవ్వుగలిగి గొల్లచెలువలతోడి రతిక్రీడలయందు సాక్కు చిఱుచెమటచే నొప్పారుచు భూషణాదులు లేకయే స్వతస్సిద్ధముగా సౌందర్యముగలిగి సమస్తకాములు తీరి ఎఱ్ఱని కాంతులచే నొప్పు మోవిగలిగి కాంతిపుంజమో యనునట్లు ప్రకాశించెడు శ్రీకృష్ణుని వదనాంబుజము గోపికాస్త్రీలయొక్క మనోరథములను సఫలములుగా చేయుచు సర్వోత్తమమై యున్నది.

శ్లో. రాధాకేళికటాక్షవీక్షితమహావక్షఃస్థలీమణ్డనా
జీమూతసుభగప్రభాకబ్బురా త్రిభువనస్వాదీయస స్తేజసః,
క్రీడాన్తప్రతిసుప్తదుగ్ధతనయాముగ్ధావబోధక్షణ
త్రాసారూఢదృఢోపగూహనమహాసామ్రాజ్యసాన్ద్రశ్రియః. 57

టీ. త్రిభువనస్వాదీయసః=మూఁడులోకములకును మిక్కిలి ఆస్వాదింపఁదగినట్టి, తేజసః=శ్రీకృష్ణుఁడను తేజముయొక్క, రాధా... మండనాః=రాధాదేవియొక్క విలాసములచేతనైన క్రీడాకంటిచూపులచేత చూడఁబడిన గొప్పదైన ఱొమ్ముప్రదేశమునకు అలంకారములైనవియు, (రాధాదేవి శ్రీకృష్ణుని ఱొమ్మునందు ఇతరస్త్రీసంభోగచిహ్నములున్నవో యేమో అని క్రేగంట చూడఁగా ఆచూపులచేత మయలుగలిగి ఆఱొమ్మునందు గగ్గురులువొడమి యొకయలంకారముగా నున్నవనిభావము.) క్రీడాన్త... శ్రియః=రతికేళియొక్క తుదను నిద్రించిన లక్ష్మీదేవియొక్క మనోహరమైన మేలుకొనుటయొక్క క్షణకాలమందలి భయముచేత కలిగిన గాఢమైన కౌఁగిలింతయు నెడు

సకలభూమండలాధిపత్యప్రాప్తిచేత మిగుల దట్టమైన సంపదగలవియు, అగు, (అనఁగా: లక్ష్మీస్వరూపురాలగు రుక్మిణీదేవి రతిక్రీడాంతమందు సొలసి నిద్రించి మేలుకొన్నప్పుడు రాధాదేవిని జూచి బెదరి తనంతఁ దాను కౌఁగిలించుకొనఁగా శ్రీకృష్ణునికిఁ గలిగిన యానందమునకు పరిమితిలేదని భావము.) పులకాంకురాః=గగుర్పాటు మొలకలు, జీయాసుః=సర్వోత్కృష్టములై వర్తించుచుగాక.

మ. రతికేళిం దమి దీఱఁగా నలసి నిద్రం జెంది స్వప్నంబుచే
నతిభీతిన్ రమ గౌఁగిలింప నిబిడంబై రాధికాపాంగవీ
క్షితవక్షస్స్థలనిస్తులాభరణమై చెన్నొందు రోమాంచసం
తతి సామ్రాజ్యరమానుభూతిపరమానందంబొసంగెన్ శౌరికిన్. 57

తా. శ్రీకృష్ణుని రొమ్ముమీఁద రాధాదేవి చూచినపుడు పులకాంకురములు గలిగెను. అవి రుక్మిణీదేవి తనంత కౌఁగిలించికొనినపుడు మఱింత మెండై త్రిలోకములయందలి దర్శనీయములలో శ్రేష్ఠతమములై యొప్పారుచుండెను.

శ్లో. స్మితస్నుతసుధాధరా మదశిఖణ్డిబర్హాఙ్కితా
విశాలనయనామ్బుజా వ్రజవిలాసినీవాసితా,
మనోజ్ఞముఖపఙ్కజా మధురవేణునాదద్రవా
జయన్తి మమ చేతసశ్చిర ముపాసితా వాసనాః. 58

టీ. స్మిత...ధరాః=చిఱునవ్వు అనెడు కాఱుచున్న అమృతముగల మోవిగలవియు (అత్యంతభోగ్యమగు చిఱునవ్వు పెదవియందుఁ దొలఁకుచున్నదియనుట). మద...కితాః=మదముగల నెమిలియొక్క పురిచే గుఱుతింపఁబడినవియు, విశా...బుజాః=వెడలుపైన కనుదామరలు గలవియు, వ్రజ...సితాః=గొల్లపల్లెయందలి విలాసముగల స్త్రీలయందు నిలుకడగొన్నవియు, మనో...కజాః=అందమైన మోముదామర గలవియు, మధు...ద్రవాః=తీయనైన వేణునాదమనెడి అమృతరసము గలవియు, చిరం=బహుకాలము, ఉపాసితాః=కొలువఁబడినవి అగు, మమ=నాయొక్క, వాసనాః=సంస్కారములు, జయంతి=సర్వోత్కృష్టములై యొప్పుచున్నయవి.

చ. చెలువగు మోముతోఁ దళుకుఁ జెక్కులతో మధురాధరంబుతో
సొలువగు నవ్వుతో సొంపుఁజూపులతో వ్రజబాలికాళితో
లలితకలాపభూషణవిలాసముతో మురళీరవంబుతోఁ
బలుమఱు మీఱుఁగాక మధుభంజనవాసన లెల్లదిక్కులన్. 58

తా. అమృతమువలె అతిభోగ్యమగు చిఱునవ్వు మోవియందుఁ దొలుకఁగా నెమలిపింఛమును ధరించి విశాలములైన కన్నులు గలిగి గొల్లపడుచులకుటాండ్రను మరులు కొని ముద్దులుగుల్కు మోము గలిగి తేనెలొలుకు వేణుగానము నేయుచుండునట్టి చిన్ని

కృష్ణుని యాకారము నేను ఇంతకుమునుపు అనుభవించియున్నాను. అట్టి సుందరరూపము సర్వోత్తమమైనది.

శ్లో. జీయా దసౌ శిఖిశిఖణ్డకృతావతంసా
సాం సిద్ధికీ సరసకాన్తిసుధాసమృద్ధిః,
యద్బిన్దు లేశకణికాపరిమాణభాగ్యః
సౌభాగ్యసీమపద మఞ్చతి పఞ్చబాణః. 59

టీ. పంచబాణః=మన్మథుఁడు, యత్...భాగ్యః=దేనియొక్క బిందువుయొక్క అణువుయొక్క అతిసూక్ష్మాంశముయొక్క పరిమితిగల మహిమగలవాఁడగుచు, సౌభా...పదం=సౌందర్యముయొక్క కటపటిది అయినస్థానమును, అంచతి=పొందుచున్నాఁడో, శిఖి...తంసా=నెమిలియొక్క పురిచేత చేయఁబడిన శిరోభూషణముగలదియు, సాంసిద్ధికీ=స్వభావసిద్ధమైనదియు, అగు, సరస...వృద్ధిః=రసముతోఁగూడిన కాంతియనెడు అమృతముయొక్క పెంపు, జీయాత్=సర్వోత్కృష్టమగుఁగాక.

మ. అవతంసం బగుపింఛదామకము నెవ్వాంకం బ్రభానంపదు
ద్భవలీలామృతధార లెల్లదెసలన్ భాసిల్లఁ ద్రైలోక్యమో
హావిహారాన్వయరూపధేయసుకుమారాంశ ప్రభానంబులో
లవమాత్రం బొదవన్ మరుండు జగ మెల్లం గెల్చు లీలాగతిన్. 59

తా. శ్రీకృష్ణునియొక్క దివ్యసౌందర్యమునందలి అతిసూక్ష్మాంశములోని సూక్ష్మాంశముగలిగి మన్మథుఁడు సౌందర్యముగలవారిలో మొదటివాఁడుగ ఎన్నఁబడుచున్నాఁడో, ఆసౌందర్యము శ్రీకృష్ణునికి ఆభరణాదులు ధరింపకయే స్వభావముగానె యున్నది, పింఛము మొదలగు ఆభరణములు సౌందర్యముచేత ప్రకాశించుచున్నవి. అట్టి లోకోత్తరసౌందర్యము పొగడతరముగాదు.

శ్లో. ఆయామేన దృశో ర్విశాలతరయో రక్షయ్య మార్ద్రస్మిత
చ్ఛాయాధర్షితశారదేన్దులలితం చాపల్యమాత్రం శిశోః,
ఆయాసావసరా న్విధాయ రసికై రాస్వాద్యమానం ముహు
ర్జీయా న్మన్మథవల్లవీకుచభరాధారం కిశోరం మహః. 60

టీ. విశాలతరయోః=మిక్కిలి వెడల్పులైన, దృశోః=కన్నులయొక్క, ఆయామేన=పొడవుచేత, అక్షయ్యం=తగ్గింప సాధ్యముకానిదియు, ఆర్ద్ర...లలితం=సరసమైన చిఱునవ్వుయొక్క కాంతిచేత తిరస్కరింపఁబడిన శరత్కాలమందలిచంద్రునివలె సుందరమైనదియు, శిశోః=బాలునియొక్క, చాపల్యమాత్రం=చపలత్వముమట్టుకు కలదియు, (అనఁగా: పసిపిల్లదాని చపలత్వముమట్టుకే కలుగుగాని తక్కిన అజ్ఞానాదిబాల్యలక్షణములు ఏవియును లేవు అనిభావము.) రసికైః=సారస్యమును దెలిసినవారిచేత, అప

రాః=ఇతరులైన, ఆయాసాః=ప్రయాసములను, విధూయ=పోఁగొట్టి, ముహుః= మాటిమాటికిని, ఆస్వాద్యమానం=అనుభవింపఁబడుచున్నదియు, ఉన్మద..ధారం= మిక్కిలి మదముగల (యౌవనముచేతనైన కౌమాతిశయముగలిగిన) గోపికలయొక్క కుచములపెంపు (ఉన్నతములగు స్తనములు), ఆధారం=ఆశ్రయముగాఁ గలదియు, కిశోరం=పసిదియు అగు (బాలరూపమగు), మహః=శ్రీకృష్ణుఁడను తేజము, జీయాత్= సర్వోత్తమముగా వర్తించును గాక.

ఉ. క్రొన్ననబోండ్లు గబ్బివలిగుబ్బల నానుచు గారవింపఁగా
వెన్నెల నవ్వునవ్వ లరవిందము చందముఁ గ్రిందు సేయు వా
ల్గన్నులు బాల్యచాపలవిలాసము మీఱ రసజ్ఞలోక మీ
యన్నియు బుజ్జగింప హృదయంగమ మైన వెలుంగుఁ గాంచెదన్. 60

తా. విశాలములై దీర్ఘములైన కన్నులయొక్క తళుకని చక్కఁదనముగలిగి సరసమయిన చిఱునవ్వుకాంతిచేత శరత్కాలచంద్రునిఁబోలి రసికులైన మహానుభావులచే సకలశ్రమలు తీరునట్లుగా సదా అనుభవింపఁబడుచు యౌవనముచే మత్తుగొనిన గొల్లపడుచులయొక్క గుబ్బచనులమీఁద మక్కువగొని నిలకడచేయుచుండునట్టి ప్రకాశమానుఁడైన చిన్నికృష్ణుఁడే సర్వోత్తముఁడై యుండును గాత.

శ్లో. స్కన్ధావారసదో వ్రజః కతివయే గోపా స్సహాయాదయః
స్కన్ధాలమ్బిని వత్సదామ్ని ధనదా గోపాఙ్గనాః స్వాఙ్గనాః,
శృఙ్గారా గిరిగైరికం శివ శివ శ్రీమన్తి బర్హాణి చ
శృఙ్గగ్రాహికయా తథాపి తదితం ప్రాహు స్త్రిలోకేశ్వరమ్. 61

టీ. వ్రజః=గొల్లపల్లె, స్కంధావారసదః=పాళెమందలిసభ (అనఁగా: రాజధానియందలి రాజసభగానున్నది), గోపాః=గొల్లవారు, సహాయాదయః=సహాయులలో మొదలగువారు, వత్సదామ్ని=దూడపలుపు, స్కంధాలంబిని=మెడమీఁద వ్రేలుచుండఁగా, ధనదాః=ధనము నిచ్చువారు (గానుండిరి), గోపాంగనాః = గొల్లచెలువలు, స్వాంగనాః=తనయిల్లాండ్రు, శృంగారాః=అలంకారములు, గిరిగైరికం=కొండయందలిగైరికధాతువు, శ్రీమంతి=కాంతిగలిగిన, బర్హాణి చ=నెమలిపింఛములున్ను (సొమ్ములుగానున్నవి), శివ శివ ? (సంతాపాశ్చర్యద్యోతకము-మంచివివరణము తెల్వియు లేవని సంతాపమును, అట్లైనను ఇంత మహిమగలవాఁడే యని యాశ్చర్యమును శివశివ అని తెల్పినాఁడు.) తథాపి=అట్లైనను, శృంగగ్రాహికయా=కొంచెముగా గ్రహించి, తత్= ప్రసిద్ధమైన, ఇదం=ఈవస్తువును (శ్రీకృష్ణుని), త్రిలోకేశ్వరం=మూఁడులోకములకు అధిపతినిగా, ప్రాహుః=(పెద్దలు) చెప్పిరి.

ఉ. బాలిశులైన గోపకులు బంధులు పాలెము గొల్లపల్లెము
త్యాలనరాలు దామెనలు దారలు గోపిక లంగరాగముల్
శైలవిటంకధాతువులు చారుపిభూషలు పింఛదామముల్
పోలిన నైన విష్ణుఁ డని బుద్ధి నెఱుంగుదు రెల్లపెద్దలున్. 61

తా. గొల్లపల్లె రాజధాని; గొల్లవారు సహాయులు; దూడపలుపు రాజదండము; గొల్లపడుచులు ఇల్లాండ్రు; గైరికము అలంకారము; నెమిలిపురి సొమ్ము; ఇట్టి తక్కువైన సాధనసంపత్తి గలవాఁడైనను కృష్ణుఁడు త్రిలోకేశ్వరుఁడని మునులు వక్కాణించియున్నారు. ఆహా యేమి యాశ్చర్యము! ఇంత మహిమ గలవాఁడని కని పెట్టుటకు మనకు సాధ్యుఁడు కాఁడని భావము.

శ్లో. శ్రీమద్బర్హిశిఖణ్డమణ్డనజుషే శ్యామాభిరామత్విషే
లావణ్యైకరసావసిక్తవపుషే లక్ష్మీసరఃప్రావృషే
లీలాకృష్టరసజ్ఞధర్మ్యమనసే లీలామృతస్రోతసే
కే వా న స్పృహయన్తి హన్త మహసే గోపీజనప్రేయసే. 62

టీ. శ్రీ...జుషే=కాంతిగలిగిన నెమిలిపింఛము నెడు భూషణమును పొందినదియు, శ్యామ...త్విషే=నల్లనై యొప్పుచున్న కాంతిగలదియు, లావణ్య...వపుషే=ముత్తెపు తేటవలె నిగనిగలాడు కాంతియనెడు ఒక్కటేరసముచేత తడుపఁబడిన శరీరముగలదియు, లక్ష్మీసరఃప్రావృషే=లక్ష్మీదేవియనెడు కొలఁకునకు వర్షాకాలమైనదియు, లీలా... మనసే=విలాసముచేత ఆకర్షింపఁబడిన రసికులైనవారియొక్క ధర్మమునందు ఆసక్తిగల మనస్సుగలదియు, (రసికులమనస్సులు ఈకృష్ణుని ఎల్లప్పుడు ఆశ్రయించుచున్నవి.) లీలామృతస్రోతసే=విలాసములనెడు అమృతప్రవాహముగలదియు, (అమృతప్రవాహమువలె భోగ్యములై ఎడతెగని విలాసములు గలది) గోపీజనప్రేయసే=గోపికల సమూహమునకు అత్యంత ప్రియమైనదియు, అగు, మహసే=శ్రీకృష్ణుఁడను తేజమునకొఱకు, కే వా=ఎవ్వరు, న స్పృహయంతి=ఆశపడరు. హన్త=ఔరా!

శా. లావణ్యామృతసీమఁ గన్దళితలీలారామము లక్ష్మీసరః
ప్రావృడ్ధాము నితాంతసంయమితబర్హశ్రీసమిద్ధాము రా
గావిర్భూతవయోభిరాము విలసద్ధారాధరశ్యాముని
సేవింపన్ మదిఁ గోరరే రసికు లాసీమాఖిలప్రేయునిన్. 62

తా. తళతళలాడు నెమిలిపురిని శిరమున నిడుకొని నల్లని చాయగలిగి ముత్తెపు తేటవలె స్వచ్ఛమైన కాంతిగలిగి లక్ష్మీదేవికి నత్యంతఉల్లాసముగలిగించుచు ధర్మాత్ములైన విద్వాంసుల మనస్సుల కింపై యెడతెగని విలాసములుగలిగి గోపికలకు ప్రేమాతిశయ

మును గలిగించునట్టి గోపాలకృష్ణుని సేవింప నెవ్వరు కోరకుందురు. ఎంతచక్కఁదనము? ఏమివిలాసము ? ఏమికాంతి ? ఏమిప్రభావము ? ఏమియుఅంకౌరము ? సర్వమును మహైశ్వర్యము ; మహానందదాయకము.

శ్లో. ఆపాటలాధర మధీరవిలోలనేత్ర
మామోదనిర్భరిత మద్భుతకాన్తిపూరమ్,
ఆవిస్మితామృత మనుస్మృతిలోభనీయ
మాముద్రితానన మహో మధురం మురారేః. 63

టీ. ఆపాటలాధరం=అంతట ఎఱ్ఱనైన మోవి గలదియు, అధీ...నేత్రం=బెదరుగలవై చంచలములైన కన్నులుగలదియు, ఆమోదనిర్భరితం=సంతోషముచేత నిబ్బరమైనదియు, అద్భుతకాంతిపూరం=ఆశ్చర్యకరమైన కాంతియొక్క ప్రవాహము గలదియు, ఆవిస్మితామృతం=అవిర్భవించిన అమృతమువంటి చిఱునవ్వుగలదియు, అగు, మురారేః=కృష్ణునియొక్క, మధురం=సుందరమైనదియు, అగు, ఆముద్రితాననం = కొంచెము మోడ్పఁబడిన మోము, అనుస్మృతిలోభనీయం=ఎడతెగని తలంపుచేత మిక్కిలి యాసపడఁదగినది.

మ. అతులానందరసామృతార్ణవ మహాంగాభంగరంగత్తరం
గతతిం బొంగుచుఁ గెంపుమోవి సరిదాఁకం దత్సుధాబిందువుల్
స్మితలీలన్ విలసిల్లె నంచు జనముల్ చిత్తంబులన్ మెచ్చున
ద్భుతశృంగారరసైకముద్రితముఖాంభోజున్ హరిం గొల్చెదన్. 63

తా. స్వభావముచేత ఎఱ్ఱనై గోపికల దంతక్షతములచేత మఱింత ఎఱ్ఱనైన పెదవిగలిగి స్వభావముచేత చపలములై గోపికలఁ జూచుటచేత మఱింత చంచలములైన కన్నులుగలిగి అత్యంతమైన ఆనందముగలిగి లోకోత్తరమైన కాంతివిశేషముగలిగి అమృతమువంటి చిఱునవ్వుగలిగి కడుసుందరమగు కృష్ణుని మోము తలంపఁ దలంప నాసఁ బెంపగుచున్నది. (అత్యంత భోగ్యమైనదని భావము.)

శ్లో. జాగృహి జాగృహి చేత శ్చిరాయ చరితార్థతా భవతః,
అనుభూయతా మిద మిదం పురః స్థితం పూర్ణనిర్వాణమ్. 64

టీ. చేతః=మనసా ! భవతః=నీకు, చిరాయ=బహుకాలమునకు, చరితార్థతా = కృతార్థత్వము (కలిగినది.) జాగృహిజాగృహి=మేలుకొను మేలుకొను. పురస్థితం=ముందున్న, ఇదమిదం=ఈయీ, పూర్ణనిర్వాణమ్=నిండినసంతోషము, అనుభూయతాం = అనుభవింపఁబడుఁగాక.

చ. వెనుకటి వేళలం దను భజించినజన్మశతంబు లట్ల నేఁ
డును భ్రమ మానవోవక గడుం దెలి వొందుము డెందమా చిరం

తనతపముల్ ఫలించి పురతఃస్థితి నున్నది కృష్ణరూప మై
యనవరతానుచింతనసుధారసవీచుల నోలలాడుమీ. 64

తా. ఓమనసా ! ఎంతకాలమునకో ఇప్పుడు నీకు మేలు గలుగుచున్నది. ఇఁక అజ్ఞానమును పెట్టుకోక ఇదిగో కృష్ణరూపముగా నెదుట వచ్చి యున్న ఆనందమును అనుభవింపుము.

శ్లో. చరణయో రరుణం కరుణార్ద్రయోః
కచభరే బహుళం విపులం దృశోః,
వపుషి మఞ్జుల మఞ్జనమేచకే
వయసి బాల మహో మధురం మహః. 65

టీ. అహో=ఓజనులారా ! చరణయోః=పాదములయందు, అరుణం=ఎఱ్ఱనైనదియు, కచభరే=సిగయందు, బహుళం=విస్తారమైనదియు, కరుణార్ద్రయోః=దయచేత తడిసినవైన, దృశోః=కన్నులయందు, విపులం=విశాలమైనదియు, అంజనమేచకే=కాటుకవలెనల్లనైన, వపుషి=దేహమందు, మంజులం=సుందరమైనదియు, వయసి=వయస్సునందు, బాలం=పసిదైనది అగు, మహః=శ్రీకృష్ణుఁడను తేజము, మధురం=అత్యంతభోగ్యమైనది.

ఉ. మేను ఘనాఘనప్రతిభ మించెను బాదపయోరుహంబు గెం
పూని విలోలమయ్యెను దయార్ద్రితమయ్యెను గన్నుదోయి తే
జోనిధి యయ్యె హృత్సరసిశోభితుఁ డయ్యెఁ బురాణుఁ డయ్యె నౌ
రా నెఱులందు నల్పు నెలప్రాయము గాంచుట వింత యెంతయున్.

తా. ఓజనులారా ! ఎఱ్ఱని పాదములుగలిగి దయారసమును దెల్పు విశాలములైనకన్నులు గలిగి విస్తారమైన సిగ గలిగి నల్లనై సుందరమగు మేను గలిగి బాల్యవయస్సు గలిగిన శ్రీకృష్ణునిరూపము ఎంత భోగ్యమైనది. ఎన్ని విధముల నెంతకాల మనుభవించినను తనివి తీరదు.

శ్లో. మాలాబర్హమనోజ్ఞకున్తలభరాం వన్యప్రసూనోక్షితాం
శైలేయద్రవక్లృప్తచిత్రతిలకాం శశ్వన్మనోహారిణీమ్,
లీలావేణురవామృతైకరసికాం లావణ్యలక్ష్మీమయీం
బాలాం బాలతమాలనీలవపుషం వన్దే పరాం దేవతామ్. 66

టీ. మాలా,..భరాం=పూలదండగా నున్న నెమిలిపింఛముల చేత ఒప్పుచున్న సిగ గలదియు, వన్య...క్షితాం=అడవియందుఁబుట్టిన పువ్వులచేత చల్లఁబడినదియు, శైలే...తిలకాం=కొండయందుఁబుట్టిన ధాతువులయొక్క ద్రవముచేత ఏర్పఱుపఁబడిన రమణీయమైన బొట్టుగలదియు, శశ్వ...రిణీం=ఎప్పుడు అందమైనదియు, లీలా...రసికాం

=విలాసార్థమైన వేణుధ్వనియనెడు అమృతమునందు ముఖ్యముగా రసమును చెలిసినదియు, లావ...మయీం=లావణ్యమనెడు కాంతిస్వరూపమయినదియు, (ముత్తైపు తేట వంటికాంతితోనే చేయఁబడినట్లున్నది.) బాలాం=బాల్యప్రాయముగలదియు, శాల... వపుషం=లేఁతయగు (అప్పుడుచూచిన) క్రొనుగపువ్వువలె నల్లనైన దేహముగలదియు అగు, పరాందేవతాం = సర్వోత్కృష్టమగు దేవతనుగూర్చి (సర్వోత్కృష్టదైవమైన శ్రీకృష్ణునిగూర్చి), వందే=నమస్కరించుచున్నాను.

ఉ. వింతలుగాఁ గలాపములు వేనలిఁ జుట్టియు వన్యమాలికా
సంతతిఁ జుట్టి జేగురురసంబున దొంతరబొట్టు పెట్టి చె
ల్వంతయు రాశి చేసినక్రియన్ మురళీతరళీకృతామృతా
భ్యంతరసారమై పరఁగు నావిభు మేచకధాముఁ గొల్చెదన్. 66

తా. సిగకు నెమిలిపురులదండను చుట్టుకొని అడవియందు పూచినపువ్వులను దురిమికొని పర్వతమందలి ద్రవములైన ధాతువులచే తిలకము నిడుకొని అమృతము లొలుకునట్లు వేణుగానము నుల్లాసముగఁ జేయుచు లావణ్యకాంతిచే నిండి బాల్యప్రాయముగల్గిన నల్లనిరూపుచే ముద్దులుగుల్కెడు కృష్ణునికి నమస్కరించెదను.

శ్లో. గురుమృదు పదే గూఢం గుల్ఫే ఘనం జఘనస్థలే
నళిన ముదరే దీర్ఘం బాహ్వోర్విశాల మురఃస్థలే,
మధుర మధరే ముగ్ధం వక్త్రే విలాసి విలోచనే
బహుల కచభరే వన్యం వేషే మనోజ్ఞ మహో మహః. 67

టీ. పదే=పాదమందు, గురుమృదు=మిగులకోమలమయినదియు, గుల్ఫే=గుల్ఫమందు(చీలమండలందు), గూఢం=కమ్ముకొని యుండునదియు, జఘనస్థలే=మొలకట్టునందు, ఘనం=గొప్పదియు, ఉదరే=కడుపునందు, నళినం=పద్మము అయినదియు (నాభికమలముగలది), బాహ్వోః=భుజములందు, దీర్ఘం=పొడవైనదియు, ఉరఃస్థలే=వక్షస్థలమందు, విశాలం=వెడలుపైనదియు, అధరే=పెదవియందు, మధురం=తీయనైనదియు, వక్త్రే=మొగమునందు, ముగ్ధం=సుందరమయినదియు; విలోచనే=కన్నులందు, విలాసి=విలాసములు గలదియు, కచభరే=సిగయందు, బహుల=విస్తారమయినదియు, వేషే=వేషమునందు, వన్యం= అడవిలోనుండునదియు, మనోజ్ఞం=మనోహరమయినదియు, అగు, మహః=శ్రీకృష్ణుఁడను తేజము, అహో=ఆశ్చర్యము.

చ. గురుపదముల్ నిగూఢతరగుల్ఫములుం బలు పొపిఱుందు వి
స్ఫురదురునాభిదీర్ఘకరముల్ పృథువక్షముఁ దావిమోవి సుం

దరవదనంబుఁ బద్మనయనంబులుఁ నీలశిరోజముల్ మనో
హరసుకుమారవేష మొఱపై తగు తేజము నాత్మ *నెంచెదన్. 67

తా. మిగుల కోమలములైన పాదములు, గూఢముగనుండు గుల్ఫములు, విస్తారమయిన జఘనము, నాభియందు పద్మము, ఆజానువులగు, బాహువులు, విశాలమగు వక్షఃస్థలము, మధురమయిన అధరము, సుందరమగువదనము, విలాసములుగల కన్నులు, విస్తారమగు కచభారము, అడవియందుండువారి వేషము గలిగిన శ్రీకృష్ణుఁడు ఎంత సౌందర్యము గలిగియున్నాఁడు. అహా ఎంత అనుభవించినను తనివి తీరదు గదా.

శ్లో. జిహానం జిహానం సుజానేన మౌగ్ధ్యం
దుహానం దుహానం సుధాం వేణునాదైః,
లిహానం లిహానం సుదీర్ఘై రపాంగై
ర్మహానన్దసర్వస్వ మేతన్నమస్తాత్. 68

టీ. సుజానేన=యౌవనముచేత, మౌగ్ధ్యం=సౌందర్యమును, జిహానంజిహానం=మిక్కిలి పొందుచున్నవాఁడును, వేణునాదైః=పిల్లఁగ్రోవిధ్వనులచేత, సుధాం=అమృతమును, దుహానందుహానం=మిక్కిలిగా కలిగించుచున్నవాఁడును, సుదీర్ఘైః=మిక్కిలి పొడవులైన, అపాంగైః= కడకంటి చూపులచేత, లిహానంలిహానం=గోపికలను ఆసగొని పలుమారుచూచుచున్నవాఁడును, మహానందసర్వస్వం=గొప్పవాఁడైన నందగోపునియొక్క సకలసంపదయగు, తం=ప్రసిద్ధుఁడైన, ఏతం = ఈకృష్ణునిగూర్చి, నమస్తాత్ = నమస్కరించుచున్నాఁడను.

ఉ. అందముఁ గోరఁగాఁ దగినయౌవనకాంతినిరూఢి సందడిం
జెంది కటాక్షవీక్షణముచే వలపించుచుఁ బిల్లఁగ్రోవిచే
జెందము నల్లగా సుధఁ గడిందిజడిన్ నిగిడించుచున్ మహా
నందనిధానమై చెలఁగునందకుమారకుఁ గాంచి మ్రొక్కెదన్. 68

తా. జననమును పొందిన మాత్రముననే అత్యంతసౌందర్యముగలిగి అమృతమువలె భోగ్యమగునట్లు వేణునాదము చేయుచు మిగుల నాసతో గొల్లపడుచుల చక్కఁదనమును జూచుచు నందునిపుణ్యాతిశయమువలన కొమరుఁడై యతని సకలసంపదలు తానే అయియుండిన శ్రీకృష్ణునికి వందనము చేయుచున్నాను.

శ్లో. లసద్బర్హాపీడం లలితలలితస్మేరవదనం
భ్రమత్క్రీడాపాంగం ప్రణతజనతానిర్వృతిపదమ్,

* గొల్చెదన్.

నవాంభోదశ్యామం నిజమధురిమాభోగభరితం
పరం దేవం వన్దే పరిమిళితకైశోరకరసమ్. 69

టీ. లసత్...పీడం = ప్రకాశించుచున్న నెమలిపింఛము శిరోభూషణముగాఁ గలవాఁడును, లలిత...వదనం=మిక్కిలి సుందరమైన చిఱునవ్వుగల మోముగలవాఁడును, భ్రమత్...పాంగం = చలించుచున్న విలాసములుగల కడకంటి చూపులు గలవాఁడును, ప్రణత...పదం=నమస్కరించిన జనసమూహముయొక్క అత్యంతమైనసుఖమునకు స్థానమైనవాఁడును, నవాంభోదశ్యామం=క్రొత్తదైన మేఘమువలె నల్లనైన వాఁడును, నిజ...భరితం=స్వకీయమైన సౌందర్యముయొక్క పరిమళముచేత నిండిన వాఁడును, పరి...రసం=పరిమళించుచున్నట్లుగా చేయఁబడిన బాలసంబంధియగు రసముగలవాఁడును, (అనఁగా: బాల్యమందలి సౌందర్యాదులు మిక్కిలి ప్రకాశించుచున్నవని భావము.) పరం=సర్వోత్తముఁడగు, దేవం=శ్రీకృష్ణుని, వందే=నమస్కరించుచున్నాను.

మ. పటుధారాధరశోభితాంగు విలసత్ప్రోత్తమాంగుఁ బసను
త్కటమందస్మితసుందరుఁ జలదపాంగశ్రేణికాడంబరుఁ
స్ఫుటకైశోరకలాప్తమోహనకళాభోగస్వరూపుఁ విశం
కటసంసేవకనిర్వృతిప్రదు శుభాకారాబ్జుం గొల్చెదన్. 69

తా. ప్రకాశించెడు నెమలిపింఛమును శిరమందుఁ దాల్చి మిక్కిలి యందమై చిఱునవ్వుగల మోముగలిగి విలాసములుగల కటాక్షములుగలిగి ఆశ్రయించినవారికి పరమానందమునుగలిగించుచు క్రొత్తమేఘమువలె నల్లనై చక్కఁదనమును వెల్లిగొల్పుచు బాల్యరూపచేష్టాదులచేత ముద్దుగుల్కుచుండెడు కృష్ణునకు వందనము.

శ్లో. సారస్యసామగ్ర్యమివాననేన మాధుర్యచాతుర్యమివ స్మితేన,
కారుణ్యతారుణ్యమివేక్షితేన చాపల్యసాఫల్యమిదం దృశోర్మే. 70

టీ. అననేన=ముఖముచేత, సారస్యసామగ్ర్యమివ = శృంగారరసముయొక్క పరిపూర్ణత్వమువలెను, స్మితేన=చిఱునవ్వుచేత, మాధుర్యచాతుర్యమివ=సౌందర్యముయొక్క చమత్కారమువలెను, ఈక్షితేన=చూపుచేత, కారుణ్యతారుణ్యమివ=దయయొక్క యౌవనమువలెను, ఇదం = ఈవస్తువు (కృష్ణుఁడు), మే=నాయొక్క, దృశోః = కన్నులకు, చాపల్యసాఫల్యం=పేరాసయొక్క సఫలత్వము (అగుచున్నది).

చ. మురిపెపునవ్వు గా దిది విమోహరసాస్పదరాశి గాని బి
త్తర మగుచూపు గా దిది నితాంతదయానిధి గాని మోముఁ దా
మర యిది గా దఖండరసమాధురి గాని వ్రజాబలాంగనాం
తర మిది గాదు నాదునయనంబులభాగ్యము గాని చూడఁగన్. 70

తా. నేను కృష్ణునిఁ జూచుటకు పేరాసపడి యుండఁగా నిందు శృంగారము గలమోమును ముద్దులు మూటగట్టుచిఱునవ్వును దయారసమును దొలఁకు చూపును గలిగి నాకు పొడగట్టి నాపేరాసను సఫలముచేసెను.

శ్లో. యత్రవా తత్రవా దేవ యది విశ్వసిమ స్త్వయి,
నిర్వాణ మపి దుర్వార మర్వాచీనాని కిం పునః. 71

టీ. దేవ=స్వామీ! యత్రవాతత్రవా=ఎక్కడనో ఒకచోట ఒకజన్మమందు, త్వయి=నీయందు, విశ్వసిమో యది = నమ్మియుంటిమేని (నీవే రక్షకుఁడవని నీయందు భక్తిగలిగి యుంటిమేని), నిర్వాణమపి = మోక్షముగూడ, దుర్వారం = అడ్డగింపరానిది, (అగును.) అర్వాచీనాని=తక్కువైనపురుషార్థములు, కింపునః=ఏమిచెప్పవలెను?

మ. క్రతుహావ్యాదివిశిష్టభావనల ధారావాక్యసుజ్ఞానసం
తతి నెట్లైనను విశ్వసించి నిను నాత్మం గొల్వ మోక్షం బనా
వృతమై వర్తిలు నీకృపారసలనద్వీక్షా ప్తిచే నట్టిసు
వ్రతముం గాంచుమహాత్మకోటి కిల నర్వాచీనముల్ బ్రాఁతియే. 71

తా. కృష్ణా, నిన్ను ఎప్పుడైనను నమ్మియుంటిమేని మోక్షముగూడ అడ్డులేక దొరకును. తక్కిన పురుషార్థములు దొరకుటకు సందేహ మేమాత్రమును లేదు.

శ్లో. రాగాన్ధగోపీజనవన్దితాభ్యాం
యోగీన్ద్రభృఙ్గేన్ద్రనిషేవితాభ్యామ్,
ఆతామ్రపఙ్కేరుహవిభ్రమాభ్యాం
స్వామిన్పదాభ్యా మయ మఞ్జలి స్తే. 72

టీ. స్వామిన్=స్వామీ! రాగ...తాభ్యాం=మిక్కిలి ప్రేమచేత కన్నుగానని గోపికలయొక్క సమూహముచేత వందనము చేయఁబడినవియు, యోగీ...తాభ్యాం=యోగీశ్వరులనెడు తుమ్మెదలచే మిక్కిలి సేవింపఁబడినవియు, ఆతా...మ్రాభ్యాం = అంతట ఎఱ్ఱనైన పద్మముయొక్క విలాసము గలవియు, అగు, తే=నీయొక్క, పదాభ్యాం=పాదములకొఱకు, అయం=ఈ, అంజలిః=చేమోడ్పు, (నాచేత చేయఁబడుచున్నది.)

మ. అరుణాంభోజవిలాస మై ప్రబలమోహావేశగోపీజన
స్మరసీశోభిత మై మునీంద్రజనచంచచ్చంచరీకవ్రజా
కర మై హంసకనాదమేదురము నై కన్పట్టు పాదాబ్జముం
గరయుగ్మంబున సంటి యుంటి తుద సోఁకఁ వీఁక నోలార్చెకన్. 72

తా. కృష్ణా! మిక్కిలి మక్కువగొనినగోపికలచేఁ గొలువఁబడి యోగీశ్వరులచేతఁ బూజింపఁబడుచు ఎఱ్ఱదామరలవలె నందములైన నీపాదములకు మ్రొక్కుచున్నాను.

శ్లో. అర్థానులాపా న్వ్రజసున్దరీణా, మకృత్రిమాణాం చ సరస్వతీనాం,
ఆర్ద్రాశయేన శ్రవణాఞ్చలేన, సంభావయన్తం తరుణం గృణీమః. 73

టీ. వ్రజసుందరీణాం=గొల్లచెలువలయొక్క, అకృత్రిమాణాం=కపటము లేని, సరస్వతీనాం=వాక్కులయొక్క, అర్థానులాపాన్ = అర్థములయొక్క పలుకులను, శ్రవణాంచలేన=చెవియొక్క ప్రాంతముచేతను, ఆర్ద్రాశయేన=సరసమగు మనస్సుచేతను, సంభావయంతం=గారవించుచున్న, తరుణం=ఎలప్రాయముగలవాని (కృష్ణుని), గృణీమః=స్తోత్రము చేయుచున్నాము.

చ. చుళికిత మైనచూపు లొకచోట నెఱుంగనిప్రాపుబోండ్లమేల్
సొలపుమిటారిచూపులును జొక్కుచెలంగెడి తేటమాటలున్
వలపులు రేఁగఁగా విని మనంబున నువ్విళులూరుచెల్వునిన్
లలితవయోవిలాసుని ననారతమున్ నుతియింపఁ జెల్లదే. 73

తా. గోపికలు నిష్కపటముగ నుడివినపలుకులను వినుచు వానియర్థములను మనంబునఁ దలంచుకృష్ణుని మేము స్తోత్రము చేయుచున్నాము.

శ్లో. మనసి మమ సన్నిధత్తాం, మధురముఖా మన్థరాపాఙ్గా,
కరకలితలలితవంశా, కాపి కిశోరా కృపాలహరీ. 74

టీ. మధురముఖా=అందమైనమోము గలదియు, మంథరాపాంగా=మందములైన కడకంటిచూపులు గలదియు, కర...వంశా=చేతియందు ధరింపఁబడినసుందరమైనపిల్లఁగ్రోవిగలదియు, అగు, కాపి=చెప్పఁగలవికాని, కృపాలహరీ=దయాప్రవాహము, అనవరతము దయగలవాఁడగు శ్రీకృష్ణుఁడు, మమ=నాయొక్క, మనసి=మనస్సునందు, సన్నిధత్తాం=సన్నిధానము సేయుఁగాత.

ఉ. అందము నొందునెమ్మొగమునందుఁ గృపామృతవృష్టి పైపయిం
గ్రందుకొనంగ నొప్పుకడగన్నులు సెన్నలరంగ వేణు వం
దంద కరంబులం జెలఁగ నంగజమోహనమూర్తి యై కరం
బుం దనరారుబాలకుఁడు పొల్చు మదీయహృదంతరంబునన్. 74

తా. అందమగుమోము గలిగి మందములగు కడకంటిచూపులుగలిగి, చేత పిల్లఁగ్రోవిని దాల్చి మిక్కిలి దయగలవాఁడగు కృష్ణుఁడు నాకు ఎల్లప్పుడు పొడకట్టును గాత.

శ్లో. రక్షన్తు న శ్శిక్షితపాశుపాల్యాః, బాల్యావృతా బర్హిశిఖావతంసాః,
ప్రాణప్రియాః ప్రస్తుతవేణుగీతాః, శీతా దృశోః శీతలగోపకన్యాః. 75

టీ. శిక్షితపాశుపాల్యాః=నేరుపఁబడిన గోరక్షణము గలవియు, బాల్యావృతాః=పసితనముచేత ఆవరింపఁబడినవియు, బర్హిశిఖావతంసాః=నెమిలిపింఛము శిరోభూషణముగాఁ గలవియు, ప్రాణప్రియాః=ప్రాణమువలె ప్రియము లైనవియు, ప్రస్తుతవేణుగీతాః=మిక్కిలి కొనియాడఁబడిన పిల్లనగ్రోవి పాటగలవియు, దృశోః=కన్నులకు, శీతాః=చల్లనైనవియు, శీతలగోపకన్యాః=కామాగ్ని చల్లఁబడునట్లుగా ఆదరింపఁబడిన గొల్లపడుచులు గలవియు అగు (శ్రీకృష్ణమూర్తులు) నః=మమ్ము, రక్షంతు=రక్షింతురుగాత. ఇట బహువచనము పూజార్థము. పూజ్యుఁడగు కృష్ణుఁడు రక్షించుగాక యని యర్థము.

మ. పొలుపొందన్ వ్రజబాలకుల్ గొలువ రేపుల్ గేవులన్ మేపి మా
వులు గుంజామణిపుంజరంజితకరాంభోజంబుతోఁ బింఛభూ
షలతోఁ జల్లనిచూపుతో మధురవంశప్రౌఢితో వచ్చి కాం
తల లాలించుచుఁ గాఁకఁ దీర్చుహరి నిత్యంబున్ మముం బ్రోచుతన్.

తా. పశువులఁ గాచుటను జక్కఁగా నేర్చికొని ప్రాణములకన్న ప్రియుఁడై సకలజనులు పొగడునట్లుగా వేణుగానము సేయుచు చూచువారికన్నులకుఁ జంద్రునివలె చల్లఁగ ఆహ్లాదము గలిగించుచు గోపికల మక్కువదీరునట్లు రమించుచు కామాగ్నినిఁ జల్లార్చుచు నెమిలిపింఛము సిగయం దుంచుకొని బాలరూపముతో నున్నకృష్ణుఁడు మమ్ము రక్షించును గావుత.

శ్లో. స్మితస్తబకితాధరం శిశిరవేణునాదామృతం
ముహుస్తరళలోచనం మదకటాక్షమాలాకులమ్,
ఉరఃస్థలవిలీనయా కమలయా సమాలిఙ్గితం
భువస్తలముపాగతం భువనదైవతం పాతు నః. 76

టీ. స్మిత...తాధరం=చిఱునవ్వుచేతగుత్తులుగలదియగుమోవిగలదియు, (అనఁగా: మోవియందు చిఱునవ్వు మెండుగాఁ దొలకుచున్నదని భావము) శిశి...మృతం=చల్లనైన పిల్లనగ్రోవిధ్వనియనెడు అమృతముగలదియు, ముహుస్తరళలోచనం=మాటిమాటికి చంచలములైన కన్నులుగలదియు, మదకటాక్ష మాలాకులం=మదించిన కడకంటిచూపులయొక్క వరుసలచేత నెఱసినదియు, ఉరఃస్థలవిలీనయా=వక్షస్థ్సలమునందు నివసించియున్న, కమలయా=లక్ష్మీదేవిచేత, సమాలింగితం=మిక్కిలి కౌఁగిలింపఁబడినదియు, భువః=భూమియొక్క, తలం=ప్రదేశమును, ఉపాగతం=పొందినదియునగు, భువనదైవతం=లోకములకంతటను దైవమగు శ్రీకృష్ణపరమాత్మ, నః=మమ్ము, పాతు=రక్షించునుగాత.

చ. ఉరమున సింధురాజసుతనుంచియుఁ గౌఁగిట గారవించియున్
ధరణికి డిగ్గి యీభువనదైవత మెవ్వతె వేడి గాంచెనో

తరళమదాలసేక్షణసుధారసమున్ మధురాధరోష్ఠము
న్మురళిరవామృతంబు సుమనోజ్ఞదరస్మితబిందుబృందమున్. 76

తా. కెంజెదవియందు చిఱునవ్వు దొలఁకరింపుచుఁ జల్లఁగా వేణుగానము సేయుచు మాటిమాటికి బెళుకులీను కన్నులు గలిగి కడకంటిచూడ్కులను దిక్కుల నెఱయించుచు ఎదపై నెలకొనినపంటవలంతి కౌఁగిలింప భూలోకమునకు వచ్చియున్న సర్వలోక దైవమగు కృష్ణుఁడు మమ్ము రక్షింపుఁగాత.

శ్లో. నయనామ్బుజే భజత కామదుఘం
హృదయామ్బుజే కిమపి కారుణికమ్,
చరణామ్బుజే మునికులైకధనం
వదనామ్బుజే వ్రజవధూవిభవమ్. 77

టీ. నయనాంబుజే = తామరవంటి నేత్రమునందు, కామదుఘం = కోరికలను ఇచ్చునదియు, హృదయాంబుజే = హృదయకమలమునందు, కిమపి = ఇంతింతని చెప్పవలవిగాని, కారుణికం = దయగలదియు, చరణాంబుజే = పద్మమువంటిపాదమునందు, మునికులైకధనం = మునీశ్వరుల సమూహమునకు ముఖ్యమైన ధనమైనదియు, వదనాంబుజే = మోముఁ దామరయందు, వ్రజవధూవిభవం = గోపికలకు విశ్వర్యమైనదియుః అగు (కృష్ణుని), భజత = (జనులారా) సేవింపుఁడు.

ఉ. కన్నులె చాలుఁ గోర్కు లొసఁగన్ హృదయాబ్జము చాలుఁ జెల్మికిన్
సన్నుతపాదపంకజము చాలు మునీంద్రజనానురూపసం
పన్నధనాప్తికిన్ వదనపద్మము చాలు వ్రజాంగనావిలా
సోన్నతి కట్టిదివ్యవిభవోజ్జ్వలు నాపది నాశ్రయించెదన్. 77

తా. కంటఁ జూచినంతనె కోర్కుల నెల్లనిచ్చునట్టివాఁడై, మనసునందు మితిలేనిదయగలవాఁడై, మునీశ్వరులచేత కులధనముగా నెన్నఁబడి సేవింపఁబడిన పాదములు గలవాఁడై, గోపికలకు అత్యంత సంతోషకారియగు మోముగల కృష్ణు సేవింపుఁడు.

శ్లో. నిర్వాసనం హన్త రసాన్తరాణాం
నిర్వాణసామ్రాజ్యమివావతీర్ణమ్,
అవ్యాజమాధుర్యమహానిధాన
మవ్యాద్ద్విజానామధిదైవతం నః. 78

టీ. రసాంతరాణాం = ఇతరరసములను, నిర్వాసనం = తిరస్కరించునదియు, అవతీర్ణం = భూమియందవతరించిన, నిర్వాణసామ్రాజ్యమివ = మోక్షముయొక్క సర్వాధిపత్యమువలెనున్నదియు, అవ్యా...నిధానం = (అభరణాది) కారణములులేకయె కలిగిన

సౌందర్యమునకు గొప్పనిధి యైనదియు, ప్రజానాం=గొల్లవారికి, అధిదైవతం=అభిమాన దైవమగు (శ్రీకృష్ణుఁడు), నః=మమ్ము, అవ్యాత్=రక్షించుఁగాత.

చ. ఇతరరసంబు లేమిటికి నీసనమోహనమాధురీనిధిఁ
సతతముఁ గాంచినం దనివి చాలును ముక్తిసుఖానుభూతి యా
కృతి యలరారఁగా దను పరించె ననం దగుగోపరూపసం
గత మగుదైవతం బఖిలకాంక్షితముల్ జతగూర్చుఁ గావుతన్. 78

తా. లోకములో నుండు సర్వరసములను మించిన మాధుర్యము గలవాఁడును, ఆశ్రయించినవారికి మోక్షసామ్రాజ్య మిచ్చుటకు నవతరించిన ట్లున్న వాఁడును, కొఱ ఱములేని చక్కఁదనము గలవాఁడును, గొల్లవారికి కులదైవమైనవాఁడును నగుకృష్ణుఁడు మమ్ము రక్షించును గాత.

శ్లో. గోపీనా మభిమతగీతవేషహార్దా
దాపీన స్తనభరనిర్భరోపగూఢమ్,
కేళీనా మవతు రసై రుపాస్యమానం
కాళిన్దీపులినచరం పరం మహో నః. 79

టీ. అభిమ...హార్దాత్=ఇష్టమైన గానముచేతను వేషముచేతను కలిగిన సంతోషమువలన, గోపీనాం=గోపికలయొక్క, ఆపీన... గూఢం=అంతటబలిసినగుబ్బలపెంపుచేత గట్టిగా కౌఁగిలింపఁబడినదియు, కేళీనాం=క్రీడలయొక్క, రసైః=రసములచేత, ఉపాస్యమానం=సేవింపఁబడుచున్నదియు, కాళిందీపులినచరం=యమునానదియొక్క ఇసుకదిన్నెలందు సంచరించునదియు, పరం=సర్వోత్కృష్టమైనదియు అగు, మహః= శ్రీకృష్ణుఁడను తేజము, నః=మమ్ము, అవతు=రక్షించును గాత.

మ. నవలావణ్యవయోవిలాసమురళీనాదంబులం జొక్కి వ
ల్లవకాంతల్ యమునాధునీపులినలీలావేదికిం దార్చి గా
రవ మొప్పం గుచకుంభసంభృతపరీరంభంబులన్ సంధిబం
ధని శేషంబులఁ దెల్ప మెచ్చుభువనాధారుండు నన్ బ్రోచుతన్. 79

తా. గోపికలకు ఇంపైన పాటలు పాడుచు వారికి సొంపైన వేషమును దాల్చి వారినిబ్బరరిపు గబ్బి గుబ్బలచే గాఢంబుగఁ గౌఁగిలింపఁబడుచు ఆటలయందు వింత వింతలగు కోర్కులు గలిగి యమునానది యిసుకదిన్నెలందుఁ దిరుగునట్టికృష్ణుఁడు మమ్ము రక్షించునుగాక.

శ్లో. ఖేలతాం మనసి ఖేచరాఙ్గనా, మానసీయమృదువేణునిస్వనైః,
కాననే కిమపి నః కృతాస్పదం, కాలమేఘకలహోద్వహం మహః.

టీ. ఖేచ...నిస్వనైః=దేవతాస్త్రీలకు కొనియాడఁదగిన మృదువులైనపిల్లఁగోవి యొక్క ధ్వనులతో (గూడినదై), కానసే=అడవియందు, కృతాస్పదం = చేయఁబడిన యునికిగలదియు, కాల...ద్వహం=నల్లని మేఘముతోడి కలహమును పొందినదియు (మేఘమువలె నల్లనైనది), కిమపి = ఇట్టిదని నుడువరాని, మహః=తేజము, శ్రీకృష్ణుఁడు,నః=మాయొక్క, మనసి=మనస్సునందు, ఖేలతాం=విహరించును గాత.

మ. అమరీమానితవేణుగానమున బృందారణ్యమందారబృం
దము క్రీడం యమునాతరంగకణికాంతర్వేదికామధ్యదే
శమునం సాంద్రఘనాఘనప్రతిభటశ్యామద్యుతిం బొల్చుధా
మము నామానసపీఠికం గరుణ గ్రమ్మం నిల్పుఁ గా కెప్పుడున్. 80

తా. దేవగాంధర్వమును మించినదియగు బ్రహ్మగాంధర్వముతో వేణుగానము సేయుచు దేవతాస్త్రీలచే గొనియాడఁబడుచు వనములందుఁ గ్రీడించు నల్లని రూపుగల కృష్ణుఁడు మనస్సులందు విహరించుఁగాత.

శ్లో. ఏణీశాబవిలోచనాభి రలసశ్రోణీభరప్రౌఢిభి
ర్వేణీభూతరసక్రమాభి రభిత శ్శ్రేణీకృతాభి ర్వృతః,
పాణీ ద్వా చ వినోదయం రతిపతే స్తూణీశయై స్సాయకై
ర్వాణీనా మపదం పరం వ్రజజనక్షోణీపతిః పాతు నః. 81

టీ. అలస...ప్రౌఢిభిః = మందగమనములైన గొప్ప పిఱుఁదులచేత నేర్పుగలవాఁడును, వేణీ...క్రమాభిః=అధికమైన శృంగారరసముయొక్క అక్రమించుట గలవారును, అభితః=చుట్టును, శ్రేణీకృతాభిః=బంతి గాఁ జేయఁబడినవారును అగు, ఏణీశాబవిలోచనాభిః=జింకపిల్లలయొక్క కన్నులవంటి కన్నులుగల స్త్రీలచేత, వృతః=చుట్టుకొనఁబడినవాఁడును,రతిపతేః=మన్మథునియొక్క,ద్వా చ పాణీ=రెండు చేతులను, తూణీశయైః=అమ్ములపొదులయందుండునట్టి, సాయకైః=బాణములచేత, వినోదయం=క్రీడింపఁజేయుచున్నవాఁడై (మన్మథుఁడు చేతులతో పొదులందలి బాణములను దీసి ఎక్కువగా ప్రయోగించునట్లు చేయువాఁడు అనియర్థము, అనఁగా విశేషము మన్మథోద్రేకము కలిగించువాఁడు అనిభావము.),వాచాం=వాక్కులకు, పరం=మిక్కిలి, అపదం = విషయముకానివాఁడును, వ్రజ...పతిః=గొల్లపల్లెయందలిజనులకు రాజైనవాఁడును అగుకృష్ణుఁడు, నః=మమ్ము,పాతు=రక్షించును గాత.

మ. సొలపుంజూపులు గబ్బిగుబ్బలు ఘనశ్రోణీభరప్రౌఢిని
స్తులశృంగారరసార్ద్రికల్ గలుగుసింతుల్ బారులై కొల్వఁ గ
న్గొలతూణీశయబాణ మంగజుఁడు పాణిం బూనఁగాఁ జేయున
చ్చెలువుం వాఙ్మనసాతిలంఘితుఁ బరుం సేవింతు నంబాత్మజున్. 81

తా. నిబ్బరంపు(బిఱు(దులచేత మందముగ నడచువారును ఎడతెగని శృంగార రసము గలవారును వరుసలుదీరి చుట్టుసుజేరి క్రీడించువారును మిక్కిలి చెలువులైనక న్నులు గలవారును అగుగోపికలమధ్యమందు క్రీడించువా(డై చెప్పనలవిగాని మహిమ గలిగి గోపకులకు రాజైన శ్రీకృష్ణు(డు మమ్ము రక్షించు(గాత.

శ్లో. కాళిన్దీపులినే తమాలనిబిడచ్ఛాయే పురస్సంచర
త్తోయే తోయజపత్రపాత్రనిహితం దధ్యన్న మశ్నాతి యః,
వామే పాణితలే నిధాయ మధురం వేణుం విషాణం కటి
ప్రాన్తే గాశ్చ విలోకయన్ ప్రతికలం తం బాల మాలోకయే. 82

టీ. యః=ఏకృష్ణు(డు, వామే=డాపలిదైన, పాణితలే=అఱచేతియందు, మధురం=అందమైన, వేణుం=పిల్ల(గ్రోవిని, కటిప్రాంతే=మొలప్రక్కను, విషాణం=ఊదు వట్టికొమ్మును, నిధాయ=ఉంచి, ప్రతికలం=ప్రతిక్షణమందును, గాః=గోవులను, విలోకయంశ్చ=చూచుచున్నవా(డై, తమాలనిబిడచ్ఛాయే=చీ(కటిమ్రాకులయొక్క దట్టమైన నీడగలదై, పురస్సంచరత్తోయే=ఎదుట ప్రవహించుచున్న ఉదకముగల, కాళిందీపులినే=యమునానదియొక్క ఇసుకదిన్నెయందు, తోయజపత్రపాత్రనిహితం=తామరాకనెడి పాత్రమం దుంచ(బడిన, దధ్యన్నం=పెరు(గన్నమును, అశ్నాతి=భుజించుచున్నా(డో, తం=అట్టి ప్రసిద్ధు(డైన, బాలం=బాలకృష్ణుని, ఆలోకయే=చూచుచున్నాను.

ఉ. చీ(కటిమ్రానిజొంపమున(జెన్నగు సైకతవేది నీలపు
న్నాకజలంబులో మురళి వాముకరంబున(బట్టి దట్టిపై
దా గొనగొమ్ము(జెక్కుకొని తామరపాకున(జల్ది మెక్కుచున్
గోకులముం బ్రతిక్షణముఁ గూరిమి(గన్గొనుబాలు(గాంచెదన్. 82

తా. మొలకట్టున నూ(దెడుకొమ్మును జెక్కుకొని ఎడమచేత పిల్ల(గ్రోవిని బట్టుకొని కుడిచేతియందు తామరాకులో(బెరుగన్నము పెట్టుకొని దట్టమైన చీకటి మ్రాకుల నీడగలదై ఎదురు నీరు పారుచుండినట్టి యమునయొడ్డున ఇసుకదిన్నెయందు భోజనము సేయుచు విహరించునట్టి బాలగోపాలకృష్ణుని జూచుచున్నాను.

శ్లో. యద్గోపీవదనేన్దుమణ్డన మభూత్కస్తూరికాపత్రకం
యల్లక్ష్మీకుచశాతకుమ్భకలశవ్యాకోశ మిన్దీవరమ్,
యన్నిర్వాణనిధానసాధనవిధౌ సిద్ధాఞ్జనం యోగినాం
తన్న శ్శ్యామల మావిరస్తు హృదయే కృష్ణాభిధానం మహః. 83

టీ. యత్=ఏది, గోపీ...మండనం=గోపికలయొక్క చంద్రునివంటి మొగమునకుభూషణమైన, కస్తూరికాపత్రకం=కస్తూరితిలకము, అభూత్=అయెనో, యత్=ఏది, లక్ష్మీ...వ్యాకోశం=లక్ష్మీదేవియొక్క స్తనములనెడి బంగారుకుండలయందు విక

సించిన, ఇందీవరం=నల్లకలువ, అభూత్, యత్=ఏది, యోగినాం=యోగులకు, నిర్వాణ....నిధా=మోక్షమనెడినిధిని (గూఢమగు ధననిక్షేపమును) సాధించుటయొక్క విధానమునందు, సిద్ధాంజనం=సిద్ధుల కాటుక, అభూత్, శ్యామలం=నల్లనిదై, తత్=ప్రసిద్ధమైన, కృష్ణాభిధానం=కృష్ణుఁడను పేరుగల, మహః=తేజము, శ్రీకృష్ణుఁడు, మమ=నాయొక్క, హృదయే=మనస్సునందు, అవిరస్తు=అవిర్భవించుఁగాత.

ఉ. ఏహరి వల్లవీజనముఖేందుకులకుఁ గస్తూరి గానాభిచిత్రకం
 బేహరి కల్మిగొమ్మకుచహేమఘటంబుల నొప్పునుత్పలం
 బేహరి ముక్తినేవధి మునీంద్రులకుం గనఁ జేయుచంజనం
 బాహరి నీలమూర్తి హృదయంబున సన్నిధిఁ జేయుఁగావుతన్. 83

తా. గోపికలయొక్క చంద్రునివంటి మోములకు కస్తూరిబొట్టువలె నందమునుగలిగించువాఁడును, లక్ష్మీదేవియొక్క కుచములయందు నందము గుల్కుచుండు వాఁడును, యోగీశ్వరులకు మోక్షమునొసఁగువాఁడును అగు నల్లని కాంతిగల కృష్ణుఁడు మామనంబులఁ దోఁచుఁగాత.

శ్లో. ఫుల్లేన్దీవరకాన్తి మిన్దువదనం బర్హావతంసప్రియం
 శ్రీవత్సాఙ్క ముదారకౌస్తుభధరం పీతామ్బరం సున్దరమ్,
 గోపీనాం నయనోత్పలార్చితతనుం గోగోపసఙ్ఘావృతం
 గోవిన్దం కలవేణునాదనిరతం దివ్యాఙ్గభూషం భజే. 84

టీ. ఫుల్లేందీవరకాంతిం=వికసించిన నల్లఁగలువయొక్క కాంతిగలవాఁడును, ఇందువదనం=చంద్రునివంటి మోముగలవాఁడును, బర్హావతంసప్రియం=నెమిలిపింఛమను శిరోభూషణమే ఇష్టమైనదిగాఁగలవాఁడును, శ్రీవత్సాంకం=శ్రీవత్సమనెడు పుట్టుమచ్చగలవాఁడును, ఉదారకౌస్తుభధరం=గొప్పదియగు కౌస్తుభమను మాణిక్యమును ధరించినవాఁడును, పీతాంబరం=పచ్చనివలువ గలవాఁడును, సుందరం=అందమైనవాఁడును, గోపీనాం=గోపికలయొక్క, నయనోత్పలార్చితతనుం=నేత్రములనెడి కలువపువ్వులచేతఁబూజింపఁబడిన దేహముకలవాఁడును, గోగోపసంఘావృతం=గోవులయొక్కయు గోపకులయొక్కయు సమూహములచేఁ జుట్టుకొనఁబడిన వాఁడును, కలవేణునాదనిరతం=అవ్యక్తమధురమైన వేణునాదమునందు ఆసక్తిగలవాఁడును, దివ్యాంగభూషం=సర్వోత్తములైన అవయవములందలి అభరణములు గలవాఁడును, అగు, గోవిందం=శ్రీకృష్ణుని, భజే=సేవించుచున్నాను.

శా. శ్రీవత్సాంకితు గోపికానయనరాజీవార్చితుం గోపగో
 సేవాభావితుఁ గౌస్తుభోల్లసితు వంశీనాదమోదాన్వితుఁ

గోవిందుఁ నవపింఛయుక్త శశివక్త్రుఁ ఫుల్లనీలోత్పలుఁ
శ్రీవిభ్రాజితు హాటకాంబరయుతుఁ సేవింతు భూషాంచితున్. 84

తా. శ్రీవత్సాంకుండును, గోపికలనయనోత్పలంబులచేతం బూజింపఁబడువాఁడును, గోగోపాలసేవితుండును, కౌస్తుభవంతుండును, వేణునాదవినోదుండును, బర్హిబర్హావతంసుండును, పూర్ణచంద్రాననుండును, నీలోత్పలకాంతిశరీరుండును, హారకేయూరాద్యలంకారశోభితుండును నగుగోవిందుని సేవించుచున్నాను.

శ్లో. యన్నాభీసరసీరుహాన్తరపుటే భృఙ్గాయమానో విధిః
యద్వక్షః కమలావిలాససదనం యచ్చక్షుషీ చేన్ద్వినౌ,
యత్పాదాబ్జవినిస్సృతా సురనదీ శమ్భోశ్శిరోభూషణం
యన్నామస్మరణం ధునోతి దురితం పాయాత్స నః కేశవః. 85

టీ. యన్నాభీ...పుటే=ఎవ్వనియొక్క బొడ్డునందలి తామరయొక్క లోపలిభాగము దొప్పయందు (దొప్పవలెనుండునట్టియా తామరయొక్క లోపలిభాగమందు), విధిః=బ్రహ్మ, భృంగాయమానః=తుమ్మెదవలె నాచరించుచున్నాఁడో, యద్వక్షః=ఎవ్వనిఱొమ్ము, కమలావిలాససదనం=లక్ష్మీదేవియొక్క విలాసార్థమైనగృహమో (లక్ష్మీదేవి యెవ్వనిఱొమ్మునందు విలాసముగా నెలకొన్నదో), యచ్చక్షుషీ=ఎవ్వనికన్నులు, ఇన్ద్వినౌ=సూర్యచంద్రులో, యత్పాదాబ్జవినిస్సృతా=ఎవ్వని పాదమునుండి వెలువడినదైన, సురనదీ=గంగానది, శంభోః=శివునికి, శిరోభూషణం=శిరోభూషణమాయెనో, యన్నామస్మరణం=ఎవ్వనినామములను తలంచుట, దురితం=పాపమును, ధునోతి=చెదరఁగొట్టుచున్నదో, సః=అప్రసిద్ధుఁడైన, కేశవః=శ్రీకృష్ణుఁడు, నః=మమ్ము, పాయాత్=రక్షించుఁగాత.

ఉ. ఎవ్వనినాభికంజమున భృంగముభంగిఁ జెలంగుఁ బద్మజుం
డెవ్వనికన్ను లిందురవు లెవ్వనివక్షము లచ్చి కాటప
య్యెవ్వనిపాదపద్మజల మీశుజటాటవిఁ బొల్చుభూషణం
బెవ్వనిఁ బేర్కొనం గలుష మీఁగునొ యాహరి నన్నుఁ బ్రోచుతన్.

తా. బ్రహ్మకు పుట్టినిల్లు అయిన నాభికమలము గలవాఁడును, లక్ష్మీదేవికి నివాసమైన వక్షస్స్థలము గలవాఁడును, సూర్యచంద్రులు నేత్రములుగాఁ గలవాఁడును, శివశిరోభూషణమైన గంగకు పుట్టినిల్లైన పాదముగలవాఁడును, సకలపాపహరణములయిన నామధేయములు గలవాఁడైనకృష్ణుఁడు మమ్ము రక్షించుఁగాక.

శ్లో. రక్షన్తు త్వామసితజలజై రఙ్గాలిః పాదమూలే
మీనా నాభీసరసి హృదయే మారబాణా మురారేః,

హారాః కణ్ఠే హరిమణిమయా వక్త్రపద్మే ద్విరేఫాః
పిఞ్ఛాపీడా శ్చికురనిచయే ఘోషయోషిత్కటాక్షాః. 86

టీ. మురారేః=కృష్ణునియొక్క, పాదమూలే=అడుగులమొదట, అసితజలజైః=నల్లగలువలచేతనైన, అంజలిః=దోయిలియును, నాభిసరసి=బొడ్డుఅనెడు కొలఁకునందు, మీనాః=చేఁపలును, హృదయే=ఱొమ్మునందు, మారబాణాః=మన్మథునిబాణములును, కంఠే=కంఠమునందు, హరిమణిమయాః = ఇంద్రనీలరత్నవికారములైన, హారాః = హారములును, వక్త్రపద్మే=మోముదామరయందు, ద్విరేఫాః = తుమ్మెదలును, చికురనిచయే=కురులమొత్తమునందు, పింఛాపీడాః=నెమలిపురులనెడు శిరోభూషణములును అగు, ఘోషయోషిత్కటాక్షాః = గొల్లభామలకడకంటిచూపులు, త్వాం = నిన్ను, రక్షంతు = రక్షించుఁగాక.

చ. కమలదళాక్షుసంఘ్రులకుఁ గల్వలదోయిలి నిమ్ననాభికూ
పమునకు మీలు పేరెదకు భావజువాలు శిరోధికింద్రర
త్నములసరాలు మోమువిరిదమ్మికిఁ దుమ్మెదచాలు మౌళికిన్
విమలపుఁబీలిడాలు దగువ్రేతలచూపులు నిన్నుఁ బ్రోచుతన్. ౮౬

తా. గోపికల నల్లని కడకంటిచూపులు కృష్ణుని పాదములయందుఁ బొలసినపుడు నల్లగలువలదోయిలివలెను, నాభిసరస్సున మీనములవలెను, మనస్సున మదనబాణములవలెను, కంఠమున నింద్రనీలములహారములవలెను, మోముఁదామరయందు తుమ్మెదలవలెను, కురులందు పింఛములవలెను జూపట్టుచుండెను. అట్టి కటాక్షములు మమ్ము రక్షించును గాక.

శ్లో. దధిమథననినాదై స్త్యక్తనిద్రః ప్రభాతే
నిభృతపద మగారం వల్లవీనాం ప్రవిష్టః,
ముఖకమలసమీరై రాశు నిర్వాప్య దీపాన్
కబళితనవనీతః పాతు గోపాలబాలః. 87

టీ. ప్రభాతే=ప్రాతఃకాలమునందు, దధిమథననినాదైః=పెరుఁగుచిలుకుటవలని ధ్వనులచేత, త్యక్తనిద్రః=విడువఁబడిన నిద్ర గలవాఁడగుచు, నిభృతపదం=అలికిడిలేని పాదన్యాసములు గలుగునట్లుగా, వల్లవీనాం=గోపికలయొక్క, అగారం=గృహమును, ప్రవిష్టః=ప్రవేశించినవాఁడగుచు, ముఖ...మీరైః=తామరవంటి ముఖముయొక్క వాయువులచేత, దీపాన్=దీపములను, ఆశు=శీఘ్రముగా, నిర్వాప్య=ఆర్పి, కబళితనవనీతః=మ్రింగఁబడినవెన్నగలవాఁడగు, గోపాలబాలః=గొల్లపిల్లవాఁడగు శ్రీకృష్ణుఁడు, నః=మమ్ము, పాతు=రక్షించుఁగాక.

ఉ. ప్రొద్దునఁ జల్లఁజిల్కురవముల్ చెవి సోఁకిన యంతలోపలన్
నిద్దురలేచి గోపరమణీసదనంబులఁ జొచ్చి యొయ్యన
న్నద్దు మణంచి యాస్యపవనంబున నాళముఁ బూని దీపము
ల్పెద్ద యొనర్చి వెన్నఁ గబళించినగోపకుమారుఁ గాంచెదన్. 87

తా. వేఁకువజామున గొల్లభామలు పెరుఁగు చిలుకుచుండఁగా అధ్వని విని మేలుకొని ఎవ్వరికి తెలియకుండునట్లు తిన్నఁగా అడుగు లడుచు వారియిండ్లకుఁ బోయి అక్కడి దీపములను ఊఁది యార్పి వెన్న మ్రింగునట్టి కృష్ణుఁడు మమ్ము రక్షించును గాక.

శ్లో. ప్రాతః స్మరామి దధిఘోషవినీతనిద్రం
నిద్రావసానరమణీయముఖారవిన్దమ్,
హృద్యానవద్యవపుషం నయనాభిరామ
మున్నిద్రపద్మనయనం నవనీతచోరమ్. 88

టీ. దధిఘోషవినీతనిద్రం = పెరుఁగుచిలుకుటవలనఁ గలిగినచప్పుడుచేత అణఁపఁబడిననిద్రగలవాఁడును, నిద్రా...విందం = నిద్ర చాలించినప్పుడుముద్దులుగుల్కు మోము దామర గలవాఁడును, హృద్యా...వపుషం = మనోజ్ఞమై దోషరహితమైన దేహము గలవాఁడును, నయనాభిరామం = కన్నులకు రమణీయమైనవాఁడును, ఉన్ని...నయనం = వికసించిన పద్మములవంటి కన్నులు గలవాఁడును అగు, నవనీతచోరం = వెన్నలు దొంగిలించునట్టి బాలకృష్ణుని, ప్రాతః = ప్రొద్దున, స్మరామి = తలఁచుచున్నాను.

చ. పెరుఁగు మథించువేళఁ గనిపెట్టుక లేచిననిద్రమబ్బుతో
నరుణిమఁ జెందుకన్నుఁగవయందముఁ జారుముఖారవిందమున్
వరసతనూవిలాసములచందముఁ జూడ్కికి వేడ్క నేయఁగా
బరఁగెడువెన్నదొంగను బ్రభాతమునన్ నుతియింతు నామదిన్. 88

తా. పెరుఁగుచిలుకుచుండఁగా ఆచప్పుడు విని మేలుకొని, మేలుకొనినపుడు ముద్దులు మూటగట్టునట్టి మోముగలిగి చక్కఁదనమేకాని దోషము కొంచెమైనను లేని మేనుగలిగి చూచువారికి కన్నులపండువై వికసించిన తామరలవంటి కన్నులు గలిగిన చిన్నారివెన్నదొంగను చిన్నికృష్ణుని ప్రొద్దుననే తలంచుచున్నాఁడను.

శ్లో. ఫుల్లహల్లకవతంసకోల్లస, ద్గల్ల మాగమగవీగవేషితమ్,
వల్లవీచికురవాసితాఙ్గుళీ, పల్లవం కమపి వల్లవం భజే. 89

టీ. ఫుల్ల...గల్లం = వికసించిన ఎఱ్ఱదామరయనెడు కర్ణభూషణముచేతఁ బ్రకాశించుచున్న చెక్కిళ్లుగలవాఁడును, ఆగ...వేషితం = వేదవాక్కులచేత వెదకఁబడినవాఁడును, వల్ల...పల్లవం = గోపికలయొక్క కుంతలములచేత పరిమళింపఁజేయఁబడిన చిగుళ్ల

వంటి శ్రేష్ఠ గలవాఁడును, కమపి=ఇట్టివాఁడని నుడువ శక్యముకానివాఁడును అగు, వల్లవం=గోపాలకృష్ణుని, భజే=సేవించుచున్నాను.

ఉ. హల్లకతల్లజశ్రుతిపుటాభరణోజ్జ్వలగల్లభాగునిఁ
వల్లవకామినీచికురబంధసుమోత్కరవాసితాంగుళీ
పల్లవు మౌనిమానసవిభాసితు వేదగవీగవేషితుఁ
నల్లలితారుణాంబుజవిశాలవిలోచనుఁ గొల్చెదఁ మదిన్. 89

తా. వేదవాక్యములకును అందరాని మహిమ గలవాఁడైనను లీలార్థము గొల్ల వేషమును దాల్చి చెక్కిళ్లకు కాంతి గలుగునట్లుగా చెవికొనను ఎఱ్ఱదామర పువ్వు నిడికొనిన విలాసముగలవాఁడై గొల్లపడుచుల కురులు దువ్వి కొప్పుఁబెట్టుచు వారిని మచ్చిక చేసికొనువాఁడైన కృష్ణుని సేవించుచున్నాను.

శ్లో. స్తేయం హరే ర్హరతి యన్నవనీతచౌర్యం
జారత్వ మస్య గురుతల్పకృతాపరాధమ్,
హత్యాం దశాననహతి ర్మధుపానదోషం
యత్పూతనా స్తనపయ స్స పునాతు కృష్ణః. 90

టీ. యత్=ఎందువలన, హరేః=శ్రీకృష్ణునియొక్క, నవనీతచౌర్యం=వెన్న దొంగతనము, స్తేయం=బంగారు దొంగిలించుటయను మహాపాపమును, హరతి=పోఁగొట్టుచున్నదో, యత్, అస్య=శ్రీకృష్ణునియొక్క, జారత్వం = గోపికాజారుఁడగుట, గురుతల్పకృతాపరాధం=గురుభార్యయందుచేయఁబడిన అపరాధమును, హరతి, యత్, దశాననహతిః=రావణునిచంపుట, హత్యాం=బ్రహ్మహత్యను, హరతి, యత్, పూతనా స్తనపయః=పూతనయొక్క చన్నుపాలు గుడుచుట, మధుపానదోషం=మద్యము ద్రాగుటవలని దోషమును, హరతి, తతః=అందువలన, సః=అప్రసిద్ధుఁడైన, కృష్ణః=కృష్ణుఁడు, పునాతు=మమ్ము పవిత్రులను జేయుఁగాత.

చ. గురుసతిఁ గూడినట్టియఘకోటి చనుఁ వ్రజజారతారతిం
బొరయువు మద్యదోషములు పూతనచన్నులు చేఁపు ద్రుంచినం
దొరలును హత్య రావణహతిఁ వినఁ జౌర్యము వాయు వెన్నదొం
గరికము లెన్న నట్టికథ గల్గినశౌరి పవిత్రుఁ జేయుతన్. 90

తా. వెన్న దొంగిలించిన చరిత్రమును వినినయెడ స్వర్ణస్తేయమనుపాపము పోవుచున్నది. గోపికాజారుఁడగు చరిత్రమును వినిన గురుతల్పగమనమువలని పాపము పోవుచున్నది. రావణుని వధించిన చరిత్రమును వినిన బ్రహ్మహత్యాదోషము నశించుచున్నది. పూతనాస్తన్యపానము చేసిన చరిత్రమును వినిన మద్యపానదోషము పోవుచున్నది.

కావున ఇట్టి మహిమాతిశయము గలిగిన శ్రీకృష్ణుఁడు సర్వవిధములచేతను మమ్ము పవిత్రులఁ జేయుఁగాక.

శ్లో. మార మావన మదీయమానసే, మాధవైకనిలయే యదృచ్ఛయా,
శ్రీరమాపతి రిహాగమే దసౌ, క స్సహేత నిజవేశ్మలఙ్ఘనమ్. 91

టీ. మార=మన్మథుఁడా, మాధవైకనిలయే=శ్రీకృష్ణునకు ఒక్కనికే నివాసమైన, మదీయమానసే=నామనస్సునందు, యదృచ్ఛయా=ఇష్టమువచ్చినట్లు, మావస=ఉండకు. అసౌ=ఈ, శ్రీరమాపతిః=లక్ష్మీనాథుఁడగు శ్రీకృష్ణుఁడు, ఇహ=ఇక్కడికి, అగమేత్=వచ్చేని, నిజవేశ్మలంఘనం = తనయింటిని అక్రమించుటను, కః=ఎవఁడు, సహేత=ఓర్చును.

చ. అనుపమదివ్యధామము మురారికి నామన మట్లు గావునన్
మనసిజ నిల్వ వద్దు చనుమా వినుమా యనుమాన మేటికిన్
వనరుహలోచనుం డిటకు వచ్చిన నేరము వచ్చు నెమ్మెయిం
దనగృహసీమ నొండొకఁడు దార్కొన నివ్వఁడు సైఁచుఁ జెప్పుమా.

తా. ఓయిమదనుఁడా! నామనంబు శ్రీనాయకుండగు శ్రీవిష్ణుదేవునకు నాలయంబు గావున నిక్కడనిల్వకుమా. శ్రీపతి వచ్చిన నీకు నేరంబు దొరఁకొనును. తన యింటఁ జొచ్చిన నెవ్వని నెవ్వండు సైఁచును? ఇంకనైన శీఘ్రిముగ వెడలుము.

ప్రతీక.—శ్రీకృష్ణభగవానుని విరహముచే మన్మథపీడితయగు గోపిక మన్మథదూషణము చేయుచున్నదని భావము.

శ్లో. ఆకుఞ్చితం జాను కరంచ వామం, న్యస్య క్షితౌ దక్షిణహస్తపద్మే,
ఆలోకయన్తం నవనీతఖణ్డం, బాలం భజే కృష్ణ ముపానతాఙ్గమ్. 92

టీ. ఆకుంచితం = ముడువఁబడినట్టి, వామం=డాపలిదైన, జాను=మోఁకాలిని, కరంచ=చేతిని, క్షితౌ=భూమియందు, న్యస్య=ఉంచి, దక్షిణహస్తపద్మే=తామరవంటి కుడిచేతియందు, నవనీతఖండం = వెన్నముద్దను, ఉపానతాంగం = వంచఁబడినదేహము గలవాఁడగుచు, ఆలోకయంతం = చూచుచున్న వాఁడును, బాలం=బాలుఁడును అగు, కృష్ణం=కృష్ణుని, భజే=సేవించుచున్నాను.

ఉ. డాపలికేలు జానువు నుదారగతిన్ ధరణీతలంబున
న్మోపి యుపానతాంగమున నూల్కొని దక్షిణహస్తపంకజ
స్థాపిత మైనవెన్నఁ బ్రమదంబునఁ జూచి చెలంగుచెల్వని
న్గోపకుమారు దంతిగమనున్ సతతంబు మదిం దలంచెదన్. 92

తా. ఎడమమోఁకాలు ఎడమచేతిని వంచి భూమియందు మోఁపి కుడిచేతియందు వెన్నముద్దను నుంచుకొని వంగి చూచుచుండు బాలకృష్ణుని సేవించుచున్నాను.

శ్లో. జానుభ్యా మభిధావ న్తం పాణిభ్యా మతిసున్దరమ్,
సుకుణ్డలాలకం బాలం గోపాలం చి న్తయే దుషః. 93

టీ. జానుభ్యాం=మోఁకాళ్లచేతను, పాణిభ్యామపి=చేతులచేతను, అభిధావంతం=పరువిడుచున్నవాఁడును, సుందరం=అందమైనవాఁడును, సుకుండలాలకం=మంచి కుండలములును ముంగురులును గలవాఁడును, బాలం=బాలుఁడును అగు, గోపాలం=గొల్లవేషమును దాల్చినకృష్ణుని, ఉషః=వేఁకువను, చింతయేత్=ధ్యానింపవలెను.

ఉ. నిద్దపుమద్దికాయ లరసిక్కఁ బదంబున జానుయానముల్
ముద్దుమొగంబునం జెలఁగుముంగురు లందపురావిరేకయుల్
గద్దరివెల్కఁజూపులు జొకాటపునవ్వులుఁ గల్గుబాలకుం
బొద్దున మేలుకాంచి దినముల్ మది నెంచెద నందనందనున్. 93

తా. మోఁకాళ్లతోను అఱచేతులతోను పడిపడిగా దోఁగాడుచు ముద్దులు గుల్కుచుండువాఁడై చెవుల పోఁగులును నొసట ముంగురులును మురువుగూప బాలగోపాలవేషముం దాల్చిన శ్రీకృష్ణుని ధ్యానముచేసెదను.

అవ. శ్రీకృష్ణభగవానుఁడు లీలాశుకయోగికిఁ గలయవతారాంతర భక్తిని శోధింపఁగోరి తాను గోదండరాముఁడై యావిర్భవించి దర్శనమీయఁగా లీలాశుక యోగీంద్రుఁడు చెప్పుచున్నాఁడు.

శ్లో. విహాయ కోదణ్డశరౌ ముహూ ర్తం
గృహాణ పాణౌ మణిచారు వేణుమ్,
మాయూరబర్హం చ నిజో త్తమాఙ్గే
సీతాపతే త్వాం ప్రణమామి పశ్చాత్. 94

టీ. సీతాపతే=రామా, కోదండశరౌ=ధనుస్సును బాణమును, విహాయ=విడిచి, పాణౌ=హస్తమందు, ముహూర్తం=కొంచెముసేపు, మణిచారువేణుం=రత్నవికారమైనది గనుకనె అందమైనపిల్లఁగ్రోవిని, నిజోత్తమాంగే=సొంతశిరమునందు, మయూరబర్హం చ = నెమిలిపింఛమును, గృహాణ=పెట్టుకొనుము. పశ్చాత్=వెనుక, అహం=నేను, త్వాం=నిన్నుఁగూర్చి, ప్రణమామి=నమస్కరించుచున్నాను.

మ. శరచాపంబులు మాని మానికపువంశం బున్నతిం గేలుఁదా
మరలం బూని కిరీట మంద మగునీమాళిం గలాపంబు దా
ల్చి రవాణంబుగ నిల్చినన్ మఱి తగన్ సేవించి సీతామనో
హర నాముచ్చట దీరునప్పుడుగదా యాత్మం బ్రశంసించెదన్. 94

తా. రామా! నీవు ధనుస్సును బాణములను విడిచి పిల్లఁగ్రోవిని నెమలిపింఛమును ధరించితివేని నేను నీకు మ్రొక్కెదను. అనఁగా రాముఁడు కృష్ణుఁడు భేదము లేనివారయ్యు నాకు కృష్ణావతారమందే భక్తి మెండుగాన కృష్ణుఁడవుగానే సాక్షాత్కరింపుము. నామనోరథము ఈడేరును.

అవ. ఈశ్లోకార్థంబు గోపాలబాలవాక్యంబుగాఁ జెప్పఁబడుచున్నది.

శ్లో. అయం క్షీరామ్భోధేః పతి రితి గవాం పాలక ఇతి
శ్రితోఽస్మాభిః క్షీరోపనయనధియా గోపతనయః,
అనేన ప్రత్యూహో వ్యరచి సతతం యేన జననీ
స్తనా దప్యస్మాకం సకృదపి పయో దుర్లభ మభూత్. 95

టీ. అయం=ఈ, గోపతనయః=గొల్లపిల్లవాఁడు, క్షీరాంభోధేః=పాలసముద్రమునకు, పతిరితి=రాజనియు, గవాం=గోవులకు, పాలక ఇతి = కాపరియనియు, క్షీరో...ధియా=పాలను సంపాదించుకొనవలయు ననుతలంపుచేత, అస్మాభిః = మాచేత, శ్రితః=ఆశ్రయింపఁబడెను. యేన=ఏకారణముచేత, సతతం=ఎల్లప్పుడు, అస్మాకం=మాకు, జననీస్తనాదపి=తల్లిచంటినుండియు, సకృదపి=ఒకప్పుడైనను, పయః=పాలు, దుర్లభం=పొందనలవికానిది, అభూత్=ఆయెనో(తేన=ఆకారణముచేత), అనేన=ఈ కృష్ణునిచేత, ప్రత్యూహః=పాలుదొరకుటకు అటంకము, వ్యరచి=చేయఁబడినది.

చ. చెలువుఁడు గోగణాధిపతి క్షీరపయోధివిహారి యీతనిం
గొలిచినఁ బాలు గల్గు ననుకోరికతోఁ గడుభక్తి సేయఁగా
భళిభళి మాకుఁ దల్లి చనుఁబాలకు నైతము విఘ్నకర్తయై
యలవడె నెట్టు గొల్తు మిఁక నక్కట యీఁడని నమ్మి గోపకున్. 95

తా. ఈకృష్ణుఁడు పాలసముద్రమునకు రాజనియు, గోవులను బాలించువాఁడనియు ఎంచి మనకు వలసినన్ని పాలు దొరకునను నభిలాషచేత వీనిని ఆశ్రయించితిమి. ఈతనిసేవింప మొదలిడినదిమొదలు మాతల్లిచనుఁబాలకుఁగూడ కరవయ్యెను. (మరల జన్మము రాదనుట.)

అవ. ఈశ్లోకార్థంబు ఒకగోపికయొక్క విరహవచనంబుగాఁ జెప్పఁబడుచున్నది.

శ్లో. హస్త మాక్షిప్య యాతోఽసి బలాత్కృష్ణ కి మద్భుతమ్,
హృదయా ద్యది నిర్యాసి పౌరుషం గణయామి తే. 96

టీ. కృష్ణ, బలాత్=బలవంతముగా, హస్తం=చేతిని, ఆక్షిప్య=బాఱగుంజుకొని, యాతః=పోయినవాఁడవు, అసి=అగుచున్నావు. కిం=ఏమి, అద్భుతం=ఆశ్చర్యము,

హృదయాత్=మనస్సునుండి, నిర్యాసి యది=పోయెదవేని, తే=నీయొక్క, పౌరుషం=మగతనమును, గణయామి=ఎంచుచున్నాను.

చ. వలచితి రా యటంచుఁ జెయివట్టినఁ గౌఁగిట గారవించి చే
క్కిలిఁ గొనగోట నొక్కి కరఁగింపక చిమ్ముక పోయె దిక్క్రియం
దలఁపున నిల్పఁ జిక్కక కదా చనఁ గల్గినఁ బౌరుషంబు నీ
కలవడె నంచుఁ బల్కుచెలి నక్కునఁ జేర్చినశౌరిఁ గాంచెదన్. 96

తా. కృష్ణా! నీవు బలవంతముగాఁ జేయి యూడఁబెఱికికొనిపోయినను నామన స్సున నిన్ను పోకుండునట్లు నిలిపియున్నాను. అక్కడనుండి తప్పించుకొంటివేని నీపౌ రుషము తెలియును. (అనఁగా: అనవరతము నిన్ను తలంచుచున్న నన్ను విడనాడుట ధర్మముకాదు అనుట.)

శ్లో. తమసి రవి రివోద్య న్మజ్జతా మమ్బురాశౌ
ప్లవ ఇవ తృషితానాం స్వాదువర్షీవ మేఘః,
నిధిరివ విధనానాం దీర్ఘతీవ్రామయాణాం
భిషగివ కుశలం నో దాతు మాయాతు శౌరిః, 97

టీ. తమసి=చీఁకటియందు, మజ్జతాం=మునుఁగుచున్నవారికి, ఉద్యన్=ఉద యించుచున్న, రవిరివ=సూర్యునివలెను, అంబురాశౌ=సముద్రమునందు, మజ్జతాం, ప్లవఇవ=తెప్పవలెను, తృషితానాం=దప్పిఁగొన్నవారికి, స్వాదువర్షీ = తీయనిఉదక మును గురియుచున్న, మేఘఇవ=మేఘమువలెను, విధనానాం=ధనము లేనివారికి, నిధి రివ=నిక్షేపమువలెను, దీర్ఘతీవ్రామయాణాం=ఎడతెగనికష్టము లైనరోగములు గల వారికి, భిషగివ=వైద్యునివలెను, శౌరిః = శ్రీకృష్ణుఁడు, నః=మాకు, కుశలం=కుశల మును, దాతుం=ఇచ్చుటకు, ఆయాతు=వచ్చును గాత.

మ. అడవిం జీఁకటిఁ బోవువాని కుదయుం బైవట్టిసూర్యాకృతిఁ
జడధిం గ్రుంగఁగ నావ దగ్గఱినయోజం బేదకుఁ లిబ్బి చొ
ప్పడురీతిం దృష దీర్పఁగా జడిమొగుల్ పైకొన్నచందాన నొ
వ్వడరన్ మాన్పెడువైద్యునట్లు హరి డాయంగ వచ్చినం బ్రోచుతన్.

తా. కటికిచీఁకటిలోఁబడి దుఃఖించువానికి సూర్యుఁడుదయించినటుల, నంబు రాశింబడి మునుంగువానికి నావ సమీపించినకైవడి, నీరువట్టున దయ్యువానికి జడిమొ గులు పైకొన్నవడువున, బేదకు లిబ్బియబ్బినచందమున, రోగంబులచే నొవ్వంబడినవా నిని వైద్యుండుడాయుకరణి శ్రీకృష్ణమూర్తి నన్ను డాయనేతెంచి మేలొనగూర్చుఁ గాత.

శ్లో. కోదణ్డం మస్రృణం సుగన్ధి పశిఖం చక్రాబ్జపాశాఙ్కుశం
హైమీం వేణులతాం కరైశ్చ దధతం సిందూరపుంజారుణమ్,

కన్దర్పాధికసున్దరం స్మితముఖం గోపాఙ్గనావేష్టితమ్
గోపాలం మదనాధిపం తమభజం త్రైలోక్యరక్షామణిమ్. 98

టీ. మసృణం=మృదువైన,కోదండం=ధనుస్సును, సుగంధి=పరిమళించుచున్న, విశిఖం=బాణమును, చక్రాబ్జపాశాంకుశం=చక్రమును శంఖమును పాశమును అంకుశమును,హైమీం=బంగారుదైన,వేణులతాం=పిల్లఁగ్రోవియు,కరైః=హస్తములచేత,దధతం=ధరించుచున్నవాఁడై,సిందూరపుంజారుణం=సిందూరపురాశివలెఎఱ్ఱనైనవాఁడును, కందర్పాధికసుందరం=మన్మథునికంటె ఎక్కువగాఅందమైనవాఁడును, స్మితముఖం=చిఱునవ్వుమోముగలవాఁడును, గోపాంగనావేష్టితం=గోపికలచేత చుట్టుకొనఁబడినవాఁడును, త్రైలోక్యరక్షామణిం=ముల్లోకములకు చింతామణియైనవాఁడును, మదనాధిపం=మన్మథునికి అధిదేవతయైనవాఁడును, తం=ప్రసిద్ధుఁడైనవాఁడును, అగు, గోపాలం=గోపాలకృష్ణుని, అభజం=సేవించితిని.

చ. అలరులకోరి యించువిలు నంకుశపాశరథాంగశంఖవం
శలతలు బాహులన్ వెలయఁ జక్కనిగోపకుమారమన్మథున్
లలితదరస్మితాననుఁ ద్రిలోకజనావనుఁ గుంకుమారుణో
జ్జ్వలతరగాత్రు గోపజలజాతముఖీసుఖపాత్రుఁ గొల్చెదన్. 98

తా. చెఱకువిల్లును, పుష్పబాణమును,శంఖచక్రపాశాంకుశములను, పిల్లనగ్రోవినిచేతులఁ దాల్చి దేహకాంతి గలిగి మన్మథునికంటె సౌందర్యము గలిగి చిఱునవ్వుమోముగలిగి గోపికలచేత చుట్టుకొనఁబడి ముల్లోకములను రక్షించువాఁడై మన్మథునికి అధిదైవమై మన్మథువేషమును దాల్చిన శ్రీకృష్ణుని నేఁ గొల్చుచున్నాను.

శ్లో. సాయఙ్కాలే వనాన్తే కుసుమితసమయే సైకతే చన్ద్రికాయాం
త్రైలోక్యాకర్షణాఙ్గం సురనరగణికామోహనాపాఙ్గమూర్తిమ్,
సేవ్యం శృఙ్గారభావైర్నవరసభరితైర్గోపకన్యాసహస్రై
ర్వన్దేఽహం రాసకేళీరత మతిసుభగం వశ్యగోపాలకృష్ణమ్. 99

టీ. కుసుమితసమయే=వసంతకాలమందు, వనాంతే=రమణీయములగుతోఁటయందు, సైకతే=ఇసుకదిన్నెలయందు, సాయంకాలే=సాయంకాలమందు,చంద్రికాయాం=వెన్నెలయందు, త్రైలోక్యాకర్షణాఙ్గం=మూఁడులోకములనువశపఱచుకొనెడుఅవయవములుగలవాఁడును,సుర...మూర్తిం=దేవతలయొక్కయుమనుష్యులయొక్కయువేశ్యలకు మోహమునుబుట్టించునట్టి కడకన్నులుగలదేహముగలవాఁడును,నవరసభరితైః=తొమ్మిదిరసములచేనిండిన, గోపకన్యాసహస్రైః = వేలకొలఁదిగోపకన్యకలచేత, శృంగారభావైః=శృంగారముచేతనైన భావములతోడ, సేవ్యం=సేవింపఁదగినవాఁడును,రాసకేళీరతం=రాసక్రీడయందుఆసక్తుఁడైనవాఁడును, అతిసుభగం=మిక్కిలిసౌన్దర్యముగల

వాఁడును అగు, అందఱికిని పెద్దయైన గోపాలకృష్ణుని, అహం=నేను, వందే=నమస్కరించుచున్నాను.

మ. పటుశృంగారతరంగితాంగు లగుగోపాలాంగనల్ గొల్వ ను
త్కటబృందావనసైకతంబుల వసంతజ్యోత్స్నలన్ రోదసీ
తటవేశ్యాతతి దృగ్విలాసములచేతం జొక్క రాసక్రియా
నటనాటోపవశీకృతత్రిభువను న్సంజన్ భజిం గొల్చెదన్. 99

తా. వసంతఋతువునందు సాయంకాలమున వెన్నెల గాయుచుండఁగా యమునా నదియొడ్డున ఇసుకదిన్నెలపై విలాసములుగల గోపకన్నియలతోఁ గూడి త్రిలోకసుందర మూర్తియై విలసిల్లు గోపాలకృష్ణునికి వందనము చేయుచున్నాను.

శ్లో. కదమ్బమూలే క్రీడన్తం బృన్దావననివేశితమ్,
పద్మాసనస్థితం వన్దే వేణుం గాయన్త మచ్యుతమ్. 100

టీ. కదంబమూలే=కడిమిచెట్టుక్రింద, క్రీడంతం=ఆడుచున్నవాఁడును, బృందావననివేశితం = బృందావనమందు ప్రవేశించినవాఁడును, పద్మాసనస్థితం = పద్మాసనమందుఁ గూరుచున్నవాఁడును, వేణుం=పిల్లఁగ్రోవిని, గాయంతం = పాడుచున్నవాఁడును అగు, అచ్యుతం=కృష్ణునిగూర్చి, వన్దే=నమస్కరించుచున్నాము.

ఉ. పావనయామునాంబుకణభావితశీతలవాతధూతబృం
దావనపాళిఁ బుష్పితకదంబకవృక్షపుమూలకేళి రా
జీవనవీనపీఠిక వసించుచు వేణువినోదనాదియౌ
నావనజాయతేక్షణు నహర్నిశ మెన్నెద నిష్టసిద్ధికిన్. 100

తా. బృందావనమందుఁ జేరి కడిమిచెట్టు మొదట క్రీడ సల్పుచుఁ దమ్మిగద్దియపయిఁ గూర్చుండి వేణు గానము చేయుచుండెడు శ్రీకృష్ణునింగూర్చి నమస్కరించెదను.

శ్లో. బాలం నీలామ్బుదాభం నవమణివిలసత్కిఙ్కిణీజాలబద్ధ
శ్రోణీజఙ్ఘాన్తయుగ్మం విపులరుచినఖప్రోల్లసత్కణ్ఠభూషమ్,
ఫుల్లామ్భోజాభవక్త్రం హతశకటమరుత్పూతనాద్యం ప్రసన్నం
గోవిన్దం వన్దితేన్ద్రాద్యమరవర మజం పూజయే ద్వాసరాదౌ. 101

టీ. నీలాంబుదాభం=నల్లని మేఘమువంటి కాంతిగలవాఁడును, నవ...యుగ్మం=నవరత్నములచేత ప్రకాశించుచున్న గజ్జెలయొక్క వరుసచేత కట్టఁబడిన పిఱుఁదుల యొక్కయు పిక్కల చివరలయొక్కయు జంటగలవాఁడును, విపుల...భూషం=పెద్దదియగు నల్లచాలల దుప్పియొక్క గోటిచేత ప్రకాశించుచున్న కంఠాభరణము గలవాఁడును, ఫుల్లాంభోజాభవక్త్రం=వికసించిన తామరయొక్క కాంతిగల మోముగలవాఁ

డును, హతశకటసురతృణావర్తవాద్యం=చంపఁబడిన శకటాసురుఁడును తృణావర్తుఁడును పూతనయును మొదలగువారు గలవాఁడును, ప్రసన్నం=అనుగ్రహము గలవాఁడును, వంది...వరం=నమస్కరింపఁబడిన ఇంద్రుఁడు మొదలగు దేవతాశ్రేష్ఠులుగలవాఁడును, అజం=పుట్టుకలేనివాఁడును, అగు, గోవిందం=శ్రీకృష్ణుని, వాసరాదౌ=ప్రాతఃకాలమునందు, పూజయేత్=పూజింపవలెను.

ఉ. బాలుఁ బయోదనీలు సురపాలకవర్ణితశీలు ఘంటికా
లోలకటీతటీపదతలుల్ హతచక్రసమీరశాంబరీ
జాలుఁ బ్రఫుల్లపద్మవిలసన్ముఖు వ్యాఘ్రనఖాభిరాము గో
పాలుఁ బ్రసన్ను నచ్యుతుఁ బ్రభాతసమర్చితుఁ జేయఁగాఁ దగున్॥

తా. నల్లని కాంతిగలిగి నవరత్నము దాపిన గజ్జెలు మొలను దాల్చి పాదములకు గజ్జెలు కట్టుకొని పులిగోరులు గూర్చినహారమును ధరించి తామరవంటి మోము గలవాఁడై శకటాసురుఁడు మొదలగు దుష్టరాక్షసులఁ జంపి దేవతలకెల్ల శ్రేష్ఠుఁడైన శ్రీకృష్ణుని ప్రాతఃకాలమునఁ బూజింపవలయును.

శ్లో. వన్ద్యం దేవై ర్ముకున్దం వికసితకురువిన్దాభ మిన్దీవరాక్షం
గోగోపీబృన్దవీతం జితరిపునివహం కున్దమన్దారహాసమ్,
నీలగ్రీవాగ్ర్యపిఞ్ఛగ్రథనసువిలసత్కున్తలం భానుమన్తం
దేవం పీతామ్బరాఢ్యం యజ యజ దినశో మధ్యమాహ్నే రమాయై.

టీ. దేవైః=దేవతలచేత, వంద్యం=వందనముచేయఁదగినవాఁడును, వికసితకురువిందాభం=ప్రకాశించుచున్న కెంపులయొక్క కాంతిగలవాఁడును, ఇందీవరాక్షం = నల్లఁగలువలవంటికన్నులు గలవాఁడును, గోగోపీబృందవీతం=గోవులయొక్కయు గోపికలయొక్కయు సమూహములచేతఁ జుట్టుకొనఁబడినవాఁడును, జితరిపునివహం=జయింపఁబడిన శత్రువులయొక్క సమూహము గలవాఁడును, కుందమందారహాసం = మొల్లలవంటియు మందారపుఁ బువ్వులవంటియు నవ్వు గలవాఁడును, నీల...కుంతలం=నెమిలియొక్క శ్రేష్ఠమైన పురిని కూర్చుటచేత మిక్కిలి ప్రకాశించుచున్న ముంగురులు గలవాఁడును, భానుమంతం = మిక్కిలి కాంతులు గలవాఁడును, పీతాంబరాఢ్యం=పచ్చని వలువచేతఁ బూర్ణుఁడైనవాఁడును, దేవం=దేవుఁడైన, ముకుందం=శ్రీకృష్ణుని, దినశః= ప్రతిదినము, మధ్యమాహ్నే = మధ్యాహ్నకాలమందు, రమాయై = సంపదకొఱకు, యజయజ=పూజింపుము పూజింపుము.

మ. కురువిందప్రతిమానమోహనతనుల్ గోగోపికాసంవృతుల్
సురనందోహమునీంద్రవందితు ముకుందుం గుందమందారసుం

దరమందస్మితుఁ బింఛభూషణు రిపుధ్వంసిన్ సువర్ణాంబరున్
సరసీజాక్షుని మధ్యమాహ్నమునఁ బూజల్ నేసి శ్రీఁ బొందెదన్. 102

తా. దేవతలచేతను వందనము చేయఁదగినవాఁడును, కెంపులవంటి కాంతి గల వాఁడును, నెమిలిపింఛమును దాల్చిన సిగ గలవాఁడును, పీతాంబరమును దాల్చిన కృష్ణుని మధ్యాహ్నమునందుఁ బూజించినయెడ సంపద గలుగును; గాన అవశ్యము పూజింపవలెను.

శ్లో. చక్రాన్తధ్వస్తవైరివ్రజ మజిత మపాస్తావనీభార మాద్యై
రావీతం నారదాద్యై ర్మునిభి రభినుతం తత్త్వనిర్ణీతిహేతోః,
సాయాహ్నే నిర్మలాఙ్గం నిరుపమరుచిరం చిన్తయే న్నీలభాసం
మన్త్రీ విశ్వోదయస్థిత్యపహరణపదం ముక్తిదం వాసుదేవమ్. 103

టీ. మన్త్రీ=కృష్ణవిషయమగు మంత్రమును జపించువాఁడును, చక్రా...వ్రజం =సుదర్శన మనుచక్రముయొక్క కొనచేత నశింపఁజేయఁబడిన శత్రువులయొక్క సమూహముగలవాఁడును, అజితం=ఎవ్వరిచేతను జయింపఁబడనివాఁడును, అపా...భారం= పోఁగొట్టఁబడిన భూమియొక్క బరువుగలవాఁడును, ఆద్యైః=మొదటివారైన బ్రహ్మా దులచేత, ఆవీతం=చుట్టుకొనఁబడినవాఁడును, నారదాద్యైః=నారదుఁడు మొదలగు, మునిభిః=మునులచేత, తత్త్వనిర్ణీతిహేతోః = తత్త్వమును నిర్ణయించుటయను హేతువునుబట్టి, అభినుతం=మిక్కిలి స్తోత్రము చేయఁబడినవాఁడును, నిర్మలాంగం=స్వచ్ఛమైన యవయవములు గలవాఁడును, నిరుపమరుచిరం=సాటిలేని సౌందర్యము గలవాఁడును, నీలభాసం=నల్లనికాంతి గలవాఁడును, విశ్వో...పదం = ప్రపంచముయొక్క పుట్టుకకును నిలుకడకును లయమునకును స్థానమైనవాఁడును, ముక్తిదం=మోక్షము నిచ్చువాఁడును అగు, వాసుదేవం = శ్రీకృష్ణుని, సాయాహ్నే = సాయంకాలమునందు, చింతయేత్=ధ్యానింపవలయును.

మ. క్షితిభారాపహు నారదాదిమునిరాజీసేవ్యు విశ్వోదయ
స్థితిసంహారవిశారదున్ నిరుపమశ్రీనిర్మలాంగున్ సము
న్నతచక్రాయుధఖండితారి నజితు న్సాయంబునం గొల్వ సం
తతవిజ్ఞానము భుక్తి ముక్తు లమరుం దన్మంత్రసంసిద్ధికిన్. 103

తా. చక్రాయుధముచేత శత్రువులఁ జంపినవాఁడును, శత్రువులచేఁ దాను జయింపఁబడనివాఁడును, దుష్టసంహారముచేసి భూభారమును దొలఁగించినవాఁడును, బ్రహ్మాదిదేవతలచేతను నారదాదిఋషులచేతను బరమాత్మయని నుతింపఁబడిన వాఁడును, లోకముల సృష్టిస్థితిసంహారములఁ జేయువాఁడును, మోక్షము నిచ్చువాఁడును, మిక్కిలి యందముగలవాఁడును అగు శ్రీకృష్ణుని సాయంకాలమునందు ధ్యానింపవలయును.

శ్లో. కోదణ్డ మైక్షవ మఖణ్డ మిషుం చ పౌష్పం
చక్రాబ్జపాశసృణికాఞ్చనవంశనాళమ్,
బిభ్రాణ మష్టవిధబాహుభి రర్కవర్ణం
ధ్యాయే ద్ధరిం మదనగోపవిలాసవేషమ్. 104

టీ. అఖండం=తరుగులేని, ఐక్షవం=చెఱకుదైన, కోదండం=వింటిని, పౌష్పం=పువ్వుదైన, ఇషుం=బాణమును, చక్రా...నాళం = చక్రమును శంఖమును పాశమును అంకుశమును బంగారుపిల్లఁగ్రోవిని, అష్టవిధబాహుభిః=ఎనిమిదిచేతులచేత, బిభ్రాణం=ధరించుచున్నవాఁడును, అర్కవర్ణం = సూర్యునికాంతిగలవాఁడును, మదనగోపవిలాసవేషం = మదనగోపాలరూపమగు విలాసముతోఁ గూడినవేషము గలవాఁడును అగు, హరిం=శ్రీకృష్ణుని, ధ్యాయేత్=ధ్యానింపవలయును.

చ. విరులలకోరియుం జెఱకువిల్లు గుణాంకుశశంఖచక్రముల్
కరముల నాఱిటం జెలఁగఁ గాంచనవేణువు రెండుచేతులన్
మెఱయఁగఁ బట్టి సూర్యరుచి మీఱినగోపకుమారమన్మథు
స్ఫూరి నవమోహనాంగుని మనంబున నిల్పెద నిష్టసిద్ధికిన్. 104

తా. ధనుస్సును బాణమును చక్రమును శంఖమును పాశమును అంకుశమును ఒక్కొకచేతితోఁ బట్టుకొని, వేణువును రెండుచేతులతోఁ బట్టుకొని విలాసమగు వేషమునుదాల్చిన మదనగోపాలకృష్ణుని ధ్యానము చేయవలెను.

అవ.— ఇక్కడ గోపికకును కృష్ణునకును చమత్కారముగా జరిగిన సంభాషణమును వర్ణించుచున్నాఁడు.

శ్లో. అఙ్గుళ్యా కః కవాటం ప్రహరతి? కుటిలే! మాధవః, కిం వసన్తో?
నో చక్రీ, కిం కులాలో? నహి ధరణిధరః, కిం ద్విజిహ్వః ఫణీన్ద్రః?
నాహం ఘోరాహిమర్దీ కిమసి ఖగపతి? ర్నో హరిః కిం కపీన్ద్రః?
ఇత్యేవం గోపకన్యాప్రతివచనజితః పాతు వ శ్చక్రపాణిః. 105

టీ. గోపిక— కః=ఎవ్వఁడు, అంగుళ్యా=వ్రేలిచేత, కవాటం=తలుపును, ప్రహరతి=కొట్టుచున్నాఁడు? కృష్ణుఁడు— మాధవః=మాధవుఁడను (కృష్ణుఁడను.) గో— వసంతః కిం=వసంతుఁడవా ఏమి? కృ— నో=కాదు (వసంతుఁడను కాను). చక్రీ=చక్రముగలవాఁడను. గో— కులాలః కిం=కుమ్మరివా యేమి? కృ— నహి=కాదు. (కులాలుఁడను కాను) ధరణీధరః=భూమినిధరించినవాఁడను. గో— ద్విజిహ్వః ఫణీంద్రః కిం=రెండు నాలుకలుగలసర్పరాజగు శేషుఁడవా ఏమి? కృ— అహం=నేను, న=కాదు. (శేషుఁడను కాను) ఘోరాహిమర్దీ=భయంకరమగుపామును వలిపినవాఁడను. గో— ఖగపతిః=పక్షిరాజవు

(గరుత్మంతుఁడవు) అసి కిం=అనుచున్నావా? కృ—నో=కాదు. (గరుడుఁడను కాను.) హరిః=హరిని. గో—కపీంద్రః కిం=వానరరాజవా ఏమి? ఇతి=ఇట్లు, గోపకన్యా ప్రతివచనజితః=గొల్లకన్నియయొక్క బదులుమాటలచేత నోడిపోయిన, చక్రపాణిః= చక్రము హస్తమందుఁగల కృష్ణుఁడు, వః=మమ్ము, పాతు=రక్షించుఁ గాత.

తా. కృష్ణుఁడు ఒక గోపికయింటికిఁ బోయి చేతితోఁ దలుపు తట్టెను. అప్పుడు గోపిక "తలుపుతట్టువాఁడెవ్వఁ" డనియడిగెను. అందుకు కృష్ణుఁడు "మాధవుఁడు" అనిచెప్పెను. దానికిఁ గోపిక "వసంతుఁడా?" యనెను. కృష్ణుఁడు "చక్రి" అని చెప్పెను. గోపిక "కులాలుఁడా రేమి?" అనెను. కృష్ణుఁడు "ధరణీధరుఁ" డని చెప్పెను. గోపిక "ఫణీంద్రుఁడా ఏమి?" అనెను. కృష్ణుఁడు "అహిమర్ది" యనెను; గోపిక "ఖగపతి యా?" యని యడిగెను. కృష్ణుఁడు "హరి" యనెను. గోపిక "కపీంద్రుఁడ వా" యనెను. దానికి బదులుచెప్పలేక కృష్ణుఁడు ఓడిపోయెను. అట్టి కృష్ణుఁడు మమ్ము రక్షించుఁగాత. (అనఁగా కృష్ణుఁడన్నమాటలకన్నిటికిని గోపిక వేళాకోళము చేయఁగాఁ బదులు చెప్పుచుండి కడపట చెప్పలేక వైలక్ష్యమును వహించి మూఢ వేడుకగా నుండెననుట.)

శ్లో. రాధామోహనమన్దిరా దుపగత శ్చన్ద్రావళీ మూచివాన్
రాధే క్షేమ మయేఽస్తి తస్య వచనం శ్రుత్వాఽహ చన్ద్రావళీ,
కంస క్షేమ మయే విముగ్ధహృదయే కంసః క్వ దృష్టస్త్వయా
రాధా క్వేతి విలజ్జితో నతముఖః స్మేరో హరిః పాతు వః. 108

టీ. రాధామోహనమందిరాత్=రాధయొక్క రమణీయమైన గృహమునుండి, ఉపగతః=వచ్చినవాఁడై, చంద్రావళీం=చంద్రావళియను గోపికనుగూర్చి, ఊచివాన్=పలికెను. అయే రాధే=ఓ రాధా! క్షేమం=క్షేమము, అస్తి=కలదా? (అని కృష్ణుఁడు అడిగెను) తస్య=ఆకృష్ణునియొక్క, వచనం=మాటను, శ్రుత్వా=విని, చంద్రావళీ=చంద్రావళి, ఆహ=పలికెను. కంస=కంసుఁడా! క్షేమం=క్షేమమా? అయే విముగ్ధహృదయే=ఓసి తెలివిలేని మనస్సు కలదానా? త్వయా=నీచేత, కంసః=కంసుఁడు, క్వ=ఎక్కడ, దృష్టః=చూడఁబడినాఁడు? రాధా=రాధ, క్వ=ఎక్కడ, దృష్టా=చూడఁబడినది? ఇతి=ఈప్రకారము (అడుగఁబడినవాఁడై), విలజ్జితః=సిగ్గుపడినవాఁడై, నతముఖః=వంచఁబడినముఖముగలవాఁడై, స్మేరః=చిఱునవ్వుగల, హరిః=కృష్ణుఁడు, వః=మమ్ము, పాతు=రక్షించును గాత.

తా. కృష్ణుఁడు రాధగృహమునుండి వచ్చుచు చంద్రావళియను గోపికను జూచి రాధ యని భ్రమసి "రాధా కుశలమా?" యనియడిగెను. ఆమాట విని చంద్రావళి తనను వేఱుగాఁ దలంచుచున్నాఁడని కోపపడి కృష్ణుని కంసుఁడా! యని పిలిచెను. అందుకు కృష్ణుఁడు తెలివిమాలినదానా! నేను కృష్ణుఁడనుగదా? కంసుఁ డెక్కడ

నున్నాఁడని యడిగెను. ఆమాటకు చంద్రావళి నేను చంద్రావళిని గదా, రాధయొక్కడనున్నదనెను. అప్పుడు భ్రమతీరి సిగ్గుపడి నవ్వుచుండు కృష్ణుఁడు మమ్ము రక్షించుఁగాత.

శ్లో. యా ప్రీతి ర్విదురార్పితే మురరిపో కున్త్యర్పితే యాదృశీ
యా గోవర్ధనమూర్ధ్ని యాచ పృథుకే స్తన్యే యశోదార్పితే,
భారద్వాజసమర్పితే శబరికాద త్తేఽధరే యోషితాం
యా ప్రీతి ర్మునిపత్ని భక్తిరచితేఽప్యత్రాపి తాం తాం కురు. 107

టీ. మురరిపో=కృష్ణా! విదురార్పితే=విదురునిచేత సమర్పింపఁబడిన యన్నమందు, యాప్రీతిః=ఏప్రీతిగలదో, కుంత్యర్పితే = కుంతీదేవిచేత సమర్పింపఁబడినయన్నమందు, యాదృశీప్రీతిః=ఏవిధమైన ప్రేమగలదో, గోవర్ధనమూర్ధ్ని=గోవర్ధన పర్వతముయొక్క శిఖరమునందు, యాప్రీతిః=ఏప్రీతిగలదో, పృథుకే=కుచేలుఁడు సమర్పించిన అడుకులందు, యాప్రీతిః=ఏప్రీతిగలదో, యశోదార్పితే=యశోదచేత సమర్పింపఁబడిన, స్తన్యే=చన్నుఁబాలయందు, యాప్రీతిః, భారద్వాజసమర్పితే= భారద్వాజమునిచేత సమర్పింపఁబడిన విందునందు, యాప్రీతిః, శబరికాద త్తే=శబరిచేత ఇయ్యఁబడిన ఫలాదులందు, యాప్రీతిః, యోషితాం=గోపికాస్త్రీలయొక్క, అధరే=అధరమందు, యాప్రీతిః, మునిపత్నిభక్తిరచితే=మునిభార్యలచే భక్తితో రచింపఁబడిన అన్నమందు, యాప్రీతిః, అత్రాపి=ఈకర్ణామృతమందును, తాంతాం=ఆయాప్రీతిని, కురు=చేయుమా!

మ. శ్రమణావన్యము రాధికాధరము భారద్వాజువిందుర్ముని
ప్రమదాభక్తము మాతృదత్తకుచధారల్ విప్రుముంగోంగుభ
క్ష్యము గోవర్ధనపూజయిర్మ విదురుమృష్టాన్నంబుఁ గుంతీసప
ర్యమదిం గైకొనునట్లు నాకవితఁ గృష్ణా ప్రీతిఁ జేకోఁగదే. 107

తా. విదురుఁడు మొదలగువారు నీకుసమర్పించిన విందునందు ఎంత ప్రీతి కలదో అంతప్రీతిని ఈకర్ణామృతమునందుంచుము కృష్ణా!

శ్లో. కృష్ణానుస్మరణాదేవ పాపసఙ్ఘాతపఞ్జరః,
శతధా భేద మాయాతి గిరి ర్వజ్రహతో యథా. 108

ఇతి శ్రీలీలాశుకవిరచితే శ్రీకృష్ణకర్ణామృతే తృతీయశతకమ్.

టీ. పాపసంఘాతపంజరః=పాపముల సమూహము అనెడి గూఁడు, కృష్ణానుస్మరణాదేవ=కృష్ణుని ఎడతెగక స్మరించుటచేతనే, వజ్రహతః=వజ్రాయుధముచేతఁ గొట్టఁబడిన, గిరిర్యథా=పర్వతమువలెను, శతధా=నూఱువిధములుగా, భేదం = చీలుటను, ఆయాతి = పొందుచున్నది.

క. వనజాక్షుఁడు కర్ణామృత
మును జదివిన వ్రాయ వినినఁ బురుషులకును గో
ధనకనక వస్తువాహన
తనయాదిసమృద్ధి శాశ్వతంబుగ నొసఁగున్.

మాలినీవృత్తము. జలరుహదళనేత్రా సర్పరాడ్వైరిపత్రా
ఖలజనఘనవాతా కంజసంజాతతాతా
సలలితగుణభూషా సత్యనిత్యైకభాషా
విలసితసితహాసా వేంకటాహార్యవాసా.

మ. ఇది కృష్ణాశ్రయయోగిపుంగవకృపాపీయూషాత్తసారస్వతా
భ్యుదయశ్రీవిభవప్రసిద్ధచిదచిద్బోధక్షమాశాంతిస
త్హృదయాభూషణ వెల్లపూఁడిమణి పెద్దామాత్య వెంగాగ్రణీ
గదితాశ్వాసము మొల్చుమూఁడవది యై కర్ణామృతశ్రీకృతిన్.

తా. గాఢముగా క్రమ్ముకొని యుండు పాపములన్నియు కృష్ణుని తలంచు చుండినయెడ వజ్రాయుధముచేత కొండలు పగిలి పోయినట్లు పోవును గాన శ్రీకృష్ణ స్మరణము సకల శుభములను నిచ్చును.

శ్రీకృష్ణకర్ణామృతము సమాప్తము.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము:—1922.